## అధ్యాయము 5

# క్రైస్తవ నడవడిక

## (భాగము 1)

1వ వచనములో హాగరు మరియు సారా యొక్క సంక్షిప్త వివరణతో 5వ అధ్యాయము ప్రారంభమౌతుంది. ఈ వివరణను అనుసరిస్తూ, ఒక క్రొత్త విభాగము, 5:2-6:10, క్రైస్తవ నడవడికను వివరిస్తుంది. క్రీస్తులోని స్వాతంత్ర్యము యొక్క అర్థమును ఇది వివరిస్తుంది (5:2-15) మరియు ఆత్మ ద్వారా నడచుట (5:16-26). 5:19-26లో "ఆత్మ ఫలముల"తో "శరీరసంబంధ క్రియలు" విభేదించబడ్డాయి.

### హాగరు మరియు సారా యొక్క కథారూపక అనువర్తనము (5:1)

**[1]ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరలా దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి.**

**వచనము 1.** దాదాపుగా, ఈ వచనం 4వ అధ్యాయము చివరి భాగానికి సంబంధించినది. కొన్ని ఆంగ్ల అనువాదములు (NEB; REB; NRSV) మరియు ప్రామాణిక గ్రీకు క్రొత్తనిబంధన సంచికలు 4:31 తరువాత పేరాలో వచనము మరియు 5:2తో క్రొత్త పేరా ప్రారంభించుట ద్వారా ఈ ఆలోచనకు మద్దతు తెలుపుతున్నాయి.

పేరాలు, వాక్యములలో ఖాళీలు, మరియు విరామ చిహ్నాలు తరచుగా గ్రీకు వ్రాతప్రతులలో ఉపయోగించబడలేదు. దానికి బదులుగా, లేఖనము ఒక వరుస నుండి మరొక వరుసకు ఆటంకం లేని పెద్ద అక్షరాల వరుసగా కొనసాగింది. ఒక్కోసారి ఒక అడ్డగీత లేకుండా, ఒక నిర్దిష్టమైన వాక్యము ఒక లైను చివరిభాగములో మధ్యలో విభజించబడుతుంది, తరువాత దానిలో మొదటిది కొనసాగుతుంది. పేరా విభాగాలు మరియు వాక్య ముగింపులు ఆధునిక సంపాదకులు మరియు అనువాదకుల విచేచనకు విడువబడ్డాయి.

4వ అధ్యాయములో ముందున్న పేరాకు 1వ వచనం తార్కిక ముగింపు అని మాత్రమే అనిపించడం లేదు, కానీ వ్యాకరణం పౌలు యొక్క ఆరోపణ సారాంశంను సూచిస్తుంది. 4:31లో διό (*dio*) గ్రీకు పదం "కాగా" లేదా "అందువలన" (NIV) అని అనువదించబడింది. అపొస్తలుడు కొనసాగిస్తూ, **ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి క్రీస్తు**

**మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు** అని తెలిపాడు. గ్రీకు పద క్రమంలో "స్వాతంత్ర్యం" (ἐλευθερία, *eleutheria*) అను పదం ప్రత్యేక దృష్టి సాధిస్తుంది. అసలు లేఖనములో, *eleutheria* అనునది డేటివ్ సందర్భంలో, మనము పొందిన ప్రయోజనము యొక్క వ్యక్తీకరణ. "*స్వాతంత్ర్యము కొరకు* క్రీస్తు మనలను విడిపించెను."

ప్రాచీన ప్రపంచంలో, స్వాతంత్ర్యము అను భావన గ్రీకులను కదిలించి మరియు ధైర్యమునిచ్చింది. వారు తమ స్వంత స్వాతంత్ర్యం కొరకు యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నారు; వారు బానిసత్వంలో బ్రతికే బదులు చనిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. గలతీయ యొక్క దక్షిణములో ఉన్న నగరాలు అన్ని పూర్తిగా గ్రీకీకరణ చేయబడ్డాయి; అవి సమకాలీన గ్రీకు భాష మరియు సంస్కృతికి అలవాటు పడ్డాయి. గలతీయులు మాత్రమే గ్రీకీకారణ చేయబడలేదు, కానీ పౌలు స్వయంగా విశ్వవిద్యాలయ నగరమైన తర్సీసు పొరుగున ఉన్న కిలికియలో పెరిగాడు. క్రియాశీల, శక్తివంతమైన హేలేన్స్ యొక్క ప్రభావము క్రింద వచ్చిన అలగ్జాండర్ ది గ్రేట్ కాలము నుండి, అతడు సాహిత్యం మరియు ఆలోచనలను పూర్తిగా ఎరిగిన వాడు.

అయితే, పౌలు, గ్రీకీకరణ కన్నా ప్రపంచాన్ని మారుస్తున్న గొప్ప శక్తిని ప్రస్తావిస్తున్నాడు. అతడు అపరాధ భారం మరియు పాపము యొక్క శక్తి నుండి మనస్సు మరియు హృదయం యొక్క స్వాతంత్ర్యం గురించి మాట్లాడాడు. వారి జీవితాలలోఅంతరంగ ఆత్మ యొక్క శక్తిని అనుభవించిన వారికి మాత్రమే తెలిసిన స్వాతంత్ర్యం గురించి అపొస్తలుడు భోదించాడు. ఈ స్వతంత్ర్యం ప్రపంచాన్నిజయించడానికి ఒక దృష్టిని ఇవ్వలేదు (అలేగ్జండర్ చేసినట్లు), కానీ ఒకడు తనను తాను ఎలా జయించవచ్చు అను ఒక దృష్టిని ఇచ్చింది. నిశ్చయమైన విశ్వాసము, ఈ ప్రపంచాన్ని అధిగమించే ఒక విశ్వాసము మరియు నిరీక్షణ, జీవితములోనికి తిరిగి జన్మించుట అను ఒక స్వాతంత్ర్యమును గూర్చి పౌలు మాట్లాడాడు. ఈ స్వాతంత్ర్యమును పొందిన వ్యక్తి విశ్వాసము ద్వారా మహిమాన్వితమైన మరియు ఇంకా కనిపించని పరలోకపు అనుభవములోనికి ప్రవేశిస్తాడు.

"ఈ స్వాతంత్ర్యము!" దీనికంటెను గొప్పదైన ప్రయోజనం ఇంకేది ఉంటుంది? దేవుని పిల్లలుగా ఉండు ప్రయోజనమును క్రీస్తు మనకు ఇచ్చెను. దేవుని కుమారులుగా ఉండు మహిమాన్విత స్వేచ్ఛకు బదులుగా వ్యర్థమైన బానిస బ్రతుకును సరైన మనస్సుతో ఎవరైనా ఎలా ఎన్నుకోగలరు?

**కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి** అని చెప్పుచూ పౌలు తన యొక్క అన్వయమును ముగించెను. "దాస్యమను కాడి" అనగా ధర్మశాస్త్రము. రూపకంగా మాట్లాడుతున్నాను, హాగరు, "ప్రస్తుతమందున్న యెరూషలేము." దాని పిల్లలతో కూడా దాస్యంలో ఉంది. "పైనున్న యెరూషలేముకు" విరుద్ధంగా ఇశ్రాయేలును, శరీర సంబంధమైన అబ్రాహాము పిల్లలను సూచించుటకును భౌతిక పరమైనటువంటి యెరూషలేమును అపొస్తలుడు ఉపయోగించెను (4:24-26). ఒత్తిడి చేయు ఆయన ప్రసంగం ఏమనగా "స్వతంత్రులుగా ఉండుడి!" అనగా "స్వాతంత్ర్యంగా ఉండుడి!"

ధర్మశాస్త్రమను కాడి సీనాయి పర్వతము యొద్ద మోషే ద్వారా ఇవ్వబడింది.

క్రీస్తులో విశ్వాసముంచుచున్న అన్యులకు సంబంధించి ధర్మశాస్త్రము అనునది వివాదమునకు మూలముగా ఉంది. అన్యుల దీనిని ఆచరించాల్సిన అవసరతను గూర్చి అపొస్తలులు మరియు పెద్దలు యెరూషలేములో సభను ఏర్పాటు చేసిరి. మన పితరులైనను మనమైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీ రెందుకు శోధించుచున్నారు" అని పేతురు చెప్పిన మాటల్లోని "కాడి" ఇది (అపొ. 15:10). అపొ. 15:10లో మరియు వచనము 1లో "కాడి" అను పదము రూపకంగా ఉపయోగించబడెను. ఈ ఉపయోగము పాత నిబంధన గ్రంథములో మరియు తరువాత యూదా మతములో కనిపిస్తుంది.

"కాడి" అను పదమునకు గ్రీకు పదము ζυγός (*zugos*), అనగా అక్షరార్థముగా "బద్ద" లేదా పలక. LXXలో, ఇది తరచు జంతువులపై భారముగా ఉన్న కాడిని ("ఎద్దు కాడి") సూచిస్తుంది. న్యాయామైన ధరను నిర్ణయించుటకు సరుకులను తూయడానికి తూకముగా లేదా త్రాసుగా కూడా సూచించబడుతుంది (లేవీ. 19:36; దాని. 5:27).

రూపకము దృష్టిలో, *zugos* అనునది దాస్యమును లేదా అధికారమునకు లొంగుటకు ఒత్తిడి చేయబడుటను (అనగా ఐగుప్తువలె విదేశీ అధికారమునకు; లేవీ. 26:13) సూచిస్తుంది. సొలొమోను మరణము తరువాత రెహబాము సింహాసనము అధిరోహించినప్పుడు, ఇశ్రాయేలీయులలో ఉత్తరాన ఉన్న పది గోత్రాలు క్రొత్త రాజు కొరకు ప్రార్థించారు, "నీ తండ్రి బరువైన కాడిని మామీద ఉంచెను; నీ తండ్రి నియమించిన కఠినమైన దాస్యమును మామీద అతడు ఉంచిన బరువైన కాడిని నీవు చులకన చేసిన యెడల మేము నీకు సేవచేయుదుము" (1 రాజు. 12:4). ఈ విజ్ఞాపన యొక్క నేపథ్యములో అన్యాయమైన పన్నును మరియు సొలొమోను యొక్క గొప్ప భవన నిర్మాణములలో ఉపయోగించిన కఠినమైన దాస్యమునుతో సంబంధించిన అర్థం ఉంది (1 సమూ. 8:10-18 చూడండి).

ఏ విధమైన కాడి క్రింద ఉండడం అనే ఆలోచన సాధారణంగా ప్రతికూల శబ్దార్థం కలిగి ఉందని భావించడుతుంది. వచనము 1లో, తన గలతీ సహోదరులపై అనగా యూదుల ద్వారా విశ్వాసములో నాశనపరచబడిన వారిని పౌలు హెచ్చరిస్తున్న స్వాతంత్ర్యమునకు ఇది వ్యతిరేకముగా ఉన్నది. కాడి అను అంశము దాస్యము యొక్క స్థితితో అనుసంధానం కలిగి ఉన్ననూ, ఎల్లప్పుడు లేఖన ప్రకారముగా అని వాస్తవము కాదు. ఉదాహరణకు, ప్రభువును మరియు ఆయన రక్షణను వెతుకుటను గూర్చిన సందర్భంలో, యిర్మీయా ఇలా వ్రాసెను,

> యౌవనకాలమున కాడి మోయుట నరునికి మేలు. అతనిమీద దానిని మోపినవాడు యెహోవాయే. గనుక అతడు ఒంటరిగా కూర్చుండి మౌనముగా ఉండవలెను (విలాప. 3:27, 28).

తక్షణ అనుభవమును బాధగా ఉన్ననూ, బాధ కూడా ఒక విధమైన[1] ఆశీర్వాదమే అని సందర్భం సూచిస్తుంది. మత్తయి 11:28-30లో క్రైస్తవ శిష్యరికమునకు ప్రభువు పిలుపునిచ్చిన సందర్భంలో, ప్రతికూలత దృశ్యంగ లేదు. ఆయన ఇలా చెప్పెను,

> ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి.

యేసు ప్రజలను తమపై మోయమని చెప్పుచున్నటువంటి కాడి దానిని అంగీకరించువారికీ విశ్రాంతిని మరియు సమాధానమును కలిగిస్తుంది. మరోచోట, తనను వెంబడించుట అనేది శ్రమతో మరియు హింసతో కూడినదని యేసు స్పష్టంగా చెప్పారు.

కాడి అను రూపకము యూదుల సమూహాల్లో రబ్బీల యొక్క హెచ్చరికలను కట్టుబడి ఉండాలని చెప్పుటకు తరచు ఉపయోగించబడేది. యేసు మాటలాడు భాష రబ్బీల బోధనకు మరియు వారి పద్ధతికు వ్యతిరేకముగా ఉన్నట్లు ఉండేది. వారి విధము/పద్ధతి కష్టంగా మరియు కఠినముగా ఉండేది. ఆయన పద్ధతి మాత్రం తేలికగాను మరియు సుళువుగాను ఉంటుంది. 5:1లో పౌలు అవే మాటలను చెప్తున్నాడు. *స్వాతంత్ర్యము సువార్తలో కనిపిస్తుంది కానీ దాస్యమను కాడి మాత్రం ధర్మ శాస్త్రము ద్వారా కలిగింది.* దేవుని చిత్తమునకు కట్టుబడి ఉండుట మరియు యేసు పరిపాలనకు విధేయత కలిగి ఉండుటయే పరిపూర్ణ స్వాతంత్ర్యమునకు మార్గముగా ఉన్నది అనేది సువార్త యొక్క అన్యోన్యత. మత్తయి 11:28-30లో క్రీస్తు బోధించిన ఒకే విధమైన సత్యమే ఇది.

Sirach అను apocryphal పుస్తకములో, మత్తయి 11:28-30లో యేసు పలికిన మాటలకు సన్నిహిత భావన సమాంతరముగా ఉంది అక్కడ జ్ఞానము (స్త్రీగా చెప్పబడింది) కూడా, వచ్చి కాడిని ఎత్తుకొని తన యొద్ద నేర్చుకొనుమని పిలుపునిస్తుది:

> విద్యలేనివారలారా, నా యొద్దకు రండి,
> హెచ్చరికా గృహములో నివాసము తీసుకోండి;
> జ్ఞాన ఆహారమును మీరు ఎంతకాలము పొందకుందురు,
> అట్టి గొప్ప దాహమును ఎంతకాలము అనుభవిస్తారు?
> నా నోరు తెరచి నేను దానిని గూర్చి మాట్లాడెదను:
> ఎట్టి మూల్యం లేకుండా మీ కొరకు జ్ఞానమును సంపాదించుకొనుము.
> దాని కాడికి మీ మెడను సమర్పించుకొనుము,
> తద్వారా మీ మనస్సు దాని బోధను అంగీకరిస్తుంది.
> ఎందుకనగా దానిని వెదకువారికి దానిని కనుగొను ఆశ గలవారికి,
> అది అందుబాటులో ఉంటుంది.[2]

మత్తయి 11:28-30లో గల యేసు ఆహ్వానము, తన ఇంట్లోకి వచ్చి తమను అధ్యాపకులుగా అంగీకరించుమని రబ్బీలు ఇచ్చు ఆహ్వానము పద్ధతిలో ఉన్నదని తరచూ చెప్పబడుతుంది. శాస్త్రులు మరియు పరిసయ్యుల యొక్క వ్యర్థమైన ఆశలను మరియు అహంకారమైన అనుసరిస్తూ గౌరవప్రదమైన పేరును అంగీకరించవద్దని తన శిష్యులను యేసు హెచ్చరించినను (మత్తయి 23:1-8) యేసు కూడా తరచు "రబ్బీ"గా

పిలువబడెను. పేతురు (మార్కు 9:5; 11:21), అంద్రెయ మరియు బాప్తిస్మమిచ్చు యోహాను శిశ్యులలో ఒకరు (యోహాను 1:38, 40), నతనియేలు (యోహాను 1:49), నికొదేము (యోహాను 3:1, 2), మరియు ఆయన శిష్యుల ద్వారా ఆయన "బోధకుడుగా" పిలువబడెను (యోహాను 4:31; 9:2; 11:8). ఆయన యొక్క సన్నిహిత శిష్యులలో లేనటువంటి యూదా సమూహాలు (యోహాను 6:24, 25) కూడా ఆయనను అదే విధంగా పిలచిరి. బాప్తిస్మమిచ్చు యోహాను కూడా తన శిష్యుల ద్వారా "రబ్బీగా" పిలువబడెను (యోహాను 3:25, 26). యేసును ఆయన పరిచర్య కొరకు దేవుడు పిలచినది (యోహాను 3:17) ఎంత సత్యముగా ఉందో యేసు ఈ విధమైన పిలుపును అంగీకరించారనడంలో కూడా స్థిరత్వం ఉంది. ఆయన నిజముగా "బోధకుడు" (రబ్బీ).

"రబ్బీ" అను పదము హెబ్రీ పదము నుండి వెలువడింది[3], అది "నా ప్రభువు" అని అనువదించబడింది. రాజ్యము యెడల తమ సొంత ప్రణాళికలు కలిగిన అతని శిష్యులను సహోదరులుగా పనిచేయుటకు యేసు పిలచెనని మనం సులువుగా అర్థం చేసుకొనవచ్చు (మత్తయి 20:20-28; యోహాను 13:12-17). "రబ్బీ" నుండి రూపముగా వెలువడిన "రబ్బూనీ" అని కూడా యేసు పిలువబడెను (మార్కు 10:51,యోహాను 20:16). యోహాను 20:16 "రబ్బూనీ"ని "బోధకునిగా" నిర్వచిస్తుంది. "రబ్బీ" (బోధకుడా) అనునది సాధారణ ఉపయోగం కానీ, ఈ విధమైన పిలుపు మనుష్యులకు ప్రత్యేకించబడిన, ఇతరుల కంటే ఉన్నతులమను ఆలోచనను కలుగజేసేది.

మత్తయి 11:28-30లో యేసు యొక్క రబ్బీ విధమైన ఆహ్వానమునకు సంబంధించి, గొప్ప బోధకులు తమ విద్యార్థులకు సిద్ధాంతములను (సిద్ధాంతములు ప్రాముఖ్యమైనవిగా మరియు కష్టమైనవిగా ఉన్నను సరే) తెలియజేయుట మాత్రమే కాక ఇంకా ఎక్కువ చేసేవారని గమనించాలి. యేసు కాలములో ఉన్నటువంటి బోధకులు పాఠశాలను సమాజమందిరములో జరిగించేవారు మరియు మరోచోట, గొప్పవారు తమ విద్యార్థులను తమ ఇండ్లకు పిలచేవారు. ఈ విధంగా, బోధకుల బోధన వినుటకు అదనముగా, ఇంటి యజమానుని విధానమును పరీక్షించుటకు అనుమతించబడేవారు. క్రమశిక్షణ ప్రక్రియలో ఆదర్శకుడి యొక్క శక్తిగాని బోధకులు బాగా అర్థం చేసుకొనేవారు. తార్సుకు చెందిన పౌలు గమలియేలు పాదములయొద్ద అలాంటి. బోధనలో పాల్గొన్నాడు (అపొ. 22:3). "రబ్బీ" (బోధకుడు అను పేరు కంటెను ఉత్తమమైన పేరుగా ఉన్న "రాబ్బాన్" అను పదము. దీనికి "మా బోధకుడా" అని అర్థము.) యేసు తన శిష్యులతో కూడి ప్రభు భోజనమును ఏర్పాటు చేసినప్పుడు అదే సన్నిహిత పద్ధతిలో అధ్యక్షత వహించెను. అతనికి రబ్బీల వలె పద్ధతి ప్రకారమైన బోధన (హెచ్చరికలు) లేనప్పటికీ (యోహాను 7:14, 15) ఆయన దినములలో సహజముగా ఉన్నటువంటి బోధనకు తనను అనుసంధానించుకొనువాడనేది సహజమైనది.

ఈ ఆలోచనలకు అదనముగా, కాడి రూపకము యొక్క ఉద్దేశము మరియు అభిప్రాయము కూడా చెప్పబడవలెను. దాని యొక్క అక్షరార్థ దృష్టిలో, భారము మోయు జంతువు యొక్క మెడపై ఉంచబడిన కాడి అది పనిని చేయుటకు ఒక

యంత్రాంగముగా ఉంది. కాడి లేకుండా, జంతువు నాగలిని, బండిని, పాపాటమును లేదా దేనినైనను లాగలేదు. మత్తయి 11:28-30లోని ఒక్కాణం, యేసు యొక్క సుళువైన మరియు తేలికైన కాడికి అదే విధంగా శాస్త్రులు మరియు పరిసయ్యుల యొక్క బరువైన కాడికి (మత్తయి 23:1-4) మధ్య వ్యత్యాసమును సూచిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రత్యేకముగా ఆ కాలములో పండితుల ద్వారా అనువదించబడిన ధర్మశాస్త్రము యొక్క బరువైన కాడికి విరుద్ధంగా సుళువైన కాడి ఆహ్లాదకరమైనదిగా ఉంది. నిజమైన కాడి ఎద్దు మెడను రుద్దుతున్న గాట్టిదైన చెక్కను కత్తిరించవచ్చును లేదా చర్మము గీసుకోకుండా తగ్గించుటకు ఒక మందమైన తోలుతో అమర్చబడుతుంది.

ధర్మశాస్త్రమును కాడికి సంబంధించి, "ఆజ్ఞల కాడి" మరియు "పరిశుద్ధమైనవాని కాడి" "ఇలాటి వ్యక్తీకరణలన్నియు కూడా దేవుని చిత్తమునకు లోబడుటను సూచిస్తాయి" అని Karl Heinrich Rengstorf చెప్పారు. ఈ కాడి "భారముగా అనిపించలేదు," కానీ అది "ఆధిక్యత" అని ఆయన చెప్పెను.[4] అయితే, ఈ వివరణ ప్రధానంగా రబ్బీల యొక్క సూక్తుల ద్వారా చేయవలసి ఉంటుంది. సాధారణ ప్రజలు ఏ విధంగా భావించారన్న దానిని ప్రతిబింబించేది కాదు యేసు మాట్లాడు అభిప్రాయమును కూడా ప్రతిబింబించదు. గలతీ నేపథ్యంలో పౌలు బోధించిన ధర్మశాస్త్రము యొక్క వైఖరి కాదు, అపొ. 15:10లో పేతురు ఉద్దేశము కాదు.

వాస్తవానికి, యేసు కాడి రూపకమును ఉపయోగించినను, పరిచర్య, బాధ్యత, ఆజ్ఞలను పాటించవలసిన బాధ్యతలు, ఆయన చిత్తమునకు విధేయత చూపవలసిన బాధ్యతలను తీసివేయలేము. ఇవన్నీ కాడి అంశములో స్వాభావికమైనవి. ఒక వ్యక్తి తాను పిలువబడిన కాడిని అనుభవించకపోతే, వ్యత్యాసము నిలచే ఉంటుంది. యేసు కాడిని ఊహించుటకు విశ్వాసము అనునది అవసరం. అయితే, అతడు తన యొక్క మొదటి సంశయమును అధిగమించి మరియు ఈ మెట్టును తీసుకొంటే, "నా యొద్ద నుండి నేర్చుకొనుడి" అను యేసు మాటను అతడు అంగీకరించినయెడల యేసు సత్యము మాట్లాడెను అని అతడు కనుగొనును (మత్తయి 11:29). అతని విశ్వాసము అభివృద్ధిచెందిన కొలది, అతని ప్రాణమునకు అతని ప్రాణమునకు విశ్రాంతి దొరుకుతుంది. సృష్టి యొక్క సర్వశక్తిగలిగిన దేవుడు అని యేసుయందు నమ్మకమైన జీవితము కలిగి ఉంటే (ఆయన మరణ పునరుత్థానముల ద్వారా) విశ్వాసి జీవితపు ఫలితమునకు హామీ ఇస్తాడు. ఈ సత్యమందు నిశ్చయత కలిగి ఉంచుట ద్వారా, తన భవిష్యత్తును భయపెడుతున్నట్లు అనిపించే మరణపు ప్రేరేపణలలో కూడా అతని మనస్సును విశ్రాంతిగా ఉంచుతాడు.

ప్రభువు కాడిని "సులభం" చేసేది విశ్వాసి యొక్క హృదయపూర్వకమైన విధేయత (రోమా. 6:17) మరియు ఆత్మీయతలో జీవింపచేయుటకు శక్తినిచ్చు పరిశుద్ధాత్మ వరము (గలతీ. 5:16-18).

# క్రీస్తులో స్వాతంత్ర్యము (5:2-15)

## ధర్మశాస్త్రము మరియు క్రీస్తు (5:2-6)

**[2]చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తువలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను. [3]ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడైయున్నాడని సున్నతిపొందిన ప్రతి మనుష్యునికి నేను మరల దృఢముగా చెప్పుచున్నాను. [4]మీలో ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడియున్నారు, కృపలోనుండి తొలగిపోయి యున్నారు. [5]ఏలయనగా, మనము విశ్వాసముగలవారమై నీతి కలుగునను నిరీక్షణ సఫలమగునని ఆత్మద్వారా ఎదురుచూచుచున్నాము. [6]యేసుక్రీస్తునందుండువారికీ సున్నతిపొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు గాని ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.**

సున్నతి సమస్య చాలా ప్రాముఖ్యమైనది. పాత మరియు క్రొత్త నిబంధనల యెడల క్రైస్తవ సంబంధముపై దీనికి ప్రత్యక్ష ప్రభావం ఉంది. ఈ కారణాన, అన్య క్రైస్తవులు చేస్తున్న పనికి వ్యతిరేకముగా పౌలు గట్టిగా మాట్లాడెను.

**వచనము 2.** అపొస్తలుడు ఒత్తి చెప్పాడు, **చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తువలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను.** ఈ పత్రికలో "సున్నతి"ని[5] (περιτομή, *peritomē*) గూర్చి మొదటి ప్రస్తావన కాదు; అతని యొక్క అన్య సహచరుడైన తీతుకు సంబంధించి 2:3లో ఈ అంశమును పౌలు చెప్పాడు.

గలతీయలోని అన్యులపై రుద్దబడిన సున్నతిని పౌలు ఎందుకు నిర్లక్ష్యం చేసెనంటే, అది మొదట దేవునికిని మరియు అబ్రాహాము మరియు అతని సంతానము మధ్య చేయబడిన "నిబంధన సూచన" (ఆది. 17:10-13) మరియు తరువాత సీనాయి పర్వతము వద్ద ఒడంబడికలో విలీనమైయింది.[6] కాబట్టి యూదులకు ఇది చాలా ప్రాముఖ్యమైనది గనుక "సున్నతిలేనివారిగా"[7] పిలువబడే అన్యుల నుండి తమను వేరుగా చూపించుటకు క్రొత్త నిబంధనలో తరచుగా "సున్నతి పొందినవారు"[8] గా సూచించబడ్డారు (గలతీ. 2:7-9).

వారు సున్నతికి లోబడినట్లైతే, "క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని" పౌలు గలతీయులకు చెప్పెను. క్రైస్తవుడగుటకు ఎవడైనను సున్నతి పొందినయెడల క్రీస్తుతో తమకున్న సంబంధమును మరియు క్రీస్తు ద్వారా వచ్చు ప్రయోజనములను విడచిపెడుతున్నారని ఆయన బోధించెను. సున్నతికి మరియు పాత నిబంధనకు మధ్య ఉన్నటువంటి సంబంధము చాలా గట్టిది గనుక దానిని అంగీకరించువారెవరైనను సరే క్రీస్తుతో తన సంబంధమును రద్దు చేస్తున్నారు. రెండు నిబంధనలను కలపలేము లేదా మిళితము చేయలేమని ఈ బోధన నొక్కి చెప్తుంది. ఒకడు యేసుక్రీస్తు ద్వారా కృపా

సువార్త మరియు ధర్మశాస్త్రము (లేదా ఒకరు నీతిని పొందుకొను నియమము) మధ్య ఎంపిక చేసుకోవాలి.

**వచనము 3.** అపార్థము కలిగించు ఏ అవకాశమునైనను నివారించాలని పౌలు ఆశపడెను, గనుక ఆయన మరల పునరావృతం చేసెను: **ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడైయున్నాడని సున్నతిపొందిన ప్రతి మనుష్యునికి నేను మరల దృఢముగా చెప్పుచున్నాను.** ఈ విధమైన పునరావృతమే 1:9లో కూడా కనిపిస్తుంది. రెండు సందర్భాల్లో, పౌలు ప్రకటన చిన్న విషయం కాదని పునరావృతం (పదే పదే చెప్పబడిన మాటలు) సూచిస్తుంది.

"ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి ఒక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని" యేసు చెప్పెను (మత్తయి 5:18). పాత నిబంధన లేఖనములు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాయి (యోహాను 5:39). తన యొద్దకు వచ్చుటకు ఇష్టములేకుండా మోషేను అనుసరించువారిని గూర్చి యేసు ఇలా హెచ్చరించెను, "నేను తండ్రి యొద్ద మీమీద నేరము మోపుదునని తలంచకుడి; మీరాశ్రయించుచున్న మోషే మీమీద నేరము మోపును. అతడు నన్నుగూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు" (యోహాను 5:45, 46).

సాక్ష్యమిచ్చు, బోధించు, ఊహాజనిత, ఆదరించు, హెచ్చరించు, ఖండించు శక్తిని కలిగిన ధర్మశాస్త్రము - పాత నిబంధన వివరణగా ఇంకను మనతో ఉన్నది. అయితే, ఆత్మ ననుసరించి నడుచుకొనువాడు ధర్మశాస్త్రము క్రింద లేనందున, దేవునికి స్తోత్రము (రోమా. 8:1-4). పాత "బాలశిక్షకుని" (παιδαγωγός, *paidagōgos*) ద్వారా మనకు బోధింపబడిన పాఠములు జ్ఞాపకముంచుకొనాలి; "అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఒక బాలశిక్షకుని క్రింద ఉండము" (గలతీ. 3:25). ధర్మశాస్త్రమునకు లోబడియుండ గోరువారిని, ధర్మశాస్త్రమును వినుటకు పౌలు పిలుపునిచ్చెను (4:21). ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశమును ఒక అలంకార రూపకము (4:22-30) ద్వారా ఆయన సంగ్రహపరచి, క్రైస్తవుడు ధర్మశాస్త్రము (దాసి) కుమారులము కామని చెప్పుచు ముగించెను (4:31). ధర్మశాస్త్రము కుమారునిగా ఇక్కడ అపొస్తలుడు నియమమును అన్వర్తించెను: *ఒక విశ్వాసి రక్షణకు అవసరముగా భావించి సున్నతిని అంగీకరించి ధర్మశాస్త్రము యొక్క కుమారునిగా ఉంటె, విశ్వాసము ద్వారా కృపవలననే కలుగు యేసు అందరికీ ఇచ్చిన రక్షణను అతడు కోల్పోతాడు.*

రాబోవుచున్న క్రొత్త నిబంధనను గూర్చి పాత నిబంధన సాక్ష్యమిచ్చెను. బహుశా అత్యంత ప్రాముఖ్యమైన వాక్యభాగము ఏమనగా యిర్మీయా 31:31-34, అక్కడ "క్రొత్త నిబంధన" అనునది వారితో నేను చేసిన నిబంధనవంటిది కాదు. ". . . నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను" అని దేవుడు వాగ్దానము చేసెను. దేవుడు తనను, ఇతర అపొస్తలులను "మమ్మును క్రొత్త నిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపజేయును" అని పౌలు చెప్పెను (2 కొరింథీ. 3:6). క్షమాపణ మరియు పరిశుద్ధాత్మను ఇవ్వలేని పాత

నిబంధనకు మోషే ఒక ప్రసంగికునిగా లేదా మధ్యవర్తిగా పరిగణించబడెను. ఇది "మరణ కారణమగు పరిచర్య" మరియు "శిక్షావిధికి కారణమైన పరిచర్య" (2 కొరింథీ. 3:7-9). హెబ్రీ రచయిత ఇలా వ్రాసెను, "ఏలయనగా ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ. 10:4).

రాబోవుతున్న క్రొత్త నిబంధనను గూర్చి యిర్మీయా చెప్పిన ప్రవచనమును వ్రాసిన తరువాత, దేవుడు "మొదటిది పాతదిగా చేసియున్నాడు" "మరియు ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నదని" హెబ్రీ రచయిత చెప్పాడు (హెబ్రీ. 8:13). పాత నిబంధన దాని కొనసాగింపును గూర్చి, దేవుని ప్రజలైన ఆత్మీయ ఇశ్రాయేలు దాని స్థానమును తీసుకొనుటను గూర్చి స్వయంగా సాక్ష్యం ఇచ్చింది. ఈ ప్రజలు యేసు రక్తము ద్వారా కలుగు క్షమాపణ మరియు కృప యొక్క క్రొత్త నిబంధన కుమారులు (హెబ్రీ. 10:9, 10). క్రైస్తవునికి అవసరమైనది ఏమనగా, ఒకని బాప్తిస్మము సమయములో జరుగు (కొలస్సీ. 2:9-13) ఆత్మీయ సున్నతి, హృదయ సంబంధమైన సున్నతి (రోమా. 2:28, 29). ఈ విధమైన విశ్వాస విధేయతలో, ఆయన పాపక్షమాపణ మరియు ఆయన ఆత్మద్వారా దేవుడిచ్చు కృపను మారుమనస్సు పొందినవారు అంగీకరిస్తారు (అపో. 2:38; 22:16).

**వచనము 4. ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడువారెవరో** వారికున్న భయంకరమైన పర్యావసానములను గూర్చి గలతీయులను పౌలు హెచ్చరించాడు. మొదట, మీరు **క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడియున్నారు అని చెప్పాడు.** క్రియాపదమైన καταργέω (*katargeō*)ను ఉత్తమముగా ఎలా అనువదించాలోనన్న విషయమును గూర్చి అనువాదకర్తలు చాలా కష్టపడిరి. NASB "వేరుచేయబడుట" అను పదమును ఉపయోగించెను, ఇతర అనువాదనలు "నిన్ను నీవు కత్తిరించుకొనుట" (వేరుచేసుకొనుట) (NRSV), "దూరముచేయుట" (NIV) మరియు "విడిపోవుట" (NKJV). ఈ అనువాదనలు పదము యొక్క ప్రాథమిక భావనను అందిస్తాయి, కానీ పదజాల అర్థాలను (lexical meanings) మరియు వివిధ సందర్భాల్లో ఇది ఉపయోగించబడిన విధమును పరిగణలోకి తీసుకోవడం ఉపయోగకరముగా ఉంటుంది. Walter Bauer's అకారాది నిఘంటువులో ఈ నిర్వచనములు ఉన్నాయి:

1. ఒక చెట్టు భూమిలో ఉన్న నిధులను "ఉపయోగించున్నట్లు" ఒక దానిని నిష్ఫలముగా చేయుట, ఉపయోగించుట, లేక అలసట కలిగించుట (లూకా 13:7);
2. దేవుని అబ్రాహాముతో చేసిన వాగ్దానమును ధర్మశాస్త్రము "నిరర్థకము" చేయనట్లుగా (గలతీ. 3:17), ఒకదానిని శక్తిని లేదా ప్రభావమును కోల్పోవునట్లు చేయుట, చెల్లనివిధముగా చేయుట;
3. పౌలు పెద్దవాడైనప్పుడు పిల్లవాని చేష్టలు "మానివేసినట్లు" (1 కొరింథీ. 13:11), ఏదైనా ఒకదాని ఉనికిని నిలిపివేయుట, రద్దుచేయుట, తుడిచివేయుట, ప్రక్కన పెట్టుట;
4. ఒక బాధ్యత నుండి యెవరినైనా విడిపించుట (దానికంటే చేయవలసినది

ఏమియు లేదు) లేదా (నిష్క్రియాత్మక విధానంలో) విడుదల చేయుట. భర్త చనిపోయినయెడల భర్త విషయమై ధర్మశాస్త్రము నుండి ఆమె "విడుదల పొందును." క్రైస్తవులు ధర్మశాస్త్రము నుండి "విడుదల పొందితిరి" (రోమా. 7:2, 6).[9]

మరొకదానితో ఉన్నటువంటి సంబంధము నుండి "విడుదల కలుగుట" అను ఆలోచనకు సంబంధించి, పౌలు ఇలా చెప్పెను, "నేనైతే దేవుని విషయమై జీవించు నిమిత్తము ధర్మశాస్త్రమువలన ధర్మశాస్త్రము చచ్చినవాడనైతిని" (2:19). క్రీస్తు వైపు తిరిగినప్పుడు పౌలు ఉనికిలో లేడని కాదు దీని అర్థం; బదులుగా, తన వైఖరులను మరియు తన పనులను నియంత్రించిన ధర్మశాస్త్రము యొక్క బంధకము మరియు దాస్యము నుండి విడిపించబడెను అని అర్థము. బైబిల్లో, "మరణము" అనేది ఉనికి విరమణను సూచించదు; ఇది కేవలం ఒక సంబంధము యొక్క రద్దును సూచిస్తుంది.

గ్రీకులో "వేరుచేయబడుట" అను క్రియాపదము యొక్క స్థిర కాలములో వేరుచేయబడు స్థితి అను అర్థము ఇస్తుంది, అనగా ఒకడు తనను తాను పూర్తిగా కోల్పోయిన పరిస్థితి అని అర్థం. NCV వాక్యము యొక్క అక్షరార్థం అనువాదము ఇవ్వనప్పటికీ, పౌలు సందేశపు సారాంశమును ఈ మాటల్లో బంధిస్తుంది: "నీవు ధర్మశాస్త్రము ద్వారా దేవునితో సరియైన సంబంధం కట్టుకొనుటకు ప్రయత్నించినట్లైతే, క్రీస్తుతో నీకున్న జీవితం సమాప్తమాయెను."

రెండవ పర్యావసానమునకు సంబంధించి, పౌలు ఈ విధంగా ప్రకటించెను, **కృపలోనుండి తొలగిపోయి యున్నారు.** "తొలగిపోవుట" అను పదము గ్రీకు క్రియాపదమైన ἐκπίπτω (*ekpiptō*) నుండి వెలువడింది, అనగా స్థానము నుండి "పడిపోవుట/తొలగిపోవుట" అని అర్థం.[10] మంచి స్థానం నుండి అధ్వాన్నమైన స్థానమునకు పడిపోవుట అనగా "కోల్పోవుట" అని చూపించుటకు అలంకార రూపకంగా ఉపయోగించబడెను.[11] ధర్మశాస్త్రము ద్వారా తననుతాను సమర్థించుకొనుటకు ప్రయత్నించువాడు "కృపలోనుండి తొలగిపోయి" నాశన పరిస్థితిలో ఉంటాడు. రక్షణ అనునది కేవలము కృప ద్వారానే సాధ్యమౌతుంది.[12]

"ఒకసారి రక్షించబడిన వాడు శాశ్వతముగా రక్షించబడును" (లేదా "మతభ్రష్టత్వము యొక్క అసాధ్యత") అని చెప్పు తప్పుడు సిద్ధాంతము వివరించువాడు, అలాంటి వ్యక్తులు మొదటిగానే రక్షించబడలేదు అని వాదించవచ్చును. అయితే, ఒక వ్యక్తి కృపలో నిలిచియుండనప్పుడు/లేనప్పుడు, దానిలో నుండి పడిపోలేడు. ఒకడు రక్షించబడి తరువాత పడిపోవచ్చును అని ఇక్కడ భాష సూచిస్తుంది.

వాస్తవానికి, క్రొత్త నిబంధన గ్రంథములో మతభ్రష్టత్వమును గూర్చిన ప్రమాదమును గూర్చి చాలా హెచ్చరికలు ఉన్నాయి. పేతురు తన పాఠకులను గూర్చి ఈ విధముగా హెచ్చరించెను, "గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి" (2 పేతురు 3:17). యూదా "దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగం

చేయువారిని" గూర్చి వ్రాస్తూ "ప్రభువు ఐగుప్తులోనుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయినవారిని తరువాత నాశనము చేసెను" అని తన పాఠకులకు జ్ఞాపకము చేసెను (యూదా 4, 5). ఒక వ్యక్తి రక్షించబడవచ్చు మరియు పరిశుద్ధాత్మతో పాలివారైన పిమ్మట కూడా దేవుని కృప నుండి తొలగిపోవచ్చు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతనపరచుట అసాధ్యము (హెబ్రీ. 6:4-6).

**వచనము 5.** ధర్మశాస్త్రమును గూర్చి, స్వాతంత్ర్యమును గూర్చి, మరియు దాస్యమును గూర్చి వివరించుటలో పౌలు పరిశుద్ధాత్మ అను అంశమును గూర్చి మాట్లాడుట ప్రారంభించెను. మునుపటి రెండు అధ్యాయములలో ఆత్మను గూర్చి చెప్పబడిన వచనములను మనము చూస్తాము.[13] **ఏలయనగా, మనము విశ్వాసముగలవారమై నీతి కలుగునను నిరీక్షణ సఫలమగునని ఆత్మద్వారా ఎదురుచూచుచున్నాము** అని ఆయన చెప్పెను. గ్రీకు వాక్యములో, సర్వనామమైన "మనము" (ἡμεῖς, *hēmeis*) అను పదము ఒత్తి చెప్పబడింది. పౌలు తనను మరియు విశ్వాసముగలవారైన క్రైస్తవులకును మరియు ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులముగా తీర్చబడుదము అని చెప్పువారికిని మధ్య వ్యత్యాసమును చూపించుచున్నాడు. ఆయన ఇలా చెప్తున్నాడు: "ఏలయనగా, మనము*,* విశ్వాసముగలవారమై నీతి కలుగునను నిరీక్షణ సఫలమగునని ఆత్మ ద్వారా ఎదురుచూచుచున్నాము గానీ ధర్మశాస్త్రమువలన కాదు."

"ఆత్మద్వారా" మరియు "విశ్వాసము" అను పదసమూహము వచనమునకు మొదట్లోనే చెప్పబడుతున్నాయి తద్వారా ఒత్తి చెప్పబడుటను సూచిస్తుంది. ఈ రెండు వ్యక్తీకరణలు గలతీ పత్రికలో ప్రతిపక్షకులకు వ్యతిరేకముగా ఉన్నాయి.[14] "ఆత్మద్వారా" మరియు "విశ్వాసము" అను పదాలు "శరీరముద్వారా" (మానవుడు చేయగలపని ద్వారా పొందదగినది) మరియు "ధర్మశాస్త్ర కార్యముల ద్వారా" అను పదజాలమునకు వ్యతిరేకముగా ఉన్నాయి.[15]

"ఆత్మద్వారా" అని చెప్పినప్పుడు పౌలు ఏమి చెప్పదలచాడు? ఆత్మవరముగా నీతి అనునది లభిస్తున్నట్లు ఆయన చూపిస్తున్నాడా? పదసమూహము ఈ రెండు ఆలోచనలను సూచిస్తుంది మరియు అంతకంటే మరెక్కువగా కూడా చూపిస్తుంది. ఖచ్చితంగా, మానవుడు కష్టము ద్వారా నీతిని పొందుకున్నట్లు చెప్పబడు విధానమును పౌలు అరికట్టుచున్నాడు. క్రైస్తవ జీవితమును జీవించుటకు కావలసిన ఆత్మీయ శక్తియైన లోపల నివసించు ఆత్మ శక్తి నుండి అతడు పారిపోవుచున్నాడా? ఆయన మరోచోట ఇలా చెప్పారు "మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధికలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకొరకై మీలో కార్యసిద్ధికలుగజేయువాడు దేవుడే" (ఫిలిప్పీ. 2:13). "నీతి," "శుద్ధీకరణ," మరియు "విమోచన" క్రీస్తు ద్వారా దేవుని నుండి వస్తున్నాయి గనుక, క్రైస్తవుడు "ప్రభువునందే అతిశయించవలెను"గాని తనయందు కాదు (1 కొరింథీ. 1:30, 31).

వచనము 5లో తరువాత భాగము ఈ విధముగా చెప్పుచున్నది నమ్మకమైన క్రైస్తవులు "నీతి కలుగునను నిరీక్షణ కొరకై ఎదురుచూచుచున్నారు." ἀπεκδέχομαι (*apekdechomai*) అను గ్రీకు క్రియాపదము యొక్క అర్థము "ఆతురతతో

వేచియుండుట." NCV చెప్తుంది, "ఈ నిరీక్షణ కొరకు మేము ఆతురతతో ఎదురుచూచుచున్నాము." పౌలు "నిరీక్షణ"ను సూచించినప్పుడు, అది పరిస్థితులపై ఆధారిత భావన, అనగా మన మనస్సులోనున్న నిరీక్షణ భావోద్రేకములను కలిగించునట్లు అర్థం చేసుకొనబడలేదు. బదులుగా, నిరీక్షణ అనగా లక్ష్యభావనగా అనగా నిరీక్షించబడునదన్న అర్థమును ఇస్తుంది; ఆయన మనము దేనిని గూర్చి నిరీక్షిస్తున్నామో దానిని సూచిస్తుంది - అనగా ఈ సందర్భంలో, "నీతి"ని సూచిస్తుంది, నీతి స్పష్టంగా తెలియజేయబడుతుంది.

ఆత్మాశ్రయ భావనను కలుగజేయు నిరీక్షణకొరకు మనము వేచియుండనవసరం లేదు. ఆపాదించబడిన నీతిని గూర్చి మనము ఇప్పుడే చెప్పుకొనవచ్చును. దేవుని వాగ్దానములలో దీనిని మనము విశ్వాసము ద్వారా అంగీకరించవచ్చును. పౌలు రోమీయులకు ఈ విధముగా వ్రాసెను,

> ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడు ఎవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను (రోమా. 8:29, 30).

స్పష్టంగా, మనము ఆ మహిమను అవగాహన చేసుకొనే పరిస్థితిలో లేము; కాని మన నిత్యుడగు దేవుని యొక్క మనస్సులో, అది జరుగుతున్నదే. మనము ఆయనయందు విశ్వాసముంచినట్లైతే, మన బాహ్యనేత్రములతో దానిని చూడలేకపోయినను, "విశ్వాసము" ద్వారా మనము ఆతురతతో ఎదురుచూచుచున్నటువంటి సత్యము అది. ప్రస్తుతము దేవుడు మాట్లాడినటువంటి మనకున్న నీతి ఎంత నిశ్చయమో మన మహిమ కూడా అంతే నిశ్చయము.

**వచనము 6. యేసు క్రీస్తునందు** అను మాటతో పౌలు ఈ వచనమును మొదలుపెట్టెను. గలతీ పత్రిక నేపథ్యంలో, మరియు పౌలు ఇతర పత్రికల యొక్క నేపథ్యంలో, "క్రీస్తునందు" అనగా "క్రీస్తు పరిపాలనలో" అని అర్థం. విశ్వాసము ద్వారా కృపా సువార్త చేత ధర్మశాస్త్రము రద్దుచేయబడింది గనుక మునుపటి నిబంధన సంబంధములోని తేడాలు అదృశ్యమయ్యాయి. జాతి మరియు ఆర్థిక స్థితిని గూర్చిన విభేదములు దేవుని దృష్టిలో లేవు (అందరును ఒకటే) (3:23-29). ఎఫెసీ. 1:3-14లో, "క్రీస్తునందు," "ఆయనలో," "ప్రియునియందు" అని చెప్పబడిన పదసమూహములు తరచుగా కనిపిస్తుంటాయి. ఎఫెసీ. 1:3 చెప్తుంది, దేవుడు "*క్రీస్తునందు* పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను"; మరియు ఎఫెసీ. 1:10లో "పరలోకములో ఉన్నవేగాని భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును *క్రీస్తునందు* [దేవుడు] ఏకముగా సమకూర్చెను" అని చెప్పబడింది (ఉద్ఘాటన జోడించబడినది). పౌలు ఆలోచన/అర్థం స్పష్టమాయెను. ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును "క్రీస్తునందు," సంఘమైనటువంటి ఆయన శరీరములో, కనుగొనబడుతుంది (ఎఫెసీ. 1:22, 23).

“క్రీస్తుయేసునందు” **సున్నతిపొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు** అని పౌలు వివరించెను. “ఏమియు లేదు” అను పదము గ్రీకు పదమైన ἰσχύω (*ischuō*) అను పదము నుండి వచ్చింది, అనగా ఇది సాంకేతిక చట్టపరమైన పదము, దీనికి “చెల్లుబాటు అయ్యేది” లేదా “అమలులో ఉండేది” అను అర్థము.[16] NIVలో ఈ పదమును “విలువలేనిది” అని అనువదించబడెను. క్రీస్తునందు ఆత్మీయ జీవనశైలికి సంబంధించి, “సున్నతిపొందుట” మరియు “సున్నతిపొందకపోవుట” అనేది గలతీయులకు ప్రాముఖ్యత కాదు.

“సున్నతి” మరియు “సున్నతిలేకపోవుట” అని చెప్పినప్పుడు, పౌలుకు అవి సామాన్యమైన శస్త్రచికిత్స కంటే ఎక్కువగా వాటిని సూచించాడు. ఈ రెండు పదములు ఆచారము పాటించే బృందమును మరియు పాటించని బృందమును అనగా రెండు విధములైనటువంటి ప్రజలను సూచిస్తున్నాయి, వారెవరనగా యూదులు మరియు అన్యులు. అయితే, ఈ సందర్భంలో, ఆయన ఆచారమును/ సంప్రదాయమును గూర్చి మాత్రమే ఆలోచన చేస్తున్నాడు. పౌలు ఈ సమస్య ఊరకే విడిచిపెట్టలేదు. తీతు (ఒక అన్యుడు) విషయములో ఈ ఆచారమును ఆయన తిరస్కరించెను, “తద్వారా సువార్త సత్యము [సహోదరుల] మధ్య నిలచును” (2:5). క్రైస్తవునికి, సున్నతి అనునది విలువలేనిదిగా ఉంటుంది. పౌలు తిమోతిని (యూదుడిని) తన బృందములో/సహచరునిగా చేర్చుకొనినప్పుడు, ఇతనికి సున్నతి చేయించుట మంచిదనుకొనెను - కానీ కేవలము యూదులను బట్టి మరియు వారిని క్రీస్తు కొరకు సంపాదించవలెనను ఉద్దేశము వలన మాత్రమే ఇలా చేసెను (అపొ. 16:1-3). ఈ చర్యలో ప్రియముగా ఉన్నటువంటి విషయమేదనగా సువార్త కేంద్రముగా ఉండడం. అత్యంత విరుద్ధమైనదేమనగా, రక్షణ పొందుకొనుటకు సున్నతి అనేది అవసరం అని యూదులు బోధించుచున్నారు. పౌలు పత్రిక వ్రాయుటకు గల కారణము ఇదే. ధర్మశాస్త్రము యొక్క ఆధీనములో సున్నతి అనేది అవసరం, కాని ఇది రక్షణకు అవసరమైనదని బోధించనవసరం లేదు (5:1-4). అది మునుపటి కాలమునకు సంబంధించినది. సువార్త కాలములో, క్రీస్తులో ఆత్మీయ జీవనశైలికి ఇది దూరముగా ఉన్నది.[17]

సున్నతికి బదులుగా, క్రైస్తవులనుండి దేవుడు కోరుకొనునది ఏమనగా **ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే**. “విశ్వాసము” (πίστις, *pistis*) అను పదమునకు ఆ పదము ఉపయోగించబడిన నేపథ్యమును బట్టి రకరకాల అర్థములు కలవు.

*ఇది ఒక విషయమును గూర్చి అది నిజమైనది మరియు సత్యమైనది అని తెలివితేటలను బట్టి అంగీకరించుట కావచ్చు*, అది కోరదగినదైనను (క్రైస్తవుని యొక్క నిరీక్షణ విశ్వాసము లాటిది; హెబ్రీ. 11:1), కోరదగనిదైనను (వణకుచున్న దయ్యముల యొక్క భయముతో కూడిన నమ్మిక; యాకోబు 2:19). ఈ రెండు ఉదాహరణలు ఆత్మాశ్రయ నమ్మకమును వివరిస్తాయి.

గ్రీకు వ్యక్తీకరణములో అనగా πίστις Χριστοῦ (*pistis Christou*). *ఉపయోగించబడినట్లు, “విశ్వాసము” అనేది అలాంటి విశ్వాసము (లేదా, వేరొకవిధముగా, నమ్మకత్వముగా) సూచించవచ్చు*. నేపథ్యము ఆధారము

చేసికొనినట్లైతే, ఈ పదసమూహము యొక్క అర్థము "క్రీస్తు విశ్వాసము" లేదా "క్రీస్తునందు విశ్వాసుల విశ్వాసము" (2:16; 3:22; రోమా. 3:26 చూడండి).

*పదము కొన్నిసార్లు "విశ్వాసము"ను సూచిస్తుంది అనగా క్రైస్తవులు నమ్మికయుంచునది.* ఈ ఉపయోగములో, "విశ్వాసము" రక్షణ సందేశ సువార్తలో ఉన్నవారందరిని గూర్చిన బయల్పాటు. అనగా "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను" (యూదా 3) అని యూదా చెప్పినట్లుగా సువార్త మాత్రమే.[18]

5:6లో, "విశ్వాసము" అనగా విశ్వాసి బోధన మరియు ఒప్పింపబడుట యొక్క ఆత్మాశ్రయ నాణ్యత. దీనిలో నిరీక్షణ అను సూత్రము ఉన్ననూ (హెబ్రీ. 11:1 వలె), ఆది కార్యసాధకమగువరకు, అది నేటి యుగములో లేదా రాబోవుచున్న యుగములో తక్కువ ఉపయోగముగానే ఉంటుంది. ఈ విశ్వాసము "ప్రేమను వ్యక్తపరచు" "కార్యసాధకమైన" విశ్వాసముగా ఉండాలి. "కార్యసాధకము" అను పదము గ్రీకు పదమైన ἐνεργέω (*energeō*), అను పదము నుండి వస్తుంది, ఇది "శక్తి" మరియు "ఉత్తేజపరచు" అను ఆంగ్ల పదాలకు శబ్దపరముగానే కాక సంభావిత పరముగా కూడా (ఈ ఆంగ్ల పదాలకు) సంబంధించినది. ఇక్కడ భాష "క్రియలు లేని విశ్వాసము మృతము" అని యాకోబు చెప్పిన మాటలను పోలియున్నది (యాకోబు 2:26). "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి" అని ఆయన హెచ్చరించెను (యాకోబు 1:22). 2 పేతురు 1:5-11లో గల సద్గుణాలనేవి, ఆత్మీయ ఎదుగుదలకు మరియు అభివృద్ధికి సంబంధించిన దశల యొక్క ప్రాథమికత స్థితి నుండి అత్యంత పరిపక్వత స్థితికి మధ్య ఉన్నటువంటి లక్షణాలుగా ఇవ్వబడ్డాయి.

క్రైస్తవ విశ్వాసము ఎల్లప్పుడును కార్యసాధకముగా ఉండాలి. దేవుని యెదుట లెక్కించబడేది ఎదనగా "ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే." ఆయన ఆజ్ఞలయెడల విధేయత మరియు ప్రేమ విడదీయరాని వాస్తవాలుగా యేసు స్పష్టపరచాడు (యోహాను 14:15-24; 15:10-17). మంచి కార్యములు చేయుటలోగల అనేకమైన ఉద్దేశాలు చేయువానియొక్క విలువను తగ్గించగలవు. పోటీపడు ఆత్మ, స్వీయ-మహిమను పొందుకోవాలను కోరిక, నీతిగా తీర్చబడుటకు సొంత ప్రయత్నము, లేదా ఒకరిని ఇబ్బంది పెట్టాలను చూచుట ద్వారా తలపెట్టే మంచి పని, ఆ చేయువాడికి విలువలేనితనముగా ఉంటుంది. ఈ సత్యము పౌలు ద్వారా స్పష్టపరచబడెను, "బీదలపోషణకొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరము అప్పగించినను, ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు" (1 కొరింథీ. 13:3).

"ప్రేమవలన కార్యసాధకమైన విశ్వాసము" అను పదసమూహము ద్వారా, పౌలు చెప్పదలచినదేమనగా, ప్రేమగల కార్యములు చేయుటకు విశ్వాసము ఒకడిని చైతన్యపరచుట లేదా ప్రోత్సాహపరచుట. అలాంటి కార్యములు (ప్రేమగల కార్యములు) విశ్వాసమును సూచిస్తాయి గనుక ἀγάπη (*agapē*)గా పిలువబడే ప్రేమను అపొస్తలుడు సూచిస్తున్నట్లు స్పష్టమౌతుంది. క్రైస్తవ విశ్వాసము నుండి వెలువడే చోదక శక్తి మరియు

ఇది దైవికమైన జీవితమును ఫలమును ఇస్తుంది. మానవుల యెడల తన గొప్ప ప్రేమను కనుపరచుకొని మరియు గొల్గొతాపై సిలువలో ప్రేమ యొక్క అత్యధిక రూపమును చూపించి మన హృదయములను తాకిన దేవునినుండి ప్రేమించుట ఎలాగో మనము నేర్చుకున్నాము. ఆయన ప్రేమించుట మనకు బోధించెను మరియు ప్రేమించుటకు శక్తినిచ్చెను. "ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము" అని యోహాను వ్రాసెను (1 యోహాను 3:16). ఆయన ఈ మాటలను కూడా వ్రాసెను: "మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది" (1 యోహాను 4:10); "ఆయన మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (1 యోహాను 4:19). ఈ వాక్యభాగములన్నియు కూడ నామవాచకమైన *agapē* మరియు/లేదా సంబంధిత క్రియాపదమైన ἀγαπάω (*agapaō*) ఉపయోగించాయి. ఈ రెండు పదముల యొక్క ప్రాథమిక అంశము ఏమనగా ఇది ఏ వ్యక్తివైపు చూపిస్తుందో ఆ వ్యక్తి తరుపున జరిగించే ప్రయోజనకరమైన చర్య/కార్యము.

## గలతీయుల పొరపాటు/తప్పు (5:7-9)

**7మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి; సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను? 8ఈ ప్రేరేపణ మిమ్మును పిలుచుచున్నవానివలన కలుగలేదు. 9పులిసిన పిండి కొంచెమైనను ముద్ద అంతయు పులియచేయును.**

పాత ధర్మశాస్త్రపు కాడినుండి/భారమునుండి యూదా క్రైస్తవులు విడిపించబడిరి గనుక, తమనుతాము మరల దానికి కట్టుబడి ఉండకుడి అని పౌలు తన పాఠకులను హెచ్చరించెను.

**వచనము 7. మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి** అని చెప్పబడిన వాక్యమనేది గలతీయుల యొక్క ఆత్మీయ పందెమును (4:9, 15 చూడండి) గూర్చిన పౌలు వ్యాఖ్యానములోని ప్రారంభ మాటలు. క్రైస్తవులను విశ్వాసమువైపు మరియు సహనమువైపు నడిపించడానికి పౌలు తరచు క్రీడా సంబంధమైన అలంకార రూపములను ఉపయోగించెను. గ్రీకు సంస్కృతిని వర్ణించు గొప్ప క్రీడా పోటీలను గూర్చి ఆయనకు బాగుగా తెలియును. నాలుగు గొప్ప హెల్లీనీయుల (గ్రీకుల) ఆటలను Olympia, Delphi, Isthmia, మరియు Nemea వద్ద క్రమముగా నిర్వహించేవారు. అదనముగా, ఏథెన్స్లో ప్రసిద్ధిచెందిన వార్షిక పండుగయైన Panathenaea మరియు గ్రీసు చుట్టూ ఇతర పండుగలు గ్రీకు సంస్కృతిలో కీలకమైనటువంటి భాగములు.

పౌలు తనకుతాను ఆర్థికంగా సహాయము చేసుకొనుట కొరకు అలాంటి సంఘటనలు ఆయనకు గొప్ప అవకాశములను ఇచ్చియుండవచ్చును. రెండవ సువార్త యాత్రలో ఆయన కొరింథీ పట్టణములో ఉండగా, ఆయన తోలు పనిచేసేవాడు,[19] అనగా

డేరాలు కుట్టేవాడు (σκηνοποιός, *skēnopoios*; అపొ. 18:1-3). ఆయన తయారు చేసినవాటిని కొరింథీ అధ్యక్షత వహించిన Isthmian క్రీడలను తిలకించుటకు వచ్చిన ప్రేక్షకులకు మరియు (ఆ క్రీడలలో) పాలుపొందుకొనేవారికి అమ్మేవాడు. ఆయన తన వ్యాపారమును అక్కడ నడుపుటవలన, సంత స్థలాలలో మరెక్కువగా నడుపుటవలన, ఈ క్రీడలను గూర్చి పౌలు మరెక్కువ సమాచారమును వినియుండవచ్చును. పౌలు ఏ సందర్భంలోనైననూ సరే 1 కొరింథీ. 9:24-27లో కనిపించు అలంకార రూపకములగు: "పందెపు రంగం," "బహుమానము," "పందెమందు పోరాడువారు," "[జయము] కిరీటము," "గాలిని కొట్టువాడు," "నా శరీరమును నలుగగొట్టుచున్నాను," మరియు "భ్రష్టుడు" వంటివాటిని ఉపయోగించెడివాడు.[20]

పత్రికలలో, "పరుగు" (τρέχω, *trechō*) అను పదమును అలంకార రూపకముగా పదిమార్లు ఉపయోగించెను; వీటిలో తొమ్మిది, క్రీడలలో క్రైస్తవుడు పోటీపడుచునట్లు వర్ణిస్తాయి.[21] పౌలు యెరూషలేము వెళ్లిన తన పర్యటనను గూర్చి సంక్షిప్తంగా తన ఆత్మకథను చెప్తున్న సందర్భంలో ఈ పదము ఈ పత్రిక యొక్క ముందు భాగములో (ప్రారంభ అధ్యాయములలో) కనిపిస్తుంది. ఆయన అన్యులకు ప్రకటించిన సువార్త విషయమును అక్కడ కొంతమంది సంఘ నాయకులకు తెలియజెప్పెను. ఆయన ఈ విధముగా వ్రాసెను, "నా ప్రయాసము వ్యర్థమవునేమో, లేక వ్యర్థమైపోయినదేమో అని నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్తను ప్రత్యేకముగా విశదపరచితిని" (2:2).

5:7లో ఉన్న "బాగుగా పరుగెత్తుచుంటిరి" అని చెప్పబడిన పదసమూహము గలతీ సంఘముల యొక్క గత కాలమును సూచిస్తుంది. పౌలు దీనిని వారి ప్రస్తుత పరిస్థితితో పోల్చుచూ, గలతీయులు తాము ఉంటున్న ప్రస్తుత పరిస్థితిని కొనసాగించిన యెడల విపత్తు పరిణామాలు తప్పవని చెప్పెను. వారు "క్రీస్తులో నుండి బొత్తిగా వేరుచేయబడతారు" (5:4).

**సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును యెవడు అడ్డగించెను?** అని పౌలు గలతీయులను అడిగెను. క్రియాపదములను పరిగణలోకి తీసుకొంటే మరింత అక్షరార్థ అర్థమునిచ్చు ప్రశ్న ఏమనగా "సత్యమునకు ఎల్లప్పుడు విధేయులు కాకుండా ఎవరు మిమ్మును క్రిందికి లాగుతున్నారు?" క్రీడలలో పరిగెత్తువాని యొక్క రూపకముతో NIV సంబంధమును కొనసాగించింది. క్రియపదమైన "అడ్డగించెను" (ἐνκόπτω, *enkoptō*), అను పదము యొక్క శబ్ద వ్యుత్పత్తి అర్థముపై ఆధారపడితే, అది "సత్యాన్ని పాటించకుండా ఉండుటకు మిమ్మును ఎవరు *నరికివేసెను*"? అన్నటువంటి అనువాదమును ఇస్తుంది (ఉద్ఘాటన జోడించబడినది). పోటీలో పరిగెత్తుచుండగా ఒకడు మరొకనికి సమీపముగా వెళ్లినప్పుడు అది పందెములో కొనసాగకుండా అతడు తడబడునట్లు చేస్తున్న లేదా గీత తప్పిపోయేట్లు చేస్తున్న చిత్రమును ఇది భావిస్తుంది.

పరిగెత్తువాడు గీత తప్పిపోవడం లేదా గీత బయటకు వచ్చేయడం అనేది నేడు ఉన్నట్లు ప్రాచీన క్రీడలలో కూడా ఉండేది. గలతీయులు తమకు జరగబోవుదానిని అంగీకరిస్తునారన్న విషయముతో దీని యొక్క ఆత్మీయ అన్వయింపు సరిపోతుంది. పౌలు మాటలు స్పష్టమైనవి: క్రీస్తులో స్వాతంత్ర్యమను నూతన జీవితమును మొదలుపెట్టిన ఎవరైనా మోషే ధర్మశాస్త్రమునకు ఇంకను దాసులై ఉంటె, క్రైస్తవులు

పరిగెత్తుటకు పిలువబడిన ఆ పందెపు రంగములో అర్హులుగా ఉండరు. ఈ అధ్యాయము యొక్క ప్రారంభములో ఉపయోగించబడిన ఇతర అలంకార రూపకముల భాషలో, ధర్మశాస్త్రమును ఆచరింప బద్ధుడైయున్నవాడు "దాస్యమను కాడిక్రింద" "చిక్కుకున్నాడు మరియు ధర్మశాస్త్రము యావత్తును ఆచరింప బద్ధుడైయున్నాడు" (5:1, 3). వాస్తవానికి, అతడు "క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడియున్నాడు" మరియు "కృపలోనుండి తొలగిపోయియున్నాడు" (5:4).

సత్యముకు విధేయులు కాకుండా మిమ్మును "యెవడు" అడ్డగించెను అనుదానికి సంబంధించి, ప్రశ్న అలంకారికంగా మాత్రమే ఉంది. నేపథ్యముబట్టి చూస్తే, పౌలు యూదులను మాట్లాడుచుండవచ్చు. దేవుని యెదుట నీతిమంతులముగా నిలువాలంటే సువార్తకు విధేయత చూపితే సరిపోదు - మోషే ధర్మశాస్త్రములో కొన్ని నియమాలను కూడా పాటించాలి అని చెప్పి గలతీలో ఉన్న క్రైస్తవులను వారు ఒప్పించారు.

"సత్యమును" (ἀλήθεια, *alētheia*) గూర్చి పౌలు వ్యాఖ్యానిస్తూ, క్రైస్తవ విశ్వాసమునకు మరియు ఆచారమునకు ఆధారముగా ఉన్న సువార్త మరియు ధర్మశాస్త్రము మధ్య గొప్ప వ్యత్యాసమును సూచిస్తుందని చెప్పెను. అందువలన, ఈ సందర్భంలో "సత్యము" అను పదము "సువార్త" అను పదమునకు పర్యాయపదముగా పనిచేస్తుంది. దేవుని ద్వారా మాట్లాడినది ఏదైనా సత్యమే; ఆయన ఏ కాలములో మాట్లాడినను, ఆయన వాక్యము సత్యము (యోహాను 17:17). అయితే, నేడు ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశమును (1 తిమోతి 1:6-11) మరియు దాని పాత్రను నీకు అర్థం చేసుకొనాలను కోరిక కలిగినట్లైతే, నీవు చూడవలసినది క్రొత్త నిబంధన గ్రంథము, ఇక్కడ ధర్మశాస్త్రమునకు మరియు సువార్తకు ("సత్యము") మధ్య వ్యత్యాసము స్పష్టముగా లేదు.

నాలుగవ సువార్త రచయితయైన యోహాను, "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును క్రీస్తుద్వారా కలిగెను[22]" అని చెప్పెను (యోహాను 1:17). యోహాను రెండు నిబంధనల మధ్య గొప్ప వ్యత్యాసము చూపించెను. అన్వయమేమనగా, యేసుక్రీస్తు ద్వారా, మునుపెన్నడు భూలోకంలో లేనిది - క్రొత్తది వచ్చెను. యోహాను చెప్పిన "[పరిపూర్ణ] కృపయు మరియు సత్యమును" (యోహాను 1:14) యేసు తెచ్చెను. ఇది సీనాయి పర్వతముపై మోషేకు ఇవ్వబడిన ధర్మశాస్త్రమునకు గొప్ప విరుద్ధంగా ఉంది.

హెబ్రీ రచయిత, ధర్మశాస్త్రమును గూర్చి "రాబోవుచున్న మేలు ఛాయగలది" అని వివరించాడు (హెబ్రీ. 10:1). ధర్మశాస్త్రములోని వివిధ అంశములను గూర్చి పౌలు ఇలా చెప్పెను, "ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది" (కొలస్సీ. 2:17). ఒకదాని యొక్క ఘన పదార్థము, ప్రకాశవంతమైన వెలుగులో, దాని ఛాయను గోడపై లేదా నేలపై విసురుతుందన్న అర్థమును సూచిస్తుంది ఈ చిత్రము. ఛాయ పదార్థములేనిది, తేలికైనది నిజమైన పదార్థం లేనిది. అయితే, ఇది (ఛాయ) ఆ వస్తువు/వ్యక్తి యొక్క రూపమునకు అనుగుణంగా ఉన్నది గనుక, ఆ వస్తువు/వ్యక్తి యొక్క ఆకారమును గూర్చి కొంత జాడను మనకు తెలియజేస్తుంది.

అదే విధంగా, ధర్మశాస్త్రము కొన్నిసార్లు అస్పష్టంగా ఉన్ననూ, క్రీస్తు సువార్తను ఏర్పరచు ఆత్మీయ వాస్తవికతలను గూర్చి ప్రాముఖ్యమైన అనేక అంశములకు ధర్మశాస్త్రము ఛాయగా ఉంది. ఉదాహరణకు, సంఘము మరియు దేవుని ఆత్మ నివశించు వ్యక్తిగత క్రైస్తవునికి సంబంధించి ఆలయమనేది (నిజమైన) దేవాలయము యొక్క ఛాయ (1 కొరింథీ. 3:16, 17; 6:19, 20). దేవాలయము యొక్క రాళ్లు దేవుని ఆత్మీయ ఆలయమును నిర్మించు సజీవ రాళ్లకు ఛాయగా ఉన్నాయి (1 పేతురు 2:4, 5). ధర్మశాస్త్రము కాలములో, ఎడారి ప్రయాణములో సర్పము యొక్క విషమును తొలగించుటకు (విశ్వాసము ద్వారా) ఇత్తడి సర్పము చేయబడెను. విశ్వాసిని సాతానుని కోరల యొక్క ఘోరమైన గాయము నుండి విడిపించి నిత్యజీవమును ఇచ్చిన సిలువవేయబడిన క్రీస్తు ఛాయను సూచిస్తుంది (యోహాను 3:14, 15). త్యాగం చేయబడుతున్న గొర్రెపిల్ల "దేవుని గొర్రెపిల్ల" (నిజమైన గొర్రెపిల్ల) యొక్క ఛాయగా ఉంది (యోహాను 1:29). సువార్తకు దాని (ధర్మశాస్త్రము) విలువైన సాక్ష్యము ఉనప్పటికీ, ధర్మశాస్త్రము మానవునిని రక్షణతో మరియు పాప క్షమాపణతో ప్రదర్శించుటకు ఉద్దేశించినది కాదు (యోహాను 5:39, 40).

**వచనము 8. ఈ ప్రేరేపణ మిమ్మును పిలచుచున్నవానివలన కలుగలేదు** అని పౌలు చెప్పెను. ఇక్కడ చెప్పబడిన "ప్రేరేపణ," దేవుని చేత అంగీకరించబడుటకు సున్నతిని అంగీకరించాలి మరియు ధర్మశాస్త్రములో కొన్ని నియమాలను పాటించాలనేది చిన్న నమ్మకము వలె కనిపిస్తుంది (అపొ. 15:1, 5). ఆ విషయానికొస్తే, వారుగాని యూదులు గాని క్రీస్తును తిరస్కరిస్తున్నట్లు కాదు. అయితే, వారు రక్షణను పొందుకున్న నూతన విశ్వాసమను స్థానమును పురాతన యూదుల మతము తీసుకొనలేదు అని గలతీయులు ఒప్పించబడ్డారు.

ప్రతి దేవునిని ఆరాధిస్తూ "సురక్షితముగా" ఉండుటకు ప్రయత్నిస్తున్న ఏథెన్సు పట్టణస్తుల వలె లేరు గలతీయులు. వారి బహుదేవతారాధన కలిగిన నేపథ్యంలో, వారు ఆరాధనకు కొన్ని బొమ్మలను పెట్టి లెక్కలేనన్ని దేవతలకు బలిపీఠములను కట్టించెను. ముఖ్యమైనది లేదా ప్రతీకారముగా ఉండే ఒక దానిని తొలగించుటవలన భయము కలిగి, వారు "తెలియబడని దేవుళ్లకు" కూడా బలిపీఠములను కట్టిరి. పౌలు నగరములో నడచుచుండగా అలాంటి ఒక బలిపీఠమును చూచెను (అపొ. 17:23). అయితే, సువార్తకు జోడుగా ధర్మశాస్త్రము యెడల కూడా విధేయత చూపాలను "ప్రేరేపణ" దేవుని యొద్ద నుండి వచ్చినది కాదు. వాస్తవానికి అది సాతాను నుండి వచ్చినది. ఈ క్రైస్తవ ధర్మశాస్త్రమును అనుసరిచువారు తమను తాము "సురక్షితముగా" ఉంచుకొనుట లేదు; వారు తమ నిత్య గమ్యమును భరించుచున్నారు (గలతీ. 1:6-9; 3:10; 5:2-4 చూడండి).

**వచనము 9. పులిసిన పిండి కొంచెమైనను ముద్ద అంతయు పులియచేయును** అని పౌలు హెచ్చరించెను. ఎన్నడును పిండి పిసకని లేదా పిండిని "పులియబెట్టని" (ζύμη, *zumē*) నేటి పాఠకులకు అర్థమయ్యేట్లు వివరించుటకు NASB అనువాదకర్తలు "పిండి" అను పదమును జతచేసిరి. "ముద్ద" అను పదమునకు గ్రీకు పదము (φύραμα, *phurama*) ఇది "నీరు చేత మెత్తగా కలుపుబడినదానిని సూచిస్తుంది."[23] రోమా. 9:21లో

ఇది మట్టి "ముద్ద" అని ఉపయోగించబడెను, క్రొత్త నిబంధనలో ఈ పదమును ఉపయోగించిన మిగతా సంఘటనలన్నిటిలో ఇది పిండిగా ఉపయోగించబడింది.[24]

1 కొరింథీ. 5:6లో పౌలు ఇదే విధమైన ఉపమానమును ఉపయోగించెను, అక్కడ లైంగిక అనైతికత (πορνεία, *porneia*, "వ్యభిచారం") యొక్క తీవ్రత కలిగిన సందర్భంలో సంఘము యొక్క అసహనం గూర్చి చెప్పాడు. నేడు అనేక నౌకాశ్రయ నగరముల వలె కొరింథీ పట్టణం దుర్మార్గమైన పట్టణం. ఇది 1 కొరింథీ. 5:1, 2, 6 ద్వారా మనకు స్పష్టమౌతుంది, అక్కడ వారిమధ్యలో జరుగుచున్న పాపమును బట్టి సంఘము బాధపడక, గర్వపడుతూ అతిశయపడుతున్నారు. స్పష్టంగా, దేవుని కృప చాలా గొప్పది గనుక తరచు చేస్తున ఈ పాపములను అది కప్పుతుంది అని వారు ఆలోచన చేస్తున్నారు. పాపి కొరకు మరియు సంఘములోని ఆత్మీయ యదార్థతను కాపాడుకొనుట కొరకు, "ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై అట్టివానిని సాతానునకు అప్పగింపవలెనని" అపొస్తలుడు వారిని ఆజ్ఞాపించాడు (1 కొరింథీ. 5:5). దీని ద్వారా, ఆ వ్యక్తి యొక్క మారుమనస్సును ప్రభావితం చేయుటకు వారి సహవాసము నుండి ఆయన వారిని బహిష్కరించుటను మరియు అలాంటి అనైతిక ప్రవర్తనకు అంత పట్టింపులేదను ముగింపుకు వచ్చువారిని అరికట్టుటను సూచిస్తుంది.

పులిసిన చిత్రము యొక్క ప్రతికూలమైన లేదా వినాశనకరమైన ప్రభావముగా బైబిల్లో మొదట్లోనే నిర్గమకాండము 12:14-20లో చెప్పబడింది.[25] లౌకిక సాహిత్యములో మరియు యూదా బోధకుల ఉపయోగములలో ఇది సామెతగా ఉంది. గలతీ 5:9లో, "పులిసిన" అను పదము పాడుచేయు ప్రభావముగలదిగా సూచిస్తుంది. ఇది గలతీ సంఘములపై ధర్మశాస్త్రపు సిద్ధాంతములను రుద్దుతూ క్రీస్తు సువార్తను చెరపగోరు యూదుల తప్పుడు బోధనలను సూచిస్తుంది (1:7). ఇది వారికి మాత్రమే ముప్పుగా లేదుగాని, ఈ తప్పుడు బోధ బోధింపబడుతున్న ప్రతిస్థలము వారికి మరియు ఏ కాలమువారికైనా ఇది ముప్పుగానే ఉంది.

## అపొస్తలుని ప్రతిస్పందన (5:10-12)

**[10]మీరెంతమాత్రమును వేరుగా ఆలోచింపరని ప్రభువునందు మిమ్మునుగూర్చి నేను రూఢిగా నమ్ముకొనుచున్నాను. మిమ్మును కలవరపెట్టుచున్నవాడు ఎవడైనను వాడు తగిన శిక్షను భరించును. [11]సహోదరులారా, సున్నతి పొందవలెనని నే నింకను ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల? ఆ పక్షమున సిలువవిషయమై అభ్యంతరము తీసివేయబడునుగదా? [12]మిమ్మును కలవరపెట్టువారు తమ్మును తాము ఛేదించుకొనుట మేలు.**

**వచనము 10.** గలతీయులు తమ ఇష్టప్రకారము ప్రవర్తించు విధానమును మానుకొనని యెడల వారి కొరకు పౌలు చెప్పినటువంటి అరిష్ట విధికి కొనసాగింపుగా వచనము 10 ఒక ఉపశమనంలాగ వచ్చింది. **మీరెంతమాత్రమును వేరుగా ఆలోచింపరని**

**ప్రభువునందు మిమ్మునుగూర్చి నేను రూఢిగా నమ్ముకొనుచున్నాను** అని చెప్పుచూ పౌలు వారిని ప్రోత్సహించెను. ఆయన వారిని విడిచిపెట్టలేదు కాని మారుమనస్సు పొంది మొదటి ప్రేమ తట్టు తిరుగుతారను నమ్మకం ఆయనకు ఉంది. అయినప్పటికీ, అపొస్తలుని నమ్మకం "ప్రభువునందు" ఉంది. గలతీయుల యొక్క సామెతల చంచలము వీక్షణలో, ఇది అర్థవంతమైనది.

యూదుల కంటెను వారి సమస్య గొప్పది కాదని పౌలుకు తెలియును. ఒక ప్రక్క ఉద్వేగభరిత ఆందోళనకు మరియు మరోప్రక్క ప్రభువుయందు ఆయనకున్న విశ్వాసముకు మధ్య నలిగిపోయాడు, తరువాతది అధిగమించి వారియందు ఆయనకున్న నమ్మకమును వ్యక్తపరచునట్లు చేసింది. ఆయన (క్రీస్తు) యెడల తమకున్న ప్రేమకు వారు మరల తిరిగిరావడం మాత్రమే గాక సత్యసువార్తను గూర్చి కూడా మరల ఒప్పించబడతారని ఆయన నమ్మెను.

పౌలు ద్వారా నమ్మకము అను ఈ వ్యక్తీకరణ దౌత్యముగా మరియు మానసికంగా తెలివైనదిగా ఉన్ననూ, దానికంటే మరింతగా అది సూచిస్తుంది. అతని నమ్మకం కోరుకున్న గమ్యమును పొందుటకు ఒక సాధనముగా మాత్రమే లెక్కించబడదు గాని గొప్ప అపొస్తలునిగా వర్గీకరించిన లోతైన ఆత్మీయ మరియు యథార్థత యొక్క ప్రతిబింబం. తన జీవితమును ఎల్లప్పుడు ప్రోత్సహిస్తూ నియంత్రిస్తున్న విశ్వాసము మరియు ప్రేమ యొక్క విజయము ఇది.

ఈ సమయంలో, క్రీస్తులో వారికి జన్మనిచ్చినటువంటి ఈ ప్రియ సహోదరులకు (4:19) మరియు వారిని తప్పుదారి పట్టించినవారికి మధ్య పౌలు ఒక గీత గీసాడు: **మిమ్మును కలవరపెట్టుచున్నవాడు ఎవడైనను వాడు తగిన శిక్షను భరించును.** ముందుజాగ్రత్తగా, పౌలు ఇక్కడ వారి పేరులను చెప్పలేదు. బదులుగా, తన అధికారమును, ఆత్మీయ పిల్లలను తనకు దూరముగా ఉంచుటకు ప్రయత్నించినవారిని తమతో కలుపుకోవాలని వారి పేర్లను చెప్పకుండా ఆయన వ్యవహరించెను. పత్రిక యొక్క ప్రారంభ అధ్యయములలో కూడా చూడగల అతని ఆగ్రహం, అర్థవంతమైనది. ప్రేమగల తండ్రి తన కుమారులను తనకు దూరముగ ఉంచుటకు లేదా వారికి హాని కలిగించుటకు ప్రయత్నించుచున్నవారి యెడల ఆగ్రహము చూపి, వారిని రక్షించుటకు ప్రయత్నించడా?

**వచనము 11. సహోదరులారా, సున్నతి పొందవలెనని నే నింకను ప్రకటించుచున్న యెడల ఇప్పటికిని హింసింపబడనేల?** అని అపొస్తలుడు విచారణ చేసెను. ఆయన అమాంతంగా ఈ ప్రశ్న ఎందుకు వేసెను? అతను ఇప్పటికీ సున్నతి బోధిస్తూ, తాను చెప్పేదానికి (బోధించేదానికి) మరియు చేసేదానికి పొసగడం లేదన్న తప్పుడు ఆరోపణలు తన ప్రత్యర్థులు చేస్తున్నారేమో. Kenneth L. Boles ప్రకారముగా, "'ఇంకను' (if) (*ei*) అను పదము, మాట్లాడువాడు తాను చెప్పుచున్నది నిజమని పరిగణించక, ఇతరులు దీనిని ఆరోపణలు చేస్తున్నప్పుడు తరచు ఉపయోగించే పదము (ఉదాహరణకు: యేసు ఈ విధముగా చెప్పినప్పుడు, 'నేను బయెల్జెబూలువలన దయ్యములను వెళ్లగొట్టుచున్నయెడల . . .')."[26]

"సున్నతి పొందవలెనని నే నింకను ప్రకటించుచున్నయెడల," అను

పదసమూహమును గూర్చి, ఆయన *ఇంతకుముందు* సున్నతిని గూర్చి ప్రకటించానని పౌలు అంగీకరించెను. వాస్తవానికి, పరిసయ్యునిగా మరియు మునుపు (గమలీయేలను) బోధకుని యొద్ద విద్యార్థిగా (అపొ. 22:3; 23:6; 26:5), తన "పితరుల" యొక్క విశ్వాసముయెడల నమ్మకముగాలేని మతవిరోధులను తక్షణమే పట్టి చంపడానికి సమ్మతించేవాడు (అపొ. 9:1, 2; 26:10) ఈ ఆచారము యొక్క అవసరతను గూర్చి ఆయన తరచూ ప్రకటించుచున్నాడు, అవిశ్వాసులైన యూదులు ఆయనను హింసించుటకు కారణమేమియు లేదు. తదుపరి, విశ్వసించు యూదులు కూడా ఆయనను వ్యతిరేకించుటకు ఆధారాలేవి లేవు.[27] అంతేకాక, గలతీయలోగాని లేదా ఇతర ప్రాంతములలోగాని తన పనిని అణగద్రొక్కడం యూదులకు అనవసరం.

పౌలు సున్నతిని ప్రకటించుటలేదు. వాస్తవానికి, ఆయన స్థాపించిన సంఘములలో సున్నతిని గూర్చి ప్రకటించుట ఆయన ఇష్టపడలేదు (2:3; అపొ. 15:1, 2 చూడండి) యెరూషలేములో అపొస్తలులు మరియు పెద్దలు సమావేశమవ్వడానికి గల కారణం ఈ అంశమును గూర్చి మాత్రమే. ఆయన ఇంకను సున్నతిని గూర్చి నిజముగా ప్రకటించుచున్నట్లైతే, ఆయన ఇంకా ఎందుకు హింసించబడుతున్నాడు? ఈ ప్రశ్నకు సహేతుకమైన సమాధానం ఏమియు లేదు. ఈ పత్రిక యెరూషలేము సభకు కొంచెము ముందే వ్రాయబడినట్లైతే, పౌలు యొక్క సువార్త యాత్రలలో మొదటిది ఆయన వెనకనే ఉన్నది. ఈ సమయములో, ఆయన మరియు బర్నబా గొప్ప హింసను ఎదుర్కొన్నారు (అపొ. 13:50; 14:5, 6); ఒకసారి ఆయన రాళ్లతో కొట్టబడి మరియు చావుకు దగ్గరైనాడు (అపొ. 14:19). మరింత హింస రాబోవుచున్నది.

సున్నతి పొందవలెనని ఆయన ఇంకను ప్రకటించుచున్నట్లైతే, **ఆ పక్షమున సిలువవిషయమై అభ్యంతరము తీసివేయబడునుగదా?** అని పౌలు చెప్పెను.[28] NRSV ఈ విధముగా అనువదిస్తుంది, "అలాగైతే సిలువ అభ్యంతరము తొలగించబడింది." సున్నతిని గూర్చిన సందేశము (ధర్మశాస్త్రము) మరియు సిలువను గూర్చిన సందేశము (సువార్త) పరస్పరము భిన్నమైనవిగా అపొస్తలుడు స్పష్టపరచాడు. NLT చెప్తుంది, "క్రీస్తు సిలువ ద్వారా రక్షణ దొరుకుతుందని నేను ప్రకటించకపోతే, ఎవరును అభ్యంతరపరచబడరు."

"అభ్యంతరపరచుట" అను అంశమునకు ఆధారము బైబిల్లో ఉంది. గ్రీకు నామవాచకమైన σκάνδαλον (*skandalon*) అను పదము నుండి వెలువడింది మరియు దాని సమాంతర క్రియాపదము σκανδαλίζω (*skandalizō*), దీనిని నుండి ఆంగ్ల పదమైన "scandal" (అభ్యంతరము) మరియు "scandalize" వెలువడినవి. ఈ పదములు ఒకనిని పడవేయాలను ఆలోచనతో కాలు అడ్డుపెట్టు ఉద్దేశమును సూచిస్తాయి. "అభ్యంతరము" అను అర్థమిచ్చు హెబ్రీ పదమైన מִכְשׁוֹל (*mikshol*)ను LXXలో అనువదించుటకు *skandalon* అను పదమును కొన్నిసార్లు "ఉపయోగింపబడెను."[29] ఉదాహరణకు, "గ్రుడ్డివానియెదుట అడ్డముపేయకూడదు" (లేవీ. 19:14) అని దేవుడు ఇశ్రాయేలీయులను హెచ్చరించిన సందర్భంలో ఇది (ఈ పదము) ఉపయోగించబడెను మరియు "[ధర్మశాస్త్రమును ప్రేమించువారు] తూలి తొట్రిల్లరు" కీర్తనలు 119:165లో ఉపయోగించబడెను.

5:11లో “అభ్యంతరముగా” పరిగణింపబడినది క్రీస్తు “సిలువ.” తరువాత పౌలు కొరింథీయులకు వ్రాసెను,

> సిలువనుగూర్చిన వార్త, నశించుచున్నవారిని వెఱ్ఱితనము గాని రక్షింపబడుతున్న మనకు దేవుని శక్తి. . . . యూదులు సూచక క్రియలను చేయుమని అడుగుచున్నారు, గ్రీసు దేశస్థులు జ్ఞానము వెదకుచున్నారు; అయితే మనము సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము. ఆయన యూదులకు *ఆటంకముగాను* అన్యజనులకు వెఱ్ఱితనముగాను ఉన్నాడు (1 కొరింథీ. 1:18-23; ఉద్ఘాటన జోడించబడినది).

అధికారకముగా ఖండించబడి మరియు నేరస్తునిగా చంపబడినవాడు యెవరినైనా ఎలా రక్షించగలడో యూదులకేమి మరియు అన్యులకేమి అర్థంకాదు అని ఈ వాక్యభాగము సూచిస్తుంది. చాలామంది ప్రజలు ఈ ఆలోచనను నిరర్థకముగా భావిస్తారు. సిలువ సువార్తలో, శరీర పునరుత్థానము కూడా ఉంది, ఇది గ్రీసు దేశస్థుడలకు వెఱ్ఱితనము. పౌలు అరేయొపగులో ప్రకటించినప్పుడు ఏథెన్సు తత్వవేత్తల ప్రతిస్పందన ద్వారా ఇది స్పష్టమౌతుంది (అపొ. 17:32). బహుశా, విద్యావంతుడైన గ్రీసు దేశస్థుడు ఇదే ముగింపుకు వచ్చియుండవచ్చు. ద్వితీయోపదేశకాండము 21:23లో మోషే చేసిన ప్రకటన యూదులకు తెలిసేయుండవచ్చు, దానినే పౌలు గలతీ. 3:13 వ్రాసాడు: “మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు.”[30] ఏమి “ఆటంకం”! సిలువ సువార్తను యూదులు త్రిప్పికొట్టారనుటలో ఆశ్చర్యం లేదు.

**వచనము 12.** ఘాటైన భాషను ఉపయోగిస్తూ **మిమ్మును కలవరపెట్టువారు తమ్మును తాము ఛేదించుకొనుట మేలు** అని పౌలు యూదులను గూర్చి చెప్పెను. “ఛేదించుకొనుట” అను మాటకు గ్రీకు పదము ἀποκόπτω (*apokoptō*) అనగా "కత్తిరించుట” లేదా “ఛేదించు” అని అర్థము. ఈ పదము ఎలా అర్థం చేసుకొనబడాలి?

పాత నిబంధన గ్రంథములో, “ఛేదించుట” అను పదము ఒక వ్యక్తి తన ప్రజల నుండి వేరుచేయబడినవానిని లేదా ఆ స్థలము నుండి వేరుచేయబడినవానిని గూర్చి తరచు చెప్తుంది, ఇది మరణ శిక్షగా సూచించబడుతుంది. ఇది పట్టణము యొక్క నాశనమును లేదా ప్రజలందరి యొక్క నాశనమును గూర్చి వర్ణిస్తుంది. అయితే, LXXలో దీనికి (ἀπόλλυμι, *apollumi*, or ἀποολλύω, *apolluō*) అను ఒక విభిన్నమైన పదము ఉపయోగించబడింది. 5:12లో పౌలు ఉపయోగించిన పదము (*apokoptō*) LXXలో చాలా అరుదు. అది ఉపయోగించబడినప్పుడు, ఇది శరీరమునుండి అవయవమును అనగా బొటన వ్రేలును, కాలి బొటన వ్రేలు లేదా చెయ్యి నరికివేయడమును సూచిస్తుందివ (ద్వితీ. 25:12; న్యాయాధి. 1:6, 7). మనుష్యులను సిగ్గుపరచుట కొరకు వారి వస్త్రములను చింపివేయుటను గూర్చి ఒకచోట చెప్పబడింది (2 సమూ. 10:4, 5) మరియు మరొక చోట ద్రాక్షాతీగెలను బాగుచేయుటకు ద్రాక్షాతీగెలను కత్తిరించు పనివాని సందర్భంలో ఉపయోగించబడింది (యెషయా 18:5). ఇక్కడ ఆ పదమును అర్థం చేసుకొనుటకు సంబంధమైనది ఎక్కడ ఉన్నదంటే ద్వితీయోపదేశకాండము 23:1లో ఉంది, అక్కడ నపుంసకుడైన మానవుని సూచిస్తుంది.[31]

ఈ నేపథ్యమును బట్టి చూస్తే, పౌలు అలంకార రూపకముగా మాట్లాడుటలేదు గాని

యూదులు నిజముగానే "తమ్మును తాము ఛేదించుకొనుచున్నారని" పౌలు చెప్పినట్లు స్పష్టమౌతుంది. ఫిలిప్పీ. 3:2, 3లో యూదులను గూర్చి పౌలు వ్రాసినప్పుడు, ఈ భాష సమాంతరముగానే ఉంది: "కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండుడి, దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా ఉండుడి, *ఈ ఛేదన నాచరించువారి* విషయమై జాగ్రత్తగా ఉండుడి; ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే *సున్నతి ఆచరించువారము*" (ఉద్ఘాటన జోడించబడినది). "సత్యము" అను పదము మూలమైన భాషలో లేనప్పటికీ, ఈ అనువాదము గ్రీకు పాఠ్యంలో చాలా సరళంగా సంగ్రహించే, గౌరవప్రదమైన మరియు నిష్పాక్షికమైనది.[32] "తప్పు ఛేదన"ముగా (తెలుగులో భాషలో "ఈ ఛేదన") అనువదించబడిన పదమునకు అక్షరార్థ అర్థమేమనగా (κατατομή, *katatomē*) అనువదించబడిన పదము "ఛేదించుట", "నిజమైన ఛేదన"కు (περιτομὴ, *peritomē*) అర్థమేమనగా "సున్నతి" ("చుట్టూ కోయుట").

నేటి పాఠకులు ఈ వాక్యభాగములను అసహ్యకరమైనదిగా భావించవచ్చు, కాని ఈ భాష యేమని స్పష్టం చేస్తుందంటే తమ అన్య సహోదరుల నుండి చర్మము శరీర సున్నతిని ఆశించుట మాత్రమే కాక స్వచ్ఛమైన సువార్తను కూడా ఛేదించుచున్నారు (1:6, 7 చూడండి) అని చెప్పి పౌలు వారియెడల ఆగ్రహం కలిగి ఉన్నాడు. ఈ యూదుల పనుల యొక్క తీవ్రమైన పరిణామాల వీక్షణలో, ఇది ఆహ్లాదకరమైన సమయము కాదని, తన పాఠకులను సత్యము యొక్క పూర్తి ప్రభావముతో వారిని కుదిపివేయాలని నిర్ణయించుకున్నాడు.

## "స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి" (5:13-15)

**[13]సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమకలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి. [14]ధర్మశస్త్రమంతయు - నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది. [15]అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి.**

**వచనము 13. సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి** అని పౌలు వ్రాసెను. (ఆంగ్లములో) For (γάρ, *gar*) అను కలిపే పదము మునుపు వచనములలో ఆయన చెప్పినదానిని కొనసాగిస్తుందని అర్థము. క్రీస్తులో తాము (గలతీయులు) పొందినటువంటి క్రొత్త స్వతంత్ర్యమును నుండి ధర్మశాస్త్రము యొక్క దాస్యములోకి నడుపుటకు ప్రయత్నిస్తున్న యూదులపై ఆయన తిరస్కరించుటకు ఆశపడుచున్నాడు.

"స్వాతంత్ర్యము" అను అంశము అధ్యాయము 4లో ఇవ్వబడిన రెండు నిబంధనలను తెలియజేయు రూపకమునకు అనుగుణంగా ఉంది. వాక్యభాగములో,

దాసియైన హాగరు సీనాయి నిబంధనను (ధర్మశాస్త్రము) సూచిస్తుంది, శారా పరలోక నిబంధనను (సువార్తను) సూచిస్తుంది. పరలోక నిబంధనను గూర్చి మాట్లాడుతూ, అయితే "పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది మనకు తల్లి" (4:26) అని పౌలు చెప్పెను. ఆయన ఇలా ముగించెను,

> కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము. ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి (4:31; 5:1).

ఇది ధర్మశాస్త్రము నుండి విడుదల అని అధ్యాయములు 4 మరియు 5 ద్వారా స్పష్టమౌతుంది. దేవుని ప్రజల సంఘాలపై గాని లేదా గలతీ సంఘముపై గాని ధర్మశాస్త్రమును రుద్దే హక్కు యూదులకు లేదు.

గలతీయులు "స్వతంత్రులుగా" ఉండుటకు "పిలువబడితిరి" అని పౌలు ఒత్తి చెప్పెను. అందువలన, వారు స్వతంత్రులుగానే ఉండాలి. దాసులకు కొన్నిసార్లు స్వతంత్రులుగా ఉండే అవకాశం దక్కుతుంది (నిర్గమ. 21:1-6; 1 కొరింథీ. 7:21-23). ఆగస్టు పాలించు కాలములో, అనేకమంది దాసులు స్వతంత్రులుగా చేయబడ్డారు గనుక సామ్రాజ్యంలో ఇటువంటి ధోరణిని అరికట్టడానికి చట్టాలను అమలుపరచడం అవసరంగా పరిగణించాడు.

ప్రాచీన ప్రపంచములోని ప్రజలు రకరకాల వివిధ రకాలుగా బానిసలుగా అయ్యారు: (1) యుద్ధంలో బంధింపబడుట ద్వారా; (2) అపహరణ లేదా దొంగతనము ద్వార; (3) కొన్ని ప్రత్యేక నైపుణ్యతలు కలిగినదానిని బట్టి (వారిని) కొనుట ద్వారా; మరియు (4) శిశువులుగా విడిచిపెట్టుటవలన వారిని చేరదీసి గృహ బానిసలుగా వారిని పెంచుట ద్వారా. (5) బానిసలైన స్త్రీలకు పుట్టిన బిడ్డలు తమ తల్లి యజమానులకు బానిసలుగా మారుట వలన; వారు ఇంటియందు జన్మించినటువంటి బానిసలు.[33] (6) నేరములు చేసినవారు కోర్టులో నేరారోపణ చేయబడినప్పుడు వారిని దేశములో బానిసలుగా తీసుకొనేవారు మరియు వారిని బారమైన పనులను చేయుటకు ఉపయోగించేవారు. (7) తమ సొంత నిర్ణయముల ద్వారా, ధర సరియైనదిగా భావించినప్పుడు వారు (మానవులు) కొన్నిసార్లు ప్రమాదకమైన లేదా కించపరచే బాధ్యతలను చేపట్టేవారు (పోరాటకులుగా కూడా పనిచేసేవారు).[34]

బానిసలు కూడ వివిధ విధములుగా విడిపింపబడవచ్చు, *Lex Aelia Sentia* అని పిలువబడే రోమా చట్టాల యొక్క ఒక సంక్లిష్టమైన వ్యవస్థలో ఇవి పేర్కొనబడ్డాయి.[35] ఈ చట్టాలలో చాలావరకు బానిసల విముక్తి యొక్క వివిధ విధానాలతో వ్యవహరిస్తాయి, Thomas Wiedemann ఈ మాటలలో ఒక పద్ధతిని వర్ణించాడు:

> ఒక బానిస, అతని యజమాని ఆ బానిస యొక్క తలను లేక అతని శరీరము యొక్క ఇతర భాగమును పట్టుకొని "నేను ఈ మనుష్యుడు విడిపింపబడాలని కోరుచున్నాను" అని చెప్పినప్పుడు అతని చేయి అతని నుండి తొలగించబడుతుంది [నిజముగా,

“అతడు చేయి లేకుండా వదలివేయబడును”] అప్పుడు అతడు విడిపింపబడెనని చెప్పబడుతుంది.[36]

పురాతన గ్రీకుల మధ్య బానిసలను విడిపించుటకు ఒక రహస్య మార్గము, ఒక అన్యమత మందిరమునకు ఒక బానిస యొక్క కల్పిత అమ్మకమైన, దాస్య విముక్తియను పవిత్ర కర్మ. అపొల్లోలో డెల్ఫీ వద్ద సమాజ మందిరము వద్ద, అలా అమ్మబడిన బానిసల పత్రములను, మందిరము యొక్క బహుకోణీయముగా నిలబెట్టిన గోడపై చెక్కిన ఆ శాసనాలను సందర్శకుడు ఈరోజుకు కూడ చూడగలడు. ఈ వ్యక్తులు అధికారికంగా దేవునికి బానిసలుగా మారారు, గాని ఆచరణీయ ఉద్దేశముల కొరకు వారందరు స్వతంత్రులుగా పరిగణించబడతారు.[37]

క్రైస్తవ మతాధికారులు బానిసులను విడిపించుటవలన క్రైస్తవ్యం వ్యాపించిందని ఎవరైనా తరచుగా ఊహించవచ్చు, ఎందుకంటే దేవుని దృష్టిలో, "బానిసలు లేదా స్వతంత్రులు లేరు" (3:28) అనే దానికి ఈ క్రైస్తవులు నిజానికి సున్నితంగా ఉంటారు. స్పష్టముగా, ఆరంభ క్రైస్తవ శతాబ్దాలలో బానిసత్వమును త్వరితంగా నిర్మూలించుటకు కొద్దిగా చేయబడినది.

క్రీ.శ. మొదటి శతాబ్దములో నిర్మూలనకు లేక ప్రభుత్వ సంస్కరణను ప్రచారము చేయు కదలికలు జరిగినవనుటను ఏ బైబిలు సంబంధిత ఆధారము సూచించుటలేదు. దానికి విరోధముగా, బానిసలు వారి యజమానులకు మరియు క్రైస్తవులు వారి నాయకులకు వారు క్రీస్తుకు పనిచేయుచున్నట్లు లోబడియుండాలి (ఎఫెసీ. 6:5-8; కొలస్సీ. 3:22-24). యజమానులు వారి దాసుల పట్ల పక్షపాతము లేకుండా బెదిరించకుండా ప్రవర్తించవలెనని హితబోధ చేయబడ్డారు (ఎఫెసీ. 6:9; కొలస్సీ. 4:1). వైఖరులు మారినా, సాంఘీక అసమానతల మధ్య కూడ క్రీస్తునందు ఉన్నవారికి సామరస్యము మరియు ప్రేమ ఉండగలవు. ఈ పరిస్థితిపై దేవుని ఆత్మ తన ప్రభావము కలిగియుంటుంది (1 తిమోతి 6:1, 2).[38] ఈ ప్రస్తుత సందర్భములో, పౌలు గలతీయ క్రైస్తవులను వారు క్రీస్తులో వారి ఆత్మీయ స్వాతంత్ర్యములో నిలకడగా యుండి మరియు “దాస్యమను కాడిక్రింద” మరల చిక్కుకొనవద్దని బతిమాలుచున్నాడు (5:1). అతడు వారిని **ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమకలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి** అని హెచ్చరించుచున్నాడు. ఒక శక్తివంతమైన స్వాతంత్ర్యము, ప్రాముఖ్యముగా పురాతన గ్రీకు సంప్రదాయములో, ఎంత ప్రమాదకరమో అతనికి బాగుగా తెలుసు. ఆత్మలేని పురుషుడు ఆ స్వాతంత్ర్యమును పాపమునకు ఒక అనుమతిగా మార్చే ధోరణి గూర్చి అతనికి తెలుసు. ఇక్కడ ఉన్న మనోభావాలు రోమాలో సంఘమునకు పౌలు వ్యక్తీకరించిన వాటిని పోలియున్నాయి. అపరిమితమైన దేవుని యొక్క కృప అందుబాటును మహిమపరచిన వెంటనే, అతడు, “అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు” అని అడిగాడు (రోమా. 6:1, 2; యూదా 4 చూడుము). ఇలాంటి అలంకారిక ప్రశ్నలచేత, మనుష్యుని విశ్వాసము ద్వారా దేవుని కృప ద్వారా రక్షణ ఒక క్రైస్తవుడిని అనైతికముగా జీవించకుండ నివారిస్తుంది అని అతడు స్పష్టము చేయాలని కోరాడు.

"కేవలము-నమ్మకము" అనే రకమైన క్రైస్తవ్యము దేవునిని సంతోషపరచదు (యాకోబు 2:19). యేసు ఆయన అపొస్తులుల ద్వారా విధేయత, సేవించుట, మరియు అర్పణ గూర్చి ఇవ్వబడిన అనేక ఆజ్ఞలు తప్పక పాటించాలి. ఈ మందలింపులు కృప, విశ్వాసము, మరియు ప్రేమ యొక్క వాస్తవ అర్థమును మన కొరకు అనర్గళముగా నిర్వచిస్తాయి. ధర్మశాస్త్రము, అలాగే సువార్త హృదయమునకు చాలా దగ్గరిది, ἀγάπη (*agapē*) ప్రేమ.[39]

**వచనము 14.** దేవుని బిడ్డ చేత అభివృద్ధిచెందవలసిన ఆత్మీయ గుణాలన్నిటిలో, మహోన్నతమైన లక్షణము అపొస్తలుడు వ్రాసినటువంటి ప్రేమ. అతడు, **ధర్మశాస్త్రమంతయు - నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది** అని చెప్పాడు.[40] 5:13లో ఉన్నట్లుగా, మొదటి "కొరకు" (γάρ, *gar*) ఈ వచనములో దాని వెనువెంటనే వచ్చుదానికి ఒక కారణమునిస్తుంది. గలతీయులు వారి స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, "ప్రేమకలిగినవారై యొకనికొకడు దాసులైయుండాలి" (5:13). ఇది సత్యము ఎందుకనగా ప్రేమ అనేది ధర్మశాస్త్రము యొక్క పరిపూర్ణత.

ఒక ధర్మశాస్త్రోపదేశకుడు యేసును ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ గూర్చి అడిగినప్పుడు, ఆయన సమాధానమిచ్చాడు,

> అందుకాయన - నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే (మత్తయి 22:37-39).

ఇక్కడ పౌలు ఒకరు రెండవ ఆజ్ఞను పాటిస్తే ధర్మశాస్త్రమంతయు పరిపూర్ణము చేసినట్లే అని చెప్పినా, అతడు యేసుతో విభేదించుట లేదు. అయితే, ప్రస్తుత పరిస్థితిలో అతడు పేర్కొనిన ఒక ఆజ్ఞ మరింత సందోర్భోచితము. ఒకరు పొరుగువానిని ప్రేమింపవలెనను ఆదేశము గలతీయుల యొక్క వ్యక్తులమధ్య సంబంధముల యొక్క - మరియొక పెద్ద సమస్యను సూచిస్తుంది (గలతీ. 5:15).

ధర్మశాస్త్రము ఒక జీవితము సంస్కరించుకొనుటకు స్వల్ప శక్తిని అందించింది. యేసు చేత పేర్కొనబడిన రెండు ముఖ్యమైన ఆజ్ఞలలో, ఆదర్శము ధర్మశాస్త్రములో నిజముగా ప్రచురించబడినది (లేవీ. 19:18; ద్వితీ. 6:5). అయితే, శక్తి నిచ్చినది సువార్త (క్రొత్త నిబంధన), ఎందుకనగా "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవునిప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" (రోమా. 5:5; తీతు. 3:4-6; 1 పేతురు 1:22, 23 చూడుము). ఇందువలననే పౌలు ఇక్కడ ముఖ్యమైన ప్రేమ ఆజ్ఞపై దృష్టియుంచాడు, ఎందుకనగా ఈ క్రైస్తవ ధర్మములో అతని గలతీయ సహోదరులు వెనుకబడియున్నారు.

**వచనము 15.** పౌలు ఈ హెచ్చరికతో అప్రమత్తం చేశాడు: **అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి.** ఈ సంఘములలోని సహోదరుల మధ్య తీవ్రమైన వ్యక్తిగత సమస్యలు

ఉన్నాయి అనుటకు ఇది మొదటి స్పష్టమైన సూచన. ఈ సమస్యలు అత్యధికముగా తీవ్రమైనవని ఒకరిపట్ల ఒకరికున్న వారి ప్రవర్తన యొక్క సామర్థ్య వినాశనమును ప్రదర్శిస్తూ ఇక్కడ వాడిన భాష వర్ణిస్తుంది. ఈ లేఖలో పాతిపెట్టబడిన ఒక అంశము చాలా ఆలస్యముగా పరిచయం చేయబడుట కనుగొనుటకు పాఠకుడు ఆశ్చర్యపోవచ్చు. భాష రూపకమైనప్పటికీ, ఏదేమైనా అది మిక్కిలి హింసాత్మకము మరియు అద్భుతము.

"కరచు" అనే దానికి అనువదింపబడిన గ్రీకు పదము (δάκνω, *daknō*) క్రొత్త నిబంధనలో కేవలం ఇక్కడే వస్తుంది, కాని LXXలో అనేకసార్లు అది కనబడుతుంది. ఈ సందర్భాలలో చాలా వరకు ఒక సర్పము యొక్క కాటును సూచించాయి.[41] ఈ పదము ఒకసారి ఆహార వినియోగము కొరకు (మీకా 3:5) మరియు వడ్డీకిచ్చువారు, రూపకముగా మాట్లాడితే, వారికి అప్పున్నవారిని "కరచును" (హబ. 2:7; KJV; ASV).

"భక్షించు"టకు (κατεσθίω, *katesthiō*) అనేది అక్షరాలా "తినివేయు" లేక "మ్రింగుటకు" (మత్తయి 13:4; మార్కు 4:4; లూకా 8:5). అలాగే ఇది వినియోగము మరియు నాశనము కొరకు కూడ రూపకముగా ప్రయోగించబడినది (మార్కు 12:40; లూకా 20:47). ప్రకటనలో, ఊహాచిత్రము హింసాత్మకము; కొన్ని సమయాలలో ఎవరైనా లేక ఏదైనా అగ్ని చేత గాని లేక ఒక ఘటసర్పము చేత గాని భక్షింపబడుతుంది (ప్రకటన 11:5; 12:4; 20:9).

"వినియోగించు" టను సూచించు గ్రీకు పదము ἀναλίσκω (*analiskō*), సంపూర్ణ నాశనమును చిత్రీకరిస్తుంది. ఇది కేవలం ఇక్కడ (రూపకముగా) మరియు లూకా 9:54లో, ఆకాశము నుండి అగ్ని దిగిన సందర్భములో జరిగినది. భక్తిహీనుడైన రాజైన అహజ్యా చేత పంపబడిన 102 మందిని మరియు ఏలీయా ఆకాశము నుండి అగ్నిని పిలచి నాశనము చేసినప్పుడు, తరువాత వాక్యములోని భాష 2 రాజులు 1:1-12 యొక్క స్మృతి.

ఈ సమయము వరకు, పౌలు యొక్క హెచ్చరిక సిద్ధాంతపు పొరపాట్లు మరియు దాని వర్తకులుగా (యూదా మతస్థులు) ఉన్నవారిపై దృష్టించబడినది. వారి పొరపాటు మరియు క్రియలకు అతని ఖండనలో, దానిని అంగీకరించినందుకు గలతీయులను, వారిని "అవివేకులు" అని పిలుస్తూ శిక్షించాడు (3:1, 3). అతని బోధలతో జరిగిన అద్భుత క్రియలను వారు మరచిపోయారు (3:5) మరియు వారి ప్రస్తుత దిశ నుండి దూరముగా తిరిగితే తప్ప ఆ పరిణామాలు ఖచ్చితముగా అనుసరిస్తాయి (5:13). ఇప్పటికీ, అతడు అతని ప్రధాన అంశమైన ధర్మశాస్త్రము క్రింద బానిసత్వమునకు అలాగే క్రీస్తులో స్వాతంత్ర్యం నుండి ఎన్నటికీ దూరమవ్వలేదు.

ఈ ఆందోళనలు బృందాలుగా అభివృద్ధి చెంది యూదామతస్థులను వరుసగా రక్షిస్తూ మరియు దాడి చేయుచున్నవా? వారి వైఖరులు దయ మరియు కరుణ యొక్క ఒక ఆత్మకు బదులుగా, ఒక న్యాయవ్యవస్థ యొక్క లక్షణమైన ఒక న్యాయతీర్పుగా క్షీణించాయా? బహుశా తరువాత కొరింథులో అభివృద్ధి చెందిన వయసుమీరిన వ్యక్తిత్వ వ్యవస్థ యొక్క శోధనా? మనకు ఎన్నటికీ తెలియదు, గాని కొన్ని కారణాలు లేక

విభేదమునకు కారణాలు తలెత్తి, ఈ సంఘాలలో ప్రేమను మరియు సహవాసమును ఆటంకపరచడం స్పష్టము. ఏ సందర్భములోనైనా, ఈ లేఖ యొక్క సిద్ధాంతపు భాగమును మూసి మరియు అతని ఆచరణీయ అన్వయమును ప్రారంభించుటకు పౌలుకు సమయము ఆసన్నమైంది. ఈ క్రమమును తన ప్రతి రచనలలోను అతడు అనుసరించాడు.

## ఆత్మ ద్వారా నడచుట (5:16-26)

తన బోధను అన్వయించుటకు, పౌలు ప్రాముఖ్యమైన "చెడ్డ జాబితా" మరియు "ధర్మ జాబితా" అని పిలువబడే సాహిత్య పరికరాలను పరిచయం చేశాడు. ఇవి లోకానుసార మరియు ఆత్మీయ వైఖరులు మరియు క్రియల మధ్య ఒక పునాదియైన వ్యత్యాసమును తెచ్చాయి. పౌలుకు, ఈ వ్యత్యాసము కన్నా ఏదియు ప్రాముఖ్యం కాదు. లోకము యొక్క గర్వముతో నిండిన, స్వార్థపూరితమైన, ప్రేమలేని ఆలోచన విధానమునకు మరియు ఆత్మ యొక్క మనస్సుకు మధ్య ఒక తీక్షణమైన భేదం చేయబడినది.

### ఆత్మ మరియు శరీరము (5:16-18)

**[16]నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. [17]శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. [18]మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు.**

**వచనము 16.** పౌలు గలతీయులను ముందుగా "ఆ స్వాతంత్ర్యమును శారీర క్రియలకు హేతువు చేయకుము" అని హెచ్చరించాడు (5:13). ఇప్పుడు వారిని అతడు, **ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు** అని బోధిస్తున్నాడు. పరిశుద్ధాత్మ యొక్క చిత్తమునకు అర్పించుకొనుట ద్వారా, పాప కోరికలలోనికి పట్టబడకుండా సహోదరులను నివారించవచ్చు.

మానవుడు ఒక పడిపోయిన జీవియై యుండగా, అతడు మొదట ఆత్మయైన, దేవుని రూపములో సృష్టించబడ్డాడు (ఆది. 1:27; యోహాను 4:24). మానవుడు ఇంకను తన సృష్టికర్త యొక్క దైవిక గుణమును తనలో కలిగియున్నాడు (యాకోబు 3:9).[42] దేవుని యొక్క రూపములో సృష్టించబడుట వలన, మానవుడు ప్రాథమికంగా ఒక ఆత్మీయ జీవి. అయితే, అతడు భూమిని స్వతంత్రించుకొనినంత కాలము, అతడు శరీరము మరియు ఆత్మ యొక్క క జీవి. ఎందుకనగా దేవుడు క్రైస్తవులకు తన స్వంత ఆత్మను అనుగ్రహించాడు (అపొ. 2:38), మనము శరీరముపై జయించగలము. దేవుని కృప చేత, శరీరము మరియు ఆత్మ మధ్య అనుదిన యుద్ధమును మనము జయించగలము.

ఈ అంచనా రోమాలో పరిశుద్ధులకు పౌలు వ్రాసిన దానితో ఏకీభవిస్తుంది:

> కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు. దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారే గాని శరీర స్వభావము గలవారు కారు.ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాడు (రోమా. 8:8, 9).

"ఆత్మ," "దేవుని ఆత్మ," మరియు "క్రీస్తు ఆత్మ" ఇవన్నియు ఈ వచనములలో ఒకటే. క్రైస్తవులు తెలిసికొనవలసిన అతి ప్రాముఖ్యమైనది మనకు దేవుని ఆత్మ యున్నది - మరియు మరి ప్రాముఖ్యముగా మనము ఆత్మ చేత నడచుట నేర్చుకోవాలి. క్రైస్తవులు ఆయన ఆలోచన, ప్రవర్తన, మరియు సమస్త జీవిత విధానమును పరిశుద్ధాత్మ నడిపింపునకు తప్పక హత్తుకోవాలి (గలతీ. 5:25 చూడుము).

"నడుచుకొను" అనే పదము (περιπατέω, *peripateō*) "ఆత్మ చేత నడచుట" అనే వాక్యములో అక్షర అర్థము "అలా వెళ్లు." ఇది క్రొత్త నిబంధనలో తరచుగా "ప్రవర్తించు," "ఒకరి యొక్క జీవిత ప్రవర్తన," లేక "జీవితము" యొక్క శబ్దార్థముతో రూపకముగా వాడబడ్డాయి.[43] అందువలన, "ఆత్మ ద్వారా నడచుట" అనగా "ఆత్మ యొక్క మనస్సు" అనుసరించుచు "ప్రవర్తించు" ఒక మార్గము (రోమా. 8:27). ఆత్మ మార్గమును అనుసరించువారు శోధనను వ్యతిరేకిస్తూ మరియు పాపమును జయించు ఒక ప్రభావితమైన పద్ధతిని కలిగియుంటారు. పౌలు రోమీయులకు వ్రాసెను, "మీరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసినవారై యుందురు గాని ఆత్మచేత శారీర క్రియలను చంపినయెడల జీవించెదరు" (రోమా. 8:13).

**వచనము 17.** అపొస్తలుడు రేగుచున్న ఆత్మీయ యుద్ధముపై విశదీకరించుచున్నాడు: **శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి.** ఈ రెండు పదములు క్రైస్తవులకు, ఎవరైతే నిరంతరము పాప కోరికలకు వ్యతిరేకముగా యుద్ధము చేయునో, వారికి వ్రాయబడినవి.

లేఖనములు ఈ శారీరక సృష్టి తాత్కాలికమైనదని స్పష్టము చేస్తాయి. పేతురు, "ఇప్పుడున్న ఆకాశమును భూమియు అగ్నికొరకు నిలువ చేయబడెను" అని చెప్పాడు (2 పేతురు 3:7). అతడు చెప్పుచు "ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములు కాలిపోవును" (2 పేతురు 3:10). మన లోకము యొక్క అశాశ్వతమైన వెలుగులో, భూసంబంధ విషయాలపై నిరీక్షించడం వెఱ్ఱితనముగా కనబడదా?

యోహాను, వయస్సు మీరినప్పుడు, ఎఫెసు వద్ద నున్న తన ఆత్మీయ పిల్లలకు రెండు వేల సంవత్సరముల క్రితం ఈ వాక్యములను వ్రాశాడు:

> ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా

శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును (1 యోహాను 2:15-17; NKJV).

యోహాను వస్తుపరమైన విషయాలను గూర్చి మాటలాడుట లేదుగాని, వాటితో మానవుని యొక్క వైఖరులు మరియు అతని సంబంధము గూర్చి మాటలాడుచున్నాడు. లోకములోని దేనినైనను మనము ఒకవేళ మరింత ప్రముఖముగా అనుమతించి ఆత్మీయ విషయాలకన్నా ఎక్కువగా కోరుకొంటే, మనము లోకమును ప్రేమించుచున్నాము. లోకసంబంధమైన వస్తువులను లేక సంతోషాలను మనలను ప్రలోభపెట్టి ఆకర్షించునట్లు ఒకవేళ మనము అనుమతిస్తే, అస్పష్టమైన మన అవగాహన మరియు ఆత్మీయ విలువల యొక్క అభినందన, అప్పుడు మనము లోకమును ప్రేమించుచున్నాము. ఒకవేళ దేవుని యొక్క దృష్టిలో (మన నిజ స్వభావము) మన నిలకడ కన్నా మనుష్యుల దృష్టిలో మన గౌరవం ప్రాముఖ్యమైతే, సాతాను మనలను మోసగించడంలో విజయము సాధించాడు.

17వ వచనము చివరలో, పౌలు ఈ వాక్యములను జతచేశాడు: **మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.** ఈ నిబంధన కనీసము రెండు విధాలుగా అర్థము చేసికొనవచ్చు. మొదటిది, "మీరేవిచేయ నిచ్ఛయింతురో" అనేది ఒక అనుకూల భావనలో ఒక క్రైస్తవుడు చేయ గోరిన మంచిగా అనువదించవచ్చు. అయితే, "శరీర" అంతరంగిక క్రియ వలన అతడు పడిపోతాడు. ఈ సందర్భములో, రోమా. 7:14-23 లో పౌలు చర్చించినట్లుగా మంచి చేయుటకు అంతరంగ శ్రమకు ఈ భాష పోలికగా ఉన్నది. దానికి విరుద్ధంగా, "మీరు చేయ నిచ్ఛయించినవి" అనేది బహుశా ముందు వచనములో నున్న "శారీర కోరికలకు" సమానమై యుండవచ్చు. ఒకవేళ, ఇదే సరియైనదైతే, ఈ నిబంధన చెడు చేయుటకు ప్రేరణపై క్రైస్తవుని యొక్క విజయము లోపల నివసించు ఆత్మ యొక్క శక్తి ద్వారా సాధ్యమగునని విశదీకరిస్తుంది. ఆత్మలో నడచుటకు సమర్పించు కొనినవారు వారి పాప కోరికలకు లొంగకుండా ఆత్మీయ నడిపింపునకు లోబడుటకు ఇది ఒక జ్ఞాపికగా పనిచేస్తుంది.

**వచనము 18.** ఆత్మలో నడచుచు మరియు దేవుని బిడ్డగా జీవించు అను అతని అంశమును కొనసాగిస్తూ, పౌలు, **మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు** అని వ్రాశాడు. అతడు మరియొకసారి విశ్వాసి యొక్క దాస్యమను కాడి నుండి విముక్తిని విశదీకరించాడు (5:1).

ఇశ్రాయేలు సీనాయి పర్వతము మొదలుకొని "ధర్మశాస్త్రము క్రింద" జీవించారు. దేవునిని సంతోష పరచుటకు వారి శ్రమలు మరియు బలిపీఠం వద్ద కుమ్మరించబడిన సమస్త బలియర్పణ రక్తమునకు బదులుగా, ఆ ప్రజలు ఇంకను పాపమునకు బానిసలుగా ఉన్నారు. వాగ్దానము చేయబడిన విమోచకుడు వచ్చువరకు, స్వాతంత్ర్యము ఉండదు; ఆ నిబంధన క్రింద పాపముపై సంపూర్ణమైన విజయము సాధించలేము. వారు కేవలము క్రీస్తు రాకడ కొరకు నిరీక్షించగల దాస్యమందున్న పిల్లలు

(4:25). ఇప్పుడు, కాలము పరిపూర్ణమైనది (4:4).

ధర్మశాస్త్రము క్రింద ఉండుటకు బదులుగా, క్రైస్తవులు "ఆత్మ ద్వారా నడిపింపబడుదురు." అయినా కూడ, సమస్త విధేయతతో మనము శ్రమ పడుటకు కొనసాగించుదుము; తమనుతాము జయించుటకు ఇంకను ఒక వ్యక్తిగత యుద్ధము ఉన్నది. అయితే, ఆ యుద్ధము క్రీస్తు చేత జయించబడినది మరియు సిలువపై ఆయన రక్తము కార్చెను. యేసు ఆయన ప్రశస్త రక్తమును చిందించి, మరణమును జయించి, పరలోకమునకు ఆరోహణమై, ఆయన పరిశుద్ధాత్మను కుమ్మరించినందుకు దేవునికి స్తోత్రము! *ఆయనలో నడుస్తూ, మనము, ఆయన కృప ద్వారా, సాతాను మరియు పాపముపై విజయములో పాలుపంచుకొందుము.*

## "శరీర కార్యములు" (5:19-21)

**[19]శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, [20]విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, [21]భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.**

**వచనములు 19.** ఈ విభాగము కొందరు పేరుపెట్టినట్లు ఒక "చెడు జాబితా" లేక "చెడు అలవాట్ల జాబితా" కలిగియున్నది. అలాంటి జాబితాలు సాధారణముగా లేఖనములలో కనుగొనబడతాయి. ఈ సందర్భములో నున్నది ఒక రకమైన ఉపోద్ఘాత ప్రకటనతో ఆరంభమవుతుంది: **శరీరకార్యములు స్పష్టమైయున్నవి**; అతడు గమనించదగిన క్రియలను చర్చించుచుండెనని పౌలు సూచించాడు; అలాంటి "పనులు" లేక "క్రియలు" (KJV) "స్పష్టము." φανερός (*phaneros*) అను గ్రీకు పదము "దృశ్యమైన," "స్పష్టము," "బాగుగా కనుబడునది" అని కూడా అనువదించబడవచ్చు.[44] "శరీరము" (σάρξ, *sarx*) అనే పదము లేఖనములలో అనేక శబ్దార్థములు కలిగి యున్నప్పటికీ, ఇక్కడ అది మానవాళి యొక్క పడిపోయిన ఆలోచనలు మరియు క్రియల "సహజ" మార్గమును సూచిస్తుంది. ఆత్మ వలన జన్మించిన ప్రజలను వర్ణించు గుణాలకు ఇది ఒక తీక్షణమైన విరుద్ధము (5:22, 23). "శరీరకార్యములు" శారీరకమై, సాధారణముగా విడిపింపబడని మనిషి చేయును. ఈ పాపములు, తరచుగా భౌతిక విధానంలో వ్యక్తము చేయబడతాయి, నిజానికి మనస్సులో (లేక హృదయములో) జన్మిస్తాయి.

పౌలు ఆత్మీయము కాని చెడులు (5:19-21) మరియు ఆత్మీయ సద్గుణాలు (5:22, 23) వివేచింపదగినవని ప్రదర్శిస్తున్నాడు. యేసు అబద్ధ బోధకులను గూర్చి మాటలాడినప్పుడు, ఆయన ద్రాక్షలను (మంచి ఫలము) కాయుటకు సామర్థ్యము లేని ముళ్ల పొదలతో వారిని పోల్చాడు. ఆయన ఈ మాటలతో ముగించాడు: "కాబట్టి మీరు

వారి ఫలములవలన వారిని తెలిసికొందురు" (మత్తయి 7:15-20; లూకా 6:43-45 చూడుము). అలాగే, బాప్తిస్మమిచ్చు యోహాను, రాబోవుచున్న క్రీస్తు రాజ్యమునకు సిద్ధపాటుగా ప్రజలను వారి జీవితములను మార్చుకొనమని పిలచుచుండగా, వారికి "మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుడి" అని బోధించాడు. వారు అలాంటి మార్పులను చేయుచున్నారని వారు వారి ప్రవర్తన ద్వారా చూపించాలి (మత్తయి 3:7, 8). యేసు శిష్యరికమును లోకములో ప్రకాశించుచున్న ఒక వెలుగు వలె మరియు పర్వతముపై నున్న దాచబడలేని ఒక పట్టణముతో పోల్చాడు. ఆయన అతని శిష్యులను, "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" అని మందలించాడు (మత్తయి 5:16). పౌలు, కూడ, ప్రవర్తన గూర్చి మాటలాడుచు, ఇలా చెప్పాడు, "కొందరి పాపములు తేటగా బయలుపడి. . . . అటువలె మంచి కార్యములు తేటగా బయలుపడుచున్నవి, బయలుపడనివి దాచబడ నేరవు" (1 తిమోతి 5:24, 25). ఈ భావనలో పౌలు "శరీరకార్యములు" మరియు "ఆత్మ యొక్క ఫలములు" రెండింటిని గూర్చి పౌలు మాట్లాడెను.

5:19–21లో ఉన్న "శరీర కార్యములు" నాలుగు విభాగ సమూహాలుగా ఏర్పరచబడినవి.[45] (1) మొదటి మూడు లైంగిక పాపములు: "జారత్వము, అపవిత్రత, కాముకత్వము." (2) తరువాత రెండు అన్యమత కర్మలు: "విగ్రహారాధన, అభిచారము." (3) వ్యక్తిగత సంబంధములకు సంబంధించి మరిన్ని ఎనిమిది పాపములు: "ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు."[46] (4) చివరి రెండు పాపములు అల్లరి జీవితముతో ముడిపడినవి: "మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు."

### *1. లైంగిక పాపములు (5:19)*

ఈ జాబితాలోని మొదటి మూడు పాపములు లైంగికత్వమునకు సంబంధించినవి. చెడు జాబితా **జారత్వముతో** ప్రారంభమై, లైంగికంగా అసభ్య ప్రవర్తన లేక "వ్యభిచారము"ను సూచించు ఒక సభ్యోక్తిగా మారినది. గ్రీకు పదము πορνεία (*porneia*) అనేది వివిధ రకాలైన ప్రత్యేక లైంగిక పాపములను, వ్యభిచారము, వివాహమునకు ముందు లైంగిక కలయిక, జారత్వము, నిషేధించబడిన లైంగిక సంబంధము, స్వలింగసంపర్కము మరియు లెస్బియన్ సంబంధాలు కలిగియుండే ఒక సాధారణ పదము. దేవుని యొక్క ఉద్దేశము మరియు ప్రణాళికలో, లైంగిక కలయిక ఒక పురుషుడు ఒక స్త్రీ, ఒక భర్త అతని భార్యకు పరిమితమవ్వాలి. అది వారికి మానవ జాతి యొక్క వ్యాప్తికి అలాగే సన్నిహిత సాహచర్యము యొక్క ఆశీర్వాదము కొరకు ఇవ్వబడినది.[47]

లేఖనముల ప్రకారం, దేవుడు సంతోషించి ఆమోదించే ఏకైక లైంగిక కార్యము ఏదైతే భర్త మరియు భార్య మధ్య జరిగేది. ఈ ప్రకటన మనము ఈరోజు జీవించుచున్న అనుమతిచ్చే వాతావరణంలో అనేక ప్రజల యొక్క అమోదమును పొందదు. అయితే,

మన ఆందోళన ఏదనగా ఏ కాలములోనైన ప్రజలు ఆమోదించేది కాదుగాని, దేవుడు ఆమోదించేది.

"శరీర కార్యముల"లో రెండవది **అపవిత్రత** (ἀκαθαρσία, *akatharsia*) అని పౌలు పేరుపెట్టాడు. ఈ పదానికి "అపరిశుభ్రత" అని అక్షరాలా అర్థము, కాని ఈ సందర్భములో స్పష్టముగా దీనికి మురికి లేక భౌతిక శుభ్రతతో చేయుటకు ఏమీ లేదు. అయితే, ఇది నైతిక దుర్నీతి, అపవిత్రత, లేక అపవిత్ర ఉద్దేశాలకు అలంకారముగా ప్రయోగించబడినది. ఇది ప్రాముఖ్యముగా లైంగిక పాపములకు (2 కొరింథీ. 12:21; ఎఫెసీ. 5:3; కొలస్సీ. 3:5), అసహజ చెడులను కలిపి (రోమా. 1:24) వాడబడినది.

పౌలు ఈ సమూహము యొక్క పాపములను **కాముకత్వముతో** (ἀσέλγεια, *aselgeia*) ముగించాడు. ఈ గ్రీకు పదము "అసభ్యత," "పోకిరితనము," "జారత్వం," మరియు "చెడ్డతనము" గా కూడ నిర్వచించవచ్చు. ఇది సాధారణముగా మితిమీరిన లైంగికత్వమును సూచిస్తూ మరియు అలాంటి పదములైన κοίτη (*koitē,* "లైంగిక కలయిక")[48] మరియు *porneia* ("అపవిత్రత" లేక "జారత్వము")తో కలిసి వస్తాయి. ఆంగ్ల పదమైన "అనుమతి"తో నైతిక అడ్డంకులు కలిగియుండుట ప్రత్యేకముగా లైంగిక లోకములో ఉండకపోవుట లేక సంబంధించినది కాదు అన్నట్లు కనబడుతుంది. ఆలోచన ఏదనగా తమనుతాము సంపూర్తిగా కామమునకు ఇచ్చుకోవడం. క్రొత్త నిబంధనలో, ఆ పదము చాలా ప్రకరణలలో వాడబడినది, అవన్నియు కూడా అది లైంగిక అసభ్యత వైపునకే వంగియున్నట్లు ప్రదర్శిస్తాయి.[49]

## *2. అన్యమత ఆచార పాపములు (5:20)*

**వచనము 20.** చెడ్డ జాబితాలో తరువాత **విగ్రహారాధన**, కొద్దిగా వివరణ అవసరమైన, లేఖనములలో బాగా ప్రాచుర్యం పొందిన ఒక పదము. అయినప్పటికీ, పురాతన లోకములో ఈ ప్రబలమైన ఆచారము యొక్క నిర్దిష్ట విషయాల యొక్క ఒక పరిశీలన సహాయకరముగా ఉండవచ్చు. అన్యజనుల మధ్య విగ్రహారాధన ఎందుకు ఉన్నది?

అన్యజనులు అనేక విధాలైన దేవతలను ఆరాధించారు ఎందుకంటె మానవుడు దేవుని కొరకు ఒక అంతర్లీన అవసరతను కలిగియున్నాడు. నిజమైన జీవించు దేవుడిని తెలియని ఆచారాలు సహజంగా సృష్టించి లేక దేవుళ్లను ఊహించి ఉనికిలోనికి తెచ్చారు. మానవునికి ఆరాధించుటకు ఏదైనా కావాలి, ఆధారపడుటకు ఎవరైనా కావాలి.[50] ఏథెన్సు అన్యజనులకు పౌలు బోధలో, ప్రజలు ఈ గ్రహముపై ఉంచబడుటకు ప్రాథమిక కారణము దేవుని వెదకుట అని చెప్పాడు: "వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమో యని, తన్ను వెదుకునిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" (అపొ. 17:27). అలాగే అపొస్తలుడు, "ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక

వారు నిరుత్తరులై యున్నారు" అని చెప్పాడు (రోమా. 1:20).

దేవుడు పూర్తిగా ఆత్మ స్వభావము గలవాడు కావడం వలన (యోహాను 4:24) మానవుడు దేవుని యొక్క స్వరూపములో చేయబడెను (ఆది. 1:27), అందువలన మానవుడు ప్రాథమికముగా ఒక ఆత్మీయ జీవి. అతడు ద్వితీయముగా ఒక భౌతిక శరీరముతో ధరించబడ్డాడు. ఈ వాస్తవమును మనస్సులో ఉంచుకొని, పౌలు మరియు పేతురు భౌతిక శరీరమును ఒక "గుడారము" అని పిలిచారు (2 కొరింథీ. 5:1, 4; 2 పేతురు 1:13; NIV). మానవుని యొక్క అవసరమైన జీవి దేవుని నుండి ఉద్భవించుట వలన, మానవుడు తన ఆత్మీయ తండ్రి కొరకు ఒక ప్రధానమైన ఆతృత కలిగియుండుట సహజము. Augustine, "నీవు మమ్ములను నీకొరకే సృష్టించావు మరియు మా హృదయాలు నీలో విశ్రాంతి పొందేవరకు వాటికి సమాధానము లేదు" అని చెప్పాడు.[51]

తరచుగా బలహీనంగా, తప్పుడు దిశగా, లేక గుర్తింపులేకుండా ఉన్నప్పటికీ, తండ్రి కొరకు ఈ అన్వేషణ ఇప్పటికీ ఉన్నది. పౌలు, తన సంజ్ఞను కొందరు గ్రీకు కవుల నుండి తీసికొని, తన ఆలోచనను అరేయొపగు బోధలో సూచించాడు. అతడు గ్రీసు దేవతల తండ్రియైన, ద్యుపతి గూర్చి ఒక సందేశాత్మక కవిత నుండి తీసికొని చెప్పాడు, అది అనుమానం లేకుండా అతని ప్రేక్షకులందరికీ బాగుగా తెలుసు. అయితే, ఆ భాషను అతడు జీవించుచున్న సత్య దేవునికి అన్వయించాడు: "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె - మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు" (అపొ. 17:28; NIV).[52]

మానవ చరిత్ర సహజ మానవుడు దేవతలను వెదకాలా లేక కనుగొనాలా అనే అంతర్లీన ఒత్తిడికి వివరించలేని ఆధారము కలిగియున్నది. పురావస్తు శాస్త్రజ్ఞులు, మానవ శాస్త్రజ్ఞులు, శిలాజ శాస్త్రజ్ఞులు నిరంతరము భూగోళమంతటిపై మనము "విగ్రహాలు" అని పిలిచే - వివిధ లోహ, చెక్క, రాతి శిల్పాలు కనుగొంటున్నారు. ఈ ప్రతిరూపాలు ఎల్లప్పుడు ఆరాధించేవి కాదు; కొన్నిసార్లు అవి దేవతలను చూపించే రూపాలుగా ప్రజలకు వాస్తవముగా కనబడే చిత్రాలు. గ్రీకు ప్రపంచము పురాతనత్వములో, పెద్ద సంఖ్యలో చిత్రాలు బలిపీఠములు ఉండేవి (పౌలు ఏథెన్సులో చూచిన "దేవతా . . . ప్రతిమలు" వంటివి; అపొ. 17:23). వీటిలో రెండు ప్రత్యేకముగా గుర్తించదగినవి మరియు అవి ఖచ్చితముగా విగ్రహాలుగా ఆరాధించబడేవి. (1) ఏథెన్సు వద్ద Athena యొక్క గొప్ప, మహోన్నత విగ్రహము Acropolis పైన నిలిచియున్నది. నావికులు ఏథెన్సు ఓడరేవు, Piraeus నౌకాశ్రయం సమీపించుచుండగా ఆమె యొక్క మిణుకు మిణుకుమనే, బంగారు శిరస్త్రాణము మరియు బల్లెం కనబడుతుంది. (2) దానికన్నా మరింత అద్భుతమైనది ద్యుపతి యొక్క భారీ విగ్రహము - అతని చిత్రీకరణ Olympiaలో అతని దేవాలయములో నున్నప్పటికీ - పైకప్పుకు పైగా ఉన్నతము. అర్థంచేసికొనినంత వరకు తరువాత అది పురాతన ప్రపంచము యొక్క ఏడు అద్భుతాలలో ఒకటిగా గుర్తించబడినది.

చిత్రమునకు పైన మరియు మించి, అనేక ప్రజలకు, గౌరవించబడి లేక

ఆరాధించబడే ఒక దేవుడు లేక హీరో అనే ఒక విషయము ఉన్నది. Lucian of Samosata (c. క్రీ.శ. 115-200), ఒక వ్యంగ్య వ్యాఖ్యల రచయిత, ఒకసారి శిష్యరిక శిల్పిగా ఉన్నాడు మరియు అతనికి అలాంటి చిత్రాలు ఉనికిలోనికి ఎలా వచ్చాయి అనేది బాగుగా తెలుసు. అతని రచనలు ఒకదానిలో, Olympia వద్ద ఉన్న గొప్ప ద్యుపతి పై కూడ - అలాంటి చిత్రాలను గౌరవించే వారి యొక్క అవివేకము పట్ల ఆ దిశలో అతడు హేళన చేసాడు. అద్భుతమైన బంగారము దంతపు వస్తువులతో వెలుపలంతయు ఉన్నప్పటికీ, అది లోపల సమూహముగా ఒక తికమకగా ఉండే కమ్మీలు, గొల్లాలు, అట్టలు, మేకులు మరియు దుక్కలతో ఉంచబడినది.[53]

యెషయా 44:9-20లో ఇదే విధముగా కటువైన విగ్రహారాధన యొక్క అవివేకము హాస్యమునకు తక్కువ కాని విధముగా కనబడుతుంది. యెషయా (యెషయా 44) పౌలు (అపొ. 17) కలిగియున్న వైఖరి నమ్మకమైన యూదుల యొక్క లక్షణము. ఇది క్లుప్తంగా సీనాయి పర్వతముపై దేవుడు ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రము ఇచ్చినప్పుడు (నిర్గమ. 20:3-6) ఆయన ఆశించినది మరియు ఆసక్తికరముగా దానిని (ద్వితీ. 5:7-10) వారు కనానును స్వాధీనము చేసికొనుటకు యొర్దాను నదిని దాటుటకు సిద్ధపడుచుండగా పునరావృతం చేశాడు. రెండు సందర్భాలలో, ఆజ్ఞ విగ్రహారాధనకు సంబంధించి అధిక వర్ణన మరియు హెచ్చరికతో కలిగియున్నది.[54] యెహోషువా ఇశ్రాయేలుకు తన చివరి అధికారమును అప్పగించుచున్నప్పుడు, అన్య దేవతలను సేవించుటకు వ్యతిరేకముగా ప్రజలను హెచ్చరించుట స్పష్టముగా కనుగొందుము (యెహో. 24:20-24). అతని మందలింపునకు బదులుగా, ఇశ్రాయేలీయుల చరిత్ర న్యాయాధిపతుల నుండి రాజులకు విస్తరించుచున్న కాలములో, విగ్రహారాధనకు మించిన సాధారణ, కృత్రిమ, హానికరమైన ఏ ఇతర పాపము లేదు. ఇశ్రాయేలు మరియు యూదా రెండు ఇశ్రాయేలు అష్షూరుకు మరియు యూదా బబులోనుకు చివరికి వెలివేయబడుటకు ఈ పాపము ప్రధాన కారణాలలో ఒకటి. దేవుని యొక్క శిక్ష కోరిన ఫలితమును చివరికి సాధించింది; దాస్య కాలము తరువాత, ఇశ్రాయేలు అతిముఖ్యముగా విగ్రహారాధనతో సంపూర్తియైనది.

పాత నిబంధనకు క్రొత్త నిబంధనకు మధ్య, Antiochus IV Epiphanes హింస వలన, యూదులు వారి జీవితములను కాపాడుకొనుటకు Seleucids తో రాజీపడుటకు శోధింపబడ్డారు. ఇది ధర్మశాస్త్రమును విడిచిపెట్టుట మరియు అబద్ధ దేవతల ఆరాధన అలవాటును కూడ కలిగియున్నది. అయితే, Maccabees వారిని హింసించేవారికి వ్యతిరేకముగా లేచి బయటకు పారద్రోలారు (క్రీ.పూ. 167-164). ఒకవేళ మొదటి క్రైస్తవ శతాబ్దమునకు విగ్రాహారాధన ఆధారము యూదుల మధ్య అలాగే బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసు ఆగమనంలో ఏదైనా కనబడితే కొద్దిగా ఉండవచ్చు.

*పాత నిబంధనలో దేవుని ప్రజలకు విగ్రహారాధన అంత శోధనగా ఎందుకు ఉన్నది?* ఇశ్రాయేలుకు బైబిలు సంబంధిత సమయాలలో విగ్రహారాధన కొరకు వారు దేవుని నుండి ఆయన ధర్మశాస్త్రము నుండి వారి వెన్ను తిప్పే అంతగా ప్రలోభపెట్టేది ఏమి కనుగొన్నారు? ముందుగా గుర్తించినట్లుగా, అన్యజన లోకముపై ప్రాతినిధ్యం వహించే దేవత యొక్క బాహ్యరూపము లేక చిత్రము విగ్రహారాధన కలిగియున్న శక్తికన్నా

స్వల్పము. పురాతనత్వము యొక్క దేవతలలో అనేకము మానవాతీతముగా పరిగణించబడే ప్రత్యేక శక్తులతో అనుసంధానమై యున్నవి.[55] పురాతన లోకములో చాలామంది ప్రజలు వారి జీవనము కొరకు ప్రకృతి యొక్క శక్తులపై ఆధారపడ్డారు. కరవు యుద్ధము యొక్క బెదిరింపులు ఎల్లప్పుడు ఉండేవి. ఇశ్రాయేలీయుల యొక్క పొరుగువారు ఒకవేళ ద్యుపతి యొక్క పిడుగులు ఆకాశము నుండి వర్షము చేత కలిసి రాకపోతే, ఒకవేళ Demeter భూమి యొక్క ఆహార ధాన్యాలు ఇతర ఫలములను ఫలించనీయక పోతే, లేక ఒకవేళ Athena పట్టణమును కాపాడకపోతే, దాని ఫలితముగా మరణము అని నమ్మేవారు. సరియైన దేవుడు లేక దేవత సంతృప్తి చెందాలి, లేకపోతే నాశనము ఖచ్చితము అని ఆలోచించబడేది. ఈ నమ్మకాలు ఇశ్రాయేలీయులను ప్రభావితం చేశాయి.

అపొస్తలుడు సూచించిన రెండవ అన్యమత ఆచార పాపము, **అభిచారము.** ఈ పదము φαρμακεία (*pharmakeia*) నుండి వచ్చును మరియు ఇది ఆంగ్ల పదములైన “ఫార్మసీ,” “ఫార్మసిస్ట్,” “ఫార్మాసుటికల్” అనే వాటికి స్మృతి. దానికి సంబంధించిన గ్రీకు క్రియ φαρμακεύω (*pharmakeuō*) అర్థము “ఒక ఔషధము లేక మందును నిర్వహించుట,” “మంత్రమును వాడుట,” “అభిచారము ఆచరణ,” లేక “ఒక వ్యక్తికి మత్తుమందు ఇచ్చుట, ఒక విషపూరిత లేక చకితునిచేయు మత్తుమందు ఇచ్చుట.”[56] రెండు ఇతర పదాలు నూతన నిబంధనలో వస్తాయి. φάρμακος (*pharmakos*) అనే పదము ఒక “మాంత్రికుడు, ఇంద్రజాలము లేక మంత్రవిద్యను ఆచరించువాడు” సూచిస్తుంది; మరియు φάρμακον (*pharmakon*) “మంత్రవిద్య,” “మాయ,” లేక ఒక “మాయ కషాయము.”[57] ఈ పదములలో కొన్ని సహాయకర మందులను సూచించినప్పటికీ, పద సమూహము ప్రతికూల శబ్దార్థములను, మంత్రము, మంత్రవిద్య, ఇంద్రజాలము, మరియు విషము అనే విషయాలను జతచేసియుంటుంది. Leon Morris, పురాతన లోకములో వైద్య జ్ఞానము పరిమితముగా ఉండుట వలన, “ఆ పదములు చికిత్స విలువల మందుల కొరకే కాదు గాని అలాగే స్వస్థతకు మాయా విధానాల కొరకు మరియు ఏ రకమైన ఇంద్రజాలము కొరకైనా ఉపయోగించబడేవి” అని గట్టిగా చెప్పాడు (*cf.* ప్రకటన 9:21; 18:23).”[58]

పాత నిబంధనలోని మాంత్రికులు లేక మంత్రగత్తెలకు ఏ విధమైన సహకారం ఇవ్వబడలేదు. మోషే, “శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు” అని సూచించాడు (నిర్గమ. 22:18). అలాగే అతడు ఇలా చెప్పాడు,

> తన కుమారునైనను తన కుమార్తెనైనను అగ్నిగుండము దాటించు వానినైనను, శకునము చెప్పు సోదెగానినైనను, మేఘశకునములనుగాని సర్ప శకునములనుగాని చెప్పువానినైనను, చిల్లంగివానినైనను, మాంత్రికునినైనను, ఇంద్రజాలకునినైనను, కర్ణపిశాచి నడుగువానినైనను, దయ్యములయొద్ద విచారణచేయు వానినైనను మీ మధ్య ఉండనియ్యకూడదు. వీటిని చేయు ప్రతివాడును యెహోవాకు హేయుడు (ద్వితీ. 18:10-12).

### *3. వ్యక్తుల మధ్య సంబంధాలలో భక్తిహీనత (5:20, 21)*

తరువాత, పౌలు **ద్వేషమును** మానవుని యొక్క వ్యక్తుల మధ్య సంబంధాలలో శరీరము యొక్క ఒక పనిగా పేరుపెట్టాడు. ఈ బహువచనము[59] ἔχθρα (*echthra*) నుండి వచ్చి, "పగ" లేక "ద్వేషము" యొక్క ఆలోచనను తెలియజేస్తుంది. ఇది ἐχθρός (*echthros*) అనే పదమునకు సంబంధించినది, "శత్రువు" లేక "ద్వేషింపబడినవాడు" అని అర్థము. రెండు గ్రీకు పదముల యొక్క ప్రతికూల సూచనలు పొరపాటు లేనివి.

కొన్ని వాక్య భాగాలలో, ఈ పదములు ఒక చెడ్డ హృదయము యొక్క స్పందనను గుర్తిస్తుంది. రోమా. 8:7 "ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైనది" అని చెప్తుంది. అదే విధముగా యాకోబు 4:4 "యీ లోకస్నేహము దేవునితో వైరము" అని చెప్పుచున్నది. సాతాను, ప్రభువుకు యొక్క "శత్రువు"గా, ఆయన పొలములో గురుగులు విత్తి లోకములో దేవుని రాజ్యము యొక్క ఫలమును మరియు అభివృద్ధిని భంగము చేస్తుంది (మత్తయి 13:37-39). నశించువారిని రక్షించుటకు ఆయన విమోచన మిషన్ లో మరణము కడపటి "శత్రువు" (1 కొరింథీ. 15:25, 26).

ఇక్కడ ఉన్న ద్వేషము ఏ కారణము(లు) కొరకైనా వ్యక్తుల మధ్య రేగు భావనలు లేక క్రియలకు సంబంధించినది. అలాంటి శత్రుత్వం శత్రువులు, కడుపుమంట, అసూయ, ఆగ్రహం, బాధపెట్టు నిందలు, లేక బహుశా ఒక సహజ శత్రుత్వం లేక అయిష్టము నుండి చిగురిస్తుంది.

"ద్వేషములు"తో ప్రారంభించి, J. B. Lightfoot ఒక ఆరోహణ క్రమము గమనించి, ప్రతి పదము తీవ్రతగా మరియు "హంతకులు" తో ముగిశాయని ఆలోచించాడు (5:21; KJV).[60] అయితే, ఈ అంచనాతో వ్యాఖ్యాతలు అందరు ఏకీభవించరు. దీనికి వ్యతిరేకముగా ఒక బలమైన వాదన ఏమిటంటే "హంతకులు"కు గ్రీకు పదము (φόνοι*, phonoi*) శ్రేష్ఠ రాతప్రతులలో కనబడదు.[61]

**కలహము** జాబితాలో తరువాత వస్తుంది. గ్రీకు పదము ἔρις (*eris*) "అసమ్మతి" (NIV) లేక "పోట్లాడు" (NLT) అని కూడ అనువదించబడ వచ్చు. ఈ నిర్వచనాలకు, Bauer's lexicon "శతృత్వం," "వివాదం," "గొడవలు" యొక్క ఆలోచనలను చేర్చుచున్నాడు.[62] గ్రీకు ఆలోచనలో, "కలహము" అనేది వ్యక్తిగా Eris దేవత సమానముగా ఉంటుంది, ఆమె యొక్క "ప్రాణాంతక ప్రభావము యుద్ధము మరియు నాశనమును ఉత్పత్తి చేస్తుంది."[63] అసమ్మతి మరియు కలహములను సంఘమునకు వెలుపల ఉంచాలని పౌలు యొక్క కోరిక (1 కొరింథీ. 1:11; 3:3 చూడుము); అతడు సహోదరులు, యేసు యొక్క ఆశయం మరియు ప్రార్థనను కాపాడుతూ, సమాధానము సామరస్యములో జీవించాలని ఆశించాడు (యోహాను 17:20-23).

"కలహమును" అనుసరిస్తూ **మత్సరము** (ζῆλος*, zēlos*) వస్తుంది. గ్రీకు పదము ఆంగ్ల పదమైన "ఉత్సాహము" వెనుక ఉండి, ఒక మండించు వాంఛ యొక్క ఆలోచన కలిగియుంటుంది. ఇది "[దేనిలోనైనా] ఒక తీవ్రమైన అనుకూల ఆసక్తి, *ఉత్సాహము, ఉద్రేకము*" సూచించవచ్చు. మరియొకవైపు, ఇది కొన్నిసార్లు "మరియొకరి యొక్క

విజయాలు లేక సఫలతపై తీవ్రమైన ప్రతికూల భావనలు, *అసూయ, కడుపుమంట*" సూచిస్తుంది.[64] ఈ సందర్భములో, "మత్సరము," మానవుని హృదయాలలో స్వార్థపూరిత, శరీర కోరికల చేత నడిపించబడుతూ, రెండవ భావనలో వాడబడినది.

అయితే, దేవునిని వర్ణించుటకు ప్రయోగించినప్పుడు (నిర్గమ. 20:5; ద్వితీ. 4:24; 5:9; 6:14, 15), "అసూయ" అనే పదము ఒక అనుకూల శబ్దార్థమును కలిగియుంటుంది. మోషే, "ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషముగల యెహోవా; ఆయన రోషముగల దేవుడు" అని వ్రాశాడు (నిర్గమ. 34:14). దేవుని యొక్క రోషము ఆయన ప్రేమ నుండి చిగురిస్తుంది. ఆయన రోషము ఎల్లప్పుడు మానవుని దీవెన గూర్చి ఆందోళన పడుతుంది అయితే శరీర మనుష్యుని యొక్క రోషము తరచుగా నాశనము చేస్తుంది.

పౌలు సందర్భములో వలె, ఒక ఆత్మీయ మానవుని యొక్క రోషము కూడా ప్రేమ నుండి చిగురించవచ్చు. అతడు ఈ మాటలను తన ప్రియ కొరింథు సహోదరులకు వ్రాశాడు:

> దైవాసక్తితో [*zēlos*] మీ యెడల ఆసక్తి [*ζηλόω, zēloō*] కలిగియున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని గాని, సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను (2 కొరింథీ. 11:2).

దేవుని యొక్క రోషము ఆయన ప్రజల యొక్క మంచిని ఎల్లప్పుడు కోరునట్లుగా, అలాగే పౌలుది కూడా. అపవాది యొక్క కపట ఉద్దేశము లను అడ్డుకొనుటకు పనిలో నున్న పౌలులో, ఇది స్పష్టముగా దేవుని యొక్క ఆత్మ నుండి మొలకెత్తినది.

అయితే, లోకానుసారమైన మనుష్యుల హృదయములలో అసూయ (లేక ద్వేషము) ఉద్భవించినప్పుడు, అది ఉద్దేశము మరియు ప్రభావం రెండింటిలో చెడ్డగా ఉంటుంది.[65] ఒక వ్యక్తి ఆశించిన లక్షణం, నైపుణ్యం, లేక సొత్తు కలిగియుండవచ్చు, దానిని మరియొక వ్యక్తి తన స్వంత లాభము కొరకు ఆశించవచ్చు. ఇది ఆగ్రహము బాధించాలనే కోరికకు ఫలితమిస్తుంది.

జాబితాలో తరువాత చెడ్డది **క్రోధములు**, θυμός (*thumos*) యొక్క ఒక బహువచన రూపమును అనువదిస్తుంది. అక్షరాలా తర్జుమా "కోపములు" లేక "తీవ్రమైన ఆగ్రహము," కాని ఆంగ్లములో ఆలాంటి సూచనలు సరిగ్గా కనబడవు. ఆంగ్ల భాషకు నిర్ధారించుచుండగా NASB ఆ పదము యొక్క బహువచన భావనను కలిగియుంచుటకు అద్భుతమైన పని చేసినది. NIV అదే స్థాయిని "కోపమునకు సరిపడ" అనే అనువాదముతో పొందుచున్నది.

క్రొత్త నిబంధనలో *thumos* అనేది తరచుగా ὀργή (*orgē,* "కోపము" లేక "తీవ్ర ఆగ్రహము")తో జతచేయబడుతుంది. రెండు పదముల మధ్య వ్యత్యాసము *orgē* "మనస్సు యొక్క స్థిరమైన మరియు కట్టుబడియున్న అలవాటు" సూచించుచుండగా

*thumos* అనేది “కల్లోల గందరగోళం, భావనల యొక్క మరిగే ఆందోళన” సూచిస్తుంది. ఇది “మరింత మక్కువగలది, అదే సమయములో మరింత తాత్కాలికము.”[66]

**కక్షలు** ఏకవచనమైన ἐριθεία (*eritheia*) మరియొక బహువచనమును అనువదిస్తుంది. ఈ పదము స్పష్టముగా ἔριθος (*erithos*) నుండి తీయబడినది, అది మొదట “రోజువారీ శ్రామికుడు” సూచిస్తుంది. సంబంధించిన క్రియ ἐριθεύω (*eritheuō*) అర్థము “అనుదిన అద్దెకు పనుచేయుట.” *Eritheia* ఒక రోజువారీ-శ్రామికుని యొక్క విధానము, వైఖరి, లేక గుణము యొక్క వివరణగా ఉండుటకు వచ్చినట్లు కనబడుతుంది. ఈ పదము యొక్క అభివృద్ధి ఒక అకారణ గౌరవనీయమైన వృత్తి నుండి అస్పష్టము. Friedrich Büchsel రాబడి గూర్చి ఎక్కువగా పట్టించుకొని కేవలం లాభము కొరకే పనిచేయుటకు సిద్ధపడు దినసరి కూలీలను అనుమానించే హీనమైన ధనికుల వలన ఇది వచ్చినదని ఆలోచించాడు. అతడు ఇంకా *eritheia* “వారినివారు మరియు వారి కారణమును కించపరచుకొని, వారి స్వంత ఆసక్తులలో క్రియాత్మకంగా ఖాళీ లేకుండా, వారి స్వంత రాబడి లేక లాభము వెదుకుచున్న” స్వీయ ఉద్యోగార్థులు మరియు వేశ్యల వైఖరిని సూచించుటకు వచ్చినది అని చెప్పాడు.[67] ఈ పదము శత్రుత్వములో చేర్చబడి యుండునట్లు ఇతరులపై ఒక వ్యక్తిగత లాభము సాధించుటకు ప్రయత్నించుచున్నట్లు కనబడుతుంది. క్రీ.పూ. నాలుగవ శతాబ్దములో, Aristotle దానిని “అన్యాయము చేత రాజకీయ కార్యాలయము యొక్క ఒక స్వీయ కోరిక ముసుగు” కొరకు ఉపయోగించాడు.[68]

అలాంటి ఒక వైఖరి ఒక క్రైస్తవుని లక్షణమైన, ఒక స్థానిక సమాజములో ఒక గుంపు అయినా, అనుబంధ సంఘముల యొక్క బహుత్వమైనా (గలతీయలో ఉన్నటు వంటివి), ఆ ప్రభావములు ఎల్లప్పుడు దేవుని ప్రజల యొక్క శాంతి సామరస్యానికి హానికరము. ఈ దృశ్యముల మధ్య ఏకైక వ్యత్యాసము ఎంతవరకు ప్రభావము చూపుతుంది అన్నట్లు ఉంటుంది. క్రైస్తవులకు పోటీలో ఉంది ఒకరిని ఒకరు తక్కువగా చూడటం విషాదకరము.

NASB యొక్క “కక్షలు” అనే దాని సూచన స్పష్టముగా కనిపించుట లేదు. భాషా ఆధారం ప్రకారం, *eritheia* అనే పదము యొక్క ప్రాముఖ్యత, చర్యపై కాకుండా సామరస్యాన్ని పోగొట్టు మరియు వివాదాలను కలిగించే వైఖరిపై ఎక్కువగా కనిపిస్తుంది. ఇతర ప్రకరణలలో, ఆ పదము ఏకవచనముగా కనబడును, NASB దానిని “అసూయ చేతను” అని అనువదిస్తుంది (ఫిలిప్పీ. 1:17; యాకోబు 3:14, 16). REB ఆ పదమును “అసూయ చేతను” అని ప్రస్తుత సందర్భములో సూచించగా, అయితే ESV ఆ పదమును “శత్రుత్వాలు” అని సూచిస్తుంది. ఖచ్చితమైన అనువాదమునకు సంబంధము లేకుండా, ఒక స్వార్థపూరిత కోరిక యొక్క ఒక క్రైస్తవ సూచిక భాగముపై అతనిని అతడు హెచ్చించుకొనుటకు ఇతరుల ఖర్చుపై నిలబడుటకు ఏదైనా వైఖరి లేక క్రియయైనా ఆగ్రహము మరియు అనైక్యతను ప్రేరేపించుటకు కట్టుబడి యుంటుంది. ఇది క్రీస్తు యొక్క ఆత్మకు సున్నితత్వములేని విరుద్ధము.

**భేదములు** అనే పదము διχοστασία (*dichostasia*) యొక్క బహువచనముగా సూచించబడుతుంది, దాని అర్థమునకు కొద్దిగా అనుమానము ఉన్నది. ఇతర

సంస్కరణలలో కూడ ఇది "భేదము" లేక "భేదములు" అని సూచించబడినది (NRSV; NIV; NKJV; REB; ESV). ఆ పదము కేవలం ఇక్కడే కనబడును మరియు క్రొత్త నిబంధనలో రోమా. 16:17లో మరియు గ్రీకు పాత నిబంధన Apocrypha (1 Maccabees 3:29) కనుగొనబడుతుంది. ఇది "అనంగీకారం," "విభాగము," "అసమ్మతి," లేక "రాజద్రోహం" అని కూడ సూచించబడు తుంది. ఆ పదము "పక్షపాత వివాదాస్పద పోట్లాట" యొక్క భావన కలిగియున్నది. రోమా. 16:17లో, అది "భేదములు" లేక "ఆటంకములు కలిగించు" వారిని సూచిస్తుంది (NKJV). ఈ పాపము చాలా తీవ్రమైనది దానిని చేయువారు "తొలగింపబడాలి" (NKJV); వారు సంఘ క్రమశిక్షణకు లోబడి మరియు పరిశుద్ధుల యొక్క సహవాసము నుండి తొలగించబడాలి (మరియొక మాటలలో, "బహిష్కరించబడాలి").[69]

"భేదములు" తరువాత **విమతములు** అనే పదము వస్తుంది. గ్రీకు వాక్యము αἵρεσις (*hairesis*) అనే పదమునకు ఒక బహువచన రూపము కలిగియుంది, దానినుండి ఆంగ్ల పదము "భిన్నమతం" వస్తుంది. సంబంధించిన క్రియ αἱρέομαι (*haireomai*), దాని అర్థము "ఎన్నుకొను" లేక "ఇష్టపడు." అందువలన, *hairesis* అలాంటి ఒక ఎంపికను చేయుటకు ఫలితమును సూచిస్తుంది. దాని ప్రతికూల భావనలో, ఆ పదము కొంత వరకు, ఒక భేదమును, ముందుగా ఉన్నదానిని తెలియజేస్తుంది. ఈ పదము 1 కొరింథీ 11:19లో ఇలా వాడబడినది, అక్కడ మనకు సంఘములో "వర్గాలు" ఉన్నవని చెప్పబడుతుంది. 2 పేతురు 2:1లో, *hairesis* అనేది ఒక మార్పుతో కలిసి "నాశనకరమైన అబద్ధ బోధలు, వారిని తీసికొని వచ్చిన యజమానిని కూడ తృణీకరించుచున్న" వారిని పరిచయం చేయు అబద్ధ బోధకుల యొక్క రాబోయే ప్రమాదమును బయటకు తెస్తుంది. పేతురు "విధ్వంసక" విశేషణాన్ని *hairesis*తో కలిపి రెండవ పదము ఎల్లప్పుడు ప్రతికూలము కాదని ప్రదర్శించుచున్నాడు.[70]

తన కాలము యొక్క యూదు "శాఖలు" చర్చించుచుండగా పౌలు ఆ పదమును సాపేక్షముగా ఒక తటస్థ పద్ధతిలో వాడాడు. ఇవి పరిసయ్యులను, సద్దూకయ్యులు, ఎసీన్లు కలిగియున్నవి. నిజానికి, అగ్రిప్ప రాజు యెదుట అతని వాదనలో, పౌలు అతడు పూర్వము "మన మతములో బహు నిష్ఠగల తెగను అనుసరించి, పరిసయ్యుడనుగా ప్రవర్తించినట్లు" స్వతంత్రముగా ఒప్పుకొన్నాడు (అపొ. 26:5). అయితే, అతడు ఫేలిక్సు ముందు నిందించబడినప్పుడు *నజరేయుల మతభేదమునకు* నాయకుడు అని చెప్పబడినది (అపొ. 24:5; ఉద్ఘాటన జోడించబడినది). న్యాయవాదియైన తెర్తుల్లు ఈ పదమును ప్రయోగించి నప్పుడు అతడు దానిని అంగీకరించుటకు ఇష్టపడలేదు. పౌలు, "ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంథములయందును వ్రాయబడియున్న వన్నియు నమ్మి, *వారు మతభేదమని పేరుపెట్టు* ఈ మార్గముచొప్పున నా పితరుల దేవునిని సేవించుచున్నానని" ఒప్పుకొనుచున్నాడు (అపొ. 24:14; ఉద్ఘాటన జోడించబడినది). నూతన ఆత్మీయ ఇశ్రాయేలు, సంఘము దేవుని యొక్క ఏర్పరచబడిన ప్రజలు అనే అతని అత్యున్నత దృక్పథముతో, విభాగింపబడిన యూదామత స్థితిలో అతడు ఈ దేవుని యొక్క పరలోక రాజ్యము యొక్క భూలోక ప్రదర్శన పోటీపడు ఏ ఇతర బృందము కన్నా ఎక్కువ అనే ఆలోచనను (లేక కనీసం ఆ గుర్తును వదులుటకు కూడ)

అంగీకరించుటకు సిద్ధముగా లేడు.

ఈ కొన్ని ఉదాహరణల నుండి, *hairesis* పదము పౌలు యొక్క సమయములో వారియొక్క వివిధ మత గుంపులకు (వారి మతము యొక్క వివిధరకాల విషయాలతో) వారికి సాంఘీకంగా అంగీకారమైన అలాగే ఆక్షేపించరాని రెండింటి భావనలో యూదుల చేత అన్వయింపబడినది. పౌలునకు, *hairesis* యొక్క వాడుక దేవుని సంఘమును సూచించుటలో ఒక ప్రతికూల శబ్దార్థము తెచ్చినది. అతడు దేవుని యొక్క ప్రియమైన సమాజమునకు అది ఒక సరియైన పదము కాదని పరిగణించాడు.

"వర్గాలు" అనేవి ఆత్మలో క్రైస్తవుని యొక్క నడక సూచిస్తు వైఖరులు మరియు క్రియలకు కోణీయంగా వ్యతిరేకించు శరీర కార్యము. తరువాత సమయాలలో, ఆ పదము "సిద్ధాంత పొరపాటు" అనే ప్రాథమిక అర్థమును ఏదైతే ఆంగ్ల పదము "heresy" చేత చెప్పబడునో అలా వృద్ధిచెందినది.

**వచనము 21.** జాబితాలోని అనేక చెడుల వలె, **అసూయలు** ఒక బహువచనమైన గ్రీకు పదము నుండి వచ్చినది. φθόνος (*phthonos*), అనేది ఏకవచన రూపము, ఇది 5:20లో *zēlos* ("మత్సరము") అర్థమునకు సమానము. అయితే, *phthonos* తరచుగా స్వీయ ఆసక్తి యొక్క వైఖరిని అనగా అది మరియొక వ్యక్తికి హాని కలిగించునంతగా అన్నట్లు వ్యక్తీకరిస్తుంది. అందువలన, కొన్ని నిఘంటువులు ఆ పదమును "ఆగ్రహము"గా నిర్వచిస్తాయి. స్పష్టముగా, ఆ పదమునకు ఒక నిర్ణయాత్మక హానికరమైన పరిణామం జతచేయబడినది.

యోబు 5:2 వలె అసూయ యొక్క హానికరమైన ప్రభావములు పాత నిబంధన నుండి ప్రకరణలతో వివరించబడగలదు. క్రొత్త నిబంధన అసూయ యొక్క చెడ్డ లక్షనమును మరింత రుజువుగా చూపుతుంది. 5:19-21లో దానియొక్క వాడుకతో పాటుగా, "అసూయ" (*phthonos*) పౌలు లేఖల నుండి మూడు ఇతర చెడ్డ జాబితాలలో కూడ వస్తుంది (రోమా. 1:29; 1 తిమోతి 6:4; తీతు. 3:3).[71] రోమాలో ప్రసంగించినందుకు, పౌలు గృహ నిర్బంధము చేయబడినప్పుడు, కొందరు సహోదరుల ఉద్దేశము నుండి ఆ పదము యొక్క హానికరమైన వాసన స్పష్టము:

> కొందరు అసూయచేతను [*phthonos*] కలహబుద్ధిచేతను . . . ; వారైతే నా బంధకములతో కూడ నాకు శ్రమ తోడుచేయవలెనని తలంచుకొని, శుద్ధమనస్సుతో కాక కక్షతో క్రీస్తును ప్రకటించుచున్నారు (ఫిలిప్పీ. 1:15-17).

చాల పదునైన ఉదాహరణ ఏదనగా వారి "అసూయ" (*phthonos*) వలన, యూదు నాయకులు యేసును సిలువవేయుటకు పిలాతుకు అప్పగించుట (మత్తయి 27:17, 18; మార్కు 15:10). "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి" యేసు విడిపింపబడినప్పటికీ (అపొ. 2:23), ఇది ఆసక్తిగా యేసు సిలువమరణము చేసినవారిని ఆ నేరము యొక్క అతిక్రూరమైన లక్షనమును తగ్గించలేదు. పవిత్రమైన ప్రేమామయుడైన దేవుని కుమారుని వారు ఎందుకు అప్పగించారు? అసూయ వలన! ఈ చెడ్డ లక్షణము ఎంత క్రూరమైనదో ఏదియు మరింత స్పష్టముగా వివరించదు.

*4. అల్లరి జీవితము (5:21)*

**మత్తతలు** వాక్యములో ఒక బహువచనముగా అనువదిస్తుంది. ఈ పదము యొక్క నిఘంటువు రూపము μέθη (*methē*), క్రొత్త నిబంధనలో లూకా 21:34 మరియు రోమా. 13:13లో తప్ప మరెక్కడ అది కనబడదు.

పురాతన గ్రీకుల మధ్య, ద్రాక్షారసము సాధారణముగా "పూర్ణ బలము" లేక "అసజలము"గా (ἄκρατος, *akratos*) తీసికొనబడదు. సాధారణముగా గ్రీకు ఆచార పానీయము ఒక భాగము ద్రాక్షారసములో మూడు వంతుల నీరు ఉండునని బాగుగా లిఖించబడినది. వారి సాహిత్యములో, మత్తు ప్రమాదమును దృష్టిలో యుంచుకొని అధిక నిష్పత్తిలో ద్రాక్షారస వాడుకకు వ్యతిరేకముగా అనేక హెచ్చరికలు ఉంటాయి. క్రొత్త నిబంధనలో అసజమైన ద్రాక్షారసము యొక్క వాడుక సంతోషమునకు వేడుకకు కాదు గాని దేవుని యొక్క ఆగ్రహముతో వచ్చినది; ఏమియు కలపబడకుండ [*akratos*] దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను గొర్రెపిల్ల యెదుటను అగ్నిగంధకములచేత వాడు బాధింపబడును (ప్రకటన 14:10).

అమెరికా సంప్రదాయంలో, Puritan fathers యొక్క Calvinistic నేరారోపణల నుండి ఉత్పన్నమైన, జనాభాలో ఒక గణనీయ భాగము వాస్తవంగా మద్య పానీయాల అమ్మకము మరియు సేవించుటను ఎల్లప్పుడు వ్యతిరేకించేవారు. 1919 మరియు 1933 మధ్య, ఈ వ్యతిరేకత మద్య పానీయాల తయారీ, పంపిణీ, మరియు అమ్మకము చట్టం అమలు నిషేధానికి ఫలితమైనది (వైద్య మరియు మతపరమైన ఉద్దేశములకు తప్ప). ఈ సమయంలో చేయబడిన ఈ చట్టాలు ఇప్పుడు "నిషేధము"గా తెలియును. అయితే, ఈ సమయంలో, చట్టము ఒక్కటే సాంఘిక మరియు వ్యక్తిగత రోగాలకు మందు కాదని స్పష్టముగా మారి ఎందుకంటే దాని కర్తలు నయము చేయుటకు కోరబడి, మరియు అమలు చేయబాడిన చట్టం రద్దుచేయబడినది.

యేసు గాని ఆయన అపొస్తలులు ఎవరు గాని ఎన్నడు ద్రాక్షారసము లేక ఏదైనా పులిసిన పానీయము త్రాగుట తిరస్కరించలేదు. నిజానికి, పౌలు, ద్రాక్షారసమును వైద్యముగా వాడమని తిమోతికు సూచించాడు: "ఇకమీదట నీళ్లేత్రాగక నీ కడుపు జబ్బునిమిత్తమును తరచుగా వచ్చు బలహీనతల కోసరమును ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకొనుము" (1 తిమోతి 5:23). తిమోతికు పౌలు యొక్క హితబోధ చాలా మంచి కారణముల కొరకు ఇవ్వబడినది, ఎందుకనగా మధ్యధరా చుట్టూ ఉన్న నీరు పరిశుభ్రమైనది కాదు నిజానికి కడుపు సమస్యను కలిగిస్తుంది.[72] ఈ నీటిని ఒక కొద్ది మొత్తమైన ద్రాక్షారసమునకు (25 శాతం) కలిపి నీరు శుద్ధీకరించుటకు మరియు ద్రాక్షారసమును సజలము చేసి దానికి బానిసలయ్యే ప్రమాదము తగ్గించుటకు రెండింటికి పనిచేసేది. తిమోతి యొక్క కడుపు సమస్య ఉపశమనము కొరకు పౌలు ఆందోళన స్పష్టము. పురాతన గ్రీకుల లౌకిక రచనల వలె, క్రొత్త నిబంధన మితిమీరుటకు వ్యతిరేకముగా వారిస్తుంది (పెద్దలు మరియు నాయకుల సందర్భములో వలె; 1 తిమోతి 3:3, 8; తీతు. 1:7). అయితే, బాప్తిస్మమిచ్చు యోహాను మరియు నజరేతువాని

ప్రమాణ ప్రకరణలలో తప్ప, క్రొత్త నిబంధనలో కఠిన విముఖత మరెక్కడ కనుగొనబడదు.[73] శరీర కార్యముగా నిషేధింపబడినది ఏదనగా ద్రాక్షారసము వినియోగ శాతము కాదు గాని, మత్తులో వచ్చే దాని నిందలు.

ద్రాక్షారసము సేవించుట గూర్చి మరియొక పరిగణన ఇతరుల యొక్క స్పృహకు నేరము అప్పగించుటతో చేయవలసినది. క్రీస్తులో వ్యక్తిగత స్వాతంత్ర్యము యొక్క సందర్భములో, పౌలు సూచించాడు,

> భోజనము నిమిత్తము దేవుని పనిని పాడుచేయకుడి; సమస్త పదార్థములు పవిత్రములేగాని అనుమానముతో తినువానికి అది దోషము. మాంసము తినుట గాని, ద్రాక్షారసము త్రాగుటగాని, నీ సహోదరుని కడ్డము కలుగజేయునది మరేదియు గాని, మానివేయుట మంచిది (రోమా. 14:20, 21; NIV).

మరియొక సందర్భములో, అపొస్తలుడు వ్రాశాడు,

> కాబట్టి మీరు భోజనముచేసినను పానముచేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి. యూదులకైనను, గ్రీసు దేశస్థులకైనను, దేవుని సంఘమునకైనను అభ్యంతరము కలుగజేయకుడి. ఈలాగు నేను కూడ స్వప్రయోజనమును కోరక, అనేకులు రక్షింప బడవలెనని వారి ప్రయోజనమునుకోరుచు, అన్నివిషయములలో అందరిని సంతోషపెట్టుచున్నాను (1 కొరింథీ. 10:31-33).

ఒక విశ్వాసి ఏదైనా అభ్యంతరకర ప్రవర్తన వలన ఎవరినైనా పాపములోనికి పడేలా కారణమైతే అది చిన్న విషయము కాదు (1 కొరింథీ. 8:1-13). అంతరంగికంగా అంగీకరించబడిన ఒక ఆచరణలో ఉండుట సహజముగా సాధ్యము అయినా, ఇవ్వబడిన ఒక పరిస్థితి కారణంగా, మరియొక వ్యక్తికి ఆత్మీయముగా నాశనకరము. ఈ పరిస్థితులలో, అలాంటి ఒక క్రియలో ఉండుట యెహోవాకు వ్యతిరేకముగా ఒక భయంకరమైన పాపమును కలిగియుంటుంది మరియు ఆయన ఈ లోకమునకు వచ్చిన ఉద్దేశమును అడ్డగిస్తుంది!

**అల్లరితో కూడిన ఆటపాటలు** κῶμος (*kōmos*) యొక్క బహువచన రూపము నుండి వచ్చుచున్నది, "మితిమీరిన విందులు," "విలాసము," లేక "నాట్యం" అని కూడ సూచించబడగలిగే ఒక పదము. బహువచనము అనువాదముల చేత "విలాసాలు" (NKJV) మరియు "నాట్యములు" (NIV) స్పష్టము చేస్తుంది. క్రొత్త నిబంధన రోమా. 13:13 మరియు 1 పేతురు 4:3లో ఈ పదము రెండు సార్లు కనబడుతుంది, అక్కడ అది "మత్తులు" మరియు "కామవిలాసము"లతో కూడ జతచేయబడుతుంది.

*Kōmos* అనే పదము మొదట విందు బృందమునకు త్రాగిన లేక అల్లరి చేయువారికి కాకుండా సూచించబడినది. Bauer's lexicon ఆ పదము "Dionysus గౌరవముగా ఒక ఉత్సవ ఊరేగింపు" (ద్రాక్షారసము యొక్క దేవుడు) మరియు "అప్పుడు ఒక సంతోషకరమైన భోజనము లేక విందు" కొరకు వాడబడినది అని చెప్పుచున్నాడు.[74] అయితే, సాయంకాల మగుచుండగా, అలాంటి విందులు మత్తులు

మరియు విలాసమునకు దిగాజారిపోతాయి. రాత్రిలో చివరగా, మత్తులో నున్న పురుషులు, "వారి తలలపై పూదండలు, వారి చేతులలో కాగడాలు, అరుస్తూ పాటలతో . . . వేశ్యల యొక్క ఇండ్లు దాటుచు, లేక వీధులలో తిరుగుచు, కలిసిన ప్రతి ఒక్కరితో అపరిమిత ఉల్లాసము."[75] William M. Ramsay గ్రీకుల మధ్య, "Komos, విలాసం, ఒక దేవునిగా చేయబడి, అతని కర్మలు సమాంతరముగా చేయబడి, అయినా గ్రీకు మనస్సు యొక్క సమస్త చాతుర్యం మరియు సృష్టించుటతో, అది శాశ్వతమైన క్రొత్తదనము మరియు వివిధరకాల పరవశాలను అప్పిచ్చును" అని చెప్పాడు.[76]

### *ఒక కూడిక మరియు ఒక హెచ్చరిక (5:21)*

ఈ జాబితా కేవలం పాపము యొక్క పరిమితిని సూచిస్తుంది. పౌలు అతని జాబితాను **మొదలైనవి** అను వాక్యముతో ముగిస్తూ స్పష్టము చేశాడు. క్రొత్త నిబంధనలో వివిధరకాల శరీరకార్యములు, పౌలు యొక్క లేఖలలో[77] మరియు ప్రేరేపించబడిన రచయితల రచనలలో[78] ప్రస్తావించబడ్డాయి.

క్రొత్త నిబంధనకు అలాంటి జాబితాలు వింతకాదు. నైతికంగా అవినీతిలోనున్న ఒక లోకములో ధర్మము కొరకు ఆధారపడిన యూదు మరియు అన్యమత నైతికవాదులు ఇరువురి మధ్య ఇవి సర్వసాధారణము. 5:19-21లో పౌలు యొక్క జాబితా క్రైస్తవుల కొరకు, గలతీయ సహోదరుల ప్రత్యేక అవసరతలను సంబోధిస్తూ కూర్చబడినది.[79]

పౌలు తన తరువాత ప్రకటనను **వీటినిగూర్చి నేను మునుపు చెప్పినప్రకారము** అనే దానితో ముందుమాటగా చెప్పాడు. అనువదింపబడిన గ్రీకు పదము "ముందుచెప్పిన" అనేది προλέγω (*prolegō*) నుండి వచ్చినది, దాని అర్థము "ముందుగా చెప్పినది" లేక "ముందుగానే చెప్పినది." రెండు సందర్భాలలో, అతని సందేశము ఒక గంభీర హెచ్చరిక కలిగియున్నది. అతడు ప్రస్తుతము వారిని శరీరము యొక్క చెడ్డ కార్యములను నిషేధించమని (అతని లేఖ ద్వారా), ముందు వారికి అతడు బోధించిన రీతిగా (అతడు వారిమధ్య ఉన్నప్పుడు) మందలించుచున్నాడు.

పౌలు యొక్క వర్తమానములో యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానము కేంద్రముగా ఉన్నప్పటికీ (1 కొరింథీ. 15:3, 4), అపొస్తలుడు గలతీయులను ఖచ్చితముగా ప్రాథమిక నైతికత్వము గూర్చి కూడ వారిని మారుమనస్సునకు నడిపించుటకు బోధించుచున్నాడు. ఇంకా, అతడు బర్నబా సిరియా యొక్క అంతియొకయకు తిరిగివచ్చుచుండగా ఈ సంఘాలను తిరిగి దర్శించారు. ప్రతి స్థలములో, వారు "శిష్యుల మనస్సులను దృఢపరచి - విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశించవలెననియు వారిని హెచ్చరించిరి" (అపొ. 14:22). పౌలు అవసరమైన నైతిక సూచన, ఏమి ఆశించాలో ముందుగా వారికి చెప్పుచు - కేవలం హింస మరియు శిక్షరిక విలువ గూర్చి మాత్రమే కాదుగాని, దేవుని పిల్లలుగా ఎలా ప్రవర్తించాలో కూడ చెప్పాడు. అలా చేయుట వలన, అవిధేయత అపనమ్మిక యొక్క భయంకర పరిమాణాలను వారికి చెప్పాడు.

పౌలు యొక్క పునరావృత వర్తమానము **ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.** ద్రోహము ముందు వచ్చే పరిణామాలన్నిటిలో, ఇది చాలా ఘోరమైనది. మారుమనస్సు పొందని పాపులు దేవుని యొక్కయు ఆయన విమోచకుల యొక్కయు పరలోక మహిమలను మరియు నిత్యజీవమును వదులుకొనుచున్నారు.

## "ఆత్మ ఫలము" (5:22, 23)

**22అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. 23ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు.**

లేఖ యొక్క ఈ విభాగం యొక్క అంశము గలతీయులకు ఆత్మలో క్రైస్తవుని యొక్క నడక గూర్చి కావడం వలన, 5వ అధ్యాయమునకు ఒక సరిపడ ముగింపు ఆత్మ ఫలముల యొక్క వివరణాత్మకమైన వర్ణన.

**వచనములు 22, 23. అయితే** (δέ, *de*) అనేది విరుద్ధముగా పనిచేసి మరియు ఏది ముందు వచ్చును ఏది తరువాత వచ్చును అనే దానితో వ్యతిరేకిస్తుంది. కొన్ని సందర్భాలలో, *de* కొద్ది లేక ఏ విరుద్ధము చూపదు మరియు అది "మరియు" ఏ సముచ్చయం చేత సూచించబడుతుంది. ఒక గుర్తించదగిన విరుద్ధత ఇక్కడ జరుగుట వలన, "అయితే" అనేది సరియైన అనువాదము. పౌలు "శరీరకార్యముల" హెచ్చరిక నుండి (5:19) **ఆత్మ ఫలము** ప్రచారానికి మారాడు (ὁ καρπὸς τοῦ πνεύματος, *ho karpos tou pneumatos*). చెడులకు బదులుగా, అతడు సద్గుణములను చర్చించుట ఆరంభించాడు.

ఒక వృక్షము దాని రకమును బట్టి ఫలమును ఇస్తుంది.[80] ఆదాము హవ్వ పతనము నుండి, మానవుడు శరీరసంబంధమైన భక్తిహీనమైన "శరీర కార్యములు" చేయుచున్నాడు. బైబిలు చరిత్ర ఆరంభానికి దగ్గరగా, దేవుడు మానవుని యొక్క సమస్త దుర్నీతిని, "వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు" చూసాడు. ఆయన భూమిమీద నరులను చేసినందుకు సంతాపము నొంది, "తన హృదయములో నొచ్చుకొనెను" (ఆది. 6:5, 6). యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు వారు నరమాత్రులైయున్నారు (ఆది. 6:3).

పరిశుద్ధాత్మ దేవుడు మహిమకరమైన, ఆయన స్వంత రూపములో సృష్టించుకొనిన ఆయన సృష్టి, ఎప్పుడు క్రిందికి వెళుతూ, పాపము యొక్క లోతైన అగాధములోనికి పడిపోవుట` చూచుట భరించలేకపోయాడు. మానవుడు ఎల్లప్పుడు తన స్వంత అవినీతి దురాశలను దేవుని కొరకు ఉద్దేశించబడిన స్థాయిని విడిచి - మొదట ఆయన మహిమను ఎందుకు ఉపయోగించాడో దానిని చూచుటకు ఆయనను సంతాపము నొందించినది.[81] ఆదికాండము 6:3లో, మనకుమొదటి ప్రకటన "శరీరము"

(בָּשָׂר*, baśar*; σάρξ*, sarx*) మరియు "ఆత్మ" (רוּחַ*, ruach*; πνεῦμα*, pneuma*) మధ్య లేఖనములలో ఉన్న శత్రుత్వము సంబంధించి యున్నది.

ఈ ఆందోళన గలతీ. 5లో విపేచింపబడినది. ఇది కేవలం "శరీరకార్యములు" నుండి "ఆత్మ ఫలము" వరకు పౌలు సన్నిధిలోనే ఇది సంభవించలేదు గాని (5:19-23), 5:17లో అతని ప్రధాన ప్రకటన: "శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి."

"ఆత్మ ఫలము" సువార్తకు విధేయులైన వారిపై అనుగ్రహించబడిన లక్షణాలుగా సూచించబడుచున్నవి. ప్రజలు యేసు యొక్క శుభవార్తను వినినప్పుడు, వారు వారియొక్క స్వంత పాపము యొక్క లోతును మరియు దేవుని ప్రేమ యొక్క పరిమాణమును అవగాహన చేసికొంటారు. పాపమునకు పరిహారముగా మారుటకు ఒక సిలువపై అర్పింపబడుటకు ఆయన తన స్వంత కుమారుని పంపుట ద్వారా ఆయన ప్రేమను చూపించాడు, తద్వారా యేసు క్రీస్తును నమ్మువారు, "దేవుని నీతి యగునట్లు" చేసెను (2 కొరింథీ. 5:21). ఆ రోజు ఏమిజరిగినదో తెలిసికొనిన తరువాత, సమస్త మానవ చరిత్ర అంతము వచ్చినప్పుడు, సువార్త వినినవారు విశ్వాసమునకు కదిలించబడ్డారు. అప్పుడు వారు పేతురు చేత పెంతుకొస్తు దినమున తన వర్తమానము నమ్మిన యూదులకు ఇవ్వబడిన అదే ఆజ్ఞకు లోబడిరి: "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తునామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొ 2:38). "మారుమనస్సు" అనగా "ఒకరి జీవితం యొక్క దిశను మార్చుకొనుట"; యేసును ప్రభువుగా అంగీకరిస్తూ ఒకరు దేవుని యొక్క చిత్తమునకు తప్పక లోబడాలి. "బాప్తిస్మము పొందుడి" అనే పదము కొరకు (βαπτίζω*, baptizō*) "నీటిలో మునుగుట" అని అర్థము. బాప్తిస్మమనేది నీటిలో సమాధి చేయబడుట అక్కడ పశ్చాత్తాపపడు విశ్వాసి యొక్క పాపములు కడుగబడి క్రీస్తు రక్తము చేత రక్షింపబడుట.[82]

పాపముల యొక్క క్షమాపణకు తోడుగా, సువార్తకు లోబడువారికి ఆత్మ తానే వారిలో నివసించు బహుమానము వాగ్దానము చేయబడినది. అపొ. 2:39 ప్రకారం, ఆ సామర్థ్యమును పొందువారు యూదులు మరియు "భక్తిగలవారు"కు పరిమితం కాదు (అపొ. 2:5) పెంతుకొస్తు దినమున ఉన్న వారి "పిల్లలు" మరియు "దూరస్థులకందరికి." యూదుడైన లేక అన్యుడైన, లోపల నివసించు ఆత్మ సువార్తకు లోబడిన వారికందరికి ఇవ్వబడినది.[83]

కేవలం మట్టి పాత్రలుగా, దేవుని ఆత్మ యొక్క రహస్యాలు మరియు ఆయన ఎలా పనిచేస్తాడు అనేది మనము కొలవలేము. లేఖనములు బోధించేది (దానిని మనము అర్థము చేసికొనిన లేకపోయిన) సత్యము: మన దేవుని యొక్క పరిశుద్ధాత్మ క్రైస్తవుని యొక్క శరీరములో దేవుడు అనుగ్రహించిన ఒక బహుమానముగా నివాసము చేస్తుంది. ఇంకా, దేవుని నమ్మి లోబడేవారికి అందని ప్రశ్న, తన స్వచిత్తమును తండ్రికి అప్పగించుచు, ఒక దేవుని బిడ్డగా మారుట వలన కలుగు మార్పును అనుభవిస్తాడు (3:26-29). దేవుని కుమారుడైన, యేసు యొక్క రూపము లోనికి అతడు మరింత ఎక్కువగా అభివృద్ధి చెందుతాడు. ఈ విధముగా, అతడు పౌలు పిలచిన "ఆత్మ

ఫలములు"గా ఈ లక్షణాలను ప్రదర్శిస్తాడు: ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.

1. **ప్రేమ** (ἀγάπη, *agapē*) ప్రముఖ ధర్మముల జాబితాను ప్రారంభించును.[84] గ్రీకు భాషలో గుర్తించబడిన నాలుగు రకాల ప్రేమలో ఇది ఒకటి. నిజానికి, *agapē* అనేది ప్రేమ యొక్క అత్యధిక రూపము, దేవుని నుండి పుట్టేది. యోహాను ఈ నామవాచకమును సంబధించిన క్రియ ἀγαπάω (*agapaō*)తో అతడు వ్రాసినప్పుడు అనేకసార్లు వాడాడు, "మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము; దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు. . . . ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (1 యోహాను 4:16-19).

*Agapē* అనునది కేవలము మనకు ప్రియమైనవారిపట్ల మాత్రమే చూపించే ప్రేమను మించినదిగా ఉండాలి. అది ఇతరుల ఇష్టాలను మనసులో పెట్టుకొని, ఆఖరుకు శత్రువుల ఇష్టాలను కూడా పరిగణనలోనికి తీసికొని దాని కొరకు పనిచేయుటకు ప్రయాసపడుతుంది. యేసు తన శిష్యులతో ఈ విధంగా చెప్పాడు,

> నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా; నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థనచేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ సహోదరులకు మాత్రము వందనము చేసినయెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:43-48).

దేవుడు ప్రతిఒక్కరి లాభము కొరకు కార్యము చేస్తుంటాడు, ఆఖరుకు తనకు శత్రువులైనవారి కొరకు కూడా ("అనీతిమంతుల కొరకు"). ఆయన పిల్లలు కూడా ఇదేవిధంగా చేయుటకు పిలువబడ్డారు.

విభజింపబడిన సంఘములో ఐక్యతను పెంపొందించడానికి, *agapē* ప్రేమ యొక్క నిస్వార్థ గుణాన్ని కొరింథీయులకు పౌలు వివరిస్తున్నాడు:

> ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును (1 కొరింథీ. 13:4-8).

దీనికి తోడు, *agapē* ప్రేమ ఉపకారయుక్తమైనది మరియు దయార్ధమైనది. ప్రేమలోని ఈ లక్షణములు, ఇతరులకు సేవ చేస్తుండగా జాలితో కదిలిన ప్రభుపైన యేసుద్వారా రూపించబడ్డాయి (మత్తయి 9:36; 14:14; 15:32; 20:34). ఇంకా చూస్తే, తన చదవరులను పేతురు హెచ్చరించినట్లుగా *agapē* ప్రేమ ఎప్పుడు కూడా పవిత్రముగా ఉండాలి:

> మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్యముమూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి యొకనినొకడు హృదయపూర్వకముగా మిక్కటము [అక్షరార్ధములో, "వేషధారణలేనటువంటి"] గాను ప్రేమించుడి (1 పేతురు 1:22, 23).

ఈ ప్రేమ నూతనజన్మ యొక్క ఫలితము, లేదా పౌలు యొక్క పరిభాషలో "ఆత్మ ఫలము." నిజానికి, తన పిల్లలకు దేవుడు అనుగ్రహించిన లక్షణములలో ఇదియే అత్యంత గొప్పదైన మరియు ఉన్నతమైన లక్షణము. కొరింథీయులకు పౌలు వ్రాసిన పత్రికలో చర్చించిన తాత్కాలికమైన ఆత్మవరముల కంటే కూడా ఇది సరిపోల్చలేనంత గొప్పది. ఇది విశ్వాసమునకు మరియు నిరీక్షణల కంటే కూడా మిన్నయైనది (1 కొరింథీ. 13:13).

2. తరువాత ఆత్మఫలము **సంతోషము** (χαρά, *chara*). క్రైస్తవ పరిణతిలో సంతోషము అనే ధాతువు యొక్క ఆవశ్యకత తరచు తక్కువ అంచనా వేయబడినట్లుగా అనిపిస్తుంది. పాతనిబంధనలో కూడా, దేవుని ప్రజలకు సంతోషము అనునది ఒక ప్రాముఖ్యమైన లక్షణము. ఇట్లుండగా, క్రీస్తులో మాత్రమే లభ్యమయ్యే విమోచనను స్వీకరించిన తన తన నిబంధనా జనులు ఈ సంతోషమును ఎంత ఎక్కువగా పొందుకోవాలి!

*Chara* అనే నామవాచకము సంతోషము, పరవశం లేదా ఆనందాన్ని వ్యక్తంచేసే పదము. దీనికి అనుగుణ్యమైన క్రియావాచకము χαίρω (*chairō*), అంటే "సంతోషించు," లేదా "ఆనందించు." LXX (సెప్టూవజింట్) అనువాదము మరియు క్రొత్తనిబంధనలో సంతోషము అనే భావాన్ని వ్యక్తపరచుటకు ప్రయోగించబడిన మరొక మూడు పదములు ఏవనగా, ἀγαλλίασις (*agalliasis*) అంటే "అమితమైన ఆనందము లేదా సంతోషము" μακαρισμός (*makarismos*) అంటే "ఆనందము" లేదా "ఆశీర్వాదము" మరియు εὐφροσύνη (*euphrosunē*), అంటే "సంతోషము" లేదా "ఆనందము." ఈ ఆలోచనలను లేదా భావాలను వ్యక్తపరచే హెబ్రీ పదజాలము మరింత విపులంగా ఉంది. నిజానికి, అనేకమైన హెబ్రీ పదములు LXX అనువాదములో అవే పదములచే అనువదింపబడగలవు.

సంతోషము అనునది దేవుని రాజ్యమునకు వారసుడైన క్రైస్తవునికి లోలోపలనే ఉండవలసిన ఒక లక్షణము. పవిత్ర/అపవిత్రమైన ఆహారము మరియు ప్రత్యేకమైన ఏర్పాటు దినముల విషయములో రోమాలో ఉన్న పౌలు యొక్క సహోదరులలో

కొందరికి కొన్ని విభేదాలు వచ్చినప్పుడు, ఆయన వ్రాస్తూ, “దేవుని రాజ్యము భోజనమును పానమును కాదుగని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది” అన్నాడు (రోమా. 14:17; NIV). తనకు ప్రియులైన ఫిలిప్పీయులకు తరువాత వ్రాస్తూ “ఆనందమును” గూర్చి ఉద్ఘాటించాడు. “ప్రభువునందు ఆనందించుడి” అని వారికి మరలా మరలా చెప్పి వారిని తన యొక్క “ఆనందముగాను మరియు కిరీటముగాను” చెప్పాడు (ఫిలిప్పీ. 3:1; 4:1, 4). పౌలు “ఆనందము” కొరకైన ప్రత్యేకమైన పదమును ప్రయోగించనప్పటికీ, ఆయన రచనలలో ఎక్కువగా ఆనందములో పరవశాన్ని చూస్తుంటాము. ఉదాహరణకు, దేవుని యొక్క దైవికమైన స్వభావము మరియు రక్షణాయుతమైన తన సువార్తను గూర్చి ధ్యానించేటప్పుడు, “ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో ఆవశ్యకములు; ఆయన మార్గములెంతో అగమ్యములు” అన్నాడు (రోమా. 11:33).

తన హృదయమందు యేసును విమోచకునిగా కలిగియుండి పరిశుద్ధాత్మ వరముతో ఆశీర్వదింపబడిన దేవుని కుమారుని యొక్క సహజ స్పందనే ప్రభువునందు ఈ విధమైన సంతోషము. పరిస్థితులు మరింత కఠినముగా ఉన్నప్పుడు కూడా క్రైస్తవుడు సంతోషాన్ని కలిగియుండగలడు. ఈ నియమము తమ రెండవ సువార్త ప్రయాణములో పౌలుసీలలచే ఉదాహరించబడింది. కఱ్ఱలతో వారు కొట్టబడిన తరువాత, క్రీస్తు యొక్క ఈ ఇద్దరు రాయబారులు ఫిలిప్పీ చెరసాలలో ఉంచబడ్డారు. వారి పాదములు బండలకు బిగించబడియుండి కొన్ని గంటల క్రితమే తినిన దెబ్బలచే తమ వీపుభాగమంతయు నొప్పిస్తున్నప్పటికీ, ఈ మనుష్యులు అర్ధరాత్రి వేళలలో “దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి” (అపొ. 16:22-25). వారి భౌతికమైన బాధ అర్థముచేసికొనగలిగినదే కాని తమ హృదయములలో నుండి తమ సంతోషాన్ని తీసివేయలేకపోయారు. ఎవరి ప్రణాళిక ప్రకారమైతే వారు దైవికముగా పిలువబడ్డారో ఆ యేసుక్రీస్తు యొక్క ఆలోచనను జరిగించుటకు వారు నమ్మకముగా సమర్పించుకున్నారు.

పౌలు సీలలు మనందరికీ కూడా అభినందనీయమైన మాదిరిగా ఉన్నారు. క్రీస్తు రాయబారులైన వీరి హృదయములను దీర్ఘశాంతము నింపివేసింది. వారు బాధను మరియు శ్రమను అనుభవిస్తున్నప్పటికీ కూడా తమ సంతోషమునకు మూలము నిస్సందేహముగా ఇదే. తమ అనుభవపూర్వకముగా అనేకమంది సువార్తికులు తెలుసుకొన్నట్లుగా, క్రీస్తు ద్వారా లభించే రక్షణను ఒక ప్రశస్తమైన ఆత్మ తెలుసుకోవడానికి నడిపించుటలో ఒక దీనమైన పాత్రగా ఒకరు వాడబడుట కంటే మిన్నయైన సంతోషము మరొకటి లేదు. నిజానికి, యేసుకు కూడా ఇది సంతోషకరమైనదే, ఆయన “. . . ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనముయొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు” (హెబ్రీ. 12:2).

3. “ప్రేమ” మరియు “సంతోషము” తరువాత **సమాధానము** (εἰρήνη, *eirēnē*). పాతనిబంధనలో ప్రవచింపబడినట్లుగా దేవుని రాజ్యము “సమాధానము”తో నిండుకొని

ఉండాలి. యెషయా 52:7లో శుభవార్త, సమాధానము మరియు రక్షణ ఈ మూడు మిళితమై ఉన్నాయి:

> సువార్త ప్రకటించుచు సమాధానము . . . ప్రకటించుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు, నీ దేవుడు ఏలుచున్నాడని సీయోనుతో చెప్పుచున్న వాని పాదములు పర్వతములమీద ఎంతో సుందరములై యున్నవి.

రాబోవుచున్న మెస్సీయాను యెషయా "సమాధానకర్త"గా ప్రస్తావించాడు (యెషయా 9:6).

రక్షకుడు ఉదయించినప్పుడు, రాత్రిజాముల యందు తమ మందలను కాచుకొనుచున్న కాపరులకు దేవుని దూత సంతోషకరమైన శుభవార్తమానమును చెప్పాయి. పరలోక సైన్యము కనబడి "'సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగునుగాక' అని దేవుని స్తోత్రము చేయుచు" ఉన్నాయి (లూకా 2:13, 14). గ్రీకు భాషలో ఈ వాక్యము అక్షరాలా "మంచితనము కలిగియున్న మనుష్యులకు" (ἐν ἀνθρώποις εὐδοκίας, *en anthrōpois eudokias*) అని ఉంది. మంచితనము కలిగియున్న మనుష్యులకు మరింత ఉన్నతమైన సంతోషము లేదా సమాధానము మరేది ఉన్నట్లుగా లేదు. యేసు మరణ పునరుత్థానముల ద్వారా దేవునితో సంధిని ఆయన కలిగించగలడు. కాగా, దుష్టులు మాత్రము ఈ ఉన్నతమైన బహుమానమునకు ఆగ్రహముతో, తిరస్కారణతో మరియు ద్వేషముతో మాత్రమే స్పందించగలరు. క్రీస్తుపట్ల ఈ వేరువేరు స్పందనలు మత్తయి 10:34-36లో ఆయన చేసిన వ్యాఖ్యలకు నేపథ్యముగా చెప్పవచ్చు:

> నేను భూమిమీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమె తల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని. ఒక మనుష్యుని యింటివారే అతనికి శత్రువులగుదురు.

నమ్మకమైన క్రైస్తవులకు, క్రీస్తు అంతర్గతమైన సమాధానమును తెచ్చుటకు వచ్చాడు. తమను వదలి తన తండ్రి యొద్దకు తిరిగి వెళ్లవలసిన సందర్భములో యేసు ఇందునిమిత్తమై తన శిష్యులను సిద్ధపరుస్తున్న సమయములో, వారు అనాధలుగా విడనాడబడరని వారికి నిశ్చయత నిచ్చాడు; మరొక సహాయకుని లేదా ఆదరణకర్తను దేవుడు వారికి ఇస్తాడు. ఆయన వారికి ఇవ్వబోతున్న సమాధానము యొక్క గుణమును గూర్చి కూడా వారితో మాట్లాడాడు: "శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (యోహాను 14:27). యేసు ఇచ్చే సమాధానము తనపై మరియు తన వాక్యముపై ఆధారపడే ఆవశ్యకతను కలిగియున్న సమాధానము. అది ప్రాణములకు విశ్రాంతి (మత్తయి 11:28-30).

"యేసుక్రీస్తు ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను ప్రకటించి ఇశ్రాయేలీయులకు పంపిన వర్తమానము" గూర్చి పేతురు కొర్నేలీ ఇంటివారందరికీ ప్రకటించాడు (అపొ. 10:36). దేవునితో ఈ విధమైన సమాధానమును ఈ అన్యజనులు కూడా అనుభవించు ఒక అవకాశము పొందులాగున వీరికి సువార్తను అందించాడు (అపొ. 10:37-48). యూదుడు అన్యుడు అనే భేదము లేకుండా క్రీస్తు నందు విశ్వాసముంచి బాప్తిస్మము ద్వారా ఆయనలో ఏకమైనవారందరికీ దేవునితోను మరియు తన పొరుగువారితోనూ సమాధానము ఉంటుంది (గలతీ. 3:26-29). ఇదే విషయమును పౌలు ఎఫెసీయులకు 2:14-19లో కూడా వివరించాడు. "సమాధానము" అనే క్రైస్తవ అంశము ఎంతటి ప్రాముఖ్యము అంటే పౌలు పత్రికలలో ఒక ప్రధానమైన భావమైంది ఇది (గలతీ. 1:3 చూడండి). ఒకరినొకరికి మనము అందించే ఉన్నతమైన శుభవచనము "సమాధానము."

శరీరకార్యములకు వ్యతిరేకముగా మాట్లాడిన తరువాత (5:16-21), పరిశుద్ధాత్మ నడిపింపుతో క్రైస్తవుడు తన జీవితములో వృద్ధిపరచుకొనవలసిన అనుకూల విశిష్ట లక్షణముల వైపు పౌలు తిరిగాడు. ప్రేమ, సంతోషము మరియు సమాధానము అనే సద్గుణములను ప్రస్తావించిన తరువాత, పౌలు తన జాబితాను కొనసాగించాడు.

4. ఆత్మఫలములో **దీర్ఘశాంతము** (μακροθυμία, *makrothumia*) కూడా ఉంది. ఈ సమ్మేళన పదములోని మొదటి భాగము μακρός (*makros*), ఇది "సుదీర్ఘ కాలము" లేదా "దూరములో ఉన్న, *సుదూరములో* ఉన్న" అనే అర్థాలు ఇస్తుంది.[85] రెండవ భాగము θυμός (*thumos*) అనే నామవాచకము నుండి గ్రహించబడింది, దీని అర్థాలు "అభిరుచి," లేదా "అభిరుచితో ఎదురుచూడడం" నుండి "కోపము," "ఉగ్రత," లేదా "ఆవేశం" వరకు ఉన్నాయి.[86] ఇది మనస్సు యొక్క ఒక్క స్థితిని లేదా స్వభావాన్ని వ్యక్తపరుస్తుంది. ఈ రెండు మూల పదములను కలిపినప్పుడు, అవి "కోపించుటలో నిదానించడం" అనే అర్థాన్ని ఇస్తాయి (నిర్గమ. 34:6 చూడండి; సామెతలు 19:11; LXX). కాలగమనములో, పదములు వివిధమైన అర్థాలను సంతరించుకొన్నాయి. Bauer యొక్క పదకోశము *makrothumia* అనే పదాన్ని "ఓర్పు, సహనము" లేదా "దీర్ఘశాంతము, ఓర్చుకోవడం" అని నిర్వచిస్తుంది.[87] ఎదురు చూడడం కష్టతరమైనప్పుడు మరియు ఒకరి సహనాన్ని పరీక్షిస్తున్నప్పుడు దీర్ఘకాలము వరకు ఓర్చుకొని ఉండగలిగే ఒకవిధమైన సామర్థ్యతను ఈ పదము సూచిస్తుంది. KJV అనువాదము గ్రీకు పదములో ఉన్న కాలానుగుణ అర్థాన్ని అట్టే ఉంచుతూ "దీర్ఘకాలికశ్రమ"గా అనువదించింది. దీర్ఘశాంతము అనేది దేవునికి ఇష్టానుసారముగా ఉండి ఇతరులను కూడా ఆశీర్వదించే ఒక ఆత్మఫలము.[88] ఇది పరిశుద్ధాత్మ యొక్కయు, స్వయాన దేవుని యొక్కయు, మరియు తన కుమారుడైన యేసుక్రీస్తు యొక్క గుణముగా కూడా ఉంది.[89]

దీనికి అనుబంధ క్రియయైన μακροθυμέω (*makrothumeō*) "దీర్ఘ-మనస్సు" లేక "దీర్ఘ-శాంతము" అనే ఆలోచనను సూచిస్తుంది. ఇది ఒత్తిడితో కూడిన విషయాలలో కూడా నెమ్మదితోను ఆశానిగ్రహముతోను ఎదురుచూచే మనోబలమును సూచిస్తుంది. ఒత్తిడి - ఒక బెదిరింపు, అపాయము, లేక లోతైన చింత - ఈ శక్తిని పరీక్షిస్తుంది.

*Makrothumia* కలిగియున్న వ్యక్తి సామాన్య పరిధి కంటే ఎక్కువ మానసిక శక్తి మరియు స్థిరత్వముతో సమస్యను ఎదుర్కొను శక్తిని కలిగియుంటాడు (హెబ్రీ. 6:13-15; యాకోబు 5:7, 8 చూడండి).

"దీర్ఘశాంతము"నకు మరొక రెండు పద సమూహములు క్రొత్త నిబంధనలో కనిపిస్తాయి. వాటిలో ఒకటి ἀνοχή (*anochē*), మరియు ఇది "ఓర్పు," "క్షమాభిక్ష," "సహనం" అనే ఆలోచనలు కలిగియుంది. ఇది క్రొత్త నిబంధనలో రోమా. 2:4 మరియు 3:25లో మాత్రమే రెండు సార్లు కనిపిస్తుంది. ఈ పదము యొక్క రెండు పర్యాయములు కూడా దేవుని స్వభావమును తెలియజేస్తాయి. అయితే, దీని క్రియా రూపమైన ἀνέχω (*anechō*), క్రొత్త నిబంధనలో పదిహేను సార్లు కనిపిస్తుంది, మరియు దీనిలో ఎక్కువ సార్లు క్రైస్తవులను సంబోధిస్తుంది. దీని అర్థము "ఓర్చుకొనుట," "సహించుట," "భారము మోయుట," "సహనము చూపుట," లేక "ఏకీభవించుట." [90]

మరొక పద సమూహములో ὑπομονή (*hupomonē*) అను నామవాచకము ఉన్నది. దీనిలో రెండు గ్రీకు పదములు ఉన్నాయి: ఉపసర్గము ὑπό (*hupo*, "క్రింద," "అడుగున," లేక "కింద") మరియు క్రియ μένω (*menō*, "నిలిచియుండుట" లేక "నిలచుట"). దీనిలోని అర్థము ఏమిటంటే, కష్ట పరిస్థితులలో "స్థిరముగా నిలచుట." ఈ పదము కష్ట సముయములో బలమైన ఒత్తిడిలో స్థిరముగా నిలచు ఒక చిత్రమును సూచిస్తుంది - పురాతన పురాణాలలోని వ్యక్తియైన అట్లాస్ ప్రపంచ భారమును తన భుజముల మీద మోసినట్లు. దీనికి అనుసంధానమైన క్రియ ὑπομένω (*hupomenō*) యొక్క అర్థము "స్థిరముగా నిలబడుట," "పట్టుకొనుట," "సహించుట."[91]

క్రైస్తవ సహనము ప్రేమ ద్వారా (1 కొరింథీ. 13:4) మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడ యొక్క నిరీక్షణ ద్వారా ప్రేరేపించబడింది (1 థెస్స. 1:2, 3). ఇది మన కొరకు సహనముతో "సిలువను అనుభవించి" "దేవుని సింహాసన కుడిపార్శ్వమునకు" ఎత్తబడక మునుపు మన కొరకు దాని "అవమానము"ను అనుభవించిన యేసు ఉదాహరణపై ఆధారపడియుంది (హెబ్రీ. 12:2). హెబ్రీ పత్రిక రచయిత తన పాఠకులను ఇలా హెచ్చరిస్తున్నాడు, "మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కార మంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి" (హెబ్రీ. 12:3). పౌలు ఈ పునఃనిశ్చయతని ఇచ్చాడు: "సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదుము" (2 తిమోతి 2:12).

5. ఈ మంచి గుణముల పట్టికలో తరువాత **దయాళుత్వము** (χρηστότης, *chrēstotēs*) వస్తుంది, దీనిని "నిజాయితీ," "మంచితనము," మరియు "దారాళముగా ఇచ్చు గుణము" అని నిర్వచించవచ్చు.[92] ఈ నామవాచకము క్రొత్త నిబంధనలో కేవలం ఎనిమిది సార్లు మాత్రమే ఉపయోగించబడింది, మరియు ప్రతి సారి ఇది పౌలు యొక్క పత్రికలలో కనిపిస్తుంది. వీటిలో నాలుగు దేవుని "దయాళుత్వము"తో అనుబంధం కలిగియున్నాయి, మరియు ఇది మానవజాతి కొరకు మారుమనస్సు మరియు రక్షణ యొక్క ద్వారములు తెరచింది.[93] మిగిలిన నాలుగు దేవుని అనుకరిస్తూ క్రైస్తవులు కలిగియుండవలసిన గుణలక్షణములను తెలియజేస్తుంది.[94]

*Chrēstotēs* మరియు అనుసంధాన పదములు ఇతరుల పట్ల కలిగియుండవలసిన

కరుణా భావాలను సూచిస్తాయి. మంచి హృదయములు కలిగి, క్రైస్తవులు సహృదయముతో ఇతరులకు సహాయం చెయ్యాలి. Ceslas Spicq ఇలా వ్రాసాడు, “క్రైస్తవుడు సహోదర అనుబంధాలలో నాజూకుగాను, దారాళముగాను ఉంటాడు, మరియు ఎల్లవేళల చిరునవ్వుతో సమ్మతించు విధముగా ఉపయోగకరముగాను, ఆలోచనాత్మకంగాను, సహాయకరంగాను, ప్రయోజనకరంగాను ఉంటాడు.”[95]

1 కొరింథీ. 13:4లో పౌలు “ప్రేమ”కు ఇచ్చిన నిర్వచనములో సహనముతో పాటు దయాళుత్వము చేర్చబడింది. మరొక చోట ఆయన వ్రాసాడు, “కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంత మును ధరించుకొనుడి” (కొలస్సీ. 3:12).

6. “దయాళుత్వము” (*chrēstotēs*) తరువాత **మంచితనము** (ἀγαθωσύνη, *agathōsunē*) వస్తుంది. ఈ రెండు పదముల మధ్య వ్యత్యాసము ఏమిటి? ఈ ప్రశ్నకు జవాబు ఇచ్చుట కష్టము ఎందుకంటే *agathōsunē* అను పదము ఎక్కువగా పదముల యొక్క అర్థములను కనుగొనుటకు ఉపయోగించు సంప్రదాయక గ్రీకు వ్యాకరణములో కనిపించదు.[96]

*Agathōsunē* క్రొత్త నిబంధనలో కేవలం నాలుగు సార్లు మాత్రమే ఉపయోగించబడింది, మరియు అన్ని సార్లు పౌలు యొక్క పత్రికలలో ఉపయోగించబడింది. మొదటిగా, ఇక్కడ ఇది ఆత్మ ఫలములలో భాగముగా ఉపయోగించబడింది. రోమాలో ఉన్న సహోదరులు “కేవలము మంచివారును, సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునైయున్నారని” అపొస్తలుడు గుర్తించాడు (రోమా. 15:14). ఎఫెసీ. 5:9లో, “మంచితనము” “వెలుగు ఫలము”గా సూచించబడింది. దేవుడు సహోదరులను పిలుపుకు తగినవారిగా గుర్తించి “మేలు చేయవలెనని మీలో కలుగు ప్రతి ఆలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతి కార్యమును బలముతో సంపూర్ణము చేయుచు” ఉండాలని 2 థెస్స. 1:11లో పౌలు యొక్క ప్రార్థన.

ఈ పదమును క్రొత్త నిబంధనలో అరుదైనప్పటికీగాని, *agathōsunē* LXXలో చాలా సార్లు ఉపయోగించబడింది, ఇక్కడ అది హెబ్రీ పదమైన טוֹב (*tob*)ను మరియు దాని తోటి పదములను అనువదిస్తుంది. ఈ పదములు “మంచి,” “రమ్యమైన,” లేక “కోరదగిన” వాటిని సూచిస్తాయి.[97] దీనికి అనుబంధ విశేషణమైన ἀγαθός (*agathos*, “మంచి”) క్రొత్త నిబంధనలోను మరియు LXXలోను తరచుగా ఉపయోగించబడింది.

మంచితనము యొక్క విశేష గుణమును వివరించు ప్రయత్నం చేస్తూ, Lightfoot అన్నాడు కదా, *chrēstotēs* అనగా “ఒక దయగల సహాయం,” మరియు *agathōsunē* అనేది “ఒక శక్తిగల నియమము.”[98] మరొకమాటలో, “దయాళుత్వము” అనేది ఒకని పరుని యొక్క మంచి కోరు *లోపల, ఉత్తమ గుణము* మరియు “మంచితనము” అనగా ఒకని పరుని మేలు కొరకు చేయు (అది దయగల పని కావచ్చు కాకపోవచ్చు) *బాహ్య వ్యక్తీకరణ.* ఈ బేధమును ఒకరు ప్రశ్నించునప్పటికీ, ఇది Trench ద్వారా మంచిగా ఉదాహరించబడింది, మరియు ఆయన ఇలా వ్రాసాడు, “ఒక వ్యక్తి తన [*agathōsunē*], మంచితనము మరియు సత్యము కొరకు అతని ఆశను, గద్దింపు, సరిచేయుట,

హెచ్చరించుట ద్వారా వ్యక్తపరచవచ్చు." అతడు క్రీస్తు దేవాలయము నుండి వ్యాపారులను పారద్రోలుట (మత్తయి 21:12, 13) మరియు తరువాత ఆయన శాస్త్రులను పరిసయ్యులను త్రుణీకరించుటను (మత్తయి 23) సంబోధించాడు. ఇట్టి నీతిగల కోపముతో కూడిన క్రియలను *chrestōtēs* అని వర్ణించలేము. అయితే, యేసులోని ఈ గుణము పశ్చాత్తాపముగల స్త్రీని యేసు అంగీకరించుటలో వ్యక్తపరచబడింది (లూకా 7:37-50).[99] "అంచులులేని మంచితనములో, పదునులేనిదానిలో, పాపముపై నీతిగల కోపము లేనిదానిలో, దానిని శిక్షించు ఆశలేని దానికి" అనుమతి లేదు అని Trench వ్యాఖ్యానించాడు.[100] "మంచితనము" అనేది తుదకు దేవుడు మంచిది అని ఎంచినదానిపైనే ఆధారపడియుంటుంది.

7. **విశ్వాసము** (πίστις, *pistis*) ఆత్మ ఫలములలో తరువాతది. క్రొత్త నిబంధనలో దాని యొక్క సాధారణ ఉపయోగములో, ఈ పదము యొక్క అర్థము కేవలం "విశ్వాసం," "నమ్మకం," లేక "భరోసా." అయితే, చాలా సార్లు, ఇది భరోసాను కలిగించు దాని ఆధారముగా ఉపయోగించబడింది - అది "ఆధార యోగ్యము" మరియు "నమ్మకత్వము." ఈ అర్థము LXX ద్వారా ప్రభావితమైనది, అది హెబ్రీ పదమైన אֱמוּנָה (*'emunah*)ను అనువదించుటకు *pistis* అను పదమును ఉపయోగిస్తుంది. దేవుని గూర్చి చెప్పు కీర్తనలు 36:5లో ఇదే జరుగుతుంది, "నీ సత్యసంధత్వము అంతరిక్షము నంటుచున్నది." అదే విధంగా, సామెతలు 12:22 చెబుతుంది, "అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు సత్యవర్తనులు ఆయనకిష్టులు" (NRSV).

కీర్తనలు 36:5, అనేక ఇతర లేఖన భాగములతో సహా, మనం ఎల్లప్పుడూ దేవుని మీద ఆధారపడవచ్చని ఒత్తి చెబుతాయి. ఆయన "అబద్ధమాడువాడు కాడు" (తీతు. 1:2). ఆయన మాట నమ్మదగినది; ఆయన చెప్పిన ప్రతిది మనం నమ్మవచ్చు. అబద్ధములను దేవుడు ద్వేషిస్తాడు, కాని సత్యము పలుకుచు నీతిగా నడుచుకొనువారు ఆయనకు ఇష్టులు. సామెతలు 12:22లో, అబద్ధికులందరు పశ్చాత్తాపము పొందనియెడల వారు నిశ్చయమైన తీర్పును ఎదుర్కొంటారని, మరియు నిజీయితీగా నమ్మకముగా ఉన్నవారిని చూచి దేవుడు సంతోషిస్తాడని వ్రాయబడియున్నది.

*Pistis* అను పదమునకు గ్రీకు నిఘంటువులలో మరియు పలు రకముల ఆంగ్ల అనువాదాలలో చూచునట్లు పలు అర్థములు ఉన్నాయి. "విశ్వాసం," "నిశ్చయత," "నిర్ధారణ," "నమ్మకత్వం," "విశ్వాసము లేక నమ్మకము యొక్క సముదాయం (సువార్త)," "సిద్ధాంతము," "భరోసా," "రుజువు," "హామీ," "విధేయత," మరియు "నమ్మకత్వ ప్రతిజ్ఞ" దీనికి కొన్ని నిర్వచనాలు. ఇన్ని అర్థములు ఉన్నప్పటికీ, 5:22లో పౌలు ఇచ్చిన మంచి గుణముల పట్టిక యొక్క సందర్భమునకు తగిన అర్థము "విశ్వాసము."

*Pistis* అనునది క్రైస్తవ స్వభావము యొక్క నైతిక విషయముగా గ్రహించబడాలి. ఇది అది స్వభావములో భాగము, ఎందుకంటే దేవునికి విశ్వాసము మరియు విధేయతతో సమర్పించుకొనుట ద్వారా అతడు దేవుడు విశ్వాసికి వాగ్దానం చేసిన లోపల నివసించు పరిశుద్ధాత్మతో నింపబడతాడు (అపొ. 2:38, 39; 5:30-32). ఆత్మ ఫలములలో ఇవ్వబడిన ఇతర పదముల వలెనె, "విశ్వాసము" కూడా ఆత్మ ద్వారా

దేవుడు ఇచ్చిన ఒక గుణము. ఒక మంచి గుణముగా, *pistis* అదే స్వభావము కలిగిన[101] *agapē*[102] వంటి ఇతర పదములతో అనుబంధం కలిగియుంటుంది.

8. "విశ్వాసము" తరువాత, తరువాత మంచి గుణము **సాత్వికము** (5:23; πραΰτης, *prautēs*). చాలా ఆంగ్ల అనువాదములు దీనిని "సాత్వికము" అని ఉపయోగించగా, కొన్ని ఇతర అనువాదములు "వినయము" (GNT) మరియు "విధేయత" (KJV; ASV) అని అనువదించాయి. ఈ పదములు *prautēs* అను పదములోని కొన్ని విషయములను చూపినప్పటికీ, అత్యంత ఆశించదగిన పదము "సాత్వికము" - దాని పాత, ఎక్కువ అనుకూలమైన అర్థముతో.

సమయం గడచిన కొలది భాషలలో మార్పులు కలుగుతాయి, మరియు వ్యక్తిగత పదాలు తమ పాత అర్థములలోని కొన్ని అంశములను కోల్పోవుట లేక మార్చుకొనుట జరుగుతుంది. దురదృష్టవశాత్తు, ఆంగ్ల పదమైన "సాత్వికము" "బలహీనత" అనే అంశంతో కాలక్రమంలో ముడిపడిపోయింది, మరియు ఈ ఆలోచనకు *prautēs* యొక్క అర్థముతో పొత్తు లేదు. నేడు, ఒకడు "సాత్వీకుడు" అని వివరించబడుట ఈ లోక ప్రజలు విన్నప్పుడు, వాడు బలహీనుడని, తప్పించుకొనువాడని, బలహీన హృదయుడని వారు ఆలోచిస్తారు. కాబట్టి, ఆధునిక బైబిల్ అనువాదకులు ఈ పదమును ఎందుకు ప్రక్కనపెడుతున్నారో మనం గ్రహించవచ్చు. KJV చదువుతూ ఎదిగినవారు "సాత్వికము" అనే పదముతో పరిచయం కలిగియుంటారు, మరియు ఇది గ్రీకు పదమైన *prautēs*లో ఉన్న ముఖ్యమైన ఆలోచనను స్పష్టముగా వ్యక్తపరుస్తుంది. ఈ పదములో ఉన్న ప్రత్యేకత కేవలం విధేయత మాత్రమే కాదు, కాని వ్యతిరేకత లేక ఒత్తిడి మధ్యలో విధేయత.

మోషే ఈ గుణమునకు మంచి ఉదాహరణగా ఉన్నాడు, ఎందుకంటే "మోషే భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" అని వర్ణించబడ్డాడు (సంఖ్యా. 12:3). ఈ వివరణ యొక్క పూర్తి అర్థమును గ్రహించుటకు, మనం ఈ సందర్భమును చూడాలి. మోషే సహోదరియైన మిర్యాము మరియు అతని సోదరుడైన అహరోను మోషే అనేక సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న "కూషు దేశ స్త్రీ" విషయములో అతనికి తిరుగుబాటు చేసి నిందించారు. అంతేగాక, దేవుడు వారితో కూడా మాట్లాడాడు కాబట్టి వారు కూడా మోషేతో సమానులని మోషే తనను తాను గొప్పగా ఎంచుకొనుచున్నాడని మిర్యాము ఆహరోనులు వాదించారు (సంఖ్యా. 12:1, 2 చూడండి). మోషే తనను తాను సమర్థించుకొనుట గూర్చి బైబిల్ ఏమి చెప్పుట లేదుగాని, దేవుడు స్వయంగా మేఘ స్థంభ రూపములో వచ్చి (ఆయన సన్నిధి యొక్క "షకీన మహిమ") వ్యక్తిగతంగా మోషేను సమర్థించి మిర్యాముకు కుష్టువ్యాధి కలిగించాడు (సంఖ్యా. 12:4-10). ఆ తరువాత, ఆయన సాత్వికముకు రుజువుగా మోషే తమ సహోదరి కొరకు అహరోను చేసిన విజ్ఞాపనలను విని, ఆమెను క్షమించి స్వస్థపరచమని దేవుని కోరాడు. ఆమెను బహిరంగముగా అవమానపరచిన తరువాత, దేవుడు కృపతో మోషే యొక్క విజ్ఞాపనలకు స్పందించాడు (సంఖ్యా. 12:11-15).

ఇతర సంఘటనలో కూడా మోషే ద్వారా సాత్వికము అను సద్గుణమ ప్రదర్శించబడెను. ఉదాహరణకు, ఇశ్రాయేలీయుల అవిధేయతను బట్టి మరియు

అపనమ్మకత్వమును బట్టి కోపించినప్పుడు, వారందరిని నాశనముచేసి మోషేను గొప్ప జనముగా చేసెదనని ఆయన చెప్పెను. మోషే తానే దాడికి గురైనప్పటికీ కనికరం కొరకు దేవునిని ప్రార్థించెను. అవిధేయులైన ప్రజల తరఫున తన జీవితమును తానే దేవునికి సమర్పించుకొనెను. యేసు తన సహోదరుల కొరకు తన ప్రాణమును పెట్టి రక్షకుడయిన చిత్రమును మోషే ప్రత్యేకముగా ఇక్కడ ముందుగానే బహుశా ప్రత్యక్షపరచెను (నిర్గమ. 32:6-14, 31, 32; ద్వితీ. 18:15-19 చూడండి).

"సాత్వికము"నకు (πραΰς, *praus*) సంబంధమైన పదము క్రొత్త నిబంధనలో యేసుకు సంబంధించి ఉపయోగించబడెను. కొండపై చేసిన ప్రసంగములో ఆయన ఇలా చెప్పెను, "సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు" (మత్తయి 5:5). ఆయన గొప్ప ఆహ్వానములో, యేసు తనను గూర్చి "సాత్వికుడును దీనమనస్సుగలవాడను" అని చెప్పెను (మత్తయి 11:29). సాత్వికముతో పాటుగా, ఈ పదము నియంత్రణలో ఉన్నటువంటి అధికారమును కూడా తెలియజేస్తుంది. జెకర్యా 9:9 నుండి ప్రస్తావిస్తూ, మత్తయి విజయోత్సవ ప్రవేశమును ఈ మాటల్లో వివరించెను:

> ఇదిగో నీ రాజు సాత్వికుడై, గాడిదను భారావాహిక పశుపిల్లయైన చిన్న గాడిదను యెక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు (మత్తయి 21:5).

అధికారవంతుడైన మెస్సీయ, యేసు, బాధపడే సేవకునిగా సిలువపై మరణించుటకు యెరూషలేము వెళ్లెను.

"సాత్వికము" ఎదుర్కొంటున్నటువంటి వ్యతిరేకత లేదా విరోధమైన ఉద్రిక్తత లేదా ఒత్తిడి అను భావన ఎల్లప్పుడును స్పష్టపరచబడదుగాని, కొన్నిసార్లు మాత్రమే కనిపిస్తుంది. "వాక్యమునకు అవిధేయులైన భర్తల" యెడల కూడా "క్రైస్తవ భార్యలు విధేయులుగా ఉండవలెనని" పేతురు చెప్పెను (1 పేతురు 3:1, 4). తదుపరి, కొరింథీ పట్టణములో అహంకార భావముతో ఉన్నవారిని గూర్చి "బెత్తముతో నేను మీయొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా?" అని పౌలు వారిని ఎదుర్కొనేను (1 కొరింథీ. 4:21). మనస్సులో ప్రతిపక్షత కలిగినటువంటి భావముతో, "సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను కీడును సహించువాడుగాను ఉండవలెనని" అపొస్తలుడు తిమోతిని హెచ్చరించెను (2 తిమోతి. 2:24, 25).

9. చివరి ఆత్మ ఫలమేమనగా **ఆశా నిగ్రహం** (ἐγκράτεια, *enkrateia*). ఈ పదము గ్రీకు పద కాండము నుండి వచ్చెను κράτος (*kratos*), అనగా "శక్తి," బలము," లేదా "అధికారము." ఇది ఆంగ్లములో "ప్రజాపాలనా," "స్వపరిపాలన," మరియు "దేవుని పరిపాలన" అను పదములను సూచిస్తుంది. ఉపసర్గము జతచేయుట ద్వారా *enkrateia* "ఆశా నిగ్రహము"ను సూచిస్తుంది. ఆశా నిగ్రహము అనగా అంతరంగములో (ἐν, *en*) ఉన్నటువంటి అధికారము (శక్తి), బలమును (*kratos*) సూచిస్తుంది.

క్రొత్త నిబంధనలో *enkrateia* అను పదము తక్కువగా ఉపయోగించబడెను. 5:23లో తరువాత, నామవాచక రూపము రెండు ఇతర వాక్యభాగములలో మాత్రమే ఉపయోగించబడెను. అపొ. 24:25 పౌలు ఫేలిక్సుతో "నీతిని గూర్చియు, ఆశా

నిగ్రహమును గూర్చియు మరియు రాబోవు విమర్శను గూర్చియు" మాట్లాడెను, ఇది యూదయ గవర్నర్ కి "భయమును" కలిగించెను. పౌలు ఈ విషయములను కేవలము ప్రస్తావించలేదు గాని ఆయన వాటిని గూర్చి "చర్చించుచుండెను." కైసరు యొక్క శక్తివంతమైన ప్రతినిధి యొక్క సాధారణ జీవనశైలిని వీక్షణలో - ఈ సందర్భంలో ఆటంకమైన నీరోతో - ఈ విషయములను గూర్చి మరింతగా చర్చించవలసిన అవసరం ఉందనడంలో ఎటువంటి అనుమానము లేదు. ఈ అధికార పూర్వకమైన అన్యుల మనస్సాక్షికి బాధ కలిగించకుండా వదిలిపేయలేదు. ఆశా నిగ్రహము అనేది సాధారణంగా ఉన్నతస్థాయిలో ఉన్నటువంటి రోమా అధికారుల ప్రాముఖ్యమైనటువంటి ధర్మాలలో ఒకటి కాదు. "ఫేలిక్సు" అను పేరునకు అర్థము "సంతోషమైనను," ఇది గవర్నర్ జీవితములో ఒక దుఃఖకరమైన దినముగా ఉంది.

2 పేతురు 1:5-7లో కూడా, "విశ్వాసమను" పునాదికి సద్గుణములను జోడిస్తూ ఆత్మీయ అభివృద్ధిపైపు క్రైస్తవులు పరిగెట్టాలని పేతురు హెచ్చరించెను. అవేవనగా, "జ్ఞానము," "ఆశా నిగ్రహము," "సహనము," "భక్తి," "సహోదర ప్రేమ," మరియు "దయ." పేతురు సద్గుణములను గూర్చి పూర్తి వివరణను ఇవ్వనప్పటికీ, మానవజాతికి ఎన్నడును అందించబడని అతి ప్రాముఖ్యమైన రూపాంతరమును కలిగించు భావనతో ఈ జాబితాను అందించెను. దేవుని అత్యధికమైన వాగ్దానములను బట్టి . . . దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను (2 పేతురు 1:4). కేవలము రెండు సిలువల వలన మాత్రమే ఇది సాధ్యము: (1) దానిని (సిలువను) ఎత్తుకొనుట చేత తన చిత్తమును మార్చుకొని మానవులను రక్షించిన యేసు సిలువ (2) తన సొంత సిలువ, మునుపు అతడు జీవించిన "శరీర కార్యములన్నిటి" కొరకు చనిపోయి యేసు క్రీస్తును ఎరుగుట.[103]

*Enkrateia* అను పదము లైంగికతకు సంబంధించిన ఆశా నిగ్రహమును గూర్చి తెలియజేస్తుంది. క్రొత్త నిబంధనలోని నామవాచకముల యొక్క కొన్ని సంఘటనలను బట్టి మనము అలసిపోయినప్పటికీ, పౌలు కూడా సంబంధిత క్రియాపదమును మరియు విశేషణమును ఉపయోగించెను. ἐγκρατεύομαι (*enkrateuomai*, "ఆశా నిగ్రహమును అభ్యసించుట") అను క్రియాపదము రెండు మారులు కనిపిస్తుంది. 1 కొరింథీయులకు 7:8, 9లో పౌలు వివాహమును మరియు పరిత్యాగమును గూర్చి మాట్లాడుతూ ఇలా వ్రాసెను, "నావలెనుండుట వారికి మేలని పెండ్లికానివారితోను విధవరాండ్రతోను చెప్పుచున్నాను. అయితే మనస్సు నిలుపలేనియెడల [*enkrateuomai*], పెండ్లిచేసికొనవచ్చును; కామతప్తులగుటకంటె పెండ్లిచేసికొనుట మేలు."[104] లైంగిక కోరికకు సంబంధించి "ఆశా నిగ్రహమును" పౌలు ఇక్కడ ఉపయోగించెను.

మరొక క్రియాపదము 1 కొరింథీయులకు 9:25లో కనిపిస్తుంది, అక్కడ క్రీడాపోటీలకు సంబంధించి పౌలు ఆశా నిగ్రహమును ఉపయోగించెను. ఈ విధముగా వ్రాసెను, "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషములయందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటము పొందుటకును మితముగా

ఉన్నాము." కొరింథీ పట్టణము ఇస్తుమియా క్రీడలకు ఆర్థిక వనరులు సమకూర్చు మరియు పెద్ద దండుగల పట్టణము అని మనం గ్రహించినప్పుడు ఈ దృష్టాంతము ప్రత్యేకమైనదిగా ఉంటుంది. ఇది Olympia, Delphi, మరియు Nemea వంటి Panhellenic పోటీలు జరుగు గొప్ప కేంద్రములలో ఒకటిగా ఉంది, ఇది ఇప్పటికీ చూడదగ్గ ప్రదేశంగా ఉంది. పౌలు కేవలము పోటీని గూర్చి మాత్రమే మాటలాడుట లేదు. ప్రత్యేకముగా, పోటీ కొరకు క్రీడాకారులను సిద్ధపరచుటలో వారు తీసుకునే శిక్షణను బట్టి మాట్లాడుచుండెను. ఒలంపిక్ క్రీడల సందర్భంలో, క్రీడాకారులు Elisలో (Peloponnesus వాయువ్య ప్రాంతములో రాజధాని నగరం) పోటీపడుటకు తీసుకొనే ప్రత్యేకమైన శిక్షణ ద్వారా వారు పోటీతత్వం అందరికన్నా మిన్నగా ఉంటుంది.

ఈ పోటీచేయు పద్ధతి మాములు క్రీడల పోటీల కంటెను మిన్నగా ఉంది. ఆ క్రీడలు ఏ దేవత పేరుపై జరుగుతున్నవో వారికి అర్పణగా ఆ క్రీడాకారులు అర్పించబడేవారు. ఒలంపియాలో, ఎత్తైన వృక్షాలతో ఉన్నటువంటి కొండ, Kronion పర్వతము, స్టేడియం యొక్క ఉత్తర భాగములో ఎత్తుగా ఉంటుంది, అక్కడ క్రీడాకారులు పోటీలను అర్పణగా అర్పించే Zeus అను తండ్రి దేవుడు ఉంటాడని వారి నమ్మకం. పౌలు ఈ పోటీలను క్రైస్తవుల జీవితమును అనువర్తించెను, ఆశా నిగ్రహము మరియు క్రమశిక్షణ అనునవి అతడు (క్రైస్తవుడు) తననుతాను దేవునికి పూర్తిగా సమర్పించుకొను సమయములో ఇవి చాలా ప్రాముఖ్యం.

మిగిలిన విశేషణం ἐγκρατής (*enkratēs*), "ఆశా నిగ్రహము," ఇది తీతుకు 1:8లో కనిపిస్తుంది.[105] "అధ్యక్షుడు" (పెద్ద) అతిథి ప్రియుడును, సజ్జన ప్రియుడును స్వస్థబుద్ధిగలవాడును, నీతిమంతుడును, పవిత్రుడును, ఆశానిగ్రహముగలవారైయుండవలెను (*enkratēs*). అతడు తన "ఉద్రేకములను, కుదుపులను (నరాల ఉత్తేజములను), [మరియు] కోరికలను నిగ్రహపరచుకొనవలెను."[106] ఇతరులు అనుసరించుటకును అదే విధముగా స్థానిక సంఘములో ఎగసే ఒడిదుడుకులనైనను ఎదుర్కొనుటకు అలాంటి అంతరంగ బలము అత్యవసరం.

**ఇట్టివారికి విరోధమైన నియమమేదియి లేదు** అని పౌలు చెప్పినప్పుడు, అతడు "ఆత్మ ఫలములో" ఇవ్వబడిన సంపూర్ణ సద్గుణముల జాబితాను సుచిస్తున్నాడు. ఈ సంకుచితమైన వాక్యము యొక్క అర్థమేమి? "ఈ సద్గుణముల విషయములో నియమముకు ఎటువంటి జోక్యం లేదు. నియమము కొన్నింటిని కోరి మిగతావాటిని మినహాయిస్తుంది కానీ ప్రేమ, ఆనందం, సమాధానం మరియు విశ్రాంతి అనునవి చట్టపరంగా అమలు పరచలేవు."[107] ఆయన S. H. Hooke మాటలను చెప్పి, ఇలా వ్రాసెను,

> పార్లమెంట్ చట్టము ద్వారా ద్రాక్షారసము ద్రాక్షను ఉత్పత్తిచేయలేదు; అవి ద్రాక్షావల్లి యొక్క జీవ ఫలము; రాజ్యము యొక్క ప్రామాణికతకు అనుగుణంగా ఉన్న ప్రవర్తన ఎటువంటి ఒత్తిడిచేత లేదా దేవునిచేత కూడా ఉత్పత్తి చేయబడదు, కానీ క్రీస్తు ద్వారా మరియు క్రీస్తులో దేవుడు ఇచ్చిన దైవస్వభావ ఫలితముగా వచ్చెను.[108]

ద్రాక్షావల్లిని గూర్చిన ఆయన దృష్టాంతము పౌలు చెప్తున్న దాని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. "ఏ విధమైన ఒత్తిడి చేత, దేవుని ఒత్తిడి చేత కూడా" అని ఆయన చెప్పిన విధముగా ఆత్మ ఫలమనేది శాసనము కాదు. మొదటి దృష్టిలో ఇది హాస్యముగా కనిపించవచ్చు, కానీ అది ఖచ్చితంగా నిజం. మోషే ధర్మశాస్త్రమును క్రీస్తు సువార్తతో వ్యతిరేకించిన గలతీ పత్రిక యొక్క నేపథ్యము చేత ఇది రుజువు చేయబడెను. పంతెకొస్తు దినమందు, క్రొత్త యుగము మొదలాయెను, మరియు ఆత్మ యొక్క ప్రత్యక్షత క్రొత్త రూపములో కనిపించెను. సువార్తను నమ్మినవారు, పాపము విడచి క్రీస్తుతో సమాధిచేయబడి పరిశుద్ధాత్మను పొందుకున్నారు (అపొ. 2:37, 38). ధర్మశాస్త్రము ఆధీనములో నివసించువారికి ఎన్నడును లేని పాపమును అధిగమించు శక్తి వారికి ఇవ్వబడెను (రోమా. 8:1-4, 12, 13; యోహాను 7:37-39 చూడండి).[109]

అదే వరుసలో, "ఫలము"ను ఉపయోగించిన విధానము "ఆత్మీయ లక్షణాలన్నీ మరియు ఇంకా అనేకమైనవి కూడా క్రైస్తవుని హృదయములోనున్న క్రీస్తు ఆత్మ ఉనికి యొక్క ఫలము అని" R. Alan Cole యొక్క నమ్మకం.[110] ఫలించుట అనే అలంకార రూపకము ప్రాచీనమైనది, ఇశ్రాయేలీయులవలె వ్యవసాయకులకు సంబంధించినది. "ఫలము" అనుదానికి గ్రీకు పదము (*karpos*) ఎటువంటి ఫలమైన అని సూచించినప్పటికీ, లేఖనభాగములో మాత్రం ఎక్కువగా ద్రాక్షా తీగెలకు మరియు ఫలాల వృక్షములను సూచిస్తుంది. దాక్షాతీగె లేదా చెట్టు (వ్యక్తి/మనిషి) అది ఫలించు ఫలము చేత (పనులు) గుర్తించబడుతుంది (మత్తయి 7:16-18) అని యేసు తానే చెప్పెను.[111]

గలతీయుల జీవితములోని ఆత్మ ఫలము, తమ ఆత్మీయ శక్తిని రుజువు చేస్తుంది. గలతీ సంఘములో అద్భుతములు జరిగినప్పటికీ, అద్భుతములు తమ క్రైస్తవ పరిపక్వతకు సాదృశ్యంగా ఉన్నవని పౌలు చెప్పలేదు.[112]

## శరీర కార్యములపై ఆత్మ యొక్క జయము (5:24, 25)

**24ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. 25మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము.**

**వచనము 24.** క్రైస్తవుల జీవితములో కనిపించవలసిన సద్గుణములను గూర్చి మాట్లాడడం ముగించిన తరువాత, పాపమును విడచిపెట్టి దేవునికి ఇష్టమైన రీతిగా ఉండుటను గూర్చి పౌలు తెలియజేసెను. **క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు** అని ఆయన చెప్పెను. వాస్తవానికి, అది మానవుల శక్తిని బట్టి పొందుకోగలిగినది కాదు.

"శరీరము" (*sarx*) అని అనువదించబడిన గ్రీకు పదమునకు అనేకమైన అర్థములు ఉన్నాయి,[113] కానీ ఇక్కడ మాత్రము మానవుని పడిపోయిన పరిస్థితిని గూర్చి తెలియజేస్తుంది. *Sarx* అనగా "కోరికలు మరియు తీవ్రమైన భావము"ను కలిగియున్న మనిషి. మానవుడు దేవుని స్వరూపములో చేయబడి ఇంకను దైవ "వెలుగు"ను

కలిగియున్నారు, కానీ ఈ చెడ్డ ప్రపంచంలో సందేహమును, గ్రుడ్డితనమును మరియు చెడ్డవారిగా ఉన్నారు. అడ్డంకులను లేదా మద్దతు కొరకు గ్రుడ్డివారు వెదకుచున్నట్లు ప్రజలు వెతకాలని మరియు చేరుకోవాలని సవాలు చేయబడెను; కానీ మనము దేవునిని చేరుకోవాలి. ఏథెన్సులోని పౌలు సందేశములో, "ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రతుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము" అని పౌలు దేవుని కోరికను గూర్చి వ్యక్తపరచెను (అపొ. 17:27, 28).[114]

5:24లో పౌలు "శరీరము"ను గూర్చి మాట్లాడినప్పుడు, 5:19-21లో ఇవ్వబడిన "శరీర కార్యములన్నిటిని" ఆయన సూచించెను. శరీరకార్యములను గూర్చి మునుపు సూచనలన్నియు ఈ అధ్యయములో అనేకమార్లు కనిపించెను:

> సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును *శారీరక్రియలకు* హేతువు చేసికొనక, ప్రేమకలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి (5:13; ఉద్ఘాటన జోడించబడినది).

> నేను చెప్పునదేమనగా, ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు *శరీరేచ్ఛ*ను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ *శరీరమునకును* విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు (5:16, 17; ఉద్ఘాటన జోడించబడినది).

శరీరకార్యములకు లోనవ్వడం అనేది దేవుని రాజ్యములోని స్వాస్థ్యమునకు దూరమౌతాము అని ఆయన గలతీయులకు ఒకటి కంటే ఎక్కువమాటలు హెచ్చరించెను (5:21).

వచనము 24, అప్పుడు, మునుపు ఈ సంఘములకు పౌలు బోధించిన వాటిని మరల జ్ఞాపకమునకు తెచ్చుట. ఆయన ఎక్కడ ప్రకటించినను ఆయన సందేశము యొక్క కేంద్రము సిలువ (1 కొరింథీ. 1:18, 22, 23; 2:2). "సిలువ మాట" మునుపు యేసు మనకొరకు అనుభవించిన భయంకరమైన బాధ మరియు అవమానము రాజ్యములో ఉండకూడదు. బదులుగా, సిలువకు పర్యవసానములు కలవు - విశ్వాసికి మొదట్లో మాత్రమే కాదుగానీ తన జీవితాంతము. వాస్తవానికి, ప్రతి క్రైస్తవునికి సిలువ ఉంది, పౌలు 5:19-21లో చెప్పిన "శరీర యిచ్ఛలను" సిలువవేయుట. ప్రభువు తానే ఈ విధముగా చెప్పెను, "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23).[115]

**వచనము 25.** బాప్తిస్మములో క్రీస్తును ధరించి ఆయనతో మమేకమైనప్పుడు గలతీ క్రైస్తవులు పాపమునకు చనిపోయారు (3:26, 27; రోమా. 6:3-7 చూడండి). ఆ సమయములోనే వారు పాపక్షమాపణను మరియు ఆత్మ వరమును పొందుకొన్నారు (అపొ. 2:38, 39; తీతు. 3:5, 6 చూడండి). అందువలన, **మనము ఆత్మను అనుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము**

అని పౌలు వారిని హెచ్చరించెను. “వారమైతిమా” (if) (εἰ, *ei*) అనునది మొదటి నిబంధనలో ఉన్న షరతును నిజమని అనుకొందాం.[116] NIV ఈ వచనమును ఈ విధముగా అనువదిస్తుంది: “మనము ఆత్మను అనుసరించి జీవించువారమైతిమి *గనుక* ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము” (ఉద్ఘాటన జోడించబడినది).

“నడచు” లేదా “అనుసరించు” అను క్రియాపదము (NIV) στοιχέω (*stoicheō*), నుండి అనువదించబడెను, ఈ రెండు సమాంతరం ఐనప్పటికీ ఇది 5:16లో ఉపయోగించబడిన “నడుచు” (*peripateō*) అను పదమునకు వేరుగా ఉంది. *Peripateō* అను పదము వ్యక్తిగతముగా నడచుటను గూర్చి చెప్పుటకు ఎక్కువగా ఉపయోగించబడెను, *stoicheō* అనునది ఇతరులతో కలసి నడచుటను సూచిస్తుంది. సంబంధిత στοῖχος (*stoichos*, “క్రమము”), అనునది “వరుసలో నడచుట” లేదా “శ్రేణిలో ఉండుట” అని మూలార్థం. ఈ పదము అలంకారికమైన శబ్దార్థంగా వచ్చింది “ఒప్పందంలో నిలిచియుండుట.” గలతీయులు తమ జీవితమును పరీక్షించుకొని ఆత్మ ఫలములను ఫలిస్తూ ఆత్మకు అనుగుణంగా ఉన్నారో లేదో ఖచ్చితత్వం కలిగియుండుమని పౌలు కోరుకొనెను (రోమా. 8:5, 6 చూడండి). ఆయన ఆశ ఏమనగా తమ పనులనన్నిటిలో మార్గదర్శకంగా ఉండుటకు ఆత్మను వారు అనుమతించుట.

## సహోదరులకు అపొస్తలుని యొక్క ఉపదేశము (5:26)

**[26]ఒకరినొకరము వివాదమునకు రేపకయు, ఒకరి యందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు యుందము.**

**వచనము 26.** అధ్యాయము 5 ఈ ఉపదేశముతో ముగుస్తుంది: **ఒకరినొకరము వివాదమునకు రేపకయు, ఒకరి యందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు యుందము.** అనేకమైన ఆంగ్ల అనువాదములలో NASB వలె “let us not become” (“అలా ఉండవద్దు”) అని అనువదించబడింది (ASV; NKJV; NRSV; NIV; ESV; NLT; CJB చూడండి). ఈ సందర్భంలో మూల క్రియాపదము ఏమనగా γίνομαι (*ginomai*), ఇది వివిధ అర్థములను సామర్థ్యమును కలిగియున్న సాధారణమైన పదము. బహుశా సహజమైన అర్థము ఏమనగా “అగుట,” లేదా “జరిగింది,” లేదా “జరిగెను.” అయితే, ఒక క్రియాగా ఈ పదము “ఉండుట” (to be), లేదా “ఉనికి” (being) అని రెట్టింపు కావచ్చు. కొన్ని అనువాదాలు ఈ విధమైన అనువాదమును ఇస్తాయి KJV; NEB; REB; NJB; NCV; CEV; GNT చూడండి).

గ్రీకు బాషలో నిజమైన పదము γινώμεθα (*ginōmetha*) చాలా ప్రాముఖ్యమైనది, ఇది *ginomai* అను క్రియాపదము యొక్క వర్తమాన కాల సంశయార్థకము. ఇది ఒక సమయములో జరుగు (.) punctiliar చర్యను సూచించే తద్ధర్మ (aorist) కాదు. ఇది నిరంతరం కొనసాగు చర్యను సూచించే వర్తమాన కాలమును సూచిస్తుంది. ఈ కారణముచే ఈ ప్రతికూల ఆజ్ఞ అనేది సహోదరులను కార్యమును చేయుట *ప్రారంభించవలెను* అని కాక, వారు చేయకుండా *విడిచిపెట్టాలను* విషయమును

సూచిస్తుంది (5:15పై వ్యాఖ్యానం చూడండి). వచనము 26 యొక్క మొదటి భాగము చెప్తుంది, "వృథాగా అతిశయపడకయు యుందము."[117]

"సవాలు" అను మాట προκαλέω (*prokaleō*), అను గ్రీకు పదము నుండి వెలువడింది, క్రొత్త నిబంధనలో ఈ వచనములో మాత్రమే కనిపిస్తుంది. ఈ పదము యొక్క అక్షరార్థ అర్థమేమనగా "ఒకరిని ముందు రమ్మని పిలచుట." ఇది గ్రీకు సాహిత్యంలో తరచు "రెచ్చగొట్టే" ప్రతికూల శబ్దార్థంతో ఉపయోగించబడుతుంది.[118] అనేక వెర్షన్లలో "అసూయపడక" అని ఉంది ఇది స్పష్టముగా శత్రుత్వమును తెలియజేస్తుంది (KJV; NKJV; ASV; RSV; NIV; ESV; CJB). *Prokaleō* అనేది "పోరాటమును" లేదా "శత్రుత్వమును" సూచిస్తుంది.[119]

ముందుగా చెప్పబడిన విధంగా, 5:19-21లో పౌలు చెప్పిన దుర్గుణములు సమగ్రమైనవి కావు, కానీ ప్రతినిధులుగా ఉన్నవి. 5:21లో "ఇట్టివాటిని" అను పదసమూహము అదే స్వభావము కలిగిన చెడు కార్యములను సూచిస్తుంది. 5:26లో చెప్పబడిన మూడు ప్రవర్తనలైన - "ఒకరినొకరము వివాదము రేపుట," "ఒకరి యందొకరము అసూయపడుట," మరియు "వృధాగా అతిశయపడకయుండుట" అనేవి శరీర కార్యములలో భాగములుగా ఉన్నవి. వాస్తవానికి, "అసూయ" అనేది φθονέω (*phthoneō*) అను క్రియాపదము నుండి వచ్చెను, ఇది 5:21లో దీని సంబంధిత నామవాచకముమైన *phthonos* కనిపిస్తుంది. పౌలు సూచించిన శరీర కార్యములు కేవలము ఊహాజనితమైనవి కాదని ఇది చూపిస్తుంది; అవి గలతీ ప్రాంత సంఘముల యొక్క శాంతికి భంగము కలిగించు నిజమైన సమస్యలుగా ఉన్నాయి.

గలతీయులకు చెడ్డ ప్రవర్తనను విడిచిపెట్టుమన్న హెచ్చరిక ఇంకను వారిమధ్య యూదులు ఉన్నారా లేదా లేరా అను ప్రశ్నను రేకెత్తిస్తుంది. వ్యాఖ్యానకర్తలకు వివిధ ఆలోచనలు ఉన్నవి: వారి మధ్య ఇంకను యూదులు ఉన్నారని Warren W. Wiersbe చెప్పెను: "యూదులు ప్రశంశలు అందుకోడానికి ఆతురత ఉండుట వలన పోటీతత్వమునకు మరియు విభజనకు దారితీసింది. ఫలము అలాంటి వాతావరణంలో అభివృద్ధి చెందలేదు."[120] Cole ఇతర వాటిని సూచించెను: ఒక అనుకూలమైనది ఏమనగా "యూదుల తప్పులో పడిపోనివారు వారి యొక్క ఉన్నత ఆత్మీయ శక్తిని బట్టి అతిశయపడుతున్నారు." అలాగైతే, యూదులకు లోబరుచుకొనిన వారికి ఇది అసూయను లేదా కోపమును రేకెత్తించెను. మరొక ఆలోచన ఏమనగా "సంఘములో అధికారము కొరకు పోరాటం" జరుగుతుంది. ఆ సందర్భంలో, యూదుల వివాదము గూర్చి చూచుట అనవసరం.[121]

"ఒకరినొకరము వివాదమునకు రేపుటకు, ఒకరి యందొకరము అసూయపడుటకు" క్రైస్తవులను ఏది ప్రోత్సహిస్తుంది (NKJV)? గలతీ సంఘములో ఉన్నటువంటి సమస్య "వేదాంతమునకు సంబంధించిన వాదనల" వలన కలిగినది అని Bruce చెప్పెను.[122] ఇది సాధ్యమైనప్పటికీ, ఇది ఖచ్చితము అని చెప్పుటకు సరిపడినంత సమాచారం మన యొద్ద లేదు.

5:26లో ఉన్నటువంటి భాషను బట్టి "జ్ఞానతత్వ ఆత్మవాదులు" (Gnostic pneumatics) అని Walter Schmithals అనుమానించెను.[123] అతిశయపడుట

(κενόδοξος, *kenodoxos*) అనునది జ్ఞానతత్వవాదులకు వర్తించినప్పటికీ, ఇక్కడ వారిని గూర్చి చెప్పుటకు ఎటువంటి కారణము లేదు. Bruce ఈ విధముగా వివరించెను,

> సంఘముతో కలసియున్న వారెవరికైనా . . . పౌలు హెచ్చరించిన ఆత్మీయ అతిశయమును గూర్చి, ఒకరికొకరు రెచ్చగొట్టుకొనుటను గూర్చి, మరియు అసూయను గూర్చి తెలుసు - అవి నేడు అత్యంత సాధరణ క్రైస్తవులలో జ్ఞానవాదం లేదా వింత క్రియలను గూర్చి తెలియని వారికి మధ్యన కూడా జరుగుతాయి.[124]

క్రొత్త నిబంధన గ్రంథములో జ్ఞాన తత్వవాదుల ఆలోచనలు ఉన్నాయని కనుగొనుటకు కొంతమంది పండుతులు చాలా వేగముగా ఉంటారు; కానీ అధ్యయనం చేసినవారు మాత్రం అనగా Bruce వంటివారు అలాంటి నిర్ధారణలను అంగీకరించరు. ప్రేరణ కలిగినటువంటి రచయితలలో జ్ఞానతత్వవాదం యొక్క మూలకములు కనిపించినప్పటికీ, క్రీ.శ. మొదటి శతాబ్దములో తమ వివిధ వ్యవస్థలలో కలవలేదు. అందువలన, "తొలి/ప్రారంభ జ్ఞానతత్వవాదం" అని చెప్పుటకంటే మరి ఎక్కువగా చెప్పుట అంత జ్ఞానయుక్తమైనది కాదు. క్రీ.పూ. రెండవ మరియు మూడవ శతాబ్దంలో, జ్ఞానతత్వవాదం అనేది పరిపూర్ణంగా అభివృద్ధిచెంది, సంఘము యొక్క ఉనికిని భయపెట్టింది.[125]

## అన్వయము

### ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుదురా? (5:2-4)

గలతీ పత్రిక "చట్టము" అను సాధారణ అంశముగా పరిగణించకూడదుగానీ సమాధిని గూర్చి, సున్నతి ద్వారా నీతిని పొందుకొనవచ్చును తప్పును గూర్చి, మరియు మోషే ధర్మశాస్త్రమును పాటించవలెను అని చెప్పబడిన అంశమును గూర్చిన స్పందన. ఈ విధమైన విషయాలను యూదులు గలతీయుల నుండి కోరుకొనిరి. వారి సందేశము సువార్త ఎంత మాత్రము కాదు అని పౌలు చెప్పెను. బదులుగా ఇది క్రీస్తు సువార్తను వక్రముగా చేయుట (1:6-9).

పౌలు మోషే ధర్మశాస్త్రము యొక్క సిద్ధాంతములను గూర్చి ముఖ్యముగా సున్నతిని గూర్చి చెప్తునట్లు పత్రికలో ఇవ్వబడిన ఆధారాలు సూచిస్తాయి (5:2; 6:13). మునుపు పత్రికలో, నమ్మకముగా ఉన్న తన సహచరుడైన తీతు ఉదాహరణను ఆయన ఉపయోగించెను. ఈ సహోదరుడు "గ్రీసు దేశస్థుడైనను" సున్నతి పొందుటకు బలవంతముపెట్టబడలేదు (2:3). సిరియాలో నున్న అంతియొకయను పేతురు దర్శించిన సంఘటనను కూడా పౌలు ప్రస్తావించెను. యూదా క్రైస్తవులు వచ్చిన వెంటనే, అతడు అన్యజనులతో భోజనము కొనసాగించక వెనుకతీసి వేరైపోయెను (2:12). ఈ వేషదారణను పౌలు ఖండించెను: "నీవు యూదుడవై యుండియు యూదులవలె కాక అన్యజనులవలెనే ప్రవర్తించుచుండగా, *అన్యజనులు యూదులవలె ప్రవర్తింపవలెనని ఎందుకు బలవంతము చేయుచున్నావు?*" (2:14; ఉద్ఘాటన జోడించబడినది).

తదుపరి, ధర్మశాస్త్రమునకు సంబంధించి వాటిని అనుసరించవలసిన "దినములు, మాసములు, ఉత్సవ కాలములు మరియు సంవత్సరములను" గూర్చి చెప్పెను (4:10).

అయితే, ధర్మశాస్త్రమును అనుసరించవలసిన నియయమును గూర్చి గలతీయులకు శ్రద్ధ ఉన్నట్లు సూచించుటకు ఎటువంటి ఆధారాలు లేవు. బైబిల్ ప్రకారంగా చదువుకోని అన్యులు అలాంటి వియుక్త విషయాలను గూర్చి తాము ఇబ్బంది పడవలసివస్తుందనడం అసంభవం. పరలోకమునకు వెళ్లుటకు మనస్సును స్థిరపరచుకొనండి (ఒకని ప్రయత్నం వలన నీతిని సంపాదించుకొనుట) అని చెప్పబడుతున్న చట్టమును గూర్చిన నేటి అనువాదమును ఇది విరుద్ధపరుస్తుంది.

ధర్మశాస్త్రమునకు, లేఖనములకు, మరియు నిబంధనలు ఈ పత్రికలో అల్లబడియున్నాయి. పౌలు సంబోధిస్తున్న గలతీ సంఘముల యొక్క చారిత్రక పరిస్థితి ఏమిటంటే, సువార్తలో బాహ్య అంశాలను చేర్చుట ద్వారా అది కల్తీ చేబడి ఎన్నడు ఆశించని విధముగా మార్పుచెందింది. సువార్త మరియు ధర్మశాస్త్రము అనునవి నీరు మరియు నూనె కన్నా మిళితం కాలేవు. దేవుని నిత్యసంకల్పంలో ప్రతిదీ దాని పాత్రను పోషిస్తాయి మరియు ఈ రెండింటి మధ్య వ్యత్యాసమును మనము అర్థం చేసుకోవాలన్నది ఆజ్ఞ. జీవమిచ్చు మెస్సీయాను గూర్చి ధర్మశాస్త్రము సాక్ష్యమిచ్చునదైనను, అది ఎన్నడును జీవము ఇవ్వలేదు (యోహాను 5:39). దానికి విరుద్ధంగా, ఇది "మరణ కారణమగు పరిచర్య" మరియు "శిక్షా విధికి కారణమైన పరిచర్య" (2 కొరింథీ. 3:7, 9). మరో ప్రక్క, సువార్త, "ఆత్మ సంబంధమైన పరిచర్య" మరియు "నీతికి కారణమైన పరిచర్య" (2 కొరింథీ. 3:8, 9). ఇది ఆత్మవరాలను మరియు ఆత్మ శక్తిని మాత్రమే తెచ్చుటకాదుగానీ ఆత్మ తానే మనకు కుమ్మరింపబడెను. ధర్మశాస్త్రము మహిమాన్వితమైనదై, మంచిదిగా పరలోక బహుమతిని ఇవ్వలేదు, ఇది లేకుండా మానవుని హృదయము ఎల్లప్పుడు ఏకాంతంగా, ఫలితము లేనిదిగా మరియు దేవుని జీవమును త్యజించిన దానిగా ఉంటుంది (గలతీ. 3:2, 3; ఎఫెసీ. 4:18 చూడండి).

## దేవుని వాక్యమునకు విధేయత (5:2-4)

పౌలు కొరింథీ సంఘమునకు క్రమబద్ధీకరించుటకు ఉద్దేశించి ఇచ్చిన నియమాల తరువాత, ఆయన ఈ ముఖ్యమైన మాటను చెప్పెను: "ఎవడైనను తాను ప్రవక్తననియైనను ఆత్మసంబంధిననియైనను తలంచుకొనిన యెడల నేను మీకు వ్రాయుచున్నది ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలుసుకొనవలెను" (1 కొరింథీ. 14:37). అలాంటి వాక్యభాగములను అన్వయించుట ద్వారా, లోతైన నియమాలను తెలుసుకొనుటకు మనము మానవ తీర్పును వెతకాలి. అయితే, దేవుని వాక్యముకు విధేయత చూపించే బాధ్యత నుండి మనలను తప్పించకుండా మొద్దుబారిన మాటలు మరియు నినాదాలు చేయుటలో జాగ్రత్తగా ఉండాలి. మనము వాక్యమును నిర్లక్ష్య వైఖరితో చూచినప్పుడు, మనము నియయములేనివారిగా (ἀνομία, *anomia*,

“నియయము లేనివారిగా”) ఉంటాము.

“హృదయపూర్వకముగా లోబడుట ద్వారా” (రోమా. 6:17), క్రైస్తవుల యొక్క చిత్తము ఎంతగా మార్పుచెందుతుంది అంటే విధేయత అతని ఆశగా మారిపోతుంది, ఇది క్రొత్త నిబంధన స్వభావములో ముఖ్య భాగముగా ఉంది. యేసు, దేవుని చిత్తానుసారము బాధపడుచుండు సమయములో గెత్సేమనే తోటలో పెనుగులాడెను. ఆయన దేవుని చిత్తానుసారమునకు తననుతాను అప్పగించుకొని ఈ మాటలను చెప్పెను “అయినను నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను” (లూకా 22:42). అదే విధముగా, క్రైస్తవుడు తన చిత్తమును చంపుకొని మరియు తనను తాను అర్పించుకొను “బోధనకు” అనగా సువార్తకు మూలముగా ఉన్న ఆత్మీయ మరణం, సమాధి మరియు పునరుత్థానం అను బోధనను నేర్చుకోవాలి (రోమా. 6:1-6, 17).

ఈ వెలుపల, కనిపించు బాప్తిస్మమునందు విధేయత అనేది దేవుని రాజ్యములో విశ్వాసి యొక్క ప్రవేశమును ప్రభావితం చేస్తుంది (3:26, 27; యోహాను 3:5); కానీ ఇది దానికంటే ఎక్కువ. క్రీస్తుకు ఆయన జీవితమును ఇష్టపూర్వకమైన విధేయతతో అర్పించుకొనుట ద్వారా, ఒకడు ఈ నీటిలోనుండి (లేదా సమాధిలో) “నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు” క్రీస్తుతో కూడా లేపబడితిమి (రోమా. 6:4). అతడు ఇకపై తప్పనిసరిగా సమర్పించుకొనవలసిన బాహ్యాపరమైన శాసనమును యొక్క పరిమితులను గూర్చి ఆలోచించడు. బదులుగా, ఆయన తన ప్రభువుకు యిష్టపుర్వకముగా విధేయత చూపుటకు తిరిగి జన్మించాడు. విధేయత చూపాలని అంతరంగములో తిరుగుబాటు చేయుట మానివేసెను. తన స్వభావమైన అహంకారము మరియు తిరుగబాటు నుండి, సిలువలో బాధను అనుభవించినవాని కృప ద్వారా తప్పించబడ్డాడు. ఆయన చేయదగ్గ సేవను చేస్తూ దేవుని గొప్ప ప్రేమకు స్పదించుట మొదలుపెట్టెను. ఈ అద్భుతమైన త్యాగప్రేమను గ్రహించగలిగిన వానికి, క్రీస్తును సేవించుట అనేది శాసనములను పాటించు విషయము కాదు. బదులుగా, సార్వభౌముడైన మెస్సీయాకు, సజీవుడైన దేవుని కుమారునికి యిష్టపుర్వకముగా మోకాళ్లువంచి సేవించుట. ఆయన ప్రభువు మరియు రక్షకుడు ఆజ్ఞాపించినదానిని చేయాలను కోరిక గలవాడు.[126] యేసు ప్రభువును తెలుసుకున్నవారికి, ఈ సార్వభౌముడి కోరిక ఇప్పుడు అయన (యిష్టపూర్వకమైన దాసుని) ఆజ్ఞగా ఉంది. ఇది ఈ విధమైన పరివర్తనా జీవితం, ఇది అంతరంగములో ఉండి బాహ్యాపరముగా “నూతన జీవితము”ను సాక్ష్యమిస్తుంది మరియు పౌలు దీనిని సూచించాడు మరియు దానికి పూర్తిగా కట్టుబడియున్నాడు.

“న్యాయ పరాయణత్వం” గూర్చి మాట్లాడువాడు “న్యాయ పరాయణత్వం” అంటే ఏమిటో తెలుసుకొని ఉండాలి. ఈ అంశము లేఖనములలో ఉన్నను, ఇది బైబిల్ పదము కాదు. దేవుని వాక్యము ఏమి చెప్తుందో సూచించుటకు సరైన బాషను (పదమును) ఉపయోగించుటలో బైబిల్ విద్యార్థి జాగ్రత్తగా ఉండాలి.

“క్రైస్తవ స్వాతంత్ర్యము” అనేది “చట్టమునకు (దేవుడు కట్టనిదానిని కట్టుట) మరియు లైసెన్స్ (దేవుని కట్టేసినదానిని విడిపించుట)కు మధ్య” అని Everett Ferguson నిర్వచించెను.[127] ఈ వ్యత్యాసము అత్యంత ప్రాముఖ్యమైనది. వీటిలో రెండు

కూడా మానవ సిద్ధంతాలే. ఈ రెండు కూడా దేవుని వాక్యమును గౌరవించాలనే మానవ బాధ్యతను విసర్జిస్తాయి.

## క్రీస్తులో . . . మరియు ఆయన సంఘము (5:6)

అన్ని ఆత్మీయ దీవెనలు "క్రీస్తులో" అనగా సంఘమైన ఆయన శరీరములో కనబడతాయి (ఎఫెసీ. 1:3, 22, 23). నేడు చాలామంది "విశ్వాసులు" ఈ వాక్యము యొక్క మొదటి భాగమును మాత్రమే అంగీకరిస్తారు, ఆత్మీయ దీవెనలన్నియు క్రీస్తుయందే ఉన్నవని చెప్పి, రెండవ భాగమును మాత్రం అంగీకరించరు లేదా మాటలుగానే ఉంచుతారు, ఇదెంత విచారకరం. యేసును ప్రభువుగా అంగీకరించి మరియు ఆయన యందు తమ విశ్వాసమును ఒప్పుకొనుచు అభివృద్ధి చెందుతున్న ప్రజలు "సంఘమను" దానిని ఆత్మీయ విశ్వాసుల సమూహముగా మాత్రమే అంగీకరిస్తారు. స్థానిక సంఘముతోగాని లేదా దృశ్యమైన శరీరముతో (సంఘము)గాని పాలుపొందుకొనుటకు వారికి ఎటువంటి ఆశ లేదు. సహవాసములో పాలుపొందుట, పరస్పరం సరిచేసుకొనుట, హెచ్చరిక, క్రమశిక్షణ, ఆరాధన లేదా సేవ ఇవేవియు అవసరం లేదనట్లుగా భావిస్తారు.

అలాటి ప్రజలు, అనుకోకుండా నామకార్థ "క్రైస్తవులుగా" ఉన్నను, దేవుని సంఘమును తిరస్కరిస్తారు. తమనుతాము నీతిమంతులుగా చూపించుకొను ప్రయత్నంలో, కొంతమంది "స్థాపించబడిన మతమును" మాత్రమే మేము తిరస్కరిస్తున్నాము అని చెప్తారు; కానీ యేసు స్థాపించిన క్రీస్తు శరీరమును వారు తిరస్కరించుచున్నారు. దేవుని చిత్తమును నిజముగా అర్థం చేసుకొనినవారు, ఇది ప్రభువు తన అపొస్తలులకు ఇచ్చిన ఆజ్ఞ నుండి స్పష్టమౌతుంది అదేమనగా వారు "శిష్యులనుగా చేయుడి," వారికి బాప్తిస్మము ఇచ్చుచు, మరియు ఆయన ఆజ్ఞాపించిన వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించాలి (మత్తయి 28:19, 20). ఇది కీలకమైనది! పెంతెకొస్తు దినమందు పేతురు మరియు ఇతర అపొస్తలులు మొదటి సువార్త సందేశమును ప్రకటించినప్పుడు, సంఘము యొక్క "జన్మదినము," అతని వాక్యము నంగీకరించువారు బాప్తిస్మము పొందిరి; మరియు ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి. "వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" (అపొ. 2:41, 42).

సువార్త ప్రకటించబడిన స్థలములలో (సువార్తకు) విధేయత చూపిన విశ్వాస సమాజములకు ఇది ప్రారంభం. తరువాత, వారు "సంఘములు"గా (ἐκκλησίαι, *ekklēsiai*), పిలువబడిరి, అనగా "సమావేశము" లేదా "సమాజాలు" అని అర్థం. వారు నేర్చుకొనిన విశ్వాస జీవితమును ప్రవర్తనలో చూపించుటకు మరియు ఆరాధించుటకు ముందుకు వచ్చిన ప్రజల సమూహములు వీరు. కూడుకొనుట ద్వారా, "అపొస్తలుల బోధన" ప్రకారముగా వారు నేర్చుకొనిరి (అపొ. 2:42; మత్తయి 28:20 చూడండి).

క్రీస్తుకు భక్తులుగా ఉన్నవీరికి ఇవ్వబడిన అత్యంత సహజమైన పేరు మరియు

ఆయన బోధన ఏమనగా "శిష్యుడు." "శిష్యుడు" (μαθητής, *mathētēs*) అనగా "విద్యార్థి" లేదా "శిక్షనకొరకు చేరువాడు." యేసు బోధను నేర్చుకొనుటకు మరియు ఆయన జీవన విధానమును నేర్చుకొనుటకు ఆయనను వెంబడించినవాడిని సూచిస్తుంది. ప్రతి యేసు శిష్యుడు క్రైస్తవుని జీవితము జీవించుటను నేర్చుకొనుచున్నారు మరియు తన యజమానుని యెడల మరియు ప్రభువు యెడల అంకితభావము కలిగినవారిగా ఉన్నారు. ఆయన తరగతి గది, అదే విధముగా ప్రయోగశాల, సంఘమే.

మొదటి శాతాబ్దంలో నున్న క్రైస్తవులు ఈ ఉదాహరణను అనుసరించకపోతే మరియు స్థానిక సంఘమునకు నిజముగా చెందినవాడు కాకపోతే మనకు క్రొత్త నిబంధనలో పత్రికలు ఉండేవికావు. మనకున్న పత్రికలను వ్రాయుటకు పౌలుకు మరియు ప్రేరేపిత రచయితలకు చాలాకష్టంగా ఉండేది, ఆ పత్రికలు గ్రహీతల పేరుపెట్టిమరీ వ్రాయబడినవి. రోమా పట్టణమైన గలతీలో సంఘములకు వ్రాయబడిన మన ప్రస్తుత పాఠం కూడా ఇమిడియుంది. పౌలు వ్రాసిన అనేకమైన ఇతర పత్రికలతో సహా ఈ పత్రిక క్రీస్తు సువార్తను గూర్చిన ప్రాథమిక సత్యములను కలిగియుంది. దీనిలో సలహాలు, హెచ్చరికలు మరియు దిద్దుబాటును గూర్చి కూడా ఉంది. వారి యొక్క వ్యక్తిగత మరియు సాంఘిక జీవితమును గూర్చిన ప్రతి విషయములో హెచ్చరికనిచ్చుటకు మరియు నడిపించుటకు ఇవన్నియు ఇవ్వబడెను.

క్రొత్త నిబంధన ఆజ్ఞల పుస్తకములాగ లేదు మరియు అన్ని తరములలో అందరికీ కావలసిన బోధన ఇవ్వలేదని చెప్పి నేడు కొంతమంది సందేశకులు మరియు బోధకులు దేవుని వాక్యమును చిన్నచూపు చూస్తున్నారు. ఇవి వ్యక్తిగత సంఘములకు కేవలము వారి పరిస్థిలతో వ్యవహరిస్తున్న "ప్రేమ పత్రికలు" అని వారి యొక్క భావన. ఈ బోధకుల ప్రకారముగా, అన్ని తరముల క్రైస్తవుల ప్రవర్తనను నిర్వహించుటను ఉద్దేశించి అధికార "లేఖనము"ను వ్రాస్తునట్లు ప్రేరేపిత రచయితలు భావించలేదు.

క్రొత్త నిబంధన పత్రికలు ప్రత్యేకమైన సంఘములకు మరియు ప్రత్యేకమైన పరిస్థితులను గూర్చి వ్రాయబడినను, అవి అధికారపూర్వకమైనవి మరియు పంచబడుటకే అని చెప్పబడిన మాట కూడా నిజమే. పౌలు కొలస్సీయులకు వ్రాసెను, "ఈ పత్రిక మీరు చదివించుకొనిన తరువాత లవొదికయ వారి సంఘములోను చదివించుడి; లవొదికయకు వ్రాసి పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి" (కొలస్సీ. 4:16). తదుపరి, పేతురు ఇలా అనెను,

> . . . పౌలు కూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసి యున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో [రెండవ రాకడను గూర్చి] మాట్లాడుతూ విద్యావిహీనులును, అస్థిరులైనవారును తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:15, 16).

ఈ వాక్యభాగములో అనేకమైన మూల సత్యములు ఉన్నవి. (1) పౌలు పత్రికలు ప్రేరణతో కూడినవిగా, దైవ "జ్ఞానము" ఫలితమని పేతురు భావించెను. (2) ఆయన "తక్కిన

లేఖనము"తో వీటిని ఉంచెను. (3) పౌలు పత్రికలు పెద్ద సమూహములకు అధికారముగలవిగా పేతురు భావించెను, ఆయన "సొంతులో చెల్లాచెదురైన క్రైస్తవులకు," గలతీయులకు, కప్పదొకియకు, ఆసియాకు మరియు బితునియకు వ్రాయబడెను (1 పేతురు 1:1; 2 పేతురు 3:1, 2 చూడండి). (4) చిన్న ఆసియాలో మాత్రమే ఆయన పత్రికలు పంచబడినట్లుగా పేతురుకు తెలియడం మాత్రమే కాదుగానీ అదే ప్రాంతములో పౌలు పత్రికలు పంపిణీ చేయబడెను అని సూచించెను. మరో మాటల్లో, క్రొత్త నిబంధన పత్రికల యొక్క ప్రసరణ మరియు సేకరణ ప్రారంభ కాలములోనే జరిగింది. (5) లేఖనములను "అపార్థము" లేదా "మార్చిన" వారికీ పేతురు హెచ్చరించెను ఎందుకనగా ఈ పద్ధతి "నాశనమునకు" నడుపుతుంది.

## నిబంధనలను గుర్తించుట (5:7)

క్రీస్తు సువార్త యొక్క ఆత్మీయ పందెములో వారు "బాగుగా పరుగెత్తుచుంటిరి" కానీ యూదుల ద్వారా ఆటంకపరచబడిరి అని 5:7లో గలతీయ క్రైస్తవులకు పౌలు చెప్పెను. ధర్మశాస్త్రము మరియు సువార్త మిళితమవ్వవు అని ఈ నూతన క్రైస్తవులకు ఆయన పదే పదే చెప్పెను. ఈ రెండు జాతకావు. క్రైస్తవులు ఎన్నుకోవాలి: మోషే లేదా క్రీస్తు, సీనాయి లేదా గొల్గొతా. నీతికి ఒకదానిని మరొకదానితో కలుపుటకు ప్రయత్నం చేయుట అనేది అసాధ్యమైనదానిని చేస్తునట్లే. మన దినాల్లో, దేవునిని వెంబడిస్తున్నవారు, ఈ రెండు నిబంధనల మధ్య ఈ కీలకమైన వ్యత్యాసమును చూపించుటకు ఎన్నడును బోధింపబడలేదు. బానిసత్వమును కలిగిస్తున్న ధర్మశాస్త్రము యొక్క నిబంధన సీనాయి పర్వతము నొద్ద ఇశ్రాయేలు ప్రజలకు ఇవ్వబడెను. దీనికి విరుద్ధంగా, విమోచన కలుగజేయు కృపా నిబంధన గొల్గొతాపై సిలువలో యేసు బాధనొందుతూ మరణించిన ఆయన దెబ్బల ద్వారా వచ్చింది.

మంచి ఉద్దేశముతో, కానీ తప్పుడు మతాధికారులు మోషే నిబంధన సిద్ధాంతములను వారి అనుచరులపై రుద్దుతున్నారు. ఉదాహరణకు, ఆ సభ్యుల రాబడిలో పదియవ భాగమును (దశమ భాగమును), కొన్ని తినుభండారముల ముట్టకుండా ఉండుట, విశ్రాంతి దినమును ఆచరించవలెనని బలవంతం చేయుట అను వాటిని వారు రుద్దుతారు. అయితే, నూతన నిబంధనలో అలాంటి కార్యములు అవసరం లేదు; అవి తుడిచివేయబడెను.[128]

మోషే ధర్మశాస్త్రమునకు మరియు క్రీస్తు సువార్తకు మధ్యగల వ్యత్యాసమును గూర్చి ఇతరులకు చెప్పుటకు ఎవరైనా ప్రయత్నిస్తే, అతడు వివిధ సమాధానములను వింటాడు. కొంతమంది ఇలా చెప్తారు, "నేను దేవునికి నమ్మకముగా ఉన్నాను. నేను పది ఆజ్ఞలను ఆచరిస్తాను." ఈ ఆలోచన మంచిదికాదు ఎందుకనగా ఎవడును కూడా ధర్మశాస్త్రమును (పది ఆజ్ఞలను) పరిపూర్ణంగా పాటించలేడు, అందువలన తన సొంత కార్యములచేత నీతిమంతునిగా ఉంటాడు. ఇంకొందరు ఇలా చెప్తారు, "పాత నిబంధన కూడా దేవుని వాక్యమే." ఈ వాక్యము ఖచ్చితంగా నిజమే. అయితే, పాత నిబంధన అనేది ఐగుప్తు బానిసత్వంలో నుండి విడిపించిన పాత నిబంధన ప్రజలైన

ఇశ్రాయేలీయులకు ఈ నిబంధన (నిర్గమ. 19:1-6). ఇది రాజ్యములన్నిటి కొరకు నిబంధనగా ఇవ్వబడలేదు, మరియు పాపములను తీసివేయు శక్తి దానికి లేదు. ప్రతి రాజ్యముకు క్రొత్త నిబంధన ప్రకటించబడాలి,[129] యేసుక్రీస్తను దేవుని కుమారుని మరణము ద్వారానే రక్షణ అను దేవుని శుభవార్తను ప్రజలందరికీ ఇవ్వాలి. ఈ శుభవార్త "సువార్త" నేటి కాలమునకు దేవుని వాక్యము. ఇది "నిత్యసువార్త," మరియు మరొకటి ఎన్నడు ఉండదు.[130]

విమోచన మరణమైన యేసునందు నమ్మకముంచే గ్రహింపును ప్రతి తరములో ఉన్న క్రైస్తవునికి గలతీ పత్రిక సవాలు చేస్తుంది. "ప్రభువు పరిపాలన" అను పదము సూచించునట్లుగా మనము ప్రభువుగా ఆయన చిత్తమునకు అప్పగించుకోవాలి మరియు విధేయులముగా ఉండాలి (మత్తయి 7:21). ఈ సువార్త కాక మరి దేనిపైనయైన ఆధారపడితే, అది అవిధేయత అవుతుంది మరియు "క్రీస్తునందు" స్వాభావికముగా ఇవ్వబడిన అన్ని ఆశీర్వాదములను నిలిపివేస్తుంది.

## "సత్యము" (5:7)

ఒక వ్యక్తి సత్యమును గూర్చి అనేక విధాలుగా మాట్లాడవచ్చు. ఒక ఉదాహరణ ఏమనగా ధర్మశాస్త్రము. ఒక కోర్టు/న్యాయస్థాన గదిలో, ఒకని పని ఏమనగా సత్యములను గుర్తించుట. కేసుకు సంబంధించిన సమాచారమును అందించుటకు సాక్షిని పిలచారు. US కోర్టులో, "సత్యము చెబుతాను, పరిపూర్ణ సత్యము చెబుతాను, మరియు కేవలము సత్యము మాత్రమే చెబుతాను" అని ఆయన వాగ్దానము చేసెను. సత్యమైన సాక్ష్యమునకు ఆయన, అబద్ధానికి వ్యతిరేకమైనదానిని నేను ఇవ్వబోతున్నాను అని చెప్పాడు.

యేసును గూర్చి తీర్పుఇచ్చు బాధకరమైన బాధ్యత ఇవ్వబడిన పిలాతు, గట్టిగా "సత్యమనగా ఏమిటి" అని అడిగెను (యోహాను 18:38). అసూయవలన యూదులు యేసును అప్పగించితిరని ఆయన గ్రహించెను. ప్రభువు నేరములేని వాడని అతడు గ్రహించెనుగాని యేసు తననుతాను ఒప్పుకొంటున్న దానిని ఆయన పట్టించుకోలేదు. పిలాతు యేసును ఇలా అడిగెను, "నీవు రాజువా?" ప్రభువు స్పందన నొక్కిచెప్పునట్లు వెంటనే వచ్చెను: నీవన్నట్టు నేను రాజునే; సత్యమునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని; ఇందు నిమిత్తమే ఈలోకమునకు వచ్చితిని . . ." (యోహాను 18:37). ఇక్కడ ఇవ్వబడిన సత్యమేదనగా యేసుక్రీస్తే మెస్సీయా.

1 తిమోతి 6:13లో పౌలు, "పొంతు పిలాతునొద్ద ధైర్యముగా ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన క్రీస్తుయేసు" అని సూచించుటకు యేసు పిలాతుకు ఇచ్చిన ఈ మాటయే నేపథ్యముగా ఉంది. "సత్యము" అనగా క్రీస్తునొద్దకు వచ్చు ప్రతివాడు ఆయనే రాజని, వాగ్దాన మెస్సీయా అని సజీవుడైన దేవుని కుమారుడని "ధైర్యముగా ఒప్పుకొనుటయే" (మత్తయి 16:16; యోహాను 11:27; అపొ. 8:37 చూడండి).

**సత్యమును వెదకు (5:11)**

నేడు గలతీ పత్రిక చదువుతున్నవారికి, సున్నతి అనవసరం అనిపిస్తుంది. నశించిపోయిన మానవుని లేపాలన్న దేవుని నిత్యవాంఛలో, ఈ చిన్న శరీర ఆచారము చిన్న విషయమే. ఇశ్రాయేలు యొక్క మెస్సీయా (ఆదరణ) కొరకు కనిపెట్టుతున్న దేవుడు ఏర్పాటు చేసుకొనిన ప్రజలు (లూకా 2:15) - మనకు ముఖ్యముగా కనబడని (సున్నతిని) దానిని చేయకపోవుటవలన వారెందుకు ప్రమాదంలో పడిపోతున్నారు?

వారు తన ప్రత్యేక దృష్టివలన పడిపోవుచున్నారు. ధర్మశాస్త్రము సహస్రాబ్దిన్నర యేండ్లు దేవుని ఆజ్ఞగా ఉంది (లేవీయ. 12:1-3). అది వారి పితరుడైన అబ్రాహాముతో 430 సంవత్సరముల మునుపు ఆయన ఒప్పందము చేసుకొనినదానికి సూచనగా ఉంది (3:17పై వ్యాఖ్యానం చూడండి). స్పష్టంగా, ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా ఉన్నప్పుడు వారు ఆచరించేవారు, కానీ అరణ్యములో ప్రయాణము సమయంలో కాదు. ఈ కారణముచే, అరణ్యములో పుట్టిన పురుషులు మరియు మగపిల్లలు యొర్దాను నది దాటిన తరువాత గిల్గాలులో సున్నతి చేయబడితిరి. కనాను దేశమును స్వాధీనము చేసికొనక మునుపే వారు ఈ కార్యమును జరిగించితిరి (యెహో. 5:2-9). యూదుల సున్నతిని గూర్చిన చారిత్రక ప్రాముఖ్యత, కొంతమంది యూదులు అన్యులను సున్నతి పొందాలని, వారు అలా చేయుట తప్పైనా వారు (యూదులు) ఎందుకు బలవంతం చేస్తున్నారో అర్థం చేసుకొనుటకు మనకు ఇది కొంతవరకు సహాయపడుతంది.

వారనుకొనుచున్నటువంటి మెస్సీయా కాదు యేసు అందుచేతనే వారు పడిపోయిరి. ఆయన బాధను గూర్చి ప్రవచనములు చెప్పబడినప్పటికీ (కీర్తనలు 22; యెషయా 53), వారు రాజకీయ సంబంధమైన మెస్సీయా కొరకు ఎదురుచూచితిరి. సైన్యాలను లేవనెత్తువాడిని, రోమా ప్రభుత్వము యొక్క కాడిని తొలగించువాడిని మరియు రాజ్యాల దృష్టిలో ఇశ్రాయేలును న్యాయముగా తీర్చువాడి కొరకు వారు వేచియున్నారు. వారి ఆలోచనలను యేసు నెరవేర్చకపోయినప్పుడు, వారు ఆయనను సిలువవేసిరి, దేవుని ముందుగా నిర్ణయించిన ప్రధానమైన కార్యమను విమోచన కార్యములో పాత్రగా అయ్యెను (అపొ. 2:22-24). "అతడు తృణీకరించబడినవాడును, మనుష్యుల వలన విసర్జింపబడినవాడును వ్యాసనక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను" ఉండెను అని యేసును గూర్చి చెప్పబడిన మాటలు నెరవేరాయి (యెషయా 53:3). "యెన్నికచేయబడిన" వారి తప్ప (రోమా. 11:1-5), సిలువవేయబడిన యేసు ఇశ్రాయేలీయులకు "అడ్డుగా ఉండెను."

వారు సత్యమువైపు త్రిప్పబడలేదు గనుక వారు పడిపోయారు. "ఎల్లప్పుడు అది అలాగే ఉందని" చెప్పి మనము ఏ విధమైన సిద్ధాంతమునైనను లేదా సాంప్రదాయమునైనను అంగీకరించకూడదు. బదులుగా, మనము ఎల్లప్పుడు సత్యమునే వెతకాలి. దేవుని యెదుట మన నైతిక బాధ్యత ఇదే.

అలవాటులు భద్రతకు తప్పుడు దృష్టిని కలుగజేస్తాయి గనుక వారు పడిపోయారు. పాత ఇశ్రాయేలీయులవలె, "దుర్నీతిని పుట్టించు సమస్త మోసముకు,

నశించుచున్నవారిలో సాతాను కనుపరచుబలమును అనుసరించుటకు మనము పడిపోతామేమో" (2 థెస్స. 2:10). ఆ వాక్యభాగము ప్రథమముగా "దుర్నీతియందు అభిలాష"గల ప్రజలను గూర్చి చెప్పినను (2 థెస్స. 2:12), ఇది వాస్తవంవైపు ఉదాసీనత అను మాటను కూడా సూచిస్తుంది.

## పరిచారముచేయుటకు స్వతంత్రులగుట (5:13)

ప్రేమగల సేవాధీక్యత యొక్క ఆచరణ ద్వారా ఒక క్రైస్తవుని యొక్క వెలుగు ప్రకాశామానంగా ప్రకాశిస్తుంది. దేవుని కృప యొక్క అద్భుతాలను గూర్చి మాట్లాడుకొనుట సరిపోదు. ఆయన యొక్క నివసించుచున్న ఆత్మ అను బహుమానమును మనకు ఇచ్చుటలో, "ఆత్మ ఫలముల" రూపములో ఆయన కృప మన జీవితాలలో ప్రత్యక్షపరచబడాలి అనునది దేవుని యొక్క ఉద్దేశము. మనం స్వయంగా దేవుని యొక్క ఆత్మీయ స్వభావమును అనుసరించుచుండగా, ఆత్మ మన వైఖరిలో మరియు క్రియలలో తెచ్చు రూపాంతరము నుండి ఆ ఫలము వచ్చును.

దేవుడు మనకిచ్చిన గొప్ప వాగ్దానములను గూర్చి పేతురు మాట్లాడెను "దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా [మనము] తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను" (2 పేతురు 1:4). ఈ ఆత్మీయ ప్రక్రియ వేరేచోట ఈ పదాలలో వ్యక్తీకరించబడినది: మెట్టుకు "ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై," "శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి" (రోమా. 13:14). క్రైస్తవునిగా మారిన ఎవడైనా "ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ పరిత్యజించి" మరియు "జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుతున్న నవీనస్వభావమును ధరించుకొనవలెను" (కొలస్సీ. 3:9, 10).

ఆయన యొక్క కుమారుని పంపుటలో-దేవుడు ఉద్దేశించిన - ఆయన కృపచేత నెరవేర్చిన అద్భుతమైన విషయమును గూర్చి పౌలు స్పష్టంగా ఉన్నాడు. ఆయన యొక్క త్యాగము ద్వార, "శరీరమునను సరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్రసంబంధమైన నీతివిధి నెరవేర్చబడెను" (రోమా. 8:4). పరిశుద్ధాత్మ యొక్క బహుమానము ద్వార ఆత్మీయ నడక సాధ్యపరచబడినందున, మనము దానిని జాగ్రత్తగా తీసుకొనవలెను.

5:16-26లో పౌలు స్పష్టము చేసినట్లు, ఆత్మానుసారంగా నడుచుట అనునది ఎప్పుడూ కష్టమైనదే. మనలో దేవుని ఆత్మను నిమగ్నం చేయుట ద్వార "శరీరక్రియలను చంపుటలో" మనము అభివృద్ధిని అనుభవించగలము (రోమా. 8:13). యేసు రక్తము మరియు పరిశుద్ధాత్మ బహుమానము ద్వార మనకు విజయం దయచేసి, ఆయనతో నడుచుటకు మనకు వీలు కల్పిస్తున్నందుకు దేవునికి మహిమ కలుగును గాక.

## ఆత్మ యొక్క రాక (5:16)

క్రొత్త నిబంధన దినాలలో జీవించుట యొక్క గొప్ప అశీర్వాదములలో ఒకటి ఏమనగా దేవుడు పాతనిబంధనలో ఎలా వాగ్దానాలు చేసెనో మరియు వాటిని నెరవేర్చుట ద్వార ఆయన వాక్కును ఎలా నెరవేర్చెనో మనము వెనుదిరిగి చూడగలుగుటయే. వీటిలో సర్వోచ్చమైనది ఏమనగా మెస్సీయను (ఆయన కుమారుడైన, యేసుక్రీస్తు) పంపుట, నశించిపోతున్న మనిషిని విమోచించుట ఆయన పనియైయున్నది. పరలోకమును గూర్చిన నిరీక్షణను, అదేవిధంగా "పాపమునకు అమ్మబడిన" (రోమా. 7:14) శరీరంలో జీవించుటకు సాధ్యమైన మార్గాలను ఇచ్చుటకు యేసు వచ్చెను.

రోమా. 7:24లో, పౌలు విమోచనపొందని మనిషికి యొక్క నిరాశాపూరిత ప్రశ్నను సంధించాడు: "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను! ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?" పౌలుకు స్వయంగా, ఇది ఒక అలంకారిక పశ్న; దీనికి సమాధానం అతనికి బాగా తెలుసు. తరువాత వచనంలో, అతడు ఆశ్చర్యార్థకముతో, "మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు" అని తెలిపాడు (రోమా. 7:25). దేవుడు తన కుమారుని యొక్క మరణం మరియు పునరుత్థానం మరియు తరువాత తన ఆత్మ కుమ్మరింపు ద్వారా పాపము మీద విజయాన్ని చేకూర్చాడు. ఆయన ప్రవక్తల ద్వారా ఆత్మను వాగ్దానం చేసాడు[131] మరియు కాలము సంపూర్ణమైనప్పుడు ఆయన యొక్క మాటను నెరవేర్చాడు.[132]

క్రీస్తు ఈ లోకములోనికి "ఈ ఉద్దేశము నిమిత్తమే, అపవాది యొక్క క్రియలను లయపరచుటకే" వచ్చెను అని యోహాను ప్రకటించెను (1 యోహాను 3:8). పాపమును మరియు దాని భయంకరమైన పరిణామాలను జయించుట యేసు యొక్క పని. దేవుని యొక్క అద్భుతమైన ఈ వాగ్దానముల మూలముగా మనము "దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగుదుము" అని పేతురు వివరించెను (2 పేతురు 1:4). క్రీస్తు యొక్క సిలువ మరియు పరిశుద్ధాత్మ యొక్క సానిధ్యము ద్వారా, సాతాను యొక్క దుష్ట పరిపాలన నుండి వచ్చిన అవినీతిని నుండి తప్పించుకొనవచ్చు. పౌలు "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటికాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" అని వ్రాసెను (రోమా. 8:18).

## గొప్ప యుద్ధములు (5:17)

గలతీ. 5:17లో పౌలు ఏమి మాట్లాడుతున్నాడో చూద్దాం. శరీరము మరియు ఆత్మ మధ్య ప్రతిపక్షత అనునది భూమి మీద జరగిని గొప్ప, అత్యంత ప్రమాదకరమైన యుద్ధములకంటే తక్కువ ఏమీ కాదు. దానిలో అత్యంత కృత్రిమమైన అంశం ఏమిటంటే, ఇది జరుగుతుందని చాలా మంది ప్రజలకు తెలియదు!

రెండవ ప్రపంచ యుద్ధమ తర్వాత, యునైటెడ్ స్టేట్స్ మరియు సోవియట్ యునియన్ భయంకరమైన యుద్ధపు అంచున ఉన్నారు (ఇప్పుడు మనం పిలిచే

“ప్రచ్ఛన్న యుద్ధం”). ఈ రెండు అణ్వస్త్రాల మహాశక్తులు సముద్రంలో ఒకదానితో మరొకటి ఉద్రేకంతో నిండి ఉన్నాయి. యుద్ధము యొక్క పరిణామము మినహా, అను అస్త్రమును వేయుట ద్వారా కలుగు “పరస్పర నాశనం” మినహా, వారు ఏ విషయములోను సమ్మతించలేదు. వినాశనం యొక్క ముప్పు క్షీణించింది, కానీ క్రొత్త భయాలు తలెత్తాయి.

“క్రైస్తవుడు” అని పిలువబడే ఏదైనా నేడు మన ప్రపంచములో దాడికి గురౌతుంది. బహులత్వం, లౌకికవాదం, ప్రభలమైన అనైతికత మరియు నాస్తికత్వం యొక్క ఒత్తిడి ముందు క్రైస్తవత్వం తగ్గిపోతుంది. ఏదేమైనా, “నీతి జనముల ఘనతకెక్కుటకు కారణము పాపము ప్రజలకు అవమానమును తెచ్చును” అనునది వాస్తవము (సామెతలు 14:34).

మనలో ప్రతి ఒక్కరూ నిమగ్నమయ్యే భయంకరమైన యుద్ధం ఏమనగా శాశ్వతమైన పరిణామాలతో కూడిన యుద్ధం. ఇది ఒక వ్యక్తి యొక్క శారీరక యాత్రలో తాత్కాలిక స్థితికి మరియు ఈ యుద్ధం నుండి బయటపడుటకు ఉన్న ఒక్క అవకాశమునకు మధ్యనున్న ఎడతెగని వ్యక్తిగత వివాదం. ఆత్మ మాత్రమే దేవుని ఉద్దేశములో, వాస్తవముగా సృష్టించబడిన ఆ శాశ్వతమైన ప్రాంతాల్లోకి గ్రద్ద రెక్కలపై అతనిని భరించగలదు (2 కొరింథీ. 5:4, 5). ఈ యుద్ధమే నిజముగా ప్రాముఖ్యమైంది. మన శాశ్వత అంతం పూర్తిగా దాని ఫలితం మీద ఆధారపడి ఉంటుంది.

## ఆత్మీయ రూపాంతరం (5:17)

మనము ఆదాము మరియు హవ్వ యొక్క స్థానములో ఉన్నట్లైతే మనలో ఎవరూ వ్యత్యాసంగా నటించగలరు? ముఖ్యంగా వారు ఇంకను పాపము అనుభవించ నప్పటికీ వారు అంత సులభంగా ఎలా మరియు ఎందుకు మోసపోయరో అనునది అర్థముచేసికొనుట కష్టము కాదు. అయినప్పటికీ, వారు తమ చర్యలకు బాధ్యులై ఏదేను నుండి బహిష్కరించబడ్డారు.

పరిశుద్ధాత్మ వరముతో దీవించుట మాత్రమే కాక ప్రేరేపిత లేఖనాలతో మనకు లభించే జ్ఞానోదయం వలన కూడా దీవించిబడిన మననుండి దేవుడు ఎక్కువ ఆశిస్తున్నాడు. లోకమునకు వ్యతిరేకముగా ఆత్మ యొక్క హెచ్చరికను పట్టించుకోకుండా ఉన్నట్లైతే, మనం తీవ్రంగా తీర్పు తీర్చబడమా? సంస్కృతి పెరుగుతున్న లౌకిక పరిణామంగా మారినందున, నిర్ధారించే ప్రలోభనను అడ్డుకోవాలి (రోమా. 12:1, 2). ఈ లోకం నిరాటంకంగా ఉందని పరలోకం శాశ్వతమని మనం గుర్తించుకోవాలి (2 కొరింథీ. 4:16-18).

## మన కోరికలు (5:17)

*మనమేమి చేయుచున్నామో అనుదాని వలన* కాకుండా ఆ కోరికను నెరవేర్చుటకు మనస్సు లేదా శరీర బలం లేనప్పుడు కూడా-*మనమేమి చేయుటకు ఇష్టపడుతున్నామో అనుదాని వలన* మన నిజమైన హృదయాలు బయలుపడతాయి.

ఒక వ్యక్తి విధేయత యొక్క పనులను చేయవచ్చు కానీ ప్రతి నిమిషం దానిని ద్వేషిస్తాడు. అదేవిధంగా, ఒక వ్యక్తి తన ప్రభువుకు తాను (కన్నీళ్లతో కూడా) చేయలేని గొప్ప, ప్రేమగల సేవ చేయాలని ఆశపడవచ్చు.

## "మీరు ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు" (5:18)

క్రైస్తవుని శరీర పునరుత్థానము యొక్క ఆఖరి విజయమును పౌలు చూడగా, ఆయన కొరింథీయులకు ఇలా వ్రాసెను,

> . . . విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక (1 కొరింథీ. 15:54-57).

పాపము మరియు మరణం మీద అంతిమ విజయం పూర్తిగా దేవుని యొక్క గొప్ప కృపా బహుమానం.

మానవుడు ఆయనను ఎలా చేరుకోగలడో, సూత్రప్రాయంగా ఒక విపరీతమైన విప్లవం వలన దేవుడు ఆయన యొక్క కృపను అందించాడు. ధర్మశాస్త్రంలోని తన పూర్వపు ఒడంబడికకు లోపరహిత విధేయతతో దేవునిముందు "సరియైన" శ్రేష్టతను ప్రయోగించాలనే సూత్రము భర్తీ చేయబడింది. బదులుగా, ఆయన యొక్క ప్రియమైన మరియు పాపములేని కుమారుడు మన స్థానములో చనిపోవుట అనునది దేవుని యొక్క సార్వభౌమ నిర్ణయమని ఇప్పుడు మనం విశ్వాసం ద్వార అంగీకరిస్తాము. ఆయన యొక్క నీతి మూలముగా, దేవుని దృష్టిలో మనము నీతిమంతులముగా ఎంచబడతాము. తన కృప యొక్క క్రొత్త ఒడంబడికకు అనుగుణంగా, సంఘటనకు వంద సంవత్సరములకు ముందు వాగ్దానము చేయబడినదిగా (యిర్మీయా 31:31-34) మరియు సిలువపై యేసు రక్తాన్ని చిందించుటలో ఈ నీతి ప్రదర్శించబడింది (లూకా 22:20; హెబ్రీ. 9:11-15).

ధర్మశాస్త్రం యొక్క స్వభావం ప్రకారం, ఒక వ్యక్తి దేవుని యొక్క ఒక్క శాసనంను అతిక్రమించినప్పుడు - అతడు ఇతర శాసనములను అనుసరిస్తున్నప్పటికి అతడు అపరాధిగా మారును. ధర్మశాస్త్రమును మీరినవానిగా, చట్టపరమైన వ్యవస్థకు అనుగుణంగా అతను తగిన శిక్షను అనుభవించును. దానిని యాకోబు ఇలా చెప్పెను, "ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పిపోయిన యెడల, ఆజ్ఞలన్నిటి విషయంలో అపరాధియగును" (యాకోబు 2:10).[133]

న్యాయస్థానంలో, అమాయకత్వమా లేదా అపరాధమా అను ప్రశ్నకు ఏ విధమైన ప్రాముఖ్యత లేదు, ఇది ఒక దుష్ప్రవర్తన లేదా ప్రధాన నేరం కావచ్చు. అంతా వినిన తరువాత, "మీరు ప్రతివాదిని ఎలా కనుగొందురు?" అని ఒక ప్రశ్న వేయబడును. "అమాయకుడు" లేదా "నేరస్థుడు" అనునది సమాధానమగును.

ధర్మశాస్త్రమును అనుసరించుటతో, "ధర్మశాస్త్ర క్రియలు ఉన్నవారైనవారు చాలామంది శాపము క్రింద ఉన్నారు." ధర్మశాస్త్రమే పూర్తి విధేయతను కోరుతుంది: "ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా ధర్మశాస్త్రగ్రంథమందు వ్రాయబడిన విదులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది" (3:10; ద్వితీ. 27:26 చూడండి). ఏ ఒక్క వ్యక్తి కూడా (యేసు తప్ప) ధర్మశాస్త్రమంతయు అనుసరింపలేడు.

ధర్మశాస్త్రం యొక్క పాఠం లేఖనాలలో రెండు నిబంధనలతో పరిచయం ఉన్న ఏ వ్యక్తికైనా స్పష్టంగా ఉంటుంది. పాత నిబంధన ద్వారా రక్షణ పొందుటకు ప్రయత్నించుట అనునది పూర్తిగా నిరాశాజనకంగా ఉంటుంది-మీ అంతట మీరే బాధ్యత వహించాలి; ధర్మశాస్త్రం సంపూర్ణముగా అనుసరించుట ద్వారా ఎవ్వరూ రక్షింపబడరు. విశ్వాసము ద్వారా యేసులో కృపా నిబంధన అనునది వ్యత్యాసముగా నున్నది. నిజాయితీ కలిగిన విశ్వాసి రక్షణ, నీతి మరియు విమోచన అనువాటిని దేవుని యొద్ద నుండి వచ్చే ఉచిత బహుమానముగా పొందును. ఈ తీర్మానం దాని అంతిమ ముగింపునకు "ప్రధానదూత శబ్దనుతోను, దేవుని బూరతోను" (1 థెస్స. 4:16, 17) చేరుకున్నప్పుడు, ఒక వ్యక్తి దేవుని మహిమలో పాలొందే మార్గం విశ్వాసమే కానీ క్రియలు కాదు (పరిపూర్ణ విధేయత).

ప్రజలను క్రీస్తు యొద్దకు నడిపించుటకు ఒక సన్నాహక మరియు తాత్కాలిక మార్గంగా రూపొందించబడి కానీ ఇది రక్షణకు మార్గంగా ఉండుటకు ఎప్పుడూ ఉద్దేశింపబడని నిబంధనా సిద్ధాంతాలను ఒక వ్యక్తి ఎందుకు పట్టుకొంటాడు? శిక్షకుని యొక్క యుగం ముగిసింది (3:23-25). మెస్సీయ పరిపాలన యొక్క అద్భుతమైన రోజు గుర్తింపదగినది - అది "ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడే" దినము (రోమా. 3:28).[134]

## "అపవిత్రత" (5:19)

గలతీ. 5:19లో "అపవిత్రత" అను పదము నేటి మాధ్యమాలచే "వినోదం"గా ప్రసారం చేయబడుతున్న అన్ని లైంగిక కల్పనలను మరియు అశ్లీలతను కలిగియుంది. యేసు ఇలా చెప్పెను, "ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును" (మత్తయి 5:28). ఆత్మచే నడిపింపబడాలని కోరుకునేవారికి, పరిగణలోనుండి అలాంటి "వినోదమును" యేసు మాటలు తొలగించును.

కొంతమంది మనస్తత్వవేత్తలు మరియు ఇతర "అధికారులు" అశ్లీలత[135] మరియు లైంగిక సంబంధ నేరాల మధ్య సంబంధాన్ని తిరస్కరించినప్పటికీ, రుజువు ఒక సహసంబంధాన్ని స్థాపించుట కొనసాగించాయి. అశ్లీలత ఒక పెద్ద వ్యసనంగా చూపబడింది. ఇటువంటి మనస్సు యొక్క కాలుష్యం ప్రతీ సంవత్సరం బిలియన్ల డాలర్లను సంపాదిస్తూ, వారి వ్యాపారమును పెద్ద వాణిజ్య పరిశ్రమగా పెంచుతున్న

యోగ్యతలేని వ్యాపారులచే ప్రచారం చేయబడుతుంది. మానవుని యొక్క ప్రవృత్తులు సర్వసాధారణంగా, యౌవనుల మరియు పెద్దవారి యొక్క నైతిక నరమును అవినీతిపరుస్తుంది, ప్రతీ ఊహాజనిత ఉల్లంఘున మరియు వక్రబుద్ధిని వారిలో ప్రోత్సహిస్తుంది. అసభ్యకరమైన చిత్రాలను చూచుటతో - అది సాధారణంగా చేయలేని - కోరికను ఆపడానికి కూడా - ఏ క్రైస్తవుడు "అపవిత్రత" అను పదము నేటి అంటువ్యాధిని స్పష్టంగా ఖండిస్తుంది అని బహుశా తిరస్కరించకూడదు.

సినిమా, టెలివిజన్ తెర, కంప్యూటర్ మానిటర్ లేదా ముద్రిత పేజీల ద్వారా ప్రదర్శించబడుతున్న చిత్రాలు, ఈ అశ్లీలత మనస్సును కలుషితం చేస్తుంది, అక్రమ చర్యలను చేయమని ప్రజలను ప్రేరేపిస్తుంది మరియు వివాహ పక్కకు పరిమితం చేయబడిన మనిషి యొక్క సహజమైన, దేవుడిచ్చిన ప్రతిస్పందనలకు గొప్ప హాని కలిగిస్తుంది.

## విగ్రహారాధన (5:20)

ఈ అధునాతనమైన, ఆధునిక ప్రపంచములో నివసిస్తున్న చాలామంది గ్రీకో-రోమన్ కాలం యొక్క అన్యమత విగ్రహారాధనను ప్రాచీనమైనదిగాను మరియు పిల్లల ఆటగాను చూస్తారు. అయితే, మన కాలంలో విగ్రహాలను ఎదుర్కొని శోధించబడతామా? మన ప్రస్తుత పరిస్థితులలో ఉన్న పురాతన విగ్రహారాధనకు పోల్చదగిన దృగ్విషయం ఏమైనా ఉందా?

"కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనుడి," అని పౌలు ఎఫెసీ సహోదరులకు ఉపదేశించెను (ఎఫెసీ. 5:1) మరియు అప్పుడు దిగ్భ్రాంతికి గురిచేసే ప్రతుకూలమైనవాటిని చెప్పెను:

> మీలో జారత్వమే గాని, యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమే గాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది; . . . వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, *విగ్రహారాధికుడైయున్న* లోభియైనను క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును (ఎఫెసీ. 5:3-5; ఉద్ఘాటన జోడించబడినది).

అదేవిధంగా, ఆత్మీయ మరణం మరియు క్రీస్తుతో పునరుత్థానం ద్వారా వారు వెళ్లిన దానినిగూర్చి పౌలు కొలస్సయులకు వ్రాసాడు. పరిశుద్ధత వారిలో కొనసాగేలా ఆయన వారిని ప్రోత్సహించాడు. శరీరంలో ఇంకను పాపమునకు సంబంధించిన వాటిని చంపివేయుట ద్వారా వారు దీనిని చేయవలెను: "కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను . . . విగ్రహారాధనయైన *ధనాపేక్షను* చంపివేయుడి" (కొలస్సీ. 3:5; NKJV; ఉద్ఘాటన జోడించబడినది).

ధనాపేక్ష అనునది నిజంగా ప్రజలను, క్రైస్తవులను కూడా, పరలోకము నుండి వేరుచేసేంత చెడ్డదా? "ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను,

అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును" (1 తిమోతి 6:9). సంపద దేవుడిచ్చిన ఆశీర్వాదముగా ఆనందించబడాలి, స్వాభావికమైన ప్రలోభాలు గర్వించదగినవి మరియు దేవునిపై కాకుండా సంపదను నమ్ముతాయి (1 తిమోతి 6:17). ఈ సందర్భములో ధనాపేక్ష విగ్రహారాధనతో సమానము చేయబడినది. మన ఆప్యాయతలో లేదా భక్తిలో ఏదైనా దేవుని స్థలమును ఆక్రమిస్తే, లేదా దేనినైనను మన నమ్మకమునకు ఆధారముగా ఉండుటకు మనం అనుమతిస్తే, అది మనకు విగ్రహము అయిపోతుంది.

శిష్యునిగా అగుటకు ఇష్టపడి ఆయన దగ్గరకొచ్చిన ఒక ధనము కలిగిన యౌవనస్తునితో ఉన్న యేసు యొక్క మాటలు చాలా కఠినముగా కనబడుతున్నవి: "నీకు ఒకటి కొదువగానున్నది; నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించుము అని చెప్పెను" (మార్కు 10:21). దాని కింది వచనం విషాద ఫలితమును చూపిస్తుంది: "అతడు మిగుల ఆస్తిగలవాడు, గనుక ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని, దుఃఖపడుచు వెళ్లిపోయెను" (మార్కు 10:22). ఈ మంచి ఉద్దేశము కలిగిన వ్యక్తికి ప్రభువు ఎందుకు మహా అడ్డంకిని పెట్టెను?

"అతనిని ప్రేమించిన" యేసు (మార్కు 10:21), వానిలో ముందుగానే ఉన్న అడ్డంకిని చూచెను. సంపదతో ఆ యౌవనస్తునికి ఉన్న గట్టి బంధమును గూర్చి ఆయనకు తెలుసు. నిస్సందేహముగా, ఆ మనిషి నిజాయితీ మరియు నిష్కపటమైనవాడు. అతను ప్రభువుని ఎదుర్కొనక ముందు, అతడు ఒక విగ్రహారాధికుడనే వస్తవమును గూర్చి ఎటువంటి సూచన లేదు. అయినప్పటికీ, తన ధనములో అతనికి నమ్మకం ఉంది, మరియు ఈ బాధాకరమైన ఆవిష్కరణ తనకు చాలా ఎక్కువ. కొండ మీద ప్రసంగంలో యేసు ఇలా చెప్పెను, "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24).

ఈ తాకే మాటల యొక్క కాంతిలో మనలను మనం పరిశీలించుకోవాలి. తన స్వంత జీవితం కన్నా ఎక్కువ యేసు మనలను ప్రేమించినప్పటికీ, ఈ ప్రపంచముతో మరియు దేవునితో ఉన్న మన సంబంధాలను గూర్చిన అతి ముఖ్యమైన సత్యమును గూర్చి ఆయన రాజీపడలేదు. విగ్రహారాధన అనునది దేవునికి మరియు మానవునికి మధ్యనున్న అడ్డంకి. సంపదులు ఒక వ్యక్తి యొక్క యజమానియై, మరియు వాడు వాటికి దాసుడైనప్పుడు, అతడు ఎన్నటికీ దేవుని దాసునిగా నుండనేరడు.

ఈ కథ యొక్క సానుకూల పైపు కూడా ఉంది. అందుకు శిష్యులు అత్యధికముగా ఆశ్చర్యపడి - "అట్లయితే ఎవడు రక్షణ పొందగలడు?" అని అడిగిరి (మార్కు 10:26). ఆయన ఇలా "స్పందించెను, ఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి అసాధ్యము కాదు; దేవునికి సమస్తమును సాధ్యమే" (మార్కు 10:27). అందువలన, నిరీక్షణ అందరికి విస్తరించబడింది.

క్రొత్త నిబంధనలో పౌలుచే వ్రాయబడిన విగ్రహారాధనను గూర్చిన రెండు వాక్యభాగాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి:

> అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు; వీరినిగూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము, వారి కడుపే వారి దేవుడు, వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైన వాటియందే మనస్సునుంచుచున్నారు (ఫిలిప్పీ. 3:18, 19; NKJV).

> సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు; వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకములవలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు (రోమా. 16:17, 18; NKJV).

ఈ వాక్యభాగాలలో చెప్పబడిన ప్రజలు నిస్సందేహముగా సంఘములో ప్రభావము చూపుతారు; అయినను పౌలు వారిని విగ్రహారాధికులుగా పరిగణించెను. క్రీస్తు పనికి బదులు వారి లక్ష్యము భూసంబంధమైన లాభము. వారియొక్క శరీరక ఆకలిని ("వారి కడుపు") తృప్తిపరచుకోవాలనునది వారి కోరిక. 2 తిమోతి 3:4లో ఉపయోగించిన భాషను వాడితే, వారు "దేవుని కంటే సుఖానుభవమునెక్కువగా ప్రేమించుదురు." దేవునికి మాత్రమే చెందవలసిన స్థానమును సుఖానుభవములు ఆక్రమించేలా వారు అనుమతిస్తున్నారు.

ఒక దేశం తన సొంత శక్తిని నమ్ముతూ, దేవుని కాపుదలను మరచినట్లైతే అది విగ్రహారాధనను కలిగియుంది. విగ్రహారాధన అనునది భూతకాలమునకు సంబంధించిన విషయమని మనం ఎప్పుడు అనుకోకూడదు. నేడు సాతాను చురుకుగా ఉన్నట్లుగానే, పురాతన విరోధి మనలను ఎదుర్కొనుటకు విగ్రహాల యొక్క రూపాలను సులభంగా మార్చాడు. అవి విగ్రహాలుగా కనబడకపోవచ్చు, కానీ అవి విగ్రహాలే. నేడు సాతాను వలెనే విగ్రహారాధన కూడా తొలగించబడలేదు.

## శత్రుత్వం యొక్క శోధన (5:20)

"వ్యతిరేకత" అను పదము "వ్యతిరేక భావనను సూచిస్తుంది." కొన్నిసార్లు కొందరి పట్లనున్న అలాంటి ప్రతికూల వైఖరి వివరణను వివరించవచ్చు. ప్రశ్నలో మనం ఒక వ్యక్తిని ఇష్టపడము మరియు ఆ భావనను మనము మార్చలేమని నమ్ముతాము. వ్యక్తిగత సంబంధాలవైపునున్న మానవ ధోరణిని మన ప్రభువు అర్థముచేసికొనెను. ఉదాహరణకు, మేరి, మార్తా మరియు లాజరుతో ఆయన ప్రత్యేక సంబంధము కలిగియుండెను (యోహాను 11:3, 5). ఇంకా, "తాను ప్రేమించిన శిష్యుడైన" యోహానుతో అయన దగ్గర సంబంధం కలిగియుండెను (యోహాను 19:26; 20:2

చూడండి). ప్రతి ఒక్కరి పట్ల యేసు ఎప్పుడు ఉదార ప్రేమను *agapē* చూపెను అని మనకు తెలుసు; కానీ ప్రత్యేకముగా ఆయనకు కొందరు ప్రియమైనవారిగా ఉన్నందున వారికి మానసికంగా ఆకర్షింపబడి, ఆయన స్నేహం యొక్క ప్రేమను అనుభవించినందున, ఆయనకు కూడా ఇతరులతో వ్యతిరేకత ఉందని గమనించవచ్చు. అన్నింటి తరువాత, “సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను, ఆయన పాపమూ లేనివాడుగా ఉండెను” (హెబ్రీ. 4:15), అని మనం జ్ఞాపకము చేసికొనవలెను.

ఒక శోధనకు అప్పగింపబడి, అది మనలను పట్టించుకుంటున్నప్పటికి, పాపము చేయకూడదు. మన తోటి మానవుని పట్ల జాగ్రత్త వహించుట అనునది మన ప్రభువు నుండి మనం నేర్చుకోవలసిన అవసరమున్నది. మనం ఇష్టపడినా, లేకపోయినా (ἀγαπάω, *agapaō*), వలె మనం ప్రేమించవలెనని ఆజ్ఞాపించబడినాము. ఖచ్చితముగా మనము ప్రేమించుట నేర్చుకోవాలి - ఇతరుల ప్రయోజనార్థం చేయడంలో మనం చేయగలిగినంత చేయాలి - అనాలోచిత భావాలూ పగ, ద్వేషంగా మారకుండా ఉండులాగున కూడా మనం చూసుకోవాలి - “తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నారాహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు” అని యోహాను హెచ్చరించెను (1 యోహాను 3:15). ప్రియమైన శిష్యుడు ఇంకా ఇలా చెప్పెను,

> ఎవడైనను-నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేశించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయనవలన పొందియున్నాము (1 యోహాను 4:20, 21).

## పరిచారకుని నాయకత్వం ద్వారా వివాదమును అధిగమించుట (5:20)

ముఖ్యంగా సేవకులు, పెద్దలు మరియు పరిచారకుల కొరకు రూపకల్పన చేసిన ఒక సమావేశంలో, ఈ ప్రశ్న వేయబడింది: “ఇరవై ఒకటవ శతాబ్దంలో పరిష్కారం కావాల్సిన నాయకత్వ నమూనాలకు సంబంధించి ప్రముఖ సమస్యగా మనము దేనిని చూస్తాము?” అత్యంత అద్భుతమైన సమాధానాల్లో ఒకటి, అదే విధంగా కనుగొనబడిన సాధారణ ఒప్పందం ఏమనగా, “సంఘ నాయకుల భాగంగా స్వీయ-ధృవీకరణను అభ్యసించుట.” ప్రభువు కోరేదానికి మరియు ఆయన చూపిన మాదిరికి అటువంటి వైఖరి చాలా విరుద్ధమైనది. యేసు “పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెను” (మత్తయి 20:28). ఈ ప్రకటన జెబెదయి యొక్క మితిమీరిన ప్రతిష్టాత్మకము కలిగిన కుమారులకు చేయబడింది, వారు చర్చిలో ఉన్న సమస్యను ఉదహరించారు. (3 యోహాను 9, 10లో ఉన్న దియొత్రెఫే యొక్క సందర్భము కూడా చూడండి.)

ఒకసారి ఒక పెద్ద సంఘముతో ఇలా చెప్పెను, “సంఘము చీలిపోవుటలో ఒక కారణమేమనగా పెద్దల అధికారమునకు విధేయత చూపుటకు తిరస్కరించే సభ్యులు.”

అతని అర్థం పూర్తిగా అర్థమయ్యేలా ఉంది, కానీ అలాంటి ప్రకటన మరొక సమస్యను సూచిస్తుంది. “అధికారము” (ἐξουσία, *exousia*), అను పదము నిజానికి అపొస్తలులకు ఉపయోగించబడింది, పెద్దల మరియు సువార్తికులకు సంబంధించి క్రొత్త నిబంధనలో ఎప్పుడూ కనబడలేదు.[136] ఎందుకు? బహుశా మత్తయి 20:25, 26లో ఇచ్చిన కారణము కొరకు కావచ్చు, అక్కడ యేసు శిష్యులతో ఇలా చెప్పెను, “అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురు, వారిలో గొప్పవారు వారిమీద అధికారము. మీలో ఆలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను.” నాయకత్వ మాదిరికి విరుద్ధమైన అన్యజనుల మాదిరిని యేసు ఆయన శిష్యులకు ఇచ్చెను (1 పేతురు 5:1-4 చూడండి).

దేవుని సువార్తను ప్రకటించు ఎవరైనా అధికారముతో ప్రకటింపవలెను. అయితే, తన స్వంత అధికారముతో కాదు, కానీ దేవుని అధికారముతోనే. సేవకుల నాయకత్వం యొక్క మాదిరిని గ్రహించుటలో విఫలమైన బోధకుల/లేదా పెద్దల యొక్క అహంకారము కలిగిన ప్రవర్తన వలన అనేక సంఘ సఘర్షణలు సంభవించాయి. సర్వ అధికారము ప్రభువైన యేసుకు ఇయ్యబడెను (మత్తయి 28:18-20), ఆయన తన అపొస్తలులకు మాత్రమే బహిర్గతము చేసిన ప్రకటనను పూర్తి చేయుటకు మరియు సర్వలోకమంత వెళ్లి ప్రకటించుటకు ఆయన దానిని వారికి ఇచ్చెను.[137] వారు పాలకుల మరియు అధిపతులు వలె, తమ పరిచర్యను అపొస్తలలు అహంకారంతో నిర్వహించలేదు. బదులుగా, వారు తమ యజమానైన, పరిచారము చేయుటకు మరియు ప్రపంచ రక్షణ కొరకు తన ప్రాణమునిచ్చుటకు వచ్చిన, యేసు యొక్క సాధువైన, విధేయత కలిగిన ఆత్మను కలిగియున్నారు.

## ఐక్యతను ప్రోత్సహించుట (5:20)

ఐక్యత అనునది మన దేవుని హృదయానికి ప్రాముఖ్యమైన విషయం. యోహాను 17లో, ఆయన పన్నెండు మంది ఐక్యత కొరకు మరియు తరువాత వారి సందేశము ద్వారా ఆయనను నమ్మేవారి ఐక్యత కొరకు ప్రార్థించాడు. అంతేకాక, యేసు ప్రజలను ఒక రక్షణ సమాజముగా ఏకముచేయుట అను ప్రధాన ఉద్దేశముతో భూమ్మీదకు వచ్చాడు. పౌలు వివరణ,

> ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభాయులను ఏకముచేసెను. ఇట్లు సందిచేయుచు, ఈ ఇద్దరినీ తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధాన కారకుడై యున్నాడు (ఎఫెసీ. 2:14-16).

ఈ సాఫల్యమ ఆయన సిలువపై వేదన అనుభవించినప్పుడు కార్చిన తన జీవ రక్తము కంటే తక్కువ మూల్యం ఏమీకాదు. ఆ భయానక సంఘటనలో, ఆయన మొత్తం

మానవాళి యొక్క పాపాల సారాంశముగా మారాడు (2 కొరింథీ. 5:21). దేవుని యొక్క హృదయంలో ఉన్న దానిని ఆయన ఇంకా ఎంత స్పష్టంగా వ్యక్తం చేయగలడు? పేతురు చివరికి గ్రహించినట్లు, "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించును" (అపొ. 10:34, 35).

అయినప్పటికీ, మన దేవునిని గూర్చి ప్రాథమిక పాఠాన్ని గ్రహించి మరియు పాటించదానికి మనకు ఇప్పటికీ ఇబ్బందిపడుతున్నాము. ప్రజలు కొన్నిసార్లు జాతి ఆధిపత్యం మరియు భావాల యొక్క జాతి వివక్షతలతో పోరాడుతున్నారు —అలాంటి స్థితిని "పెద్ద జాతి"గా పేర్కొనబడె వారితో మనల్ని అనుబంధించుకొనుటకు ఎప్పటికీ కోరుకోము. పౌలు యొక్క మాటలు అలాంటి అన్ని అంశాలను అడ్డగిస్తాయి:

> యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; *యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు.* మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు (3:26-29; ఉద్ఘాటన జోడించబడినది).

దేవుని పిల్లల మధ్య ఏకత్వమునకు భంగం కలిగించే మరియు విభేదించే ఏదైనా అపవాదికి సంబంధించినది మరియు మన మధ్యలో సహించరానిది. పాక్షికత, లేదా "వ్యక్తుల గౌరవం," దేవుని హృదయానికి పూర్తిగా అసంభందమైనది. సంఘర్షణలు శాంతిని చెదరగొట్టినప్పుడు, సంఘము సమాజముగా కలసి వాటిని ఎదుర్కొనాలి. కొన్ని వైఖరులు సంఘ శాంతికి అంతరాయం కలిగించినప్పుడు, సంబంధాలు విచ్ఛిన్నమైపోయిన తరువాత వారు తిరిగి రాజీపడుటకు ఇష్టపాడనప్పుడు, అవమానకరమైన ప్రవర్తన సంబవించినప్పుడు అది దేవుని పేరుకు మరియు ఆయన కుమారుడు, యేసుక్రీస్తు పేరు ప్రతిష్టను దిగజార్చినప్పుడు - ఇలాంటి పరిస్థితులపట్ల శ్రద్ధ వహించాలి.

కొరింథులో, అది "ఒకడు తన తండ్రి భార్యను కలిగియుండుట, అను అనైతికత అన్యజనులలో సహితము ఉనికిలో లేనిది" (1 కొరింథీ. 5:1). అన్యజనుల న్యాయస్థానాలలో వారి కేసులు విచారించుకొనుచు సహోదరులు ఒకని మీద ఒకడు వ్యాజ్యెమాడుచున్నాడు (1 కొరింథీ. 6:6). మొదటి విషయములో, పౌలు "ఆ దుర్మార్గుని మీలోనుండి వెలివేయుడి" అని సహోదరులకు ఆజ్ఞాపించెను (1 కొరింథీ. 5:13). రెండవదానిలో, ఆయన అన్నాడు, "మీకు చేయబడిన తప్పును దిగమింగుకొని ఎందుకు ఉండలేరు? యేసు శరీరమును చీల్చు మీ అనైక్యతను బహిరంగంగా చూపించి మీరు ఇప్పటికే ఘనమైన క్రీస్తు నామమును అవమానపరచారు?" (1 కొరింథీ. 6:7 చూడండి.)

కొన్ని తేడాలు తప్పనిసరిగా నివారించలేమని పౌలుకు పూర్తిగా తెలుసు. వీటితోపాటూ, దేవుని ఉద్దేశాన్ని సేవిస్తూ, నిజమైన శిష్యులు ఎవరో స్పష్టం చేయాలని

అతడు సూచించాడు (1 కొరింథీ. 11:18, 19). ఏదేమైనప్పటికీ, సంఘ సభ్యులలో ఒకరు క్రీస్తు శరీరానికి అలాంటి హాని కలిగిస్తే, ఆ వ్యక్తి యొక్క ప్రవర్తన చాలా నిందింపదగినది అందుకు అతని పాపము వ్యక్తపరచబడుతుంది. అంతేకాక, శరీరంలో సహవాసం నుండి మినహాయించి అతనిని శిక్షించాలి (1 కొరింథీ. 5:11; 2 కొరింథీ. 2:6). శరీరంలో విభేదాలకు కారణమౌతున్న వారిని గూర్చి పౌలు రోమా. 16:17లో చెప్పుచున్నది సరిగ్గా అదే.

"మీరు నేర్చుకున్న బోధకు వ్యతిరేకముగా" ఉన్న వాటికి మినహా (రోమా. 16:17), పౌలు కారణా(లు) గురించి లేదా వీటి ద్వారా ఒక వ్యక్తి కలిగించే "విభేదాలు" మరియు "అవరోధాల" (తొట్రుపాటు సందర్భాలు)ను గూర్చి విశదీకరించలేదు. అలాంటి చర్యలు అన్నీ క్రైస్తవుడు నివారించవలసిన "శరీర కార్యములు" (గలతీ. 5:19-21). అవి ఆత్మలో నడచుటకు అతి వైరుధ్యమైనవి. దేవుని యొక్క సంఘము, దానిలో పౌరసత్వం పొందుకొనిన క్రైస్తవుడు (ఫిలిప్పీ. 3:20), - వారు ఇప్పుడు నివసిస్తున్న ఈ దుష్ట లోకంలో కూడా - "దేవుని రాజ్యపు" ఆ ఉన్నత, ఆధ్యాత్మిక మండల పౌరులుగా (గలతీ. 5:21) తమను తాము అదుపులో ఉంచుకొనుటకు పిలువబడిన దేవుని పిల్లల కావాలనీ. వారు "పవిత్రులు" లేదా "పరిశుద్ధులు"గా జీవించాలి; దీని కొరకే వారు ఉన్నారు. సంఘము, ఒక ప్రాంతములోని ఒక సమాజము లేదా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సంఘముల సముదాయం గురించి మాట్లాడినా, అది క్రీస్తు యొక్క శరీరం, దేవుని శాశ్వత రాజ్యపు భూసంబంధమైన అభివ్యక్తి. ఇది దాని యొక్క సభ్యుల యొక్క పరిశుద్ధ జీవితాల ద్వారా స్పష్టం చేయాలన్నదే దేవుని యొక్క లక్ష్యం, కాబట్టి పాపపు లోకము సహాయము చేయలేదు కానీ వ్యత్యాసమును చూడగలదు. మనము అందకారములో వెలుగువలె ప్రకాశించాలి - క్రీస్తు జీవన సౌందర్యాన్ని ప్రకాశింపజేయు ఒక వెలుగుగానే కాకుండా, లోకములోని దుష్టత్వం, క్రూరత్వం, మరియు అవినీతిని బహిర్గతంచేయు వెలుగుగా ఉండాలి (మత్తయి 5:14-16; 2 కొరింథీ. 4:6; ఎఫెసీ. 5:8-11).

యోహాను 17:21లో యేసు ప్రార్థించిన ఏకత్వాన్ని జీవించడానికి మనం ధృఢంగా ప్రయత్నించాలి: "నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని . . ." ఈ ప్రార్థన యొక్క ముఖ్య అంశం ఆయాన యొక్క శిష్యులు, ఈ మిగిలిన లోక-యుగాలు యొక్క శతాబ్దాలు, యేసు తన తండ్రితో కలిగిన అదే విధమైన ఐక్యతతో సమానముగా సంపూర్ణం చెయ్యాలి. క్రీస్తు రక్షణ సువార్తతో ఇతరులను చేరుకొనే మన విజయం అనునది ఆ ఐక్యత మీద ఆధారపడి ఉంటుంది.

యేసు యొక్క ప్రార్థన ద్వారా దుష్టత్వము మరియు విధ్వంసక విభజన ఎంతో మనం గ్రహించుటకు కారకమవ్వాలి. "ప్రతి సంఘములో ఒక సమస్యతెచ్చే ఒక వ్యక్తి ఉన్నాడు," అని ఎవరైనా చెప్తారు. పౌలు అటువంటివి పాలుపంచుకొనలేదు. దీనికి విరుద్ధంగా అతడు, వాస్తావానికి, "శుభ్రమైన గృహమా! క్యాన్సర్ విస్తరించి మరియు మీరు సభ్యులై యున్న ఆధ్యాత్మిక శరీరమును ప్రభావితంచేసి మరియు లోకములో దాని దైవిక ప్రయోజనాన్ని కించపరచకముందే అలాంటి వ్యక్తిని వదిలించుకొనుడి." మన

దేవుని ఆధ్యాత్మిక శరీరములో భేదాభిప్రాయమును సహించుట సాధ్యంకాదు. ఇది నశించిన మరియు నిరాశతోఉన్న ఈ అందకారసంబంధ లోకములో ఆయన మహిమను చూపుటకు రూపకల్పన చేయబడిన పరలోక మండలమ యొక్క సూక్ష్మదర్శిని.

## మద్యపానతో వ్యవహరించుట (5:21)

మద్యపానము అలవాటు మరియు మద్యపాన వ్యసనం అనునవి శారీరక మరియు మానసికపరమైన అంశాలతో ముడిపడి ఉన్నాయి. తాగుబోతు యొక్క బాహ్య ప్రవర్తన చూసి చాలామంది దానిని హాస్యాస్పదంగా భావిస్తారు. అయితే, ఆ విధంగా తన్నుతాను నియంత్రించుకొనే అవస్థను కోల్పోయే వ్యక్తి యొక్క ప్రవర్తన హాస్యాస్పదం ఎమీ కాదు. సామెతలు 23:29-35 (NIV)లో సొలొమోను చెప్పిన విషయం గురించి కొందరు సంతోషించారు:

> ఎవరికి శ్రమ? ఎవరికి దుఃఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువు లేని గాయములు? ఎవరికి మందదృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుచ్చువారికే గదా కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడగను గిన్నెలో తళతళలాడుచుండగను త్రాగుటకు రుచిగానుండగను దానిపైపు చూడకుము. పిమ్మట అది సర్పమువలె కరచును కట్లపాము వలె కాటు వేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు నీవు నది సముద్రమున పండుకొనినవానివలె నుందువు ఓడకొయ్య చివరను పండుకొనినవానివలె నుందువు. నన్ను కొట్టినను నాకు నొప్పికలుగలేదు నామీద దెబ్బలు పడినను నాకు తెలియలేదు నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దాని వెదకుదును అని నీవనుకొందువు.

ఈ వచనములను చదివి మరియు వాటి క్రింద ఉన్న విషాదాన్ని చూడని వ్యక్తి బహుశా మద్యపాన వ్యసనానికి గురైన తన ప్రియమైన వ్యక్తి కొరకు విచారించి ఉండడు. అలాంటి వ్యక్తి దాదాపుగా ఒక దయ్యముచే పట్టబడినట్లే; అతడు తన శరీరమును విషపూరితం చేసుకొని తన సాధారణ రసాయన సంతులనమును దారితప్పినట్లు చేసుకున్నాడు. అతడు ఈ పదార్థమునకు శారీరకముగా మరియు మానసికముగా చిక్కుకొనిపోయాడు. బహుశా అతడు కొద్ది సమయం ఉత్సాహం కొరకు కేవలం ఒక ప్రయోగముగా ఎంచుకొని ఉండవచ్చు, కానీ ఇప్పుడు అతడు దానికి పూర్తిగా బానిస అయిపోయాడు. ఆ ఎంపిక యొక్క ప్రభావమును గురించి సొలొమోను వివరణాత్మక వర్ణన ఎంత అద్భుతమైన చిత్రం! అతడు శారీరక కష్టాలు, సామాజిక దుర్బలత్వం మరియు రాజీపడే భౌతిక రూపాన్ని చూపించాడు.అదనంగా, అతడు విలువైన సమయం, స్పష్టమైన దృష్టి, సమతుల్యత మరియు నొప్పికి ఒక సహజమైన ప్రతిస్పందన (భౌతికంగా ఏదో తప్పు జరుగుతుంది మరియు తక్షణమే శ్రద్ధ అవసరం అను దేవుడు ఇచ్చిన సంకేతం) గురించి మాట్లాడాడు. అప్పుడు దుర్మార్గపు వ్యసనం యొక్క దుఃఖం వస్తుంది: మరోసారి తాగడం ద్వారా మాత్రమే "సహాయము" పొందుకోలేని మరియు అధిగమించలేని శ్రమ.

ఒక మధ్యపాని కొరకు ప్రేమ మరియు అవగాహన కాపాడుటకు మనం కృషి చేస్తుండగా, లేఖనము యొక్క బోధనలను మార్చడానికి లేదా తప్పుదోవ పట్టించడానికి పరిస్థితి మనలను ప్రేరేపించుటకు అనుమతించకూడదు. ఇక్కడ మనం త్రాగుడు గూర్చి చర్చించిన సందర్భం వద్దకు తిరిగి రావాలి: పౌలు వాటిని "శరీర క్రియలు" అని పిలిచాడు (5:19-21). మధ్యపానమునకు అలవాటుపడిన కుటుంబ సభ్యుడు లేదా స్నేహితున్ని ప్రేమించ వలసిన అవసరం ఉన్నప్పటికీ, పౌలు యొక్క హెచ్చరికను ఉపేక్షించకూడదు. అతడు ఈ దుర్గుణాల జాబితాను ముగిస్తూ, "ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు" అని చెప్పెను (5:21).

అంతిమ తీర్పు, వాస్తవానికి, దేవునికి మరియు లోకమునకు తీర్పు తీర్చే తుది పనిని అప్పగించిన ఆయన క్రీస్తుకు చెందుతుంది.[138] ఇంకా, ఈ మాటలు (5:19-21) దేవుని ద్వారా "ఒక ప్రసంగీకునిగా మరియు ఒక అపొస్తలునిగా ఒక భోదకునిగా నియమించబడిన" వాని యొక్క ప్రేరేపిత కలము ద్వారా మనకు వచ్చాయి (2 తిమోతి 1:11). "దేవునితో సమాధానపడమని" (2 కొరింథీ. 5:20; ఎఫేసి. 6:20 చూడండి) మానవాళికి పిలుపునివ్వడం ద్వారా, పౌలు క్రీస్తు రాయబారి పాత్రలో పనిచేసాడు. దేవుడు తన ద్వారా మాట్లాడినందున, మనము తన మాటల అర్థాన్ని మార్చుటకు ఎవ్వరూ ప్రలోభపడకూడదు.

ఏదేమైనా మనం ఒక మధ్యపానమునకు అలవాటుపడ్డ కుటుంబ సభ్యుణ్ణి లేదా స్నేహితున్ని మనం ప్రేమిస్తాం, త్రాగుడు అనునది శరీరము యొక్క పని, ఒకనిని పరలోకము నుండి వేరుచేయు పాపము! మనము ఎవరినీ ఖండించము, అది దేవుని కోరిక కూడా కాదు (2 పేతురు 3:9). అయినప్పటికీ, మధ్యపాని, ఇక్కడ జాబితాలో ఉన్న దుర్మార్గాలను అనుసరించే ప్రతి ఒకారిలాగా, తన సొంత పాపమునకు తానే బాధ్యుడు. అతడు దేవునితో సమాధానపరచబడాలి. తరచుగా, తల్లిదండ్రులు, ప్రియమైన వారు దేవుని చిత్తానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుట చూచినప్పుడు, వారియొక్క వేదాంతమును మార్చుకొంటారు ఎందుకంటే వారి పిల్లలను మత భ్రష్టులుగా శాశ్వతమైన ఖండన అను ప్రమాదములో ద్రుష్టించలేరు. మత్తయి 10:37లో దేవుడు ఈ విషయం గురించి తెలుపుతూ: "తండ్రినైనను తల్లినైనను నా కంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు" అని చెప్పెను. క్రైస్తవుని ప్రేమ ప్రాధాన్యతలలో దేవుడు రెండవ స్థానమును ఎన్నడు అంగీకరించడు. నశిస్తున్న ప్రియమైన ఒకని మనం ఎంత ప్రేమించినా, దేవుని కన్నా ఎక్కువగా అతని ప్రేమించకూడదు. దేవుడు స్వయంగా వాక్యములో బయలుపరచిన దానికి రాజీపడకుండా లేదా మార్చకుండా - అతని కాపాడుకోవడానికి మరియు దక్కించుకొనుటకు మన శక్తితో చేయగలిగే అన్నింటిని చేయాలి. ఈ సందేశాన్నిబట్టి, చివరి దినాన్న క్రీస్తు అంతిమ తీర్పును ప్రకటిస్తాడని మనం గుర్తించాలి (యోహాను 12:48).

## విలాసం అను పాపము (5:21)

నేడు చాలా తక్కువ మంది Dionysusను మహిమపరచుటకు మద్యము సేవించి అల్లరిచేయు గుంపులో పాలుపంచుకోనప్పటికీ, చాలా మంది నేడు "విలాసం" (*kōmos*) అను పాపము చేయువారిగా ఉన్నారు. కొన్నిసార్లు ఉత్సాహభరితమైన క్రీడా సంఘటనలో ప్రజలు తమా నియంత్రణలో విపరీతమైన కొరతను ప్రదర్శిస్తారు. అంతర్జాతీయ సాకర్ ఆట నుండి ఒక యువకుడు నియంత్రణలేని మరియు క్రమ రహితమైన ప్రవర్తన కారణాన తన పళ్లు పోగొట్టుకొని మరియు నల్లబడ్డ కళ్లతో తిరిగివచ్చాడు. కొందరు రాత్రంతా జైలులో గడుపవలసి వస్తుంది. ఆటల అభిమానులు, ఉత్సాహం లేదా కోపంతో వారు బల్లచక్రాల నుండి పరుగెత్తి వాస్తవానికి ప్రజల చావుకు కారణమయ్యారు అనే విషయాన్ని వార్తాపత్రికలు నివేదించాయి.

ప్రతిఒక్కరూ అల్లరి, అదుపులేని ప్రవర్తన కలిగి ఉంటారు. కొన్ని సంవత్సరాల క్రితం, ఒక కళాశాల ఫుట్ బాల్ ఆట సమయంలో, తన ప్రత్యర్థులను దెబ్బతీయడం తెలిసిన ఒక ఆటగాడు ఇతర జట్టులో కీలక ఆటగాన్ని తీవ్రంగా గాయపరిచాడు. ఒక క్రైస్తవుడు ఈ కఠినమైన సంఘటనకు ప్రతి స్పందిస్తూ, "అతనిని చంపే! అతనిని చంపే!" అని అరిచాడు, ఈ అజాగ్రత్త పదాలతో, అతడు ఈ చెడుపనిలో బాధితునికి కలిగిన గాయమును బట్టి తెలియకుండానే అతడు సంబరపడుతున్నాడు.

సందర్భం ఏదైనా కావచ్చు, గుంపు మనస్తత్వం నుండి వచ్చు శక్తి మరియు సంభావ్య హానిని గూర్చి మనకందరికీ తెలుసు (అపొ. 19:28-34 చూడండి). ఆత్మ-నియంత్రణ మరియు నిగ్రహము అనేవి ఆధ్యాత్మిక ధర్మములు; వాటిని కోల్పోవుట, మన ప్రసంగంలో కూడా, అవి ఇతరులను బాధపెట్టే సామర్థ్యం కలిగి ఉంటాయి.

ఈ సందర్భంలో, ఈ క్రైస్తవునిపట్ల అదే విధముగా గాయమును చూసి అతనితో సంబరము జరుపుకున్న వారిపట్ల కొంతమంది వినినవారు గౌరవం కోల్పోయారు. నేను తన ఉద్రేకపూరిత ప్రవర్తనను గురించి అతని మీద అరవటం ఆ పరిస్థితికి నా ప్రతిచర్య కూడా తక్కువ ఆధ్యాత్మికతను కలిగి ఉందని నేను ఒప్పుకోవాలి. అతని ప్రవర్తనలో "విలాసము" (*kōmos*) అను స్వభావము లేదా?

## రాజ్యము నుండి బహిష్కరించబడుటను గూర్చిన హెచ్చరికలు (5:21)

పౌలు గలతీయలోని శరీరకార్యములను పాటిస్తున్న క్రైస్తవులను ముందుగానే హెచ్చరించాడు (ఆత్మ యొక్క నిర్దేశాలను పాటించుటకు బదులుగా) "దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు" (5:21). ఆయనను ప్రేమించి ఆయనకు విధేయత చూపిన వారికి దేవుడు సిద్ధపరచిన శాశ్వత స్వాస్థ్యము నుండి ఈ అవిధేయులు తప్పిపోతారు.

ఈ సూత్రం పాతనిబంధనలలోని ఇశ్రాయేలుకు ఉదాహరణగా వివరించవచ్చు. ప్రజలు ఐగుప్తు బానిసత్వపు కాడిక్రింద మూయబడ్డారు, కానీ దేవుడు వారి అణచివేత నుండి వారిని అద్భుతముగా విడిపించాడు. ఆయన వారికి అద్భుతమైన వారి స్వస్థలాన్ని వాగ్దానం చేసాడు - కనాను దేశము, "పాలు తేనెలు ప్రవహించు" ఒక దేశము

(నిర్గమ. 3:8). దాస్యములో, బానిసలుగా జన్మించిన ప్రజలకు, శతాబ్దాలుగా కఠినమైన అధికారుల క్రింద ఉన్నవారికి, వారి శ్రమలు మరియు భద్రత కొరకు దేవుని రెక్కలనీడలో విశ్రాంతి కొరకు విశ్వాసంతో నిరీక్షిస్తున్న వారికి, ఇంతకంటే మరింత విలువైన వాగ్దానం ఏముంటుంది?

ఆ విశ్రాంతి వాగ్దానం పొందుకొనే మార్గమధ్యలో ఏం జరిగింది? ఇశ్రాయేలీయులు తిరుగుబాటు, ఫిర్యాదు చేయడం, సణిగేందుకు నిరంతరం విరుచుకుపడ్డారు. వారు వారి అపనమ్మకం మరియు తిరుగుబాటు ద్వారా దేవుని రెచ్చగొట్టారు. కీర్తనలు 95:10, 11 యొక్క భాషను తీసుకొని, దేవుడు ఇశ్రాయేలీయులతో తన సహనం ముగింపుకు చేరుకున్నాడని హెబ్రీ రచయిత వ్రాసాడు:

> కావున నేను ఆ తరమువారి వలన విసిగి – వీరెల్లప్పుడును తమ హృదయాలోచనలలో తప్పిపోవుచున్నారు నా మార్గమును తెలిసికొనలేదు గనుక నేను కోపముతో ప్రమాణము చేసినట్టు వారు నా విశ్రాంతిలో ప్రవేశింపరని చెప్పితిని (హెబ్రీ. 3:10, 11).

దేవుని ఆత్మీయ ఇశ్రాయేలుగా, ఈ విషాదకరమైన ఉపాఖ్యానము నేడు మనకు ఏం చెబుతుంది? ఈ ప్రశ్నకు జవాబు హెబ్రీ. 3:12లో ఇవ్వబడింది: "సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసము లేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి." ఇశ్రాయేలీయుల అవిధేయతను, అవిశ్వాసాన్ని అనుకరించేలా, "పాపము వలన కలుగు భ్రమచేత కఠినపరచబడుటను" గూర్చి రచయిత మరింతగా హెచ్చరించాడు (హెబ్రీ. 3:13, 18, 19).

ఆయన తెలిపిన వాగ్దాన విశ్రాంతి అక్షరార్థముగా కనాను దేశము కాదు: "యెహోషువ వారికి విశ్రాంతి కలుగజేసినయెడల ఆ తరువాత మరియొక దినమును గూర్చి ఆయన చెప్పకపోవును" (హెబ్రీ. 4:8).[139] తిరుగుఇబాటు చేసిన ఇశ్రాయేలీయులు అందరూ అరణ్యములో నలభై సంవత్సరాల కాలంలో మరణించారు. అటుతరువాత, యెహోషువ ఇశ్రాయేలీయుల ఒక నూతన తరమును కనాను దేశములోనికి నడిపించాడు. "యెహోవా వారి పితరులతో ప్రమాణము చేసిన వాటన్నిటి ప్రకారము అన్ని దిక్కులా యందు వారికి విశ్రాంతి కలుగజేసెను" అని చెప్పబడింది (యెహోషువా 21:44). ఏదేమైనా, రచయిత ఉద్దేశములో చాలా గొప్ప, పరలోకసంబంధ విశ్రాంతిని కలిగియున్నాడు. "కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును" అని అతడు చెప్పెను (హెబ్రీ. 4:9, 10).

పౌలు తన పాఠకుల కొరకు చివరి హెచ్చరిక ఇచ్చాడు. నిజానికి, ఇది తన దినములలో ఉన్న యూదా క్రైస్తవులకు ఇవ్వబడింది, అయినా ఇది ప్రతీ తరము యొక్క విశ్వాసులందరికి వర్తిస్తుంది: "కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండా ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము" (హెబ్రీ.

4:11).

అతడు చెప్పిన అంతిమ విశ్రాంతి పరలోకములో దేవునితో పరలోకసంబంధమైన విశ్రాంతి. అన్ని తరముల యొక్క దేవుని ప్రజలు, పాపమునకు బానిసలే కానీ ఇప్పుడు విమోచింపబడ్డారు, వారి యొక్క మరణమను యొర్దానును దాటిపోగలరు, వారి భారమును ప్రక్కనపెట్టి, ఆ నిజమైన విశ్రాంతిని కనుగొందురు. దేవుడు నిజముగా ఈ అద్భుతమైన విశ్రాంతి స్థలమును మనకొరకు సిద్ధము చేసినప్పటికీ (హెబ్రీ. 11:10), మనము ఇంకా అక్కడకు చేరుకోలేదు. ఒక వృద్ధుడైన క్రైస్తవుడు ఒకసారి దీనిని సులభంగా తీసుకొనవలెను మరియు ఎక్కువ కష్టపడకూడదు అని కోరెను. ఈ సలహాకు, అతడు స్పందిస్తూ, "పరలోకం విశ్రాంతి స్థలము, భూమి పనిచేయు ప్రదేశము" అని చెప్పెను. అతడు చెప్పినది సత్యమే. మన విమోచనకు మరియు మన యొర్దాను నదిని దాటిపోవుటకు మధ్యలో గల విరామ సమయం అనునది మనము రచయత యొక్క గంభీరమైన హెచ్చరికలను లక్ష్యపెట్టడానికి ఉన్న సమయం.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక నుండి ఈ ఉదాహరణ, దాని అద్భుతమైన చిత్రణ, పౌలు గలతియలో సహోదరులతో తెలిపిన అదే సందేశముగా ఉంది. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో, ఆ చిత్రం వాగ్దాన దేశం (పరలోకపు కనాను), అయితే గలతీలో ఇది "దేవుని రాజ్యము." హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో, సమస్య విశ్వాసంలో అలసిపోవుట మరియు పడిపోవుట అను ప్రమాదము (మతభ్రష్టత్వము), గలతీలో, సమస్య ఇతర విషయాలలో కలిగి ఉంది, అవి క్రైస్తవులను తమ స్వాస్థ్యాన్ని కోల్పోయేలా చేయగల నైతిక, ధృఢమైన పాపములు.

## నాలుగు ప్రేమలు (5:22)

సామాన్య గ్రీకులో "ప్రేమ" అను పదమునకు నాలుగు పదాలు కలవు: ἀγάπη (*agapē*), φιλία (*philia*), στοργή (*storgē*), మరియు ἔρως (*erōs*). వీటిలో మూడు క్రొత్త నిబంధనలో కనపడును.[140] బైబిలులో మరియు పురాతన గ్రీకు సాహిత్యములో ఈ పదములు ఎలా ఉపయోగించబడినవి?

క్రొత్త నిబంధనలో నామవాచకంగా లేదా క్రియా రూపంగా గాని *Erōs* అను పదము ఉపయోగించబడలేదు. ఈ పదము ఆంగ్ల పదమైన "erotic" అనుదానితో సంబంధం కలిగియుంది. గ్రీకులో, అది ఉద్వేగభరితమైన ప్రేమను సూచిస్తుంది, కానీ ఎల్లప్పుడూ ఒక ఇంద్రియ అర్థముతో కాదు. ఉదాహరణకు, విడిపించబడాలనే బానిస యొక్క "మండుతున్న కోరికను" అది సూచిస్తుంది. అయినప్పటికీ, అనేక సందర్భాల్లో, ఈ పదము లైంగిక శబ్దార్థం కలిగియుంది.

పురాతన కాలం యొక్క లౌకిక గ్రీకులు, *erōs*కు సంబంధించి విస్తృతమైన పదజాలమును అభివృద్ధి చేసారు. విరుద్ధంగా, LXXలో శృంగార పదజాలం చాలా పరిమితమైనది. కొన్ని వాక్యభాగాలు ఒక వివాహేతర సంబంధం కలిగిన వానిని వర్ణించుటకు "ప్రేమికుడు" (ἐραστής, *erastēs*) అను పదమును ఉపయోగించినవి.[141] ఈ అనైతిక పదజాలము ఇశ్రాయేలు యొక్క విగ్రహారాధనను మరియు విదేశీ పొత్తులను

చూపడానికి తరచూ వాడే ఒక రూపకం. క్రొత్త నిబంధనలో *erōs* అను పదము పూర్తిగా లేకపోవుట అనునది పాశ్చాత్య సంస్కృతిలో శృంగారంపై ప్రస్తుత ప్రాధాన్యతకు నాటకీయ విరుద్ధంగా ఉన్నది. క్రొత్త నిబంధనలో ప్రేమ అను విషయం మన స్వంత దానినుండి ఎంత వ్యత్యాసమైనదో ఇది చూపుతుంది.

*Storgē*. క్రొత్త నిబంధనలో నామవాచకమైన *storgē* లేదా దాని సంబంధిత క్రియయైన στοργέω (*storgeō*) అనేవేవీ లేవు, అయితే ఒక సంబంధిత విశేషణము ఉన్నది. ఆ పదము ἄστοργος (*astorgos*), దాని అర్థము "సహజ ప్రేమ లేకపోవుట." α-అనునది ("un-" లేదా "లేకుండా" అనుదాని యొక్క అర్థమును కలుపుట) *storgē* అను తొడిమ భాగమునకు ముందు జతచేయబడినది, ఇది "కుటుంబ ప్రేమ" లేదా "రక్త సంబంధుల యొక్క ప్రేమ" తో సంబంధం కలిగియుంటుంది.[142] అందువలన, విశేషణమైన *astorgos* "ప్రేమలేకుండుట, ఒకని రక్తసంబందికి సాధారణ ప్రేమ లేకపోవుట" అను అర్థాన్ని కలిగియుంది. క్రొత్త నిబంధనలో రోమా. 1:31 మరియు 2 తిమోతి 3:3లో పౌలు యొక్క ఉప జాబితాలో *astorgos* యొక్క నిరాకరించబడిన విశేషణ రూపం ఉన్నది. రెండు వాక్యభాగాలలో NASB ఆ పదమును "ప్రేమించకపోవుట"గా అనువదించింది.

ఈ సహజమైన ప్రేమ లేకపోవుట అనుదాని గూర్చి మార్కు 7లో ప్రభువు చెప్పెను. వారి తల్లిదండ్రుల పట్ల తమ బాధ్యతను విస్మరించుట కొరకు "కొర్బాను" అను పదాన్ని పవిత్రంగా పలుకుతున్న ఆయన కాలంలో ఉన్న కొంతమందిని గూర్చి ఆయన చెప్పెను. "[వారి] పారంపర్యాచారములవలన దేవుని వాక్యమును వారు నిరర్థకము చేయుచున్నారని" యేసు చెప్పెను (మార్కు 7:11-13).

*Philia*. ఈ పదమునకు మూల పదము సహజమైన ఆంగ్ల పదాలలో కనబడుతుంది, అవేవనగా: philosophy ("జ్ఞానము పట్లనున్న ప్రేమ"), philanthropy ("మానవుని పట్లనున్న ప్రేమ"), Philadelphia ("సహోదర ప్రేమ"). ఈ పదము ఆప్యాయతనులేదా స్నేహరకమైన ప్రేమను సూచిస్తుంది. ఇది మన భావోద్వేగాలకు విజ్ఞప్తినిచ్చే ఒక రకమైన ప్రేమ. మన ప్రేమ యొక్క విషయంలో ఏదో ఆకర్షణీయమైనదిగా మనము చూస్తాము. ఆ విషయం ఒక ప్రశంసనీయమైన వ్యక్తి, ఒక అందమైన విస్టా, ఒక ఆహ్లాదకరమైన కార్యక్రమం, లేదా ఏదైనా అయ్యుండొచ్చు.

తప్పుగా ప్రేమించుట అనునది పాపం కావచ్చు. వేషధారులు "మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము" అని యేసు చెప్పెను (మత్తయి 6:5). క్రీస్తు ఇలా కూడా హెచ్చరించెను,

> తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడుకాడు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు; తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపనివాడు నాకు పాత్రుడు కాడు (మత్తయి 10:37, 38).

ఈ వాక్యభాగము ఈనాటి మన ప్రపంచముతో మాట్లాడుతుంది. చాలామందిని

ప్రియతమముగా ప్రేమించే, బహుశా మన పిల్లలను ప్రేమించే, విశ్వాసమును విడిచిపెట్టే ప్రమాద కాలంలో మరియు అబద్ధ బోధలననుసరించే కాలంలో మనం జీవిస్తున్నాం. అలాంటి సందర్భాల్లో, మన స్వంత వేదాంతశాస్త్రంని మార్చడం ద్వార వారిని సమర్థించే పరీక్షకు మనం లొంగిపోకూడదు. నిజానికి, మనం యేసును ఎక్కువగా ప్రేమించాలి.

ఒక నిజమైన స్నేహితుని (φίλος, *philos*) కలిగియుండుట అనునది గొప్ప విషయం. కలిసియుండుటకు మనం సంతోషిస్తాము; మనం మన స్నేహితులను ఇష్టపడతాము మరియు వారిచే ప్రేమింపబడుటలో ఆహ్లాదిస్తాము. *Philia* అనగా ఇదే, దానిలో ఏ తప్పు లేదు. అబ్రాహాము "దేవుని స్నేహితునిగా" పిలువబడెను (యాకోబు 2:23). ప్రత్యేక విధంలో, లాజరు, యేసు యొక్క "స్నేహితుడు" (యోహాను 11:11). "స్నేహితులకు పేరు పేరు వరుసను వందనములు చెప్పుము," అని యోహాను వ్రాసినప్పుడు (3 యోహాను 15), సంఘములో ఉన్న తన ప్రియమైన సహోదరులను గూర్చి అతడు మాట్లాడెను. పండ్రెండు మందితో మాట్లాడుతున్నప్పుడు, "నేను మీ కాజ్ఞాపించువాటిని చేసినయెడల, మీరు నా స్నేహితులై యుందురు," అని యేసు చెప్పెను (యోహాను 15:14).

మనం *phileō* లేక *agapaō* గూర్చి మాట్లాడుతున్నప్పుడు, శిష్యులు యేసును గాఢంగా ప్రేమించిరి అనుటలో మనం సందేహింపలేము. యోహాను 21:15-17లో పేతురు మరియు యేసు మధ్య చిరస్మరణీయమైన మార్పిడిలో ఈ క్రియలు రెండు ఉపయోగించబడినాయి. ఆ సందర్భంలో రెండు పదాల ప్రాముఖ్యతను గూర్చి పండితులు అసమ్మతిని తెలుపుతున్నారు. ఒకసారి *agapaō* అని, మరియొకసారి *phileō* అని యోహాను ఉపగించుట అనునది మార్పులను నివారించుటకు శైలీకృత వైవిధ్యం కన్నా ఎక్కువ దేనిని సూచింపదు అని కొందరు ఆలోచిస్తున్నారు. మరికొందరు వాటి ప్రత్యామ్నాయంలో లోతైన ప్రాముఖ్యతను చూస్తారు. పేతురు ఇంతకుముందు తన ఉన్నతమైన స్థిరత్వంను గూర్చి ప్రశంసించెను మరియు అప్పుడు తన ప్రభువును మూడుసార్లు తిరస్కరించుట ద్వారా ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సమయంలో, యేసు కొరకు ఉన్న తన కట్టుబాటు కలిగిన ప్రేమను (*agapaō*) గూర్చి ధైర్యంగా చెప్పుటకు ఇష్టపడలేదు; ఆయన కొరకున్న తన ఆప్యాయతను (*phileō*) మాత్రమే చెప్పగలిగెను.[143]

*Agapē.* గలతీ. 5:22లో "ఆత్మ ఫలాల" యొక్క తన జాబితాలో పౌలు మొదట ఉంచిన పదము దగ్గరకు మనమిప్పుడు వచ్చితిమి. అనేక సందర్భాల్లో "ప్రేమ" కొరకున్న ఈ గ్రీకు పదాలు అర్థంలో పోలికయుండి అందువలన పర్యాయపదాలుగా పరిగణించబడినప్పటికి, ప్రతీ ఒక్కటి మిగతా వాటినుండి భిన్నంగా ఉంది దాని స్వంత విలక్షణను కలిగియుంటాయి. క్రొత్త నిబంధనలో ఉపయోగించినట్లుగా, *agapē* అనునది ప్రేమ యొక్క ఉన్నతమైన లక్షణాలను ప్రదర్శిస్తుంది. Nigel Turner ఇలా వ్రాసెను,

> క్రైస్తవ గ్రీకులో *agapē* అను నామవాచకం మరియు *agapaō* అను క్రియ సరైన క్రైస్తవ ఆప్యాయతను, దేవుని మరియు మానవుని పట్ల ఒక నమ్మకస్తునికి ఉన్న ప్రేమను, మనకొరకు మరియు క్రీస్తు కొరకున్న దేవుని ప్రేమను, అదేవిధంగా

మనకొరకున్న క్రీస్తు యొక్క ప్రేమను సూచిస్తున్నాయి. ఇది అప్పుడు దేవుని మరియు మానవుని యొక్క పరిపూర్ణ అనుకూల లక్షణము -ఒక అసాధారణ కృప.[144]

దేవుడు ఆయన యొక్క ప్రేమను పరిశుద్ధుల ("పవిత్రులైన వారు") హృదయాలలో కుమ్మరించెను, అది కృప ద్వారా పొందుకొనిన ఒక బహుమానము (రోమా. 5:5).

ఈ ప్రేమ కేవలం భావింపబడిన ప్రేమగా అర్థం చేసికొనకూడదు, "ఆప్యాయత" అనునది దాని అర్థంలో తప్పనిసరిగా చేర్చబడిందా లేదా అని కూడా మనము ప్రశ్నించవచ్చు. క్రైస్తవుడు ఎవరితో సంబంధం కలిగియున్నాడో లేదా అతడు ఎవరిని ఇష్టపడతాడో వారికీ మాత్రం ఈ రకమైన ప్రేమను పరిమితం చేసే హక్కును కలిగిలేడు. దేవుడు మానవాళినంతటిని, మంచివారిని మరియు చెడ్డవారిని ప్రేమించి మరియు దీవించును. క్రీస్తును అనుసరించువారు అదేవిధమైన క్రియాశీలంగా ప్రేమింపవలెనని ఆజ్ఞాపించబడినారు (మత్తయి 5:43-48).

నిస్వార్థముగా ఇతరుల ప్రయోజనాల కొరకు పనిచేసే *agapē*, తండ్రి యొద్ద నుండి వచ్చును (1 యోహాను 4:16, 19). మన ప్రేమ దేవుని ప్రేమ వలె, పరిపక్వత కలిగిన ప్రేమ వలె, అన్నింటిని కలుపుకొనిన ప్రేమ వలె ఉండవలెను. ఆత్మీయత లేని, సహజమైన వ్యక్తికి సాధారణమైన ఇష్టాలు మరియు అయిష్టాల యుక్తులచే ఇది ఇకపై వర్ణించకూడదు.తన పరలోక తండ్రివలె అగుటకు ఇష్టపడే ప్రతి క్రైస్తవుని యొక్క గురి ఈ పరిపూర్ణ ప్రేమయై యుండాలి.

## యేసు ప్రేమ (5:22)

క్రైస్తవ్యమునకు ముందు ఉన్న పద పండితులు ఎన్నడు ఊహించలేని విధంగా యేసు యొక్క మాటలు మరియు క్రియలు *agapē* అను పదము యొక్క పలు అర్థములతో నిండిపోయింది. యేసు ఎలాంటి ప్రేమను చూపాడు? ప్రేమ ఆయనను ఏమి చేయునట్లు పురికొల్పింది?

*ఆయన విరోధులను ఆయన ధైర్యముతో ఎదురించాడు.* క్రీస్తు ప్రేమ ఎల్లప్పుడూ సొంపుగా ఉండేదికాదు. కొన్ని సార్లు అది శిక్షించింది కూడా, ఉదాహరణకు ఈ మాటలతో యేసు శాస్త్రులను మరియు పరిసయ్యులను గద్దించినప్పుడు ఇది కనిపిస్తుంది, "సర్పములారా, సర్పసంతానమా, నరకశిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" (మత్తయి 23:33). ఈ మాటలలో ఆప్యాయత కనిపిస్తుందా? ప్రభువు ఈ ప్రజలను గద్దించాడు, కాని ఆయన వారిని ప్రేమించాడు అనుటలో సందేహము ఉందా? ఆయన అంత్య దినమున వారిని శిక్షించకుండా ఆయన వారిని మారుమనస్సులోనికి రప్పించుటకు ప్రయత్నిస్తున్నాడు, మరియు అంత్య దినమున ఆయన "న్యాయముగా లోకమునకు తీర్పు తీరుస్తాడు" (అపొ. 17:31; 2 పేతురు 3:9 చూడండి). ఆయన వారిని లోతుగా ప్రేమించాడు కాబట్టి, సత్యముతో వారిని ఎదుర్కొనవలసి వచ్చింది.

*ఆయన ఆయనకిచ్చిన బాధ్యతను నమ్మకముగా నెరవేర్చాడు.* ఆయన మనలను దేని నుండి వాస్తవముగా రక్షించునో అది వాస్తవికత యేసుకు తెలుసు, మరియు ఆయన తన బాధ్యతను నెరవేర్చుటకు వచ్చినప్పుడు ఆయన మనలను

నడిపించుచున్న రాజ్యము యొక్క మహిమ కూడా ఆయనకు తెలుసు. ఆయన రక్షణ మరియు శిక్ష అను రెంటి యొక్క అర్థము తెలుసు కాబట్టి, లోకములో ఆయన ఎదుర్కొన్న హింసను ఎదుర్కొనుటకు వచ్చాడు. వెంటనే, ప్రేమించు తండ్రి యొద్దకు తిరిగిరమ్మని నశించిన మానవుని ఆయన పిలచాడు.

అట్టి *agapē*ను మనలో ఎవరైనా ఎన్నడైనా చూపించారా? మనం వ్యక్తిగత అభివృద్ధి మీద ఎంతగా దృష్టి ఉంచామంటే, మన గృహములలో ఉన్న సౌకర్యాలను విడచి చాలా తక్కువ మంది బయటకు రాగలిగారు. అదే తరుణంలో, కొన్ని లక్షల మంది చీకటిలో ఆహ్లాదకరమైన జీవితమును జీవించుటకు ప్రయత్నించుచున్నారు.

*మనకు చెందవలసిన శిక్షను ఆయన విధేయతతో అనుభవించాడు.* ప్రభువైన యేసు ప్రేమను చూపిన విధముగా ఏ మనుష్యుడు ఎన్నడు ప్రేమించలేదు. క్రొత్త నిబంధనలో "నరకం" (*gehenna*) అను మాట ఉపయోగించినబడిన పన్నెండు సందర్భాలలో, పదకొండు సార్లు యేసు స్వయంగా దానిని ఉపయోగించాడు; మరియు ఆయన సోదరుడైన యాకోబు ఒకసారి ఉపయోగించాడు (యాకోబు 3:6). నిత్య శిక్షను సూచించు ఈ భయంకరమైన పదము యొక్క అర్థమును యేసు గ్రహించాడు. ఈ కారణము చేత, గెత్సేమనెలో ఆయన సొంత చిత్తముతో గొప్ప నిట్టూర్పులతో కూడిన చెమటను కార్చాడు; ఆయన తండ్రి చిత్తమునకు విధేయుడగుటకు నిర్ణయించుకొని, సిలువ శ్రమలను అనుభవించాడు. నరకము వలన ఆయన గొల్గత మీద శ్రమలను అవమానమును అనుభవించాడు. అందువలనే మన నశించిన లోకము కొరకు ఆయన ఒక శాపముగాను, పాపమునకు గుర్తుగాను మారాడు. ఇందు వలనే, ఆయన స్వయంగా ఆయన తండ్రి ద్వారా విడిచిపెట్టబడి గలిబిలి కలిగించు ఒంటరితనమును అనుభవించాడు. ఇది దైవిక ప్రేమకు నిజమైన రుజువు కాదా? లేఖనములు బయలుపరచు "జగత్తుకు పునాది వేయబడకముందు" (1 పేతురు 1:20; అపొ. 2:23, 24 చూడండి) నిర్ణయించబడిన దేవుని విమోచన ప్రణాళిక ఆయన గొప్ప ప్రేమలో నుండి పుట్టింది (యోహాను 3:16 చూడండి). యేసు ఇలా వివరించాడు,

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను [*agapaō*]. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను. ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి (యోహాను 3:16-19).

*ముగింపు.* క్రీస్తులో చూపబడిన దేవుని యొక్క ప్రేమ అను సందేశమును ఎదుర్కొన్నప్పుడు, పురుషులు తమ హృదయాల యొక్క ప్రాథమిక పరిస్థితి ప్రకారం స్పందిస్తారు. ఎవరి హృదయములైతే యథార్థత మరియు నిజమైన ప్రేమ కలిగి

ఉంటాయో ఈ సందేశము యొక్క ఆత్మీయత వారిలో ప్రతిధ్వనిస్తుంది. వారియొక్క నిజాయితీ మరియు యథార్థత కారణముగా, యేసే ప్రభువని వారు నమ్మి అంగీకరించుదురు. పాపులైన వ్యక్తులు వారి చెడు హృదయాల కాంతిని ప్రతిధ్వనిస్తారు ఎందుకనగా వారు లోకమును ప్రేమింతురు. ఎంపిక అనునది నైతికమైనది, దాని పరిణామం నిత్య జీవం లేదా నిత్య శిక్ష (యోహాను 3:36 చూడండి).

క్రీస్తును గూర్చి తెలుసుకొనని వారిని గూర్చి మనము జాలి పడాలి. క్రీస్తు పని యొక్క ఆవశ్యకతను మనం గ్రహించి, ఆ పనిచేయుటకు మన జీవితాలను ప్రతిష్టించుకొనకపోతే, సమూహములు ఎన్నటికీ క్రీస్తును తెలుసుకొనలేవు. మనకివ్వబడిన తలాంతులు మరియు సామర్థ్యాలతో ఆయన శరీరంలో అవయవాలుగా - మనందరము - త్వరితముగా ఈ పనికి పూనుకుంటే, అనేకమంది క్రీస్తును గూర్చి తెలుసుకొనగలరు. యేసు ప్రేమను ప్రతిబింబించుట మరియు దేవున్ని మరియు మన రక్షకుని లోకము వినేలా ఖచ్చితము చేసికొనుట అనునది మన బాధ్యత.

## ఆనందములో కొనసాగుట (5:22)

ఫిలిప్పీయులకు మీద ఉన్న తన వ్యాఖ్యానంలో, David Stewart ఇలా వ్రాసెను, “ఫిలిప్పీయుల లేఖ అంతటిలో, అపొస్తలుడు తన పాఠకులను ఎల్లప్పుడూ సంతోషించమని వేడుకొనెను. ఈ హితబోధలు ఈ అత్యవసర పరిస్థితిలో వాటి యొక్క ముగింపుకు చేరును: ‘ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి’ (ఫిలిప్పీ. 4:4).” అప్పుడు Stewart క్రైస్తవుల నుండి సంతోషమును దొంగిలించే కొన్ని విషయాలపై సంక్షిప్త భాగము కానీ సహాయపడే ఒక విభాగమును ప్రదర్శించెను. వాటిలో, సమస్యలు, ప్రజలు, ఆస్తులను గూర్చి ఆయన చెప్పెను.[145] కొన్నిసార్లు ఈ మూడు-అదేవిధంగా ఇతరమైనవి - ఒక సంఘటనగా లేదా పరిస్థితిగా చూడవచ్చు. మన సంతోషము నుండి మనలను తొలగించే ఏ అంశాలపైన అయినా మనం జాగ్రత్తగా ఉండాలి. మనముందున్న అడ్డంకికి బదులు విమోచన కొరకు దేవునిపై మరియు ఆయన శక్తిపై మన దృష్టి ఉంచాలి.

## సమాధానము యొక్క అన్వేషణ (5:22)

“సమాధానము” (*eirēnē*) అను ఆశ్చర్యమైన పదము ఎంత ప్రశస్తమైనది. శతాబ్దాలుగా, తల్లులు మరియు తండ్రులు ఎంతో ప్రేమగా చూచుకొని అందమైన క్రొత్త ఆడ శిశువుకు “Irene” అని ఆమెకు పేరు పెట్టిరి, “సమాధానము” అను పదమునకు గ్రీకులో ఉన్న పదము నుండి అది వచ్చింది అనుటలో ఆశ్చర్యమేమైనా ఉన్నదా? తొలి క్రైస్తవ రచయిత అయిన Irenaeus (సు. క్రీ.పూ. 130-200) తన పేరును *eirēnē* అను గ్రీకు పదము నుండి పొందుట అనునది ఆసక్తికరమైనది. ఇంకా, ఆంగ్ల విశేషణం “irenic” ఈ పదం నుండి వచ్చినది. మనము ఒక వైరుధ్య (లేదా శాంతియుత) దృశ్యం గూర్చి మాట్లాడవచ్చు.

సరిగ్గా ఆలోచించు ప్రజలకు ప్రత్యేకంగా ఎటువంటి యుద్ధమునైనా ఎదుర్కొనిన

వారికి సమాధానము అనునది ఎల్లప్పుడూ ఒక నిధిగా ఉంటుంది. యుద్ధము వెనుక ఉన్న గొప్ప నాశనం అనునది దృఢమైన దృష్టి. ఆకాశంలోకి కట్టబడిన అద్భుతమైన భవనాలు ఎక్కడ ఉంటాయో తరచుగా అక్కడ ఇటుకలతో కూడిన గుట్టలు ఉంటాయి. హత్య లేదా గాయపడిన మానవుల సంఖ్య మరింత ప్రమాదకరమైనది. జీవితాన్ని - మార్చుకొని వైకల్యముతో జీవించి ఇంటికి తిరిగి వచ్చిన వారు కొందరు. యుద్ధము యొక్క క్రూర స్వభావమునకు వారి బాధ సాక్ష్యం వహిస్తుంది.

సమాధానము అనునది యుద్ధమునకు వ్యతిరేకము అయినప్పటికీ, యుద్ధం సాహిత్య సాయుధ పోరాట భావనకు మాత్రమే పరిమితం కాదు. ప్రపంచము యొక్క వివిధ భాగాలలో, గిరిజన ఘర్షణలు, "స్టెయిర్ వెల్ యుద్ధాలు," జీవితాలను బెదిరించు ముఠాలు. పనిచేయు స్థలాలలో, కుటుంబాలలో, క్రైస్తవుల మధ్యలో కూడ శత్రు సంబంధాలు ప్రబలంగా ఉన్నాయి.

క్రీస్తు యొక్క అమూల్యమైన సమాధానం కోపము మరియు ఆగ్రహముతో కూడుకొనియున్న ప్రపంచమును చాలా అందమైన ప్రపంచముగా మార్చగలదు; కానీ క్రైస్తవుల ప్రమేయం ఉన్నప్పటికీ, జీవితం ఎల్లప్పుడూ ఆ విధంగా మారిపోదు. హెబ్రీ పత్రిక రచయిత క్రైస్తవులకు ఇలా వ్రాసెను, "అందరిలో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" (హెబ్రీ. 12:14). స్వాభావికముగా సమాధానము మనయొద్దకు రాదు. ఒకరినొకరు ద్వేషించుకొనుటకు బదులు "ఆత్మానుసారముగా నడచుకొనుటకు" మనము నిజమైన ప్రయత్నము చేయాలి (గలతీ. 5:15, 16).

యేసు "సమాధాన అధిపతిగా" వచ్చెను. సమాధానకర్తగా ఆయన పాత్రలో, పరిశుద్ధ దేవునితో సంధి చేసికొనుటకు మానవునికి ఒక మార్గమును దయచేసెను. "మనమాయనయందు దేవుని నీతి" అగునట్లు "పాపమెరుగని ఆయనను" యేసును, "మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీ. 5:21). విధేయత కలిగిన విశ్వాసము ద్వారా ఎవరైతే సువార్తకు స్పందిస్తారో "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా సమాధానము కలిగియుందురు" (రోమా. 5:1). ఒకరితో ఒకరు సమాధానము కలిగియుండమని పిలుచుటచే, ఆయన యొక్క శరీరమునకు క్రీస్తు వారిని చేర్చుచున్నాడు (ఎఫెసీ. 2:14-22). మనము ఈ నిబంధన యొక్క బంధములో ఉన్నట్లైతే, సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము, "దేవుని సమాధానమును" మనము కలిగియుండగలము. ఈ సమాధానము "యేసుక్రీస్తు వలన [మన] హృదయములకును [మన] తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీ. 4:7). ఈ సమాధానము, దేవునిలో ఈ నమ్మకము యొక్క ప్రశాంతత, గలతీ. 5:22లో పౌలు వ్రాసిన ఆత్మ ఫలము.

చాలామంది యేసును మరియు ఆయన సువార్తను తమ హృదయములు చెడుగా ఉన్నదను సాధారణ కారణము వలన అంగీకరించరు. చీకటి యొక్క వారి స్వంత మార్గాలను వారు ఎంచుకొనును (యోహాను 3:19-21; రోమా. 1:18-32). విషాదకరంగా, వారికొరకు ఆయన తన ప్రాణమును అర్పించినప్పటికి, ఇంకనూ చాలామంది ఆయనను ద్వేషిస్తున్నారు. చీకటి అనునది విశ్వవిద్యాలయాలలో,

మీడియాలో, ప్రభుత్వాలలోని విశ్వాసమును ధైర్యంగా మరియు తీవ్రంగా దెబ్బ తీయుట కొనసాగిస్తూనే ఉంది. ప్రవక్త ఇలా చెప్పెను:

> భక్తిహీనులు కదులుచున్న సముద్రమువంటివారు అది నిమ్మళింపనేరదు దాని జలములు బురదను మైలను పైకివేయును దుష్టులకు నెమ్మదియుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు (యెషయా 57:20, 21).

## యేసు యొక్క స్థిరమైన ఓర్పు (5:22)

ఆయన మనలో ఒకనిగా జీవించెను కాబట్టి, యేసు మన యొక్క పోరాటములను అర్థముచేసికొనును (హెబ్రీ. 2:17, 18; 4:15). కొన్నిసార్లు ఆయన సహనం తన పరిమితిని తగ్గిస్తుందనుటలో సందేహం లేదు. ఆయన యొక్క మూడు సంవత్సరముల పరిచర్యలో, రోగములతో మరియు దయ్యములతో పీడింపబడుతున్న వారిని స్వస్థపరచుటలో, దేవుని యొక్క సత్యమును వారికి బోధించుటలో అయన తననుతాను అప్పగించుకొనెను. ఏది ఏమైనప్పటికీ, అనేకమంది అయన అద్భుతమైన క్రియలకు కృతఘ్నత మరియు అపనమ్మకంతో అతని అద్భుతమైన పనులకు చాలామంది స్పందించారు. మరియు అవిశ్వాసంతో స్పందించిరి. ఆయన అద్భుతములను ప్రదర్శించిన స్థలములైన - కొరాజీనా, బేత్సయిదా కపెర్నహూమును శపించెను ఎందుకనగా ఆ పట్టణములోని ప్రజలు మారుమనస్సు పొందలేదు (మత్తయి 11:20-24). యేసును ప్రజలు ఎలా విసిగించారో చూపుటకు ఒక ఉదాహరణ ఏమనగా మార్కు 9లో ఉన్న శిష్యుల యొద్దకు తేబడిన “మూర్ఛ రోగము” పట్టిన ఒక కుమారుని యొక్క సంఘటన. వారు ఆ కుమారునిలో నుండి దయ్యమును వెళ్లగొట్టలేకపోతిరి, అందువలన శాస్త్రులు వారిని మరియు యేసును తోసివేయుటకు అవకాశమును తీసుకొనిరి. కుమారుని స్వస్తపరచుటకు ముందు, “విశ్వాసములేని తరమువారలారా, నేను ఎంతకాలము మీతో నుందును? ఎంతవరకు మిమ్మును సహింతును,” యేసు చెప్పెను (మార్కు 9:19).

వ్యతిరేకత ఉన్నప్పటికీ, యేసు తన పరిచర్యలో కొనసాగెను, ఇది మన కొరకు సిలువపై ఆయన త్యాగంతో ముగిసింది. ఆయన స్థిరమైన ఓర్పు యొక్క ఉదాహరణ ఉత్తమంగా ఈ సంఘటన ద్వారా వివరించబడింది. యోహాను సువార్త ప్రకారము, “ఆయన తన సిలువ” మోసికొని కపాలస్థలమను చోటికి వెళ్లెను. హెబ్రీ భాషలో దానికి గొల్గొతా అని పేరు (యోహాను 19:17).[146] ఆయన మోయగలిగినంతవరకు స్పష్టంగా అయన మోసెను, కనికరం లేకుండా కొట్టుట ద్వారా తీవ్రంగా బలహీనపడ్డాడు. చివరికి, సిలువ పుంజం యొక్క బరువు మోయుటకు చాలా గొప్పదైనది, మరియు దానియొక్క బరువు క్రింద ఆయన పడెను. గొల్గొతా వరకు ఉన్న మిగతా దూరమంత ఆ సిలువను మోయుటకు, కురేనీయుడైన ఒక మనుష్యుని బలవంతపెట్టిరి, అని మిగతా మూడు సువార్తలు తెలుపుతున్నాయి (మత్తయి 27:32; మార్కు 15:21; లూకా 23:26).

యేసు యొక్క ఏ విధమైన చిత్రం లేఖనముల ద్వారా సూచించబడింది? నిద్రలేమివలన ఆయన అలసిపోయెను, అతని వెన్ను రక్తపాతముగా ఉంది, ముళ్ల

మకుటము అతని నుదురును గ్రుచ్చుతుంది. ఆయన నగరములో ఇరుకైన వీధుల గుండా బరువైన భారముతో నడుస్తుండగా, సందేహం లేదు, ఆయన వణుకుచుండెను, అపహసించబడుతుండెను మరియు కొట్టబడెను. రోమా సైన్యుల వలన మాత్రమే కాక, ప్రధాన యాజకులు మరియు శాస్త్రుల నుండి కూడా ఆయన ఎగతాళి మరియు నిందను భరించెను. ఆయన దేవునిగా పరలోక సేనావ్యూహములను సహాయము కొరకు పిలచి సమస్తమును ముగించవచ్చును, కాని ఆయన ఇవన్నియు భరించెను (మత్తయి 26:53).

యేసు మణికట్టులో మరియు పాదములలో మేకులు దిగగొట్టబడినను ఆయన సహనముతో భరించెను. త్రోవన పోయే యూదా అధికారులు మరియు ఆయనతో సిలువ వేయబడిన దొంగలు ఎగతాళి చేస్తున్నను ఆయన భరించెను. ఆయన తన పరలోకపు తండ్రి నుండి వేరుచేయబడినప్పుడు లోకపాపముల గిన్నెను ఆయన మోసెను (మత్తయి 27:39-46). నిజముగా, యాజకుని యొక్క గొప్ప శక్తిని మరియు నిగ్రహముగల శక్తిని ఈ కార్యము ప్రదర్శిస్తుంది. లోకము ముందెన్నడూ చూడని మరియు ఇకపై చూడని ధైర్యము మరియు స్వీయ ప్రవీణత యొక్క ఉదాహరణను అందిస్తుంది.

క్రీస్తును పోలి నడుచుకొనుటకు ప్రతి క్రైస్తవుడు అంకితం చేసుకోనాలు, ఈ సందర్భంలో, ఆయన యొక్క గొప్ప శోధన సమయములో ఎలా సహనము కలిగి ఉన్నాడో ఆయనను అనుసరించుటకు పోరాడాలి. మనము సహనమును, దీర్ఘశాంతమును, మరియు ఓర్పును అభ్యసించాలి. యేసు రెండవ రాకడ మరియు నిత్యజీవము దృష్టిలో ఇది మనము చేయాలి (యాకోబు 5:7, 8).

## దయ యొక్క ప్రభావము (5:22)

మనము “దయ” అను పదమును చూచినప్పుడు, మనకు తెలిసిన కొంతమంది ప్రజలను అది మనము జ్ఞాపకం చేస్తుంది. వారి దయగల నవ్వు కృతజ్ఞత మరియు ప్రశాంతమైన భావాలను మనకు ప్రేరేపిసస్తుంది ఎందుకనగా శారీరక మరియు భావోద్వేగ అవసరతలలో వారు మనలను శ్రద్ధ తీసుకున్నారు గనుక. మనము వ్యతిరేకతను ఎదుర్కొన్నప్పుడు, లేదా మనము ఒత్తిడికి గురైనప్పుడు, అయోగ్యంగా ఉన్నప్పుడు, లేదా ఒంటరిగా ఉన్నప్పుడు మనలను అర్థం చేసుకొనుటకు మరియు ఆదరించుటకు బహుశా మనకెవరైనా అవసరం. జీవితములో కేవలము చీకటి మేఘములు తప్ప ఏదియు కనిపించని పరిస్థితి కలిగినప్పుడు ఒక సమయములో లేదా మరొక సమయములో నిరుత్సాహమును ఎవరు అనుభవించలేదు? అది ఉద్యోగమును కోల్పోవుట కావచ్చు, కుటుంబ సమస్యలు కావచ్చు, అప్పు కావచ్చు, లేదా సమాధానములేని సంబంధాలు కావచ్చు. నూతన ప్రదేశమునకు మారినప్పుడు ఎవరు మనకు తెలియని పరిస్థితి మరియు సహాయము కొరకు ఎవరు లేని పరిస్థితి కావచ్చు. అప్పుడు మన అవసరతకు అనుగుణంగా సహాయము చేయుటకు మనకు ప్రోత్సాహకరముగా సంసిద్ధంగా ఉన్న స్నేహపూర్వకమైన ముఖము అగుపడెను.

ప్రాణమునకు ఎంత ఔషదతైలం! మనకు ఇవ్వబడిన అటువంటి దయను మనమెప్పుడైనా మరువగలమా?

అరవై సంవత్సరముల క్రిందట, ఒక సంఘటనలో, నేను జర్మనీలోని ప్రఖ్యాతిగాంచిన పాత విశ్వవిద్యాలయమను "Ruperto Carola Universität" (Heidelberg విశ్వవిద్యాలయం)లో విద్యాభ్యాసము చేయుటకు అంగీకరించబడితిని. ఒక యువకునిగా విదేశీ దేశములో నేను బెదిరింపును అనుభవించితిని, ప్రత్యేకముగా ఇంతకు ముందే చాలా ప్రమాదకరమైన శత్రువును అమెరికా దేశము ఎదుర్కొంది (Nazi Germany). కేవలము Heidelberg నగరములో షికారు చేయుచుండగా, దాని పురాతన స్థలములను చూచుచున్నప్పుడు, నేను ఒక అపరిచితుని కలసితిని. ఒక మంచి యువకుడు నాతో మాట్లాడుటకు ఆగి, నగరము చుట్టుప్రక్కల ప్రదేశములను చూపించే ధన్యత నాకు ఇవ్వగలరా అని అతడు అడిగెను. నేను దానిని అంగీకరించితిని. అతని వైఖరి మర్యాదగా మరియు మర్యాదపూర్వకముగా ఉంది, నేను అతని దయను యెన్నటికిని మరచిపోలేను.

లూకా 10లో యేసు ఒక ఉపమానమును చెప్పెను, అది దేవుని దయను గూర్చిన లోతైన వివరణను మనకు ఇస్తుంది. యేసును వినుచున్న యూదులు, ఆయన యొక్క కథ ఈ ప్రశ్నను తెలెత్తేట్లు చేసింది: యూదుల మాదిరి కంటే సమరయుని కార్యము ఎలా మంచిదాయెను? దయను గూర్చి మనకు చూపించు ఆశ్చర్యకరమైన కథ అది.

ఈ ఉపమానములో, ఒక మనుష్యుడు కొట్టబడి, "కొరప్రాణముతో" త్రోవ ప్రక్కన పడియుండెను (లూకా 10:30). ఆ త్రోవ ప్రక్కన మొదట యాజకుడు ఆ తరువాత లేవీయుడు వెళ్లుట "తటస్థించెను." వీరిద్దరూ అతనిని చూచి "ప్రక్కగా పోయెను" అని స్పష్టముగా చెప్పబడెను (లూకా 10:31, 32). "అన్యజనులకు వెలుగై" యుండునట్లు దేవుడు ఈ యూదులను నియమించి (యెషయా 42:6-8; 49:6 చూడండి), తమ యజమానుని యెడల ఇతర రాజ్యములన్నియు ఎలా జీవించాలో మాదిరిగా ఉండుటకు దేవుడు వీరిని నియమించెను. దేవునిని ప్రేమించుట మరియు పొరుగువారిని ప్రేమించుట అను రెండు ప్రాముఖ్యమైన ఆజ్ఞలు కలిగిన రాజ్యము ఇశ్రాయేలు రాజ్యము (లూకా 10:25-28). ఈ రెండవ ఆజ్ఞను నెరవేర్చుట ద్వారానే మొదటి ఆజ్ఞలోని (దేవుడు ఎవరో) అన్యులు తెలుసుకుంటారు. యాజకుడు మరియు లేవీయుడు, దేవుని సొంత ప్రజలకు ప్రధాన ఉదాహరణలుగా ఉన్నారు, అయినను వారు దేవుని హృదయమును (మనస్సును) కోల్పోయారు. సమరయుని ప్రతిస్పందన ఎంత వేరుగా ఉంది:

> [కొరప్రాణముతో ఉన్న] అతనిని చూచి, అతనిమీద జాలిపడి, దగ్గరకుపోయి, నూనెయు ద్రాక్షారసమును పోసి అతని గాయములను కట్టి; తన వాహనముమీద ఎక్కించి యొక పూటకూళ్లవాని యింటికి తీసుకొనిపోయి అతని పరామర్శించెను (లూకా 10:33, 34).

బాధితుడు రాత్రిపూట బసచేయు నిమిత్తము మాత్రమే తన సొంత డబ్బును ఇవ్వలేదుగాని, ఆ మనుష్యుని నిమిత్తము ఇంకేమైనను ఖర్చుచేసినయెడల మరల

వచ్చునప్పుడు ఇచ్చెదనని వాగ్దానము చేసెను (లూకా 10:35). తృణీకరించిన సమరయుని శ్రేష్ఠమైన ప్రవర్తన ఎంత మాదిరికరం! అతని దయవలన, గాయపడిన వ్యక్తికి "పొరుగు"వానిగా రుజువుచేసుకొనెను (లూకా 10:36, 37).

దేవుడు ఆయన ప్రజలలో కోరుకునేది దయగల కార్యములు. మనము ఇతరుల నుండి అనుభవించిన దయగల కార్యములను బట్టి అత్యధికంగా ఆనందిస్తే లేదా మనయెడల దేవుని దయగల కార్యముల యొక్క విస్తృతి ద్వారా కదలింపబడుట సరిపోదు. ఈ లక్షణం మన అనుదిన జీవితములలో జరగాలి. అనుదినం మనకున్న కష్టాలు, చికాకులు, ఒత్తిడులు మనలను కఠినపరచకూడదు లేదా (ఇతరుల పట్ల) శ్రద్ధలేనట్లు చేయకూడదు. బదులుగా, ప్రతి పరిస్థితిలో మనం దేవుని ఆత్మతో నడిపించబడుతున్నవారముగా దేవుని దయను ప్రతిబింబించాలి. మన దయగల వైఖరి మరియు కార్యములు ఖచ్చితముగా ఇతరులను క్రీసు కొరకు ప్రభావితం చేస్తాయి (మత్తయి 5:14-16; 1 పేతురు 2:12 చూడండి).

## మంచి వ్యక్తి (5:22)

"మంచి" (*agathos*) అను పదము ఒక వ్యక్తికి సంబంధించి ఉపయోగించబడెను, యేసుకు కూడా. ఒక సంఘటనలో, ఒక వ్యక్తి యేసును "సద్బోధకుడా" అని సంబోధించెను. ఆ సందర్భములో యేసు స్పందన ఏమనగా, "నన్ను సత్పురుషుడని ఎలా చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు" (మార్కు 10:17, 18). బహుశా, ఆ వ్యక్తిని యేసు యొక్క నిజమైన గుర్తింపు తెలుసో లేదో పరీక్షించుటకు ఆయన అడిగెను.

కొంతమంది మనుషులు "మంచి" అని సూచించబడెను. యేసు ఆయన శిష్యులు కోరినప్పుడు, ఎలా ప్రార్థించాలో వారికి బోధించిన సమయములో, ఆయన ఆశ్చర్యకరమైన పదములను పలికెను "మీరు చెడ్డవారైయుండి, మీ పిల్లలకి మంచి యీవులనియ్య నెరిగియుండగా, పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను" (లూకా 11:13). క్రొత్త నిబంధన గ్రంథములో చాలా వస్తువులు మరియు లక్షణములు (అనగా "మంచి ఫలము," "మంచి కార్యములు," మరియు "మంచి మనస్సాక్షి"), "మంచివి"గా పిలువబడినప్పటికీ, కొంతమంది మనుష్యులు "మంచి"వారిగా (*agathos*) పిలువబడితిరి.

"మంచి"గా పిలువబడినవారిలో ఒకరు బర్నబా (అపొ. 11:22, 24). ఈ వ్యక్తిని గూర్చి ఎక్కువగా తెలుసుకోవడం అనగా "మంచితనము" (*agathōsunē*) అను ఆత్మీయ ఫలమును గూర్చి లోతున తెలుసుకొనుటకు ఉత్తమమైన మార్గము. ఇతని జీవితము ఉదారము, ధైర్యము, ప్రేమ మరియు ఇతరులపై నమ్మకము అనువాటి ద్వారా వర్ణించవచ్చు. బర్నబా ఆదిమ సంఘములో నిలచాడు - అది అతని గొప్ప ప్రసంగముల వలన లేదా పత్రికల వలన కాదుగానీ అతని జీవితములో ఆత్మ మరియు విశ్వాసము ద్వారా వెలువడిన మంచితనమును వలన మాత్రమే

## విశ్వాసము యొక్క అవసరత (5:22)

క్రొత్త నిబంధన గ్రంథములో *pistis* ("విశ్వాసము") అను పదము విస్తృతమైన అర్థమును కలిగియయుంది, ఇది సాధారణంగా "విశ్వాసము" అని అనువదించబడుతుంది. విశ్వాసము యొక్క ప్రాముఖ్యత ఒత్తి చెప్పబడాలి. దేవునియందు విశ్వాసము మరియు యేసే క్రీస్తని విశ్వాసము మన రక్షణ నిమిత్తము ముఖ్యమైనవిగా ఉన్నవి. క్రింద ఇవ్వబడిన వాక్యభాగములను పరిశీలించుదము:

> ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పుతీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను (యోహాను 3:18).
>
> కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును (యోహాను 3:36).
>
> కాగా మీ పాపములలోనేయుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను (యోహాను 8:24).
>
> విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా (హెబ్రీ. 11:6).

## యేసు సాత్వికము (5:23)

"ఆత్మ ఫలమునకు" సంబంధించి, యేసు ఉదాహరణతో ఎవరు పోల్చదగరు లేదా ఏదియు అధిగమించలేదు. "సాత్వికము" (*prautēs*) విషయములో, ఆయన మనకొరకు బాధనొంది, మరణించినప్పుడు, ఆయన సాత్వికము, వినయము మరియు స్వీయ నియంత్రణ అను లక్షణములను స్పష్టముగా ప్రదర్శించెను. హెబ్రీ రచయిత యేసును క్రైస్తవులందరూ అనుసరించవలసిన ఒక మాదిరిగా చూపించెను. ప్రభువు సిలువను గూర్చి సూచిస్తూ, "మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి" అని ఆయన వ్రాసెను (హెబ్రీ. 12:3). అదే విధముగా, పేతురు కూడా యేసును అందరూ అనుసరించవలసిన ఒక మాదిరిగా చూపించెను: "ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పుతీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను" (1 పేతురు 2:23).

ప్రధాన యాజకులును బంట్రౌతులును యేసుపై ఉమ్మివేస్తూ ఆయనను గుద్దినప్పుడు, రోమీయుల కొరడా దెబ్బలు ఆయన వీపుపై దున్నుతున్నప్పుడు,

మరియు జనములు సిలువవేయుము సిలువవేయుము అని కేకలు వేయుచున్నప్పుడు ఆయన యొక్క సాత్వికము మరియు సౌమ్యత ఆశ్చర్యంగా ప్రదర్శించబడెను (యోహాను 19:6). సిలువకు కొట్టబడిన ముగ్గురు మనుష్యులను ప్రజలు దాటుకొంటూ వెళ్లుచున్నప్పుడు కూడా ఈ లక్షణములు ప్రదర్శించబడెను. ఖండించబడినవాడిగా, జాలిలేని యాజకులు, శాస్త్రులు, మరియు పెద్దలు ఆయనను ఎగతాళి చేస్తూ మరియు అపహసించుచు స్పందించిరి (మత్తయి 27:42, 43). యేసు ఎలా స్పందించెను? "తండ్రి, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను" (లూకా 23:34).

ఇది (శరీరధారియైన) అవతారమూర్తియైన దేవుని యొక్క ఉన్నతమైన సాత్వికము! దేవుడు ఈ సాత్వికమును మనకు బోధించునుగాక తద్వారా ఆయనను గూర్చి మరియు ఆత్మ యొక్క శాశ్వతమైన రాజ్యములో కొద్దిగా మనకు చూపించుటకు ఆ కొద్దిసమయములో కనిపించిన మహిమను మన ద్వారా ప్రదర్శించుదము గాక. ఈ లోకములో క్రీస్తు సాత్వికమును మనము అనుసరించాలి తద్వారా మన చుట్టూనున్న ప్రజలు దేవునిని మరియు ఆయన వారిని ఎంతగా ప్రేమించుచుండెను వారు తెలిసికొందురు (యోహాను 1:14, 18; 3:16, 17).

## దావీదు యొక్క సాత్వికము, భాగము 1 (5:23)

పాత నిబంధన కాలములో యూదుల యొక్క దృష్టిలో "సాత్వికము" ("సౌమ్యత") ఎంత ఉన్నతంగా ఉంది? ప్రాచీన గ్రీకులలో దీనికి చాలా తక్కువ ప్రాముఖ్యత ఉన్నట్లు కనిపిస్తుంది. నేటి దినాల్లో ప్రపంచ ప్రజల దృష్టిలో ఉన్నట్లే, వారి దృష్టిలో కూడా అది (సాత్వికము) "బలహీనత"కు దాదాపు సమానమైనదిగా ఉంది.

పాత నిబంధన గ్రంథములో దావీదు నిస్సందేహంగా ఒక బలమైన మరియు అత్యంత ధైర్యంగల వ్యక్తి. కీర్తనలు 132లో (131; LXX) ఇవ్వబడిన దావీదును గూర్చిన సూచన వివాదములలో బలము అనే భావనను నొక్కి చెప్తుంది. కీర్తన ఈ విధముగా మొదలౌతుంది,

> యెహోవా, దావీదుకు కలిగిన బాధలన్నిటిని [*prautēs*, "సాత్వికము"; LXX] అతని పక్షమున జ్ఞాపకము చేసికొనుము. అతడు యెహోవాతో ప్రమాణపుర్వకముగా మాటయిచ్చి యాకోబు యొక్క బలిష్ఠునికి మ్రొక్కుబడిచేసెను. ఎట్లనగా యెహోవాకు నేనొక స్థలము చూచువరకు యాకోబుయొక్క బలిష్ఠునికి ఒక నివాసస్థలము నేను చూచువరకు నా వాసస్థానమైన గుడారములో నేను ప్రవేశింపను నేను పరుండు మంచముమీది కెక్కను నా కన్నులకు నిద్ర రానియ్యను నా కన్నురెప్పలకు కునికిపాటు రానియ్యననెను (కీర్తనలు 132:1-5).

ఇక్కడ మనకు ప్రధానమైనదేమనగా, రెండవ వరుస, అక్కడ హెబ్రీ వాక్యభాగములో, LXXలో "బాధ"కు బదులుగా ఉపయోగించబడిన "సాత్వికము" (*prautēs*) (NASBలో కూడా ఈ విధముగానే అనువదించబడెను) అను పదము. రెండు పదములు హెబ్రీలో అనుకూలమైన అనువాద పదములు.

కీర్తనలు 132లోనున్న బాధ యెహోవా నివాసస్థలమునకు, అనగా ఆయనకు (యెహోవాకు) చాలా భక్తిశ్రద్ధలతో ఆయన నిర్మించాలని ఆశపడిన నివాస స్థలమునకు ప్రతిగా దావీదు తనపై ఉంచుకొనిన భారము. కీర్తనలలోని ఈ ఆధిపత్య అంశము జాగ్రత్తగా చదువు పాఠకునికి స్పష్టంగా ఉంది.

ఈ కీర్తన దావీదుకు ఆపాదించబడలేదు. ఈ కీర్తనలో ఆయనిని గూర్చి క్లుప్తంగా పేర్కొనబడెను, మరియు అతడు మరియు అతని రాజ్యము తరచు ప్రస్తావించబడెను. అయితే, ఆయన ప్రజలు ఆయనను ఆరాధనచేయుటకు ఆయన ఉపస్థితియైన మందసము ముందు మోకరించు దేవుని నివాసస్థలము ఇక్కడ ప్రధానమైన దృష్టిగా (అంశముగా) ఉంది. దేవుని సింహాసనము పరలోకముగా ఉన్నప్పటికీ, ఆయన పాదపీఠము భూమి, ప్రత్యేకముగా ఆయన ఆలయము అని అర్థం చేసుకొనబడెను (1 దిన. 28:2; కీర్తనలు 132:7). అన్నింటికన్నా మిన్నగా, కీర్తన వెనుకనున్న చారిత్రక పరిస్థితిని మరియు ఆ పరిస్థితిలో మందసము యొక్క పాత్రను మనం జ్ఞాపకం చేసుకోవాలి.

తరువాత కాలములో యాత్రికుల పెదవులలో ఈ కీర్తన విజ్ఞాపన ప్రార్థనగా ఉంది. వారు తన రాజ్యపు రాజధానిని అనగా దావీదు పట్టణమును, దేవుడు అరాధించబడుటకు తాను స్వయముగా ఎన్నుకొనిన ప్రదేశమును సమీపించుచున్న సమయములో వారు ఈ కీర్తనను ఆలపించేవారు. ఇది యాత్రికులు తమ యాత్ర చివరలో యెరూషలేము సమీపించునప్పుడు పాడేవారు (లేదా పఠించేవారు), ఇది అలా పాడే పదిహేను “ఆరోహణ కీర్తనలలో” (కీర్తనలు 120-134) ఒకటిగా ఉంది.

ఈ కీర్తన నేపథ్యమునకు ఒక వ్యక్తి మందసము యొక్క ప్రాముఖ్యతను అరుదుగా నొక్కిచెప్పగలడు. వాస్తవానికి, ఇది, సమూహములో కేవలము మందసమును గూర్చి చెప్పే ఒకే ఒక్కటిగా ప్రస్తావించబడెను. దీనికి సంబంధించి దావీదు యొక్క కఠిన పరీక్ష మరియు దుఃఖం దీనిని అర్థం చేసుకొనుటకు మూలముగా ఉన్నవి. మొదట, అది గుర్తించేవరకు వేచియుండు సంవత్సరములు (కీర్తనలు 132:6). రెండవదిగా, మందసము దానిని మోయుచున్న బండిమీద నుండి పడకుండా ఉండునట్లు ఉజ్జీ దానిని పట్టుకొనినప్పుడు ఆయన మరణించగా, దావీదు ఆనందము వెంటనే కోపముగా మరియు దుఃఖముగా మారెను (2 సమూ. 6:1-11). చివరగా, దావీదు భార్యయైన మీకాలు స్పందన ఒక తీవ్రమైన విచారణ. తమ వివాహ బంధమును సైతము నాశనము చేసిన ఈ ప్రవర్తనను (గంతులు వేయుచు మరియు నాట్యమాడుచున్న) చూచి ఆమె సిగ్గుగా అపార్థము చేసుకొని అతనిని తీవ్రముగా సిగ్గుపరచెను (2 సమూ. 6:16-23).

కీర్తన 132 యొక్క ప్రధాన కారణం ఏమనగా దావీదు తన ప్రియమైన యెహోవాకు విలువైన నివాస స్థలము నిర్మించాలను కోరిక. ఈ సందర్భములో, మొదటి వచనములో *prautēs*, “సాత్వికము” అను పదము ఉపయోగించబడెను. దేవుని చిత్తానుసారుడైన మనస్సుగలవాడు (1 సమూ. 13:14) అని చెప్పబడినప్పటికీ, అతని కోరిక అతినిని తిరస్కరించి మరొకరికి విడచిపెట్టెను. భౌతిక స్థాయిలో, అతని కుమారుడైన సొలొమోను కొరకు అది విడిచిపెట్టబడెను ఎందుకనగా దావీదు రక్తము ఒలికించినవాడు మరియు గొప్ప యుద్ధములు జరిగించినవాడు (1 దిన. 22:6-10; 28:3).[147] ప్రత్యేకమైన

ఆత్మీయ స్థాయిలో, ఆ పాత్ర క్రీస్తుకు చెందినది.

పాత నిబంధన ఇశ్రాయేలీయులు సాత్వికమును ఏ విధముగా అర్థం చేసుకొనిరి? పాత నిబంధనలోని వ్యక్తులందరిలో, దావీదు ప్రియమైనవాడు మరియు అందరిలో గొప్ప నాయకుడు. "దావీదు" అనగా "ప్రియమైనవాడు" అని అర్థము. ఖచ్చితముగా, ఆయన సైన్యములో వీరుడు అనగా నేడు ఈ పదమును మనము తరచు ఉపయోగిస్తుంటాము. సాత్వికమను లక్షణమును =బట్టి అతని తరువాత కాలములో కూడా యూదుల ద్వారా ఆయన ఉన్నతముగా ప్రశంసించబడెను అని ఈ కీర్తన సూచిస్తుంది. గలతీ. 5:23లో పౌలు "ఆత్మ ఫలము"లో చేర్చిన గుణము ఇదే.

లేఖనముల సత్యమును గూర్చిన ఉత్తమైన సాక్ష్యములలో ఒకటి ఏదనగా శరీరధారియై, వాగ్దానము చేయబడిన మెస్సీయా మరియు రక్షకుడు నజరేయుడైన యేసును తప్ప మరి ఎవరినీ నిర్దోషమైన వ్యక్తులుగా సూచించలేదు. దావీదు అనేకమైన ప్రఖ్యాతి లక్షణాలను కలిగి ఉన్నాడు; ప్రభువును గూర్చి "ముందుగా చెప్పబడిన వాటిలో" ఆ పాత్రను నెరవేర్చింది రాజైన దావీదు మాత్రమే. నిజానికి, అతడు ఒక తక్కువ ఛాయ చూపినవాడు; అయినను, అతని గొప్ప లోపములన్నిటిలో, న్యాయము మరియు పరిశుద్ధత పట్ల తనకున్న తీవ్రమైన ప్రేమను ఎవరు ప్రశ్నించగలరు? సింహమువలె ధైర్యవంతుడు మరియు విశ్వాసములో కదలింపబడనివాడు, అతడు దేవుని కొరకు యుద్ధము చేసెను. అతని పాపమునకు - తీవ్రమైన పాపమునకు అసమ్మతి పలికినప్పుడు ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపములో దుఃఖమును ఆపలేకపోయెను. దేవునిని స్తుతించుటలో పరలోకమునకు అంటునంతగా లేదా పాపముల నిమిత్తమై దుఃఖించుటలో పాతాళమంత తీవ్రస్థాయిలోకి పడిపోవునంతగా దావీదు తన కీర్తనలలో చేసిన విధముగా లేఖనమంతటిలో ఎవరు చేసితిరి? దావీదు ఒక ప్రవక్తయని మరియు అతని కీర్తనలు ప్రేరేపణ కలుగజేయు వాక్యములని మనము మరచిపోకూడదు (లూకా 24:44, 45; అపొ. 2:25-36).

కీర్తనలు 132వ కీర్తన ప్రత్యక్ష సాక్ష్యాధారాలను చూపిస్తుంది గనుక తరువాత యూదులు ఈ విధమైన నాణ్యత గల సాత్వికమును బట్టి కృతజ్ఞులై యున్నారు. దావీదులో వారు మెచ్చుకొనిన గొప్ప లక్షణములలో ఇది ఒకటి. అతని సాత్వికము బలహీనత కాదుగానీ గొప్ప ప్రతిఘటనలో సాత్వికము. ఆత్మానుసారముగ నడచుకొనువారిలో ఉన్నటువంటి లక్షణములలో ఈ *prautēs*, "సాత్వికము" లేదా "సౌమ్యత" ఒక ఫలముగా ఉన్నది.

## దావీదు యొక్క సాత్వికము, భాగము 2 (5:23)

ఇతరులతో పరస్పరం వ్యవహరించుచున్నప్పుడు సాత్వికము లేదా సౌమ్యత అను లక్షణములు దావీదు జీవితములో పదేపదే ఉదహరించబడెను. ఇక్కడ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి.

*అతని సహోదరులు.* దావీదు తన సొంత కుటుంబము నుండి కూడా అనేక బాధలను అనుభవించెను. అతని అన్నలు సౌలు సైన్యంలో "గొప్పగా"

పనిచేయుచుండగా, యెష్షయి చిన్న కుమారుడైన దావీదు తన తండ్రి యొక్క మందను మేపుచుండెడివాడు. దావీదు తన సహోదరులకు రొట్టెలు తీసుకొనివెళ్లవలయునని యెష్షయి కోరెను గాని, యుద్ధములో జరుగు ఉత్సాహమును చూచుటకు వచ్చితివా అని అతినిపై వారు అన్యాయముగా నిందవేసిరి (1 సమూ. 17:28-30). వారియొక్క తీవ్రమైన విమర్శలకు అడ్డుకోలేదు లేదా దేవునికి నమ్మకముగా ఉండుటలో అడ్డుగా ఉండునట్లు వారిని అనుమతించనూ లేదు.

*రాజైన సౌలు.* తదుపరి, రాజుగారి యొద్ద వాయిద్యకారునిగా పనిచేయుచుండగా, రెండుమార్లు అతనిని యీటెతో గోడకుపొడిచి బిగించుటకు సౌలు ప్రయత్నించెను (1 సమూ. 18:10, 11; 19:9, 10). ఇంకా తరువాత, సౌలు దావీదును పట్టుకొని చంపుటకు అతని సైన్యముతో ఏన్గెదీ అరణ్యములో సిద్ధముగా ఉండెను. దావీదు మరియు అతనికి సంబంధించిన కొంతమంది దాగియున్న గుహలో సౌలు ప్రవేశించెను. అతనిని హింసించువానిని పట్టుకొని చంపుటకు ఇదే అవకాశముగా తీసుకొనుమని దావీదు మనుష్యులు అతనిని హెచ్చరించిరి (1 సమూ. 24:1-7).

సాత్వికము అను అందమైన లక్షణము గూర్చి సౌలును చంపుమని తన సహచరులు నిస్సందేహముగా ఇచ్చిన సహేతుకమైన సలహాను తిరస్కరించు సందర్భంలో తప్ప మరేవిధమైన సందర్భములో మనము స్పష్టముగా చూడలేము. సౌలు దేవుని చేత తిరస్కరించబడెను, కానీ అయన సరైన సమయము కొరకు, అధికారము అంగీకరించు సరైన పద్ధతి కొరకు కనిపెట్టుచుండెను కేవలము దేవుని చిత్తమును జరిగించవలెనను కోరకతో మాత్రమే: “యెహోవాచేత అభిషిక్తుడైన నా ప్రభువునకు నేను ఈ కార్యము చేయను” (1 సమూ. 24:6). “సౌలు పైవస్త్రమును తాను కోసెనను” సత్యము చేత దావీదు మనస్సు మరింత నొచ్చెను (1 సమూ. 24:5). నిజముగా సాత్వికమను కలిగిన వ్యక్తికి విధేయత అనేది మరొక లక్షణం.

*అబ్షాలోము.* తన ప్రియ కుమారుడైన అబ్షాలోము సింహాసనమును తీసుకొనుటకు తనకు వ్యతిరేకముగా కుట్ర పన్నుతున్నప్పుడు దావీదు యొక్క సాత్వికము స్పష్టముగా ప్రదర్శింపబడెను (2 సమూ. 15:10-12). తన ప్రాణమును మరియు తన ఇంటివారి ప్రాణమును రక్షించుకొనుటకు యెరూషలేమును విడచి పారిపోవుటకు దావీదు ఒత్తిడి చేయబడెను (2 సమూ. 15:13-18). అతని భవిష్యత్తును దేవుని చేతికి వదలిపెట్టి ఇది ఆయన విధేయతతో చేసెను (2 సమూ. 15:25, 26). ఆయన పారిపోవుచుండగా, సౌలు కుటుంబికుడగు షిమీ వచ్చి అతనిని శపించెను; అయినను రాజు ప్రతీకారం చేయలేదు (2 సమూ. 16:5-14). యెరూషలేములో ప్రవేశించి, సింహాసనము గూర్చి ఊహించిన తరువాత, రాజభవనమును చూచుకొనుటకు విడనాడబడిన ఉపపత్నులతో పరుండి అబ్షాలోము తన తండ్రికి మరింతగా నిందించెను (2 సమూ. 16:20-23). అబ్షాలోము తన తండ్రిని చంపు ప్రయత్నంలో ఉన్ననూ (2 సమూ. 17), దావీదు మాత్రం తన కుమారుని ప్రాణమును తప్పించాలనుకొనెను. “నా నిమిత్తమై యౌవ్వనుడైన అబ్షాలోమునకు దయజూపుడని” ఆయన ముగ్గురికి ఆజ్ఞాపించెను (2 సమూ. 18:5). అయితే, వీరిలో ఒకడు, యోవాబు, అబ్షాలోమును చంపెను (2 సమూ. 18:14, 15).

దేవుని మనిషియైన దావీదు హెబ్రీయులకు 11లో దేవునికి విధేయత చూపిన విశ్వాసము గల వ్యక్తిగా చెప్పబడెను. గొప్ప శోధనలో అతడు సాత్వికము ప్రదర్శించెను.

**ఆశా నిగ్రహము (5:23)**

"ఆశా నిగ్రహమునకు" గ్రీకు పదము ἐγκράτεια (*enkrateia*), ఇది κράτος (*kratos*), అను మూలము నుండి వెలువడెను, దీనికి "అధికారము," "శక్తి," "దైవత్వం," లేదా "నియంత్రణ" అని అర్థము. "ప్రజాస్వామ్యం," "స్వయంపాలన," మరియు "దేవునిపాలన" సను ఆంగ్ల పదముల యొక్క ముగింపును *Kratos* ప్రభావితం చేసింది. ఈ పదముల యొక్క ప్రతి మొదటి భాగము కూడా గ్రీకు పదము నుండే వెలువడెను. (1) δῆμος (*dēmos*) అనగా "ప్రజలు" గనుక "ప్రజాస్వామ్యం" అనగా "ప్రజలచే పరిపాలన" అని సూచించబడుతుంది. (2) αὐτός (*autos*) అనగా "స్వయం" గనుక "స్వయంపాలన" అనగా స్వీయ పాలన అని సూచిస్తుంది. "స్వయంపాలన" అనే పదము ఒక చక్రవర్తి లేదా నిరంకుశ పాలకుని యొక్క పరిపూర్ణ పాలనను సూచిస్తుంది. (3) దేవుడు అనుదానికి θεός (*theos*) అను పదము గనుక "దేవునిపాలన" అనగా "దేవుని చేత పరిపాలన" అని అర్థం. దేవునిపాలనకు అత్యంత సుపరిచయమైన ఉదాహరణ, పాత నిబంధనలో ఇశ్రాయేలీయులను దేవుడు పాలించిన విధానము అక్కడ అధికారములన్నీ - న్యాయ, శాసన, రాజకీయ, సామాజిక మరియు మతపరమైనవన్నీ - వారి దేవుడైన యెహోవాపే.

దేవుని పరిపాపన నిజముగా ఖచ్చితమైనది అయినప్పటికీ, ఆయన నిరంకుశ పాలకుడు కాదుగానీ నీతి, మంచితనం, మరియు దయాళత్వము యొక్క సారూప్యతను కలిగినవాడు. "అధికారత చెడగొట్టడానికి ప్రయత్నిస్తుంది మరియు సంపుర్ణాధికారము సమస్తమును చెడగొడుతుంది" అని చెప్పబడేది.[148] మనుష్యుల రాజ్యంలో ఇదంతయు నిజము; అయితే అది దేవుని యెడల ఎన్నడును సత్యమైనది కాదు. ఆయన తన పోలికలో చేసుకోనిన మానవునిని దీవించాలనే కోరిక ఆయనది. మానవాళి, భూమిపై ఆయన ఉనికి యొక్క విషాద నాటకము యొక్క ప్రారంభ దశలో, దేవుని యొక్క ప్రేమగల సార్వభౌమత్వమును తిరస్కరించెను. అతడి సొంత బాధను, అతడు ఆ పోలికను కలుషితం చేసి మంచికి మరియు పరిశుద్ధతకు విరోధియైన "లోకాధికారి" నిరంకుశ పాలన క్రింద పడిపోయెను (యోహాను 12:31).

మన ప్రథమ పితరుల యొక్క వృద్ధుల కథ ఒక ప్రాచీన కథ కాదు, లేదా తన తల్లిదండ్రుల యెడల అవిధేయత చూపితే ఇలాటి పర్యవసానములకు లోనవ్వాల్సిన పరిస్థితిని వస్తుందని పిల్లలకు తెలుపుటకు ఉపయోగించే చిత్రవిచిత్రమైన కథ కాదు. బదులుగా, ఇది ప్రతి మానవుని యొక్క జరుగుతున్న చరిత్ర కథ. యుగములన్నిటిలో నేరముతోనున్న మానవుని హృదయాలు, యౌవ్వనస్తులపైనా లేక వృద్ధులపైనా సరే, దాని స్వాతంత్ర్యమును మితముగా ఉంచుటకు లేదా దానిని నియత్రించుటకు ధైర్యం చేసినయెడల త్వరలో లేదా తరువాత అది తిరుగుబాటు చేస్తుంది. అనుకోకుండా, దీనిలో మన ప్రేమగల సృష్టికర్త మరియు పరలోక తండ్రి కూడా ఉన్నారు.

చిత్రమునకు జీవమిచ్చినవాని పాత్రను అపహరించి మానవుడు తన సొంత చిత్రమును చెక్కుకోవాలని ఆశగా ఉన్నాడు! దేవుడు ఇష్టంగా దానిని తన చేతులలో బద్రపరచుకొని మానవుడు చేయబడిన నిజమైన ఉద్దేశమైన తన సొంత దైవస్వభావముతో సన్నిహిత సంబంధం కలుపుకోవాలని దేవుడు కోరుతున్నాడు (2 పేతురు 1:2-4). తన సొంత మార్గములో పోవాలనే మానవుని యొక్క దైర్యవంతమైన నిర్ణయం బాధకు, కష్టంలోకి మరియు నాశనమునకు నడిపిస్తుంది. చాలాకాలం క్రితం, "యెహోవా, తన మార్గము నేర్పరచుకొనుట నరులవశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమును ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" (యిర్మీ. 10:23) అని యిర్మీయా వ్రాసెను. తప్పటగులు వేయువాడు, తల్లిదండ్రులచే నిర్బంధించబడకపోతే, క్రింద ఉన్నటువంటి సుందరమైన లోయను మంచిగా చూచు నిమిత్తము ఒకేసారి పర్వత శిఖరముకు పరిగెత్తువానివలె ఉంది.

దేవునిని ఎరుగనివాడు లేదా వెర్రివానికి దీనికి తేడా ఏమియు లేదు. "స్వేచ్ఛ," స్వాతంత్ర్యము అను వరమును ఆయన కలిగియున్నాడు. మనము చెప్పునట్లుగా అతడు, "స్వాతంత్రుడు" అతడికి తన గ్రహింపుకు తగిన విధముగా ఏది మంచిదో దానిని బట్టి నిర్ణయము తీసుకొనును. సరైన నియంత్రణ, నిర్బంధం మరియు దైవ నడిపింపు లేకుండా ఉంటె, "సహజ మనిషి" గాయానికి ఏదేనుతోట యొక్క విషాదం పునరావృతం అవుతుంది. మరలా మరలా మానవుడు తినవద్దన్న ఫలము వైపు వెళ్తున్నాడు; అది రుచిగా ఆకర్షణీయంగా ఉంది. సాతానుడి అబద్ధమును అతడు నమ్మితే, అది దేవునివలె అతడిని వివేకముగా చేస్తుంది (ఆది. 3:5, 6; యాకోబు 1:13-15; 1 యోహాను 2:15-17 చూడండి). యేసును తిరస్కరిస్తున్న యూదులకు ఆయన ఈ విధముగా స్పందిచెను: "మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వాని యందు సత్యమే లేదు . . ." (యోహాను 8:44).

విడుదల కలిగించుటకు బదులుగా, ఆశా నిగ్రహము లేకపోవుట పాపమునకు బానిసలుగా చేస్తుంది. మారుమనస్సు పొంది యేసుక్రీస్తును అంగీకరించని, అజ్ఞానులు, మొండివారు మరియు అసూయపరుల యొక్క విధి నిత్యనాశనం. ఆయన దినములలోని అనైతికతకు స్పందిస్తూ, పేతురు ఈ మాటలు వ్రాసెను:

> భక్తులను శోధనలోనుండి తప్పించుటకును, దుర్నీతిపరులను ముఖ్యముగా మలినమైన దురాశకలిగిన శరీరానుసారముగా నడుచుకొనుచు ప్రభుత్వమును నిరాకరించుచు, శిక్షలో ఉంచబడినవారిని తీర్పుదినమువరకు కావలిలో ఉంచటకును ప్రభువు సమర్థుడు (2 పేతురు 2:9, 10).

మన దినములలో మన చుట్టూనున్న అనైతికను మరియు అవినీతిని మనము పరిగణిద్దాం. కొందరు తమ దురదృష్టకరమైన జీవనశైలికి సహనమును కోరువారు సద్గుణము భరించలేనిదిగా ప్రకటిస్తారు. నిజముగా, "దినములు చెడ్డవి" (ఎఫెసీ. 5:16).

సృష్టిగా ప్రపంచములో "బ్రతుకుచు, చలించుచు మరియు ఉనికి"

కలిగియున్నవారు (అపొ. 17:28), ప్రపంచమువలె ఆలోచించకకుండా ఉండుట కష్టముగా భావిస్తారు. యేసు, ప్రార్థన చేయుచుండగా, శిష్యులను గూర్చి ఈ విధముగా చెప్పెను, "నేను లోక సంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు" (యోహాను 17:16; ఫిలిప్పీ. 3:20, 21 చూడండి).

చరిత్రలో మనము పరిశీలన చేసినప్పుడు, ఆయుధాలు మరియు సంపూర్ణ నిర్ణయముతో విస్తారమైన రాజ్యాలను జయించి పెద్ద నగరాలను పడగొట్టిన "గొప్ప" వ్యక్తులను మనము చూస్తాము. తూర్పునందు భారతదేశము వరకు తన సామ్రాజ్యమును విస్తరించిన అలెగ్జాండర్ మహా చక్రవర్తిని గూర్చి ఆలోచిస్తాము. అతని గొప్ప సవాలు, బహుశా తూరు నగరం, బయట ద్వీపంలో ఇది ఒక భాగం మరొకభాగము ఫెనికయ యొక్క ప్రధాన భూభాగములో ఉంది. అలెగ్జాండర్ భూభాగములోని పాత నగరమును సులువుగా ఓడించెను. అయితే, ఆ దినములలో ఓడలు లేనందున, దీపములో క్రొత్త నగరమును నిర్మించుటకు అతడు మరోక మార్గమును వెతకాలి. చివరికి ద్వీపము కోట వరకు ప్రధాన భూభాగము నుండి ఒక మార్గమును నిర్మించుట ద్వారా సమస్య పరిష్కరించబడింది. ఈ స్మారక పనిని ద్వీపములో ఉన్నవారు ప్రతిఘటించిరి మరియు అలెగ్జాండర్ ఆ పనిని విడచిపెట్టెను. చివరకు, ఆయనకు మద్దతు పలుకుటకు 120 ఓడలు వచ్చెను; అప్పుడు అతడు త్రవ్వకమును పూర్తిచేసి, కోటను నాశనం చేసి దానిని శిధిలం చేసాడు. ఈ అద్భుతకృత్యము జరిగించుటకు అతనికి ఏడు నెలలు పట్టెను.[149]

ఈ కష్టమైన పనిని మరియు అప్రతిష్టమైన పనిని చేయుటకు అతని దళమును ఏడ్చియుంటారు, అయినను, అలెగ్జాండర్ యొక్క దోపిడీలతో పరిచయమున్న అందరూ అతని సైనిక సాధనలో ఒక గొప్ప పనిగా దీనిని భావిస్తారు. మాసిదోనియా వాడైన అలెగ్జాండర్ క్రీస్తు రాకడకు ప్రపంచమును సిద్ధపరుస్తూ, ముఖ్యముగా మధ్యధరా తూర్పు భూభాగములలో గ్రీకు భాషను మరియు సంస్కృతిని విస్తృతం చేసిన దేవుని యొక్క అద్భుతమైన మరియు శక్తివంతమైన పరికమన్న విషయంలో మనం సందేహపడము. ఇది బాషా మాధ్యమమును ఉత్పత్తి చేసింది తద్వారా పాత నిబంధన అనువదించబడింది (LXX) మరియు క్రొత్త నిబంధన వ్రాయబడెను. మధ్యధరా వ్యాపార కేంద్రమైన తూరు నగరమును ఓడించుటకు సంబంధించి సొలొమోను మాటలు తగినవి: "పరాక్రమశాలికంటె దీర్ఘశాంముకలవాడు శ్రేష్టుడు పట్టణము పట్టుకొనువానికంటే తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్టుడు" (సామెతలు 16:32).

ప్రపంచంలోని గొప్ప సైన్యాధిపతులలో ఒకనిగా అలెగ్జాండర్ యొక్క అద్భుత కృత్యాలను బట్టి మనము ఆశ్చర్యపడాలి. అతడు గొప్ప ప్రేరణ కలిగించెడి నాయకత్వపు లక్షణములను ఉదాహరించెను తద్వారా అసమానతలేమైనా వేలమంది అతనిని అనుసరించుటకు తమ జీవితములను ప్రమాదంలో ఉంచారు. అయినను, అతని జీవితము చివర్లో ఆశా నిగ్రహము లేకపోవుట వలన అతడు పతనమాయెను. యుద్ధములో బలశాలి కాని సమాధానములో మాత్రం అతని విఫలమాయెను. అతడు వ్యభిచారముచేసెను, త్రాగుడుకు బానిసాయెను మరియు ఉద్రిక్తమైన హృదయస్పందన కలిగినవాడు, తన సన్నిహిత స్నేహితుడిని చంపినవాడు, తన ఆరోగ్యమును నాశనము

చేసుకొనినవాడు మరియు ముప్పై-రెండు యేండ్ల వయస్సులో యువకునిగా మరణించినవానిగా ఉన్నాడు. అతడు అప్పుడు ఇప్పుడు కూడా "గొప్ప" వ్యక్తిగానే పరిగణించబడుతున్నాడు. యుద్ధములో ధైర్యము కలిగినవాడిగా, ఆయన సైన్యము కంటే మరింత ఎక్కువమంది సైన్యముగా ఉన్న శత్రుసైన్యమును ఓడించి తన సైన్యముకు విజయముకు నడిపించెను. అయితే, సత్య సమయములో, అలెగ్జాండర్ అత్యంత కష్టమైన పరీక్షలో విఫలమై తన సొంత ఆత్మను నడిపించుకోలేని వాడిగా తన బలహీనతను కనుపరచుకొనెను.

## "ఒకరియందొకరు అసూయపడకయు" (5:26)

". . . ఒకరియందొకరు అసూయపడకయు వృథాగా అతిశయపడకయు ఉందము" (5:26) అను మాటలతో పౌలు ఈ భాగమును ముగించెను. క్రైస్తవుడు ఎన్నడును ఇతరులకు కోపము రేపకూడదు లేదా పుల్లలు వేయకూడదు. అయితే, ఇది వివాదములన్నిటిని మరియు వాదనలన్నిటిని రూపుమాపదు. కొన్నిసార్లు, సత్యము కొరకు, వాదనలోకి ప్రవేశించుట అవసరం. ఉదాహరణకు, "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను" అని యూదా చెప్పెను (యూదా 3). "పోరాడవలెను" అను పదము ἐπαγωνίζομαι (*epagōnizomai*) అను పదము నుండి వస్తుంది, ఇద తీవ్రమైన ఒక క్రీడా పదముగా ఉంది, ఒకని శక్తియంతయు ఉపయోగించి పోరాడుటను సూచిస్తుంది. అది మన విశ్వాసమునకు లేదా సువార్తకు సంబంధించినప్పుడు, ఇది క్రైస్తవుడు చేయవలసినది అని చెప్పి "సున్నితముగా" మనము ఉండకూడదు.[150]

స్తెఫను "సమాజమందిరపు సభ్యులలో" కొంతమందిని ఎదుర్కొనినప్పుడు ఆయన ఉదాహరణను కూడా మనము పరిశీలించగలము. ఆయన సందేశమును వినిన తరువాత, వారు ఆయనతో "తర్కించిరి" (συζητέω, *suzēteō*). "వారు మాటలాడుటయందు అతడు అగపరచిన జ్ఞానమును అతనిని ప్రేరేపించిను వారెదిరింపలేకపోయిరి" (అపొ. 6:9, 10). *Suzēteō* అను క్రియాపదము "వాదించుట"[151] అని అనువదించబడెను, ఇది స్తెఫను యొక్క ప్రతిపక్షకులను ఉపయోగించబడెను. వారి మాటలు ద్వేషముతో మరియు మోసముతో నిండియున్నవనుటలో సందేహం లేదు (అపొ. 6:11, 12). దేవుని వాక్యమను సత్యము చేత స్తెఫను వారిని ఎదుర్కొనుటకు వెనుకాడలేదు. ఆయన ధైర్యముగా మరియు దోషిగా ఉన్నను, అయినను ఆయన మాటలు మాత్రం నశించిన ప్రాణుల పట్ల ప్రేమగా ఉన్నవి. వారాయనను రాళ్లతో కొట్టుచుండగా, మొదటి క్రైస్తవ హతసాక్షియైన వాడు ఈ దయగల మాటలు మాట్లాడుచుండెను: "ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుము!" (అపొ. 7:60).

ప్రభువు కొరకు మరియు సత్యసువార్త కొరకు ప్రత్యర్థితో వివాదములో పాలుపొందిన క్రైస్తవునికి మరింత ముఖ్యమైన పాఠమును బహుశా లేఖనభాగములలో మరెక్కడను మనము కనుగొనలేము. సువార్త సందేశపు విజేతలు తమ ప్రత్యర్థులను నియాత్మకంగా ఓడించి క్రీస్తు శత్రువులుగా ధృవీకరించిన "చర్చలు" మనకు తెలుసు. నేడు చాలామంది

వినియోగిస్తున్న చర్చిలు కూడా మనకు తెలుసు, దాని ఫలితంగా బలవంతముగా మాత్రమే కాక సందేశమును అందించువాని నిజమైన ప్రేమ మరియు దయవలన చాలామందిని విశ్వాసములోకి నడిపిస్తున్నారు.

ఒక వ్యక్తి ప్రాణం కంటే ఎక్కువగా నమ్మే ఒక విషయమును గూర్చి చేసే ఆత్మపూర్వకమైన, నిశ్చయతగల సంభాషణలో గొప్ప శక్తి ఉంటుంది - అది రక్షించు శక్తి మరియు నాశనము చేయగల శక్తి కూడా. అంకితభావం కలిగిన శిష్యుడు ఎప్పుడైనా చేపట్టే అత్యంత కష్టమైన పనిలో ఇదొకటి.

ప్రతిపక్షము లేకుండా సువార్త ప్రకటించబడదు. ఇది చెడు నీతిని ప్రేమించదనిన స్వభావములోనే ఉంది. కయీను, హేబేలును ఎందుకు చంపెను? భూమిపై నడచిన అత్యంత నీతిగల మరియు ప్రేమగల దేవుని అద్వితీయ కుమారుని పంపినప్పుడు, ఆయన సొంత ప్రజలే ఆయనను ఎందుకు చంపిరి? భూమినుండి వారు ఆయనను ఎందుకు తీసుకొనిపోయిరి? అపొస్తలుడైన యోహాను ఈ మాటలతో ఆ ప్రశ్నలకు స్పందించెను:

> ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెనుగాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపకచీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్ క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యప్రవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవాణి ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చెను (యోహాను 3:19-21).

---

సూచనలు

[1]మత్తయి 5:10-12; రోమా. 5:3-5; 2 కొరింథీ. 1:3-7; హెబ్రీ. 10:32-36; 12:1-11; యాకోబు 1:2-4; 5:10, 11 చూడండి. [2]Sirach 51:23-26 (NAB). [3]"యజమానుడు" లేక "ప్రభువు" అను మాటకు హెబ్రీ పదము רַב (*rab*), కాని "నా ప్రభువు" లేక "నా యజమానుడు" అను మాటకు హెబ్రీ పదము רַבִּי (*rabbi*). [4]Karl Heinrich Rengstorf, "ζυγός," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 2:900–1. [5]ఈ పదమునకు క్రియా రూపము యొక్క అక్షరార్థమేమనగా "చుట్టూ కత్తిరించుట" (William D. Mounce, ed., *Mounce's Complete Expository Dictionary of Old & New Testament Words* [Grand Rapids, Mich.: Zondervan, 2006], 111). [6]లేవి. 12:1-3; లూకా 1:59; 2:21; యోహాను 7:22, 23; ఫిలిప్పీ. 3:4, 5 చూడండి. [7]2:12లో, కొలస్సీయులకు 4:11, మరియు తీతుకు 1:10లో యూదా క్రైస్తవులు "సున్నతిపొందినవారిగా" పిలువబడితిరి మరియు అపొస్తలుల కార్యములు 10:45లో "సున్నతిపొందిన విశ్వాసులు" అని పిలువబడితిరి. [8]"సున్నతిలేని" (ἀκροβυστία, *akrobustia*) అని అనువదించబడిన గ్రీకు పదము అక్షరార్థముగా "శిశ్నాగ్రచర్మము" అని అర్థము. గ్రీకు బైబిల్లో "సున్నతి" (περιτομή, *peritomē*) అను పదము తరచు కనిపిస్తుంది, కానీ ఈ పద్ధతికి విరుద్ధంగా ఉన్న సాంకేతిక పదము (ἐπισπάω, *epispaō*, "సున్నతి లేనివారి వలె ఉండుట") క్రొత్త నిబంధనలోని 1 కొరింథీ. 7:18లో మాత్రమే కనిపిస్తుంది. LXXలో మాత్రం ఈ అర్థమునిచ్చు పదము ఎక్కడా కనిపించదు.

[9]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 525–26. [10]అపొ. 12:7; 27:32; యాకోబు 1:11; 1 పేతురు 1:24 చూడండి.

[11]Bauer, 308. [12]ఎఫెసీ. 2:8-10; 2 తిమోతి 1:8, 9; తీతు. 3:4-7 చూడండి. [13]గలతీ. 3:2, 3, 5, 13, 14; 4:6, 29 చూడండి. [14]R. Alan Cole, *The Epistle of Paul to the Galatians*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 142–43. [15]గలతీ. 2:16; 3:2, 3, 5, 10; 4:29 చూడండి. [16]Bauer, 484. [17]రోమా. 2:28, 29; ఫిలిప్పీ. 3:2-9; కొలస్సీ. 2:11, 12 చూడండి. [18]1 తిమోతి 3:9; 6:10; 2 తిమోతి 3:8 చూడండి. [19]"వారందరూ డేరాలు కుట్టేవారు" అని CEB చెప్తుంది. [20]క్రీడల్లో మోసము చేయుట తీవ్రమైన కోపమును కలిగించేది. వాస్తవానికి, Olympia ప్రాంగణము ప్రవేశము వద్ద స్తంభములపై "Zanes"గా (Zanes అనేది Zeus యొక్క బహువచన రూపము మరియు ఆ దేవత యొక్క గౌరవార్థముగా ఆటలు జరిగేవి) పిలువబడే, Zeus దేవత యొక్క కాంస్య విగ్రహమును ఉంచేవారు. ప్రతి విగ్రహము యొక్క స్తంభముపై మోసపు చేసిన పోటీదారుని యొక్క పేరును చేక్కేవారు - అది అతనికి సిగ్గు కలిగించేది. కాంస్య Zanes కనుమరుగైన కాలము నుండి, ఈ రోజువరకు పీఠములు ఆ స్థానములో ఉన్నవి.

[21]2:2; 5:7; రోమా. 9:16; 1 కొరింథీ. 9:24, 26; ఫిలిప్పీ. 2:16 చూడండి. మరోచోట ఇతర సంఘటన 2 థెస్సలోనీకయులకు 3:1లో ఉంది, ప్రభువాక్యము శీఘ్రముగా ప్రకటించి మహిమ పరచబడు నిమిత్తము" ప్రార్థన చేయుము అని ఉపదేశించిన సందర్భంలో. [22]గ్రీకు గ్రంథములో ἐγένετο (*egeneto*) అని ఉంది, అనగా "వచ్చింది" అని అర్థము. [23]Joseph Henry Thayer, *A Greek-English Lexicon of the New Testament* (Cincinnati: American Book Co., 1889; reprint, Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1962), 660. [24]గలతీ. 5:9; రోమా. 11:16; 1 కొరింథీ. 5:6, 7 చూడండి. [25]"పులిసిన" అను పదము బైబిల్లో ఒకసారి అనుకూలమైన దృష్టిలో ఉపయోగించబడెను. యేసు ఈ ఉపమానమును చెప్పెను: "పరలోకరాజ్యము, ఒక స్త్రీ తీసికొని పిండి అంతయు పులిసిన వొంగువరకు మూడు కుంచముల పిండిలో దాచి పెట్టిన పుల్లని పిండిని పోలియున్నది" (మత్తయి 13:33). [26]Kenneth L. Boles, *Galatians & Ephesians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1993), 131–32. [27]కైసరియలో అన్యులకు విశ్వాసమను తలుపులు తెరచిన తరువాత పేతురు యెరూషలేముకు తిరిగివచ్చినప్పుడు, "సున్నతి పొందినవారు సున్నతి పొందనివారి యొద్దకు పోయి వారితో కూడా 'భోజనము చేసితివని చెప్పి' ఆయనతో వాదముచేసిరి!" (అపొ. 11:2, 3). అన్యులను యూదా మతస్థులుగా మార్చుటకు పౌలు గనుక సున్నతిని గూర్చి ప్రకటించినట్లైతే, విశ్వాసులైన యూదులకు ఫిర్యాదు చేసే అవసరం లేదు. [28]"వేరుచేయబడియున్నారు" అను పదము గ్రీకు పదమైన *katargeō* (5:4 వలె) నుండి వచ్చింది. [29]ఇతర హెబ్రీ పదములైన, מוֹקֵשׁ (*moqesh*) సహా (ఒక "వల") అనువదించుటకు ఉపయోగపడెను. [30]పౌలు "సిలువ" (σταυρός, *stauros*), అను పదమును ప్రత్యామ్నాయముగా ఉపయోగించినప్పటికీ, అతడు "చెట్టు" లేదా "మేకు" (ξύλον, *xulon*) అను పదములను LXX నుండి పొందెను.ఇలా చేయుట ద్వారా, ధర్మశాస్త్రమునకు మరియు యేసు సిలువకు మధ్యగల సన్నిహిత సంబంధమును చూపించెను. అపొస్తలుల కార్యములు 5:30; 10:39; 13:29; 1 పేతురు 2:24లో ESV మరియు KJVలో "చెట్టు" అను పదము ఉంది. CJB ఈ వచనములలో "మేకు" అను పదము ఉంది.

[31]KJV; NRSV; GNT; NLT; [ద్వితీ. 23:2]; NJB; NJPSV చూడండి. [32]ఈ పద "అదే పదము యొక్క పునరావృతం లేదా పదము దగ్గర దగ్గరగా ఉన్నది" అనిన నిర్వచించబడిన "paronomasia" అని పిలువబడే రూపము ఈ పదనిరూపణ. (F. Blass and A. Debrunner,

*A Greek Grammar of the New Testament and Other Early Christian Literature*, trans. and rev. Robert W. Funk [Chicago: University of Chicago Press, 1961], 258 [no. 488.1].) పౌలు రచనల్లో పదోచ్ఛరణ అనేది సహజము మరియు అది ఆయన సందేశమునకు వక్కాణం చేర్చుతుంది, ప్రత్యేకముగా ప్రతివాదములో. ఫిలిప్పీ. 3:2, 3లో, మూలం τομή (*tomē*), అనునది "కోయుట"ను సూచిస్తుంది, ఇది సమీపంగా రెండు మార్లు ఉపయోగించబడెను. దీనికి రెండు వివిధ ఉపసర్గములు ఉన్నవి, κατά (*kata*, "క్రింద;" లేదా "వ్యతిరేకము") మరియు περί (*peri*, "చుట్టూ"). ఈ పదములు పురుషుల అవయములకు సంబంధించి ఉపయోగించబడెను. [33]"ఇంట-పుట్టిన" అను పదమునకు గ్రీకు పదము οἰκογενής (*oikogenēs*). ఇంటి బయట నుండి తీసుకొనబడు దాసుల కంటెను ఈ దాసులకు ఎక్కువ విలువనిచ్చేవారు. [34]Thomas Wiedemann, *Greek and Roman Slavery* (Baltimore: John Hopkins University Press, 1981), 6–8. [35]Ibid., 23. [36]Ibid., 50. [37]Ibid., 46–47. [38]ఖచ్చితంగా, మనుష్యులందరి స్వాతంత్ర్యమును పౌలు కోరుకొనెను; కానీ ఒనేసీము అను పారిపోయిన దాసుని విషయములో, ఆ దినములలో ఉన్న నియమాలను ఆయన నిర్ధారించుకొని అతని యాజమానుని యొద్దకు అతనిని తిరిగి పంపెను (ఫిలే. 10-16). హింసతో సమస్యను పరిష్కరించాలని యేసు ఎన్నడును తన ప్రజలకు చెప్పలేదు. "నీ కత్తి వరలో తిరిగి పెట్టుము; కత్తి పట్టుకొను వారందరు కత్తి చేతనే నశింతురు" అని ఆయన పేతురుతో చెప్పెను (మత్తయి 26:52). [39]మత్తయి 7:12; 22:36-40; రోమా. 12:9, 10; యాకోబు 2:8 చూడండి. [40]5:22; 1 కొరింథీ. 12:31-13:13; కొలస్సీ. 3:12-14 చూడండి.

[41]ఆది. 49:17; సంఖ్యా. 21:6-9; ద్వితీ. 8:15; ప్రసంగి 10:8, 11; యిర్మీ. 8:17; ఆమోసు 5:19; 9:3. [42]యాకోబు 3:9లో గ్రీకు క్రియాపదము యొక్క పరిపూర్ణ కాలము (perfect tense) గతంలో దేవుని సృజనాత్మక చర్య యొక్క వాస్తవమును అదే విధంగా ఉనికిలో ఉన్నటువంటి ఫలితములను వ్యక్తపరుస్తుంది. NASB మాత్రం క్రియాపదము యొక్క భూత కాలమును ఒత్తి చెప్తూ, దేవుని *పోలికలో చేయబడిన మనుష్యులు*" అని అనువదించబడింది (ఉద్ఘాటన జోడించబడినది). దేవుని సృష్టి యొక్క నిరంత ఫలితాలు NRSVలో స్పష్టంగా కనిపిస్తాయి: "దేవుని పోలికలో *సృష్టించబడినవారు*" (ఉద్ఘాటన జోడించబడినది). [43]Bauer, 803. [44]Ibid., 1047. [45]Tఈ వర్గీకరణలు కొన్ని వెర్షన్లలో విరామ చిహ్నాల ద్వారా సూచించబడతాయి (NIV; NEB; REB). [46]KJVలో "వ్యభిచారము"తో మొదలౌతుంది మరియు తరువాత "కక్షలు" మరియు "హత్యలు." ఇవి కేవలము తరువాత వచ్చిన రాతప్రతులలోనే కనిపిస్తాయి గనుక ఇవి జాబితాలో చేర్చకూడదు. (E. H. Perowne, *The Epistle to the Galatians*, The Cambridge Bible for Schools and Colleges [Cambridge: University Press, 1900], 67.) [47]ఆది. 1:27, 28; 2:18-24; మత్తయి 19:3-9; రోమా. 7:2, 3; 1 కొరింథీ. 7:1-5; హెబ్రీ. 13:4 చూడండి. [48]*koitē* అను పదము సాంకేతికంగా "పానుపు" అని అర్థం (హెబ్రీ. 13:4) కానీ ఇది పానుపుతో సంబంధమైన లైంగిక కార్యాచరణకు సభ్యోక్తిగా కూడా ఉపయోగించబడుతుంది. [49]మార్కు 7:22; రోమా. 13:13; 2 కొరింథీ. 12:21; ఎఫెసీ. 4:19; 1 పేతురు 4:3; 2 పేతురు 2:7, 18; యూదా 4 చూడండి. [50]అతడు చాల నిజాయితీగల నాస్తికుడై ఉండి, మరియు సమాచారం తెలిసిన వ్యక్తియైతే, దీనికి ఉన్న అధారమును తిరస్కరించలేడు; ఎందుకనగా అది మానవ చరిత్రలో ప్రపంచవ్యాప్తంగా పరిశీలించదగ్గ వాస్తవం.

[51]Augustine *Confessions* 1.1. [52]ఇక్కడ పేర్కొనబడిన కవులు *Cretica* అను తన రచనలలో Cretan Epimenides (సు. క్రీ.పూ. 600); పౌలు యొక్క స్థానిక ప్రాంతమైన కిలికియలోని Aratusకు చెందిన Soli (సు. క్రీ.పూ. 315–240), తన *Phaenomena*లో; మరియు Cleanthes (క్రీ.పూ. 331–233) తన *Hymn to Zeus*లో. [53]Lucian *The Dream* (or *The Cock*) 24. [54]ద్వితీ. 4:15-19, 23-28; 6:4, 13-15; 7:3-6, 25, 26 చూడండి. [55]ఉదాహరణకు, ఫెనికయలో, బయలుకు మరియు అష్టారటేకు భూమి యొక్క సంతనోత్పత్తిపై అధికారం ఉందని

ప్రజలు భావించేవారు. Phrygian తల్లి దేవత Cybele లేదా ఎఫెసీ యొక్క అర్తమి అనేవి ప్రసవ సమయంలో సంతానోత్పత్తి ఇచ్చేవి అని నమ్మేవారు. Poseidon అనేది సముద్ర దేవతగా (అందువలన సముద్ర నావికుల దేవతగా కూడా) మరియు భూకంపం దేవతగా పరిగణించబడేది. Dionysus ద్రాక్షారసము దేవతగా మరియు కవిత ప్రేరణ యొక్క దేవతగా పరిగణించబడేది. Ares అనేది యుద్ధ దేవత. అపొల్లో గ్రీసులోని Delphiలో, ఇటలీలోని Cumaeలో దైవిక ప్రవచనాలను ఇచ్చాడు. Athena అనేది కళలకు మరియు జ్ఞానమునకు దేవతగా పరిగణించబడేది - నగరము రక్షకురాలుగా మాత్రమే కాక అనేక ఇతర నగరాల రక్షకురాలిగా పరిగణించబడేది. Demeter అనేది ధాన్య దేవత. అన్నింటికంటే పైన Zeus ఉంటాడు, ఇతడు తండ్రి, దేవతల యొక్క శక్తివంతమైన పాలకుడు, ఆకాశ మరియు వాతావరణ దేవుడు. ఇతడు అనాధలను, అపరిచితులను మరియు విధవరాండ్రను రక్షించువానిగా పరిగణించబడేవాడు. హీర్మే అనేవాడు Zeusకి సందేశమును అందించువానిగా ఉండేవాడు (అపో. 14:12 చూడండి). [56]Henry George Liddell and Robert Scott, *A Greek-English Lexicon*, 9th ed., rev. and aug. with supplement, rev. Henry Stuart Jones and Roderick McKenzie (Oxford: Clarendon Press, 1968), 1917. [57]Barclay M. Newman, *A Concise Greek-English Dictionary of the New Testament* (London: United Bible Societies, 1971), 192. [58]Leon Morris, *Galatians: Paul's Charter of Christian Freedom* (Downers Grove, Ill.: InterVarsity Press, 1996), 171. [59]"Enmities" అను గ్రీకు పదమునకు అదనముగా ఈ జాబితాలో క్రింది ఇవ్వబడిన పదములు కూడా గ్రీకులో బహువచనములే: "కోపోద్రేకము," "వివాదములు," "కలహాలు," "వర్గాలు," "అసూయ," "త్రాగుడు," మరియు "అతిగా త్రాగుట." [60]J. B. Lightfoot, *The Epistle of St. Paul to the Galatians*, Classic Commentary Library (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1957), 211.

[61]Bruce M. Metzger, *A Textual Commentary on the Greek New Testament*, 2nd ed. (Stuttgart: German Bible Society, 1994), 529. [62]Bauer, 392. [63]F. F. Bruce, *The Epistle to the Galatians*, The New International Greek Testament Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 248. [64]Bauer, 427. [65]అపో. 5:17, 18; 13:45; రోమా. 13:13; 1 కొరింధీ. 3:3; 2 కొరింధీ. 12:20; యాకోబు 3:14, 16 చూడండి. [66]Richard Chenevix Trench, *Synonyms of the New Testament* (Marshallton, Del.: The National Foundation for Christian Education, n.d.), 123–24. [67]Friedrich Büchsel, "ἐριθεία," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 2:660–61. [68]Bauer, 392; Aristotle *Politics* 5.3. [69]"తప్పించుకొను" అను క్రియాపదము ἐκκλίνω (*ekklinō*), యొక్క వర్తమాన ఆజ్ఞా రూపం, ఇది తరచు లేదా పదే పదే జరుగు కార్యమును సూచిస్తుంది. అనగా అపరాదులు అలాంటి చెడ్డ ప్రవర్తనను విడిచిపెట్టువరకు "వారి నుండి దూరముగా ఉండుడి," "విసర్జిస్తునే ఉండుడి" అని అర్థం. [70]ఉదాహరణకు, లౌకిక గ్రీకులో *hairesis* అను పదము వివిధ తత్వ పాఠశాలలకు ఉపయోగించబడేది, దీనిలో ఎవరుకు ఒక ఏకాభిప్రాయను ఆశించలేదు. ఆ పదమునకు ఇతర సాధ్యమైన అనువాదములు "సిద్ధాంతము," "ఆలోచనా విధానము." మరియు "తెలుసుకోవాలనేయిచ్చ" (Bauer, 28).

[71]5:26లో "అసూయ" అను పదమును పౌలు φθονέω (*phthoneō*) అను క్రియాపదము నుండి ఉపయోగించెను. [72]"ఆ రోజుల్లో నీటి శుద్ధీకరణ చాలా అవసరం. ఎఫెసులో నీరు తిమోతికి అరుగుదలను కలిగించలేదు. కొంచెం ద్రాక్షారసము అతని కడుపును నెమ్మదిపరుస్తుంది" (James E. Smith, *Exhortation Epistles*, Teacher's Commentary [N.p.: By the author, 2011], 116–17). [73]సంఖ్యా. 6:1-4; న్యాయాధి. 13:2-5; మత్తయి 11:18; లూకా 1:15; 7:33 చూడండి.

[74]Bauer, 580. [75]Trench, 212. [76]William M. Ramsay, *A Historical Commentary on St. Paul's Epistle to the Galatians*, Limited Classical Reprint Library (N.p.: G. P. Putnams Sons, 1900; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978), 453. [77]రోమా. 1:29-31; 13:13; 1 కొరింథీ. 5:10, 11; 6:9, 10; 2 కొరింథీ. 12:20; ఎఫెసీ. 4:31; 5:3-5; కొలస్సీ. 3:5-8; 1 తిమోతి 1:9, 10; 6:4, 5; 2 తిమోతి 3:2-4; తీతు. 1:7; 3:3 చూడండి. [78]మత్తయి 15:19; మార్కు 7:21, 22; 1 పేతురు 2:1; 4:3, 15; ప్రకటన 9:21; 21:8; 22:15 చూడండి. [79]Cole, 160–61; James D. G. Dunn, *The Theology of Paul the Apostle* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 662–65. [80]మత్తయి 3:7-10; 7:15-20; ఎఫెసీ. 5:6-12; ఫిలిప్పీ. 1:9-11; హెబ్రీ. 12:11; యాకోబు 3:17, 18 చూడండి.

[81]యోహాను 4:24; రోమా. 8:20-23; 1 కొరింథీ. 15:42-53; 2 కొరింథీ. 5:1-5; ఫిలిప్పీ. 3:20, 21 చూడండి. [82]మత్తయి 26:28; అపో. 8:38, 39; 22:16; రోమా. 6:4, 5; కొలస్సీ. 2:12; ప్రకటన 1:5 చూడండి. [83]రోమా. 8:9-11; 1 కొరింథీ. 3:16; 6:19; 2 కొరింథీ. 6:16, 17; ఎఫెసీ. 2:11-18 చూడండి. [84]అధిక సమాచారము కొరకు, *అన్వయము: నాలుగు ప్రేమలు,* పేజీలు 88-90 చూడండి. [85]Bauer, 613. [86]Ibid., 461. [87]Ibid., 612. [88]2 కొరింథీ. 6:6; 2 తిమోతి 3:10; 4:2; హెబ్రీ. 6:12; యాకోబు 5:10 చూడండి. [89]రోమా. 2:4; 9:22; 1 తిమోతి 1:16; 1 పేతురు 3:20; 2 పేతురు 3:9, 15 చూడండి. [90]మత్తయి 17:17; మార్కు 9:19; లూకా, 9:41; అపో. 18:14; 1 కొరింథీ. 4:12; 2 కొరింథీ. 11:1, 4, 19, 20; ఎఫెసీ. 4:2; కొలస్సీ. 3:13; 2 థెస్స. 1:4; 2 తిమోతి 4:3; హెబ్రీ. 13:22 చూడండి.

[91]Bauer, 1039. [92]Ibid., 1090. [93]రోమా. 2:4; 11:22; ఎఫెసీ. 2:7; తీతు. 3:4 చూడండి. [94]గలతీ. 5:22; రోమా. 3:12; 2 కొరింథీ. 6:6; కొలస్సీ. 3:12 చూడండి. [95]Ceslas Spicq, *Theological Lexicon of the New Testament*, trans. and ed. James D. Ernest (Peabody, Mass.: Hendrickson Publishers, 1994), 3:515. [96]Trench, 217. [97]Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson (Boston: Brill, 2001), 1:370. [98]Lightfoot, 213. [99]Trench, 219. [100]Ibid., 220.

[101]ఎఫెసీ. 6:23; 1 తిమోతి 2:15; 4:12; 6:11; 2 తిమోతి 2:22; 3:10; తీతు. 2:2 చూడండి. [102]Bauer, 820. (1 థెస్స. 3:6; 5:8; 1 తిమోతి 1:14; 2 తిమోతి 1:13; ఫిలే. 5 చూడండి.) [103]మత్తయి 10:38; 16:24; రోమా. 8:12, 13; గలతీ 2:20; 5:24; 6:14 చూడండి. [104]NASB అనువాదకులు స్పష్టత కొరకు "ఇష్టము" (with passion) అను పదమును జోడించారు. కొంతమంది అనువాదికులు వారి అభిప్రాయమును "కాలుట" అనగా నరకమను అగ్నిలో నిత్యనాశనము అని వివరించారు. అయితే, ఈ అనువాదము నేపథ్యములోనున్న లైంగిక స్వభావమును పట్టించుకోకుండా వదలివేస్తుంది. పౌలు వివాహమును ఖండించలేదు. దాని వ్యతిరేకముగా, ఆయన దానిని పరిపూర్ణముగా గ్రహించెను, సాధారణంగా మాట్లాడుతున్నా, వివాహము చేసికొనుట మంచిది (1 కొరింథీ. 7:1, 2). [105]క్రొత్త నిబంధనలో సంబంధిత ప్రతికూల పదములు కూడా కనిపిస్తాయి, మత్తయి 23:25 మరియు 1 కొరింథీ. 7:5లో ἀκρασία (*akrasia*) అను క్రియాపదము మరియు 2 తిమోతి 3:3లోని ἀκρατής (*akratēs*) అను విశేషణముతో సహా. ఈ పదములు "సొంతముగా పాలుపొందుట," "క్రమశిక్షణ లేకపోవుట," మరియు "ఆశా నిగ్రహం లేకపోవుట" అను అంశములను వ్యక్తపరుస్తాయి. [106]Bauer, 274. [107]Bruce, 255. [108]S. H. Hooke, *The Siege Perilous* (London: SCM Press, 1956), 264. (యోహాను 15:1-5; 2 పేతురు 1:2-4 చూడండి.) [109]ఆత్మీయ ఫలము అనేది క్రైస్తవుని జీవితములో ఆత్మకార్యము యొక్క ఉత్పత్తి. అయినను, ఆత్మ ఫలము అన్నియు కూడా లేఖనాల్లో అజ్ఞాపిస్తున్నట్లు గమనించాలి. [110]Cole, 167.

[111]Ibid. [112]మత్తయి 7:22, 23; 1 కొరింథీ. 13:1-3; గలతీ. 3:5 చూడండి. [113]వివిధ నేపథ్యాలలో, *sarx* అనేది ఒకని భౌతికకాయమును లేదా రూపమును, వారసత్వమును లేదా జాతి సంతతిని, ఆరోగ్య స్థితిని మరియు మొదలైనవాటిని సూచిస్తుంది. సాధారణంగా చెప్పాలంటే, అది మానవుని భూమిపై నివసించు కాలము యొక్క ఏ అంశమునైనను సూచిస్తుంది. *Sarx* అనేది ఎలప్పుడు చెడ్డది కాదని ఒత్తి చెప్పాలి. యోహాను సువార్త ఆరంభములో ఈ విధముగా చెప్పబడుతుంది, "వాక్యము శరీరధారియై [*sarx*], కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను" (యోహాను 1:14). "శరీరము"నకు బదులుగా NLTలో "మాంసము" అని ఉంది (హెబ్రీ. 2:14; 1 యోహాను 4:2, 3 చూడండి). [114]ఏ ఒక్కరును నశించిపోవుట దేవుని చిత్తము కాదని (1 తిమోతి 2:4; 2 పేతురు 3:9) మనకు తెలుసు గనుక, సృష్టి కార్యములో దేవుని సాక్ష్యాలను గమనించి మరియు ఆయన కొరకు వెతకాలను బాధ్యత మానవులందరికి పుట్టుకతో వచ్చినదే (రోమా. 1:18-21; 2:14, 15 చూడండి). దేవుడు గతకాలములో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువ నిచ్చెను అని చెప్పబడినప్పటికీ (అపొ. 14:16), సువార్త రాకతో, నూతన దినము ఉదయించెను. ఏథెన్స్ లోని "అరేయొపగు మధ్య" పౌలు నిలిచినప్పుడు, ఈ విధముగా చెప్పెను, "బంగారమునైనను, వెండినైనను, రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు . . . ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముతకు అందరికినీ ఆధారము కలుగజేసియునన్నాడు (అపొ. 17:22, 29-31). [115]రోమా. 8:12, 13; 12:1, 2; గలతీ 2:20 చూడండి. [116]గ్రీకు బాషలో నాలుగు విధములైన నియత ఉపవాక్యాలు (conditional clauses) ఉన్నాయి. వీటిలో మొదటిది సాధారణంగా indicative moodలోని క్రియాపదము *ei* తో కూడా కలిపి వ్యక్తీకరించబడుతుంది, దీనిలో "protasis"లో చెప్పబడిన నిబద్ధత ప్రసంగికుని ద్వారా నిజమైనదిగా భావించబడుతుంది. (James A. Brooks and Carlton L. Winbery, *Syntax of New Testament Greek*, typeset ed. [Lanham, Md.: University Press of America, 1988], 182.) [117]5:26లో మనము వ్యవహరిస్తున్నటువంటి ఏమనగా ప్రతికూల ఆజ్ఞ లేదా నిషేధం. William Douglas Chamberlain అను వ్యక్తి మత్తయి 6:19లో దీనిని గూర్చి ఒక మంచి ఉదాహరణను చూచాడు, అక్కడ యేసు ఇలా చెప్పెను, "భూమిమీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు [Μὴ θησαυρίζετε, *Mē thēsaurizete*]." ఇక్కడ నిషేధం ఏమనగా "ధనము కూర్చుకొనుట మానుడి" అని Chamberlain అనువదించి మరియు ఇలా వ్రాసాడు "యేసు ఈ ఆజ్ఞ ఇచ్చుటలో ఆయన యొక్క ఉద్దేశం ఏమనగా మనుష్యులు పరలోకంలో కాక భూమిపై ధనమును కూర్చుకొంటున్నారు, మరియు అతడు వాటిని విడిచిపెట్టాలి. ఈ వ్యత్యాసము ఆంగ్ల వెర్షన్లలో కనిపించదు" (William Douglas Chamberlain, *An Exegetical Grammar of the Greek New Testament* [Grand Rapids, Mich.: Baker Book House, 1941], 86). [118]Bauer, 871. [119]Robert L. Johnson, *The Letter of Paul to the Galatians*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 163. [120]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary: New Testament*, vol. 1 (Colorado Springs, Colo.: Victor, 2001), 720.

[121]Cole, 170. [122]Bruce, 257. [123]Walter Schmithals, *Paul and the Gnostics*, trans. John E. Steely (Nashville: Abingdon Press, 1972), 49. [124]Bruce, 258. [125]Peter Toon, "Gnosticism," in *The New International Dictionary of the Bible*, pictorial ed., ed. J. D. Douglas and Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1987), 393. [126]యోహాను 14:15, 21; 15:10; 1 యోహాను 2:3-6; 3:16-24; 5:2, 3; 2 యోహాను 6 చూడండి. [127]Everett Ferguson, *The Church of Christ: A Biblical*

*Ecclesiology for Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996), 390. [128]4:8-11; మార్కు 7:18, 19; 2 కొరింథీ. 8:7-9; కొలస్సీ. 2:16, 17; 1 తిమోతి 4:1-5; హెబ్రీ. 9:8-14 చూడండి. [129]మత్తయి 28:18-20; మార్కు 16:15, 16; లూకా 24:45-47; కొలస్సీ. 1:21-23 చూడండి. [130]హెబ్రీ. 10:4-14; 13:20; యూదా 3; ప్రకటన 14:6.

[131]యెషయా 44:1-3; యెహె. 39:29; యోవేలు 2:28, 29; జెకర్యా 12:10 చూడండి. [132]అపొ. 2:16-39; 5:32; 11:15-18; 1 కొరింథీ. 3:16; 6:19; గలతీ. 3:2, 3; 4:6; తీతుకు 3:4-7 చూడండి. [133]ఈ వాక్యభాగములో కొన్ని ముఖ్యమైన వివరణలు ఇవ్వాలి: (1) "point" అను పదము న్యాయముగా అనువాదికులచే జతచేయబడింది, అది వాక్యభాగము యొక్క మూల అర్థమును తెలియజేస్తుంది. (2) "ఆయెను" ("has become") అను క్రియాపదము శాశ్వత ఫలితమును సూచిస్తుంది. (3) "అన్ని" అను పదము కేవలం ఒక తప్పుచేసినవాడు ధర్మశాస్త్రమును కొట్టివేసినంత దోషములో ఉన్న దృష్టిని సూచిస్తుంది. [134]హెబ్రీ. 11 స్పష్టముగా తెలియజేస్తునట్లు, దేవుని పాత నిబంధన ప్రజలకు విశ్వాసము కూడా నీతిమంతుని కలిగిస్తుంది (రోమా. 3:21-26 చూడండి). [135]"అశ్లీల చిత్రములు" అను పదము πόρνη (*pornē*) మరియు γραφή (*graphē*) అను రెండు గ్రీకు పదముల నుండి వెలువడుతుంది. *Pornē* అను పదము "వేశ్య"ను సూచిస్తుంది. *Graphē* అనగా సహజముగా బైబిల్లో "లేఖనము" లేదా "రచన" అని అర్థం, బైబిల్లో కాకుండా మాములు గ్రీకులో "చిత్రము గీయుట" లేదా "రంగులు వేయుట"ను సూచిస్తుంది. అప్పుడు "అశ్లీల చిత్రములు" అనగా లైంగిక చిత్రములను, అవి చిత్రపరముగా ఉన్న లేదా లిఖిత రూపాల్లో తెలియజేస్తుంది. [136]1 తిమోతి. 3:1లో "అధ్యక్షుడు" (ἐπίσκοπος, *episkopos*) అను పదము హెబ్రీ. 13:17లో వలె అద్యక్షులు అధికారమును కలిగియున్నారు అని చూపిస్తుంది. అదే విధముగా, "అధికారము"నకు (ἐπιταγή, *epitagē*, అక్షరార్థంగా "ఆజ్ఞ") మరొక గ్రీకు పదము సువార్తికుడికి సంబంధించి తీతు 2:15లో కనిపిస్తుంది. [137]మత్తయి 28:18-20; యోహాను 16:12, 13; అపొ. 1:8; హెబ్రీ. 2:3, 4 చూడండి. [138]దేవుడు లోకమునకు తీర్పుతీర్చుటను గూర్చి అనేక వాక్యభాగములు మాట్లాడుతున్నాయి (రోమా. 2:2, 5; 3:6; 1 కొరింథీ. 5:13; 1 పేతురు 1:17), ఇతర వాక్యములు ప్రత్యేకములో ఈ పాత్రలో యేసును ఉంచుతాయి (మత్తయి 25:31-46; 2 కొరింథీ. 5:10; 2 తిమోతి 4:1). కొంతమంది ఇక్కడ వైరుధ్యం చూడవచ్చు కానీ దీనికి పరిష్కారం రోమా. 2:16లాటి వాక్యభాగములో కనిపిస్తుంది: "దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించును" (అపొ. 17:31 చూడండి). [139]కీర్తనలు 95లో, దేవుడు దావీదు ద్వారా, మిగిలిన వారిని సూచించాడు. [140]అయితే, క్రొత్త నిబంధనలో "ప్రేమ" అను పదమునకు ఉపయోగించిన మూడు ముఖ్యమైన మాటలు కేవలము ప్రేమను మాత్రమే సూచించవు. ఉదాహరణకు, ἐπιποθέω (*epipotheō*) దాని సమ్మేళనాలు సున్నితత్వమును మరియు లోతైన ప్రేమను తెలియజేస్తాయి (ఫిలిప్పీ. 1:8; 4:1; 2 తిమోతి 1:4).

[141]యిర్మీ. 4:30; 22:20, 22; విలాప. 1:19; యెహె. 16:33, 36, 37; 23:5, 9, 22; హోషేయ 2:5, 7, 10, 12, 13 చూడండి. [142]G. Abbott-Smith, *A Manual Greek Lexicon of the New Testament*, 3rd ed. (Edinburgh: T. & T. Clark, 1937), 65. [143]ప్రేమకు సంబంధించి మరొక పదము ఏమనగా φιλόστοργος (*philostorgos*), ఇది *philia* మరియు *storgē* కలుపు సమ్మేళనం. క్రొత్త నిబంధనలో రోమా. 12:10లో ఒకసారి ఈ పదము కనిపిస్తుంది అక్కడ, NKJV దీనిని దయతో "కూడిన అభిమానము" అని అనువదించెను. ఈ పదమునకు వివిధ రూపములు LXXలో కనిపిస్తుంది. [144]Nigel Turner, *Christian Words* (Nashville: Thomas Nelson Publishers, 1981), 261. [145]David Stewart, *A Commentary on Philippians* (Searcy, Ark.: Stewart Publications, 2006), 535–36. [146]"Via Dolorosa" ("దుఃఖ మార్గము") యొక్క ఖచ్చితమైన మార్గము తెలియదు. Antonia కోట యొక్క స్థలము నుండి Holy Sepulcher చర్చివరకు యాత్రికులు చేసే సాంప్రదాయ మార్గం సందేహాస్పదమైనది. కోటకు బదులుగా, పిలాతు యెరూషలేమును దర్శించినప్పుడు మహా హేరోదు అంతఃపురములో ఉండెను మరియు

అధికారమందిరము (మత్తయి 27:27; మార్కు 15:16; యోహాను 18:28, 33; 19:9) అనేది నగరమునకు పశ్చిమాన ఉంది. [147]దావీదు ఉద్దేశము దేవునికి ప్రశంసనీయంగా ఉంది మరియు దేవునిచే ఆమోదించబడింది. మొదట రాజ్యమును యూదాలో నిర్మించుటకు ఆ తదుపరి ఇశ్రాయేలులో నిర్మించుటకు దేవుడు ఆయన యుద్ధములన్నిటిలో ఉన్నాడు. అయితే దేవాలయము - "దేవుని మందిరము" - ప్రార్థనా మందిరము (యెషయా 56:7; మత్తయి 21:13); మరియు "సమాధనకర్త" యొక్క సువార్త రాజ్యములన్నిటికీ సమాధానమిచ్చుటకు మొదటి యెరూషలేము నుండి బయలువెళ్లాలనేది దేవుని దయాసంకల్పము (యెషయా 2:1-4; లూకా 24:46, 47; అపొ. 1:4-8). దావీదులో రచనల్లో అనేకమైన ముందుగా చెప్పబడిన మాటలను మరియు దావీదును గూర్చిన ప్రవచనములను మరియు ఆయన యొక్క శాశ్వత సింహాసనమును కేవలము యేసు మాత్రమే నెరవేర్చగలడు. (యెషయా 9:6, 7; యిర్మీ. 23:5, 6; 30:9; 33:14-16; యెహె. 34:23, 24; 37:24, 25; హోషేయ 3:5; మీకా 5:2; మత్తయి 1:1; 2:1-6; లూకా 1:30-33; అపొ. 2:25-36 చూడండి.) [148]John Emerich Edward Dalberg-Acton, quoted in John Bartlett, *Familiar Quotations*, 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 521. [149]Quintus Curtius *History of Alexander* 4.2.1—4.4.21; Josephus *Antiquities* 11.8.3–4. [150]2:1-5లో పౌలు ఉదాహరణ తీతు సున్నతికి సంబంధించినది. "సువార్త సత్యము గలతీయుల మధ్య నిలుచునట్లు" ఈ అన్యునికి సున్నతిని ఖచ్చితంగా ఆయన తిరస్కరించెను (2:5).

[151]*Suzēteō* అను పదము "చర్చ" అని కూడా అనువదించబడుతుంది. తక్కువ నాగరికత ఉన్నటువంటి నేపథ్యంలో అనువాదికులు సహజముగా "చర్చ" (debate) అను పదము కంటే "తర్కించు" (argue) అను పదమునే ఇష్టపడెను.